22-04Pg1exHMNWJQEV:Layout 1 4/22/23 12:59 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
22-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 81, పేజీలు : 10+6 వెల : 6.50

## గోద్రా రైలు దగ్ధం కేసులో 8మందికి బెయిలు
13లో

## బ్రిటన్ ఉప ప్రధాని డొమినిక్ రాబ్ రాజీనామా

# ఆ 40 కోట్లు.. ఎవరికెంత?

### దస్తగిరి చెబుతున్నది నిజమేనా అని అవినాష్‌ను ప్రశ్నించిన సిబిఐ
### మూడవ రోజు కొనసాగిన విచారణ
### భాస్కర్ రెడ్డి, ఉదయ్‌ల సమక్షంలో ఆరుగంటలు ప్రశ్నల వర్షం



**హైదరాబాద్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న సి బిఐ విచారణ వేగం పుంజుకుంది. ఈ కేసులో అనుమానితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని వరుసగా మూడవ రోజు సిబిఐ అధికారులు ఆరు గంటలపాటు విచారించారు. ఇప్పటికే బుధ, గురువారాల్లో అవినాష్ రెడ్డిని విచారించిన సిబిఐ తాజా విచారణలో భాగంగా ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగించారు. ఇదే సమయంలో ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీలుగా వున్న అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, వీరి ముఖ్యఅనుచరుడు ఉదయ్ కుమార్‌రెడ్డిలను సిబిఐ అధికారులు చంచల్ గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకుని ఆరు గంటలకు పైగా విచారించారు. అవినాష్ రెడ్డిని ఈ నెల 25వ తేదీ వరకు నిత్యం విచారించేందుకు సిబిఐ అధికారులు హైకోర్టు నుంచి అనుమతి పొందడం తెలిసిందే. ఇదే ≫2

# ఆదాయ వృద్ధికి మెరుగైన చర్యలు

### గత ఆర్థిక సంవత్సరంలో వాణిజ్యపన్నుల ఆదాయం రూ.51,481 కోట్లు
### ఆదాయ రంగాల్లో మానవ ప్రమేయం తగ్గాలి: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ఆదాయాన్ని అందించే శాఖలల్లో మెరుగైన విధానాలను అమలు చేయాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.ఆయా శాఖల్లో ఆదాయవృద్ధి విధానాలు పటిష్టంగా ఉండేందుకు వీలుగా మానవ ప్రమేయాన్ని తగ్గించి,అత్యాధునిక సాంకేతికపరిజ్ఞానం ద్వారా సేవలను వినియోగించాలన్నారు.ఏపీ సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో ఆదాయాన్ని అర్జించే శాఖలతో సమీక్షను శుక్రవారం నిర్వహించారు. వినూత్న విధానాలను అనుసరించడం ద్వారా గడిచిన ఆర్థిక సంవత్సరం(2022-23)లో ఎంత మేరకు లక్ష్యాలను సాధించామో వివిధ శాఖల అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం(2023-24)లో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గత ఏడాదితో పోలిస్తే వాణిజ్యపన్నుల ఆదాయ వృద్ధిలో ఏపీ మెరుగైన పనితీరు కన్పర్చినట్లు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్రల కంటే మెరుగైన స్థానంలో ఏపీ ఉందన్నారు,గత ఏడాదితో పోలిస్తే కర్ణాటకలో 27.51శాతం, మహారాష్ట్రలో 24.4శాతం,ఆంధ్రప్రదేశ్‌లో 25,29శాతం వృద్ధి సాధించిందన్నారు.2022-23లో రాష్ట్రంలో వాణిజ్యపన్నుల ఆదాయం రూ.51,481 కోట్లు,93.24 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్లు వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో అంటే 2023-24లో రూ.60,191కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.లీకేజీలను అరికట్టి, సమగ్ర పర్యవేక్షణల ద్వారా లక్ష్యాలను సాధించాలన్న సీఎం జగన్ ఆదేశాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.డేటా అనలిటిక్స్,ఆటోమేషన్‌శాఖలతో సమన్వయం, ఎగవేతల పట్ల అప్రమత్తత,సమర్థత పెంచుకునే పద్ధతుల ద్వారా పనితీరును మెరుగుపర్చుకుంటున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.యంత్రాంగంలో సరైన విధానాలను అమలు చేయడం ద్వారా సమర్థత గణనీయంత పెరుగుతుందని ఈ సందర్భంగా సీఎం జగన్ వ్యాఖ్యానించారు.దీని వలన లీకేజీలు అరికట్టడమే కాకుండా పన్ను చెల్లింపుదారులకు చక్కటి సేవలు అందుతాయన్నారు.తద్వారా ఆదాయాలు పెరుగుతాయన్నారు. స్టాంపులు రిజిస్ట్రేషనుల ఆదాయం వృద్ధి చెందినట్లుగా అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.2018-19లో ఈ శాఖ ఆదాయం రూ.4725కోట్లుగా ఉందన్నారు. ఇప్పుడు అంటే 2022-23ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి రూ.8071కోట్లుకు ఆదాయం చేరినట్లు తెలిపారు.రిజిస్ట్రేషన్లు ,టౌన్ ప్లానింగ్ విభాగాలు,మండలకార్యాలయాలు, గ్రామవార్డు సచివా లయాల సహా ఇతర చోట్లకూడా ఎక్కడా కుడా అవినీతికి ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. సేవలు అందించడంలో అత్యంత పారదర్శకత ఉండాలన్నారు.ఎవరికి ఫిర్యాదు చేయాలన్న దానిపై ఏసీబీ నెంబర్లును ఆయా కార్యాలయాల్లో ప్రముఖంగా కనిపించేలా హోర్డింగ్స్ ఉంచాలన్నారు.మానవ ప్రమేయం తగ్గించి పారదర్శకతను పెంచే సాంకేతిక విధానాలపై అధ్యయనం చేసి వాటిని అమలులోకి తీసుకురావడంపై దృష్టిపెట్టాలన్నారు, వచ్చేసమీక్షా సమావేశంనాటికి మంచి మార్పులు కనిపించాలని ≫2

# సిఫార్సు లేఖలతో ఓ ఎమ్మెల్సీ 'వ్యాపారం'

### ఆరు విఐపి బ్రేక్ టిక్కెట్లకు రూ.1.05 లక్షలు వసూలు
### ఏలూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పిఎ, డ్రైవర్‌పై ఛీటింగ్ కేసు

**తిరుమల,ఏప్రిల్ 21 ప్రభాతవార్తప్రతినిధి:** బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉంటూ అనుచరులు, బంధువులు, ఇతరవర్గాల వారికి సేవాభావంతో ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి సిఫార్సులేఖలు జారీచేయాల్సిన ఆయన ఏకంగా దేవుని పేరుతో వ్యాపారాలు చేస్తూ టిటిడి విజిలెన్స్‌కు అడ్డంగా దొరికిపోయారు. స్వయంగా తానే దర్శనానికి వస్తున్నట్లు తన పిఎ ద్వారా విఐపి బ్రేక్ దర్శనానికి 10మందికి సిఫార్సులేఖ ఇచ్చి మంజూరైన టిక్కెట్లను ఆధార్‌కార్డు మార్ఫింగ్‌చేసి శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ బ్రేక్‌లో వేరే భక్తులకు దర్శనం చేయించడంతో దొరికిపోయాడు. ఆయన ఏకంగా ఈనెలలోనే 19 సిఫార్సులేఖలు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులకు ఎక్కువగా జారీ అయిన లేఖలతో అనుచరులే దళారులుగా మారారనేది వెల్లడైంది. దీనికి సంబంధించి టిటిడి విజిలెన్స్‌వింగ్, తిరుమల 2టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు చేయిస్తామని దళారులు భక్తులను ఏమార్చుడం ఒకవైపు అయితే తమకు కావలసినవారికి, అనుచరులకు దేవుని దర్శనం చేయించాల్సిన ఎమ్మెల్సీ ఏకంగా దర్శనాలు దందా నడుపుతున్నాడు. ఒకనెల రోజుల్లోనే 19 సిఫార్సులేఖలు ఆ ఎమ్మెల్సీ ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులకు ఇవ్వడం, తాజాగా శుక్రవారం ఉదయం పదిమంది భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాల పేరుతో స్వయంగా వెంట తీసుకువచ్చిన ఎమ్మెల్సీ షేక్ షబ్జీ ఆధార్‌కార్డుల మార్ఫింగ్‌తో విఐపి బ్రేక్‌దర్శనం చేయించి 1.05లక్షల రూపాయలు తీసుకున్నట్లు టిటిడి విజిలెన్స్‌వింగ్ అధికారులు గుర్తించారు. భక్తుల నుంచి ఫిర్యాదుతో విజిలెన్స్‌వింగ్ అధికారులు ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకుని తదుపరి సమగ్రదర్యాప్తునకు తిరుమల 2టౌన్ పోలీసులకు అప్పగించారు. సిఫార్సులేఖలపై దర్శనాలు చేయించడం వెనుక అనుమానం రావడంతో తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం సిబ్బంది ఫిర్యాదుపై విజిలెన్స్‌వింగ్ అధికారులు ఈ అక్రమాల గుట్టును రట్టుచేశారు. 2021లో ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా షేక్‌షబ్జీ గెలిచారు. ఆయన ఏకంగా తిరుమల వెంకన్న దర్శనాలకు సంబంధించి కల్పించిన కోటాను వినియోగించుకునేందుకు తిరుపతిలో వేణుగోపాల్ అనే పిఎను, కారుడ్రైవర్ డేగరాజును నియమించుకున్నారు. ఆయనకు సంబంధించిన దర్శన సిఫార్సులేఖలను వీరిద్దరే నిర్వహిస్తున్నారు. ఇలా ఏకంగా ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ పేరున దర్శనాలకు సిఫార్సులేఖలు వీరిద్దరే వ్యాపారం సాగించడం మొదలుపెట్టాడు. ఇప్పటికే నెలరోజుల వ్యవధిలో 19 సిఫార్సులేఖులు భక్తులకు ఇచ్చినట్లు టిటిడి వద్ద సమాచారం ఉంది. ఇదే నేపథ్యంలో గురువారం ఉదయం కూడా తిరుమలకు చేరుకుని తనపేరుపై శుక్రవారం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలకు దరఖాస్తుచేశాడు. ఆయన వ్యక్తిగతంగా హాజరవుతుండటంతో టిటిడి అధికారులు కూడా విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీ చేశారు.ఈ టిక్కెట్లతో ఎమ్మెల్సీ కర్ణాటక బెంగుళూరుకు చెందిన భక్తులు రవీంద్ర మరో9మంది పేరున ఆధార్‌కార్డులతో విఐపి బ్రేక్ దర్శ ≫2

# పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగం నేడే



రాకెట్ శీర్షభాగంలో అమర్చిన ఉపగ్రహాలు

### ఒక్క నిమిషం ఆలస్యంగా కౌంట్‌డౌన్ ప్రారంభం
### ఇక నెలకో పిఎస్ఎల్‌వి రాకెట్ ప్రయోగం : సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు సరికొత్త పరిశోధనలు, ప్రయోగాలు చేస్తున్నారు. తాజాగా పిఎస్ఎల్‌వి రాకెట్‌ను వడివడిగా అనుసంధానం చేసి సమయం ఆదా చేసుకునేందుకు షార్‌లో మరో సౌకర్యాన్ని నిర్మించుకున్నారు. అక్కడ అనుసంధానం చేసిన రాకెట్‌లోని రెండు దశలను ప్రయోగ వేదికపైకి చేర్చి నాలుగు దశల పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్‌ను రూపొందించుకున్నారు. ఈ రాకెట్ ప్రయోగం శనివారం మధ్యాహ్నం 2.20 గంటలకు జరగనుంది. శుక్రవారం మధ్యాహ్నం 12.50గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. ముందుగా అనుకున్న దానికి ఒక్క నిమిషం ఆలస్యంగా కౌంట్‌డౌన్ ప్రారంభం కావడంతో ఇరవై ఐదున్నర గంటల కౌం ≫2

# 1 నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ బంద్!

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** బిల్లుల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏపీలో ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లోని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు నిర్ణయించాయి.తమకు రావాల్సిన సుమారు రూ.2వేల కోట్లు బిల్లులు చెల్లించనిదే ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించమని నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రభుత్వానికి తెలిపినట్లు సమాచారం.ఈ మాసాంతానికి కల్లా తమ బిల్లుల చెల్లింపు అంశాన్ని పరిష్కరించకుంటే సేవలు నిలిపివేస్తామని ప్రకటించాయి.మే 1 నుంచి సేవలను కొనసాగించలేమని నెట్‌వర్కు ఆస్పత్రుల యాజమాన్యాల సంఘం ఆరోగ్యశ్రీ సీఈవోకు లేఖను పంపించింది.భారీగా బకాయిలు పేరుకుని పోవడం వలన తాము సేవలను అందించడం కష్టమవుతుందని యాజమాన్యాల సంఘం తన లేఖలో తెలిపింది. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ప్రభుత్వం ఉచిత సేవలు అందిస్తుంది. వారి కేన్సర,బోన్‌మ్యారో తదితర సంక్లిష్ట వ్యాధులతో సహా ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలో నెట్‌వర్కు ఆస్పత్రుల ద్వారా ప్రభుత్వం వారికి వైద్యం అందిస్తోంది.అందుకయ్యే ఖర్చును ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లిస్తోంది. అలా చెల్లించాల్సిన బిల్లులు భారీగా ప్రభుత్వం తమకు పడిందని నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాల అభియోగం.

# రైతు ఉత్పత్తులకు అంతర్జాతీయ ఖ్యాతి తెస్తా

### పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతును రారాజు చేస్తా
### రైతుల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు




**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** రైతు బిడ్డగా రైతాంగం కోసం నిరంతరం శ్రమిస్తున్నానని, రైతును రారాజుగా చేసే సాకారం రానున్న రోజుల్లో సాఫల్యం కానుందని టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు తెలిపారు. చంద్రబాబునాయుడు మూడో రోజు పర్యటనలో భాగంగా రైతులతో శక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రైతులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ గ్రామాన్ని ప్రప ంచానికి అనుసంధానం చేయడం ద్వారా రైతులు పండించే ఉత్పత్తులను ఈ ట్రేడింగ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకోవచ్చని అన్నారు. వ్యవ సాయ రంగంలో సాంకేతికను ఉపయోగించుకుని నాణ్యమైన ఉత్పత్తులను పండించే విధంగా చేస్తానని అన్నారు. భూసార పరీక్షల ద్వారా నేల స్వభావం ఆధారంగా పంటలు సాగు చేసి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా పంటలను సాగు చేయడం జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. మహారాష్ట్ర నుంచి సుభాష్‌పాలేకర్‌ను పిలిపించి రైతులకు ఉపయో గపడే సలహాలు, సూచనలు ఇప్పించామని అన్నారు. రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాను కాబట్టే నీటి వసతి కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా భావించి నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టామన్నారు. వ్యవ సాయ రంగంలో ఆధునీకరణ కోసం స్ప్రింకర్లు, ట్రాక్టర్లు, ఇతరత్ర యంత్ర పరికరాలు సబ్సిడీపై అందించామని అన్నారు. రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేశామన్నారు. యాప్‌ల సాయంతో ట్యాక్సీలు, బైక్‌లను బుక్ చేసుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరినట్టే రైతులు కూడా వారు పండించే ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి మంచి ధరకు అమ్ముకోవడానికి కొనుగోలు దారులతో నేరుగా కనెక్ట్ కావచ్చన్నారు. విచక్షణ రహితంగా పురుగుమందులను వాడకం వలన రైతులు నష్టపో తున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు. 25ఏళ్లలోనే ప్రపంచంలోనే ఎక్కువ మంది కోటీశ్వరులు ఉండే నగరంగా హైద రబాద్ మారిందంటే టీడీపీ ముందుచూపేనని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఆ నమ్మకాన్ని ఒమ్ము చేశారని అన్నారు. పంటల భీమా సొమ్ముకట్టకుండా కట్టానని అసెంబ్లీలోనే అబద్దాలు చెప్పాడని అన్నారు. మొట్టమొ దటి సారిగా రైతుల కోసం అసెంబ్లీలో పోడియం వద్ద నేలపై కూర్చున్నానని అన్నారు. పంటల భీమా సొమ్ము కట్టని ప్రభుత్వ డొల్లతనాన్ని బయటపెట్టానని అన్నారు. జగన్ నోరు విప్పితే అబ్దదమని, ఎవరైనా ప్రశ్నిస్తే దౌర్జన్యమేనని అన్నారు. రాష్ట్రంపై రూ.10లక్షల కోట్లు అప్పు ఉందని, అది అంతా జగన్‌మోహన్‌రెడ్డో, నేనో తీర్చమని, అదంతా మీపై భారం పడి తీర్చాల్సి ఉంటుందని అన్నారు. సమాజం, రాష్ట్రంశాశ్వితం అనే ఆలోచనలేనివ్యక్తి జగన్ అని అందుకే అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నా రని అన్నారు. వివిధ రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తొలుత మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుతో ఫొటో దిగే ప్రక్రియ నిర్వహించారు.

## బిజెపిలో చేరిన తులసి రామ చంద్ర ప్రభు
2లో

## ఐఐటి మద్రాసులో మహారాష్ట్ర విద్యార్థి ఆత్మహత్య
13లో





రిజిస్ట్రేషన్‌శాఖలో నూతన విధానాల వివరణాత్మక పత్రాన్ని శుక్రవారం ఆవిష్కరిస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రులు, అధికారులు తదితరులు

# ఆ 40 కోట్లు..ఎవరికెంత?

సమంలో భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు సిబిఐ హైకోర్టు నుంచి అనుమతి పొందడం విదితమే. మూడవ రోజు విచారణ కూడా వై.ఎస్ వివేకా హత్యలో సాక్షాలు, ఆధారాలు ఎందుకు చెరిపేశారు? వివేకా హత్యకు గురైతే గుండెపోటుగా ఎందుకు ప్రచారం చేశారు? దీనివల్ల మీకు కలిగిన ప్రయోజనం ఏమిటీ? ఈ కేసులో 40 కోట్ల రూపాయల సుపారి ఇస్తానన్నది నిజమా కాదా? ఇందులో కొంతమేర నిందితులకు ముట్టిన విషయం అవునా? కాదా? అప్రూవర్‌గా మారిన దస్తగిరి చెబుతున్నదానిపై మీ వివరణ ఏమిటీ? దస్తగిరి చెబుతున్నదంతా అబద్దమని ఎలా అంటారు? అని సిబిఐ అధికారులు ముగ్గురిని ప్రశ్నించారని సమాచారం. వివేకానంద రెడ్డిని హత్య చేసేందుకు 40 కోట్ల రూపాయల డీల్ కుదిరిందని దస్తగిరి చెబుతున్న దాంట్లో నిజాలు ఎంతవరకు వున్నాయి? ఈ నిధులు ఎవరు సమకూర్చారు ? ఇందులో ఎవరి వాటా ఎంత వరకు వుంది? అనే అంశాలపై సిబిఐ ముగ్గురిని ప్రశ్నిం చిందని తెలిసింది. వివేకా హత్య కేసులో కీలక నిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమ కూర్చారు? అని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను ప్రశ్నించారని సమాచారం. వివేకా హత్య జరిగిన రోజున భాస్కర్ రెడ్డి రెండు సెల్‌పోన్లు ఎందుకు స్విచాఫ్ చేశారు? దీని వెనుక గల కారణాలు ఏమిటీ? అని సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డితో పాటు ఉదయ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు...? అనే విషయాలపై అవినాష్ రెడ్డితో, భాస్కర్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించి నట్లు తెలిసింది. వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డి తో మీకున్న సంబంధాలు ఏమిటీ? ఈ క్రమంలో అవినాష్ రెడ్డిని విచారించిన సమయంలో ఆయన వెల్లడించిన సమాచారం ఆధారంగా భాస్కర్ రెడ్డి, ఉదయ్ కు మార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించారు. సిబిఐ అధికారుల విచారణలో వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా అప్రూ వర్‌గా మారిన దస్తగిరి వాంగ్మూ లంపైనే అధికారులు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. వివేకా హత్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు అబద్ధం చెప్పాల్సి వచ్చిందని అవినాష్ రెడ్డితో పాటు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు పదే పదే ప్రశ్నించారని తెలిసింది.

కాగా విచారణ తరువాత అవినాష్ రెడ్డి సాయంత్రం నాలుగు గంటల తరువాత జూబ్లీహిల్స్‌లోని తన ఇంటికి వెళ్లిపోయారు. కాగా అప్పటి వరకు సిబిఐ కస్టడీలో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను వైద్య పరీక్షల తరువాత తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా అవినాష్ రెడ్డిని శనివారం నాడు సిబిఐ అధికారులు విచారణ చేస్తారా ? లేదా? అనేది తేలాల్సి వుంది. దీనిపై శుక్రవారం రాత్రి సమాచారం ఇస్తామని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి సమాచారం అందించారు. అయితే చంచల్‌గూడ జైల్లో వున్న భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల విచారణ మాత్రం యధావిధిగా కొనసాగుతుందని సిబిఐ అధికారులు చెబుతున్నారు.

# ఆదాయ వృద్ధికి మెరుగైన చర్యలు

అధికారులను ఆదేశించారు. 2018-19తో పోలిస్తే 2022-23లో 12.61శాతం లిక్కరు వినియోగం తగ్గినట్లు అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. 2018-19లో 384.3 లక్షల కేసుల లిక్కర్‌ను రాష్ట్రంలో వినియోగిస్తే, 2022-23లో 335.9లక్షలు కేసుల లిక్కరు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. 2018-19లో 277.1లక్షల కేసుల బీరును వినియోగిస్తే, 2022-23లో 116.7లక్షల కేసుల బీరు మాత్రమే వినియోగించినట్లు తెలిపారు. 2018-19తో పోలిస్తే 2022-23లో 57.87శాతం తక్కువగా బీరు వినియోగించినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఇది మంచి ఫలితమని సీఎం వ్యాఖ్యానిస్తూ డ్రగ్స్, మత్తు పదార్ధాలను నివారించడానికి, వాటి పం పిణీ అడ్డుకోవడానికి అధికారులు పూర్తి స్థా యిలో దృష్టి పెట్టాలన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల దగ్గర కచ్చితంగా టోల్‌ఫ్రీ నెంబరు ఉండేలా హోర్డింగ్‌లు పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. డ్రగ్స్ నివారణ కార్యక్రమాలు, టోల్ ఫ్రీనంబర్ పనితీరుపై ప్రతి జిల్లాలో ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం మాక్‌డ్రిల్ చేపట్టాలన్నారు. గనులు, ఖనిజాల శాఖలో 2022-23 సంవత్సరంలో రూ.4500కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా రూ.4,756 కోట్లు ఆదాయం లభించినట్లు వివరించారు. గత ఏడాదతో పోలిస్తే 26శాతం వృద్ధి సాధించామన్నారు. ఈ ఏడాది రూ.6వేల కోట్లు మేర ఆదాయ లక్ష్యాన్ని పెట్టుకున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఈ ఏడాది రూ.6వేలకోట్లు మేర ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రవాణాశాఖలో 2018-19లో ఆదాయం రూ.4294.12కోట్లు ఉందన్నారు. ఈ శాఖలో 95.42 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. 2018-19లో ఈ ఆదాయం రూ.3224.98కోట్లు ఉందన్నారు. ఇప్పటికి రవాణా శాఖలో అనూహ్యంగా వృద్ది ఉందన్నారు. తాజా ఆర్ధిక సంవత్సరంలో రవాణాశాఖ ఆదాయ లక్ష్యం రూ.6999.42కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. నూరు శాతం లక్ష్యాలను సాధించే దిశలో రవాణాశాఖ పనితీరును మెరుగుపరా ్చలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధరా ్మన ప్రసాదరావు, స్పెషల్ సీఎస్‌లు నీరబ్‌కుమార్, రజత్‌భార్గవ, భూగర్భగనుల శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది,. ముఖ్యకార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా, రవాణాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, వీసీసీఎఫ్ వై.మధుసూదన్‌రెడ్డి, వాణిజ్యపన్నుల శాఖ కార్యదర్శి గుల్జార్, రవాణాశాఖ కమీషనర్ మనీష్‌కుమార్ సిన్హా, పురపాలకశాఖ కమీషనర్ రామకృష్ణ, సేల్స్ టాక్స్ స్పెషల్ కమిషనర్ అభిషిక్త్ కిశోర్, అడిషనల్ డీజీలు ఎన్.సంజయ్, రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ బెవరేజెస్ కార్పోరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, మైన్స్ డైరెక్టర్ విజి వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



బిఎస్ఆర్ సంస్థ పరిసరాల్లో చెలరేగుతున్న మంటలు

# రాజధానిలో భారీ అగ్ని ప్రమాదం

## బూడిదైన రూ.కోట్లు విలువ చేసే నిర్మాణ సంస్థ సామాగ్రి

**తుళ్లూరు, ఏప్రిల్21, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి ప్రాంతంలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అనంతవరం రెవెన్యూ పరిధిలో బీఎస్ఆర్ నిర్మాణ సంస్థ రాజధాని 6వ ప్యాకేజీ పనులకు సంబంధించిన సామాగ్రిని నిల్వ చేసారు. 20 ఎకరాల విస్తీర్ణంలో ఆరు ప్యాకేజీల సరుకుకు గత నాలుగు సంవత్సరాలుగా అక్కడే నిల్వ ఉంచారు. తేనె సేకరించేందుకు వచ్చిన వారు నిప్పంటించారని పలువురు చెబుతుంటే.. సంస్థ సెక్యూరిటీ సిబ్బందిలోని ఓ వ్యక్తే రహదారి పక్కన ఉన్న చెత్తాచెదారం పోగు చేసి నిప్పంటిచడం వల్ల చుట్టూ ఎండుగడ్డి ఉండడంతో ఊహించని ప్రమాదం జరిగిందని పలువురు చెబుతున్నారు. అయితే సదరు సంస్థ పరిసరాల్లోకి అనుమతి లేని వ్యక్తులు వెల్లకుండా సెక్యూరిటీ సిబ్బంది కూడా ఉంది. కారణాలేమైనా నిప్పు అంటుకున్న సమయంలో గాలి వేగం, ఎండ అధికంగా ఉండడంతో మంటలు చెలరేగాయి. దీంతో పరిసరాల్లో ఉన్న పైపులు, పవర్ కేబుల్స్, అండర్‌గ్రౌండ్ కేబుల్స్‌కు మంటలు వ్యాపించాయి. ప్రమాదం జరిగిన కొంత సేపు తరువాత ఫైర్ ఇంజన్ వచ్చినప్పటికీ అదుపు చేయలేని పరిస్థితి ఉంది. ఈ ప్రమాదంలో పరిసరాల్లో ఉన్న పైపులు దాదాపుగా అగ్నికి ఆహుతయ్యాయి. వాటి విలువ రూ.కోట్లలో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. బిఎస్ఆర్ ప్రాజెక్ట డైరక్టర్ నారాయణ మాట్లాడుతూ ప్రమాదం జరిగినట్లు ఉదయం 10.20కి సమాచారం రాగా అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చామని.. మధ్యాహ్నం 12.00 గంటలకు ఫైర్ ఇంజన్ వచ్చిందన్నారు. ఒక్కటే ఫైర్ ఇంజన్ అవడంతో మంటలు అదుపుచేయలేక పోయామన్నారు. 20 ఎకరాల విస్తీర్ణంలో పలు ప్యాకేజీల పనులసామాగ్రి నిల్వ చేసినట్టు తెలిపారు. ప్రమాదానికి కారణాలు..ఎంత మేర నష్టం జరిగిందనేది తెలియాల్సి ఉందని స్పష్టం చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 846314
2nd Prize Rs.7000/- 70228
3rd Prize Rs.3500/-
24626 36073 37248 40120 46872
48623 58065 68786 74130 91282
4th Prize Rs.200/-
1830 1897 1946 4249 5263 5653 6027
7856 7900 9114
5th Prize Rs.100/-
2079 2110 2175 2772 3828 4627 7200
7275 7556 8995
6th Prize Rs.50/-
0050 1962 2926 4353 5289 7005 8974
0053 2016 2963 4406 5442 7383 9024
0134 2033 2994 4505 5493 7415 9209
0562 2046 3505 4538 5594 7499 9350
0889 2170 3537 4579 5680 7626 9440
0945 2177 3584 4676 5703 7696 9487
0962 2276 3585 4766 5955 7803 9516
1032 2377 3668 4770 6100 7910 9632
1038 2422 3924 4834 6264 8126 9833
1202 2493 3965 4866 6454 8188 9919
1583 2506 3974 4930 6679 8240
1606 2561 4007 4942 6720 8769
1780 2613 4023 4966 6762 8841
1818 2845 4194 5027 6776 8856
1843 2892 4241 5185 6823 8860

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 138259
2nd Prize Rs.7000/- 38121
3rd Prize Rs.3500/-
03377 09571 12448 26453 26876
31778 37051 40285 41750 75186
4th Prize Rs.200/-
0968 1607 1913 2981 4177 4586 5235
5534 6473 7429
5th Prize Rs.100/-
0144 2608 2683 3421 3784 5192 5846
6169 6974 8972
6th Prize Rs.50/-
0016 1856 3116 4908 6520 7948 9214
0023 2057 3150 5170 6673 8016 9280
0100 2100 3253 5196 6824 8253 9419
0194 2129 3297 5463 6873 8288 9510
0202 2199 3378 5482 6897 8293 9521
0251 2366 3510 5654 7088 8373 9698
0335 2417 3823 5726 7110 8394 9800
0425 2583 3881 5744 7211 8481 9806
0497 2797 3987 5911 7225 8603 9834
0518 2866 4047 5952 7293 8771 9932
0622 2879 4346 6034 7396 8857
0891 2900 4536 6161 7445 9010
0896 2958 4573 6248 7470 9013
1342 2978 4668 6300 7551 9084
1376 3048 4863 6371 7796 9209

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:21/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 214936
2nd Prize Rs.7000/- 83437
3rd Prize Rs.3500/-
00010 13492 43187 49503 51631
53497 84412 89807 92257 92834
4th Prize Rs.200/-
2297 2917 3120 3711 4598 5479 5884
7434 8328 9913
5th Prize Rs.100/-
1285 1332 3017 3702 3726 4207 4491
5580 6205 9648
6th Prize Rs.50/-
0335 1622 3049 4765 5890 7323 8910
0590 1641 3090 4773 5914 7612 8958
0656 1765 3118 4977 5932 7655 9090
0954 1887 3533 5032 5988 7700 9441
0956 1951 3936 5049 6183 7721 9495
0990 1966 4019 5057 6250 7850 9546
1113 2075 4061 5085 6580 7851 9607
1160 2111 4091 5137 6662 7949 9718
1170 2677 4137 5151 6701 8176 9844
1207 2709 4139 5210 6870 8247 9873
1283 2720 4250 5240 6956 8373
1316 2744 4339 5379 6991 8528
1452 2790 4454 5516 7072 8712
1474 2903 4483 5826 7094 8722
1499 2923 4588 5838 7194 8829

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 459721
2nd Prize Rs.7000/- 99532
3rd Prize Rs.3500/-
05449 23461 25158 38329 45428
46584 52926 65148 65428 96775
4th Prize Rs.200/-
3095 3247 3695 4607 4903 5863 6149
7431 8335 8382
5th Prize Rs.100/-
2268 4952 5010 5783 5820 5897 6444
7478 8475 9071
6th Prize Rs.50/-
0036 0928 2822 4532 6082 7391 8623
0126 1157 2826 4537 6090 7499 8641
0176 1357 2908 4617 6201 7516 8787
0247 1413 2990 4652 6339 7545 9067
0353 1889 2992 4722 6438 7571 9113
0402 2004 3127 4843 6556 7628 9198
0489 2133 3279 4928 6577 7666 9431
0550 2174 3485 4957 6700 7672 9511
0616 2238 3644 4961 6876 7938 9569
0736 2397 3703 5416 6923 8060 9886
0775 2423 3746 5508 6999 8300
0869 2508 3836 5580 7095 8325
0897 2529 3838 5642 7150 8398
0902 2593 3984 5798 7364 8487
0918 2618 4141 5880 7369 8558

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 539287
2nd Prize Rs.7000/- 44881
3rd Prize Rs.3500/-
02409 07800 08656 10783 21666
26022 60718 77738 89116 91895
4th Prize Rs.200/-
0897 1049 1095 2182 3037 3072 3393
4639 4692 6971
5th Prize Rs.100/-
0296 2244 4053 4830 5045 7447 8425
9096 9105 9489
6th Prize Rs.50/-
0080 2098 4115 5731 6906 8317 9472
0171 2111 4245 6030 6931 8325 9585
0304 2216 4314 6039 6965 8348 9603
0819 2236 4513 6137 6986 8436 9609
0914 2466 4532 6251 7109 8684 9691
1126 2628 4676 6518 7206 8712 9706
1168 2718 4843 6540 7343 8755 9757
1477 2927 5053 6546 7423 8894 9835
1604 3081 5192 6584 7761 8900 9865
1734 3295 5231 6657 7951 8920 9891
1781 3364 5331 6782 7980 8926
1893 3493 5333 6802 8015 9078
1921 3841 5392 6856 8023 9123
1933 3849 5425 6882 8099 9210
1947 3926 5558 6899 8301 9261

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 358492
2nd Prize Rs.7000/- 02805
3rd Prize Rs.3500/-
05414 19259 28539 28540 28886
40968 54011 54688 82539 89054
4th Prize Rs.200/-
0134 1258 2721 3472 3513 4844 5069
6122 6546 7910
5th Prize Rs.100/-
0445 1262 2480 3194 4308 5421 5435
6467 7091 7537
6th Prize Rs.50/-
0133 1784 3710 4753 6742 8194 9435
0310 1883 3815 5008 6872 8271 9453
0320 1924 3859 5065 6880 8275 9483
0384 1986 3864 5264 6944 8431 9563
0443 2009 4035 5402 7147 8529 9574
0668 2054 4146 5427 7155 8632 9593
0685 2418 4218 5953 7222 8760 9713
0792 2465 4304 6014 7299 8862 9826
0802 2604 4317 6105 7307 9070 9840
0960 2630 4338 6216 7417 9124 9848
1063 2750 4362 6240 7528 9138
1137 3019 4377 6509 7564 9235
1148 3048 4410 6532 7764 9254
1424 3072 4605 6570 7965 9295
1569 3431 4628 6655 8077 9335

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 637422
2nd Prize Rs.7000/- 90280
3rd Prize Rs.3500/-
09059 12276 25365 33823 51932
72055 73767 80025 83722 94915
4th Prize Rs.200/-
1286 4315 4488 4538 4653 5054 6452
6991 8483 9689
5th Prize Rs.100/-
0568 1179 1220 1467 1637 1742 2818
5632 5945 9166
6th Prize Rs.50/-
0017 1629 2608 4009 5658 7453 8565
0040 1648 2687 4124 5692 7488 8599
0163 1664 2700 4150 5817 7574 8756
0265 1833 2753 4261 5886 7778 8786
0315 1882 2803 4375 5900 7960 9036
0457 1993 2931 4528 5921 7993 9051
0481 2086 3144 4625 6241 7996 9376
0611 2190 3155 4839 6306 8066 9489
0695 2202 3359 5171 6344 8106 9691
0893 2217 3636 5284 6393 8143 9988
1143 2235 3701 5300 6487 8246
1289 2240 3714 5340 6607 8269
1385 2419 3817 5457 6686 8421
1507 2439 3828 5567 7024 8498
1555 2471 3998 5612 7223 8544

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 591863
2nd Prize Rs.7000/- 28288
3rd Prize Rs.3500/-
21465 37096 37214 40275 66992
68369 70353 73365 92521 92539
4th Prize Rs.200/-
0387 1729 2578 3234 3250 5706 5952
7320 9097 9874
5th Prize Rs.100/-
0475 2608 2916 2933 3399 5081 5932
7612 8994 9033
6th Prize Rs.50/-
0013 1569 3388 4635 6567 8130 9228
0052 1707 3483 4680 6722 8148 9242
0270 1708 3521 4748 6947 8176 9255
0365 1905 3590 4773 6998 8226 9384
0404 2011 3908 5292 7117 8341 9562
0573 2052 4003 5403 7158 8354 9573
0609 2065 4059 5410 7189 8443 9665
0661 2450 4069 5473 7255 8532 9691
0687 2583 4179 5713 7274 8578 9732
0689 2646 4286 5763 7353 8629 9997
0749 2935 4311 5786 7379 8773
1047 3023 4363 5787 7400 8938
1431 3193 4459 5997 7690 8943
1516 3212 4508 6477 7848 9004
1565 3378 4594 6527 7913 9109

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 732500
2nd Prize Rs.7000/- 47247
3rd Prize Rs.3500/-
10681 12717 29940 38499 52146
55076 70943 78251 79803 82625
4th Prize Rs.200/-
0599 0876 1088 4835 4876 5451 5690
5720 9609 9816
5th Prize Rs.100/-
1261 2661 2810 2917 3784 3800 5692
6377 7196 8460
6th Prize Rs.50/-
0073 1681 3211 4621 6374 7968 9006
0248 1687 3225 4649 6660 8158 9129
0472 1724 3360 4859 6712 8170 9399
0712 1800 3372 4884 6849 8256 9482
0745 1801 3401 4951 7128 8260 9490
0923 1999 3548 5128 7157 8382 9497
0991 2250 3591 5182 7291 8485 9633
1089 2283 3604 5540 7376 8507 9787
1100 2314 3662 5642 7427 8516 9806
1157 2385 3732 5795 7469 8593 9860
1266 2414 3879 5965 7643 8690
1321 2585 4268 6035 7836 8703
1366 2883 4291 6051 7847 8786
1440 3049 4362 6140 7885 8802
1499 3190 4472 6288 7910 8876

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 145609
2nd Prize Rs.7000/- 62720
3rd Prize Rs.3500/-
22066 25357 41954 44651 46021
47499 62577 77144 82210 97952
4th Prize Rs.200/-
1908 2955 3716 3831 4575 4591 7313
7448 8859 9656
5th Prize Rs.100/-
0012 0451 1545 5282 5914 6025 6902
7191 7845 9178
6th Prize Rs.50/-
0037 1277 2654 3926 4895 6510 8835
0155 1383 2862 3995 4899 6623 8911
0288 1384 2931 4063 5032 6640 8932
0337 1388 2984 4115 5056 7065 8998
0373 1460 3026 4142 5237 7079 9022
0428 1741 3215 4181 5292 7178 9447
0490 1775 3258 4209 5746 7260 9521
0549 1873 3306 4234 5757 7335 9628
0560 1885 3386 4276 5782 7557 9880
0632 1955 3391 4291 5787 7700 9931
0673 2326 3394 4407 5859 7850
0839 2441 3460 4476 6129 7875
0852 2445 3586 4714 6177 7943
1060 2528 3749 4729 6369 8332
1257 2543 3879 4745 6409 8625

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 625737
2nd Prize Rs.7000/- 71580
3rd Prize Rs.3500/-
14559 25107 36441 47611 58308
58789 69541 71241 82110 93643
4th Prize Rs.200/-
0168 1960 3096 4435 6002 6500 6678
7261 8650 8800
5th Prize Rs.100/-
1810 2712 4875 5049 5966 6588 6812
6829 8099 8877
6th Prize Rs.50/-
0084 1366 2314 3252 5807 6965 8568
0196 1398 2315 3298 5830 7037 8589
0199 1417 2380 3418 5849 7175 9184
0234 1451 2482 3448 5880 7251 9290
0314 1458 2500 3473 5992 7605 9400
0415 1480 2651 3685 6053 7672 9562
0433 1586 2726 4054 6351 7840 9677
0447 1658 2877 4072 6380 7860 9850
0592 1837 2934 4085 6570 8090 9932
0622 1919 2970 4455 6638 8182 9963
0770 1957 3034 5403 6645 8205
0883 2088 3053 5466 6710 8258
1005 2094 3082 5685 6856 8532
1021 2211 3097 5713 6943 8536
1327 2302 3111 5773 6945 8539

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 768598
2nd Prize Rs.7000/- 35986
3rd Prize Rs.3500/-
13405 24293 35238 46361 57920
68828 79608 81746 92136 92764
4th Prize Rs.200/-
0600 3568 3796 4440 4473 4491 5923
6118 8284 9360
5th Prize Rs.100/-
2633 3016 3397 4309 5171 5320 6031
7055 7699 8593
6th Prize Rs.50/-
0001 1297 2769 4240 6095 7871 8981
0043 1303 2804 4437 6238 7901 9416
0230 1306 2812 4508 6598 7964 9558
0266 1477 2877 4519 6779 8028 9659
0272 1630 2940 4702 6859 8126 9733
0302 2139 2992 5011 6903 8151 9800
0495 2351 3076 5111 6944 8452 9813
0645 2404 3083 5134 7002 8566 9893
0676 2429 3306 5140 7037 8575 9911
0726 2468 3555 5162 7075 8624 9974
0811 2546 3612 5166 7266 8661
0889 2594 3703 5176 7385 8803
1048 2612 3894 5570 7423 8819
1063 2677 3938 5685 7456 8830
1174 2707 4091 6044 7820 8962



తులసి రామచంద్రప్రభుకు బొకే ఇచ్చి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సోము వీర్రాజు

# బిజెపిలో చేరిన తులసి రామచంద్ర ప్రభు

**గుంటూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ పారిశ్రామికవేత్త, తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్రప్రభు, యువ పారిశ్రామికవేత్త తులసి యోగీష్ చంద్ర భాజపాలో చేరారు. రాజమహేంద్రవరం భాజపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాజపా అగ్రనేతల సమక్షంలో పార్టీలో చేరారు.. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు సోము వీర్రాజు తులసి రామచంద్ర ప్రభుకు పార్టీ జెండా కప్పి, పులబొకే ఇచ్చి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు, కేంద్ర మంత్రి మురళీధరన్, భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి పురంధేశ్వరి, పార్టీ నాయకులు తోట రామకృష్ణ, బైరెసెట్టి మల్లికార్జునరావు, చందు సాంబశివరావు, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూ, భాజపా పాలనలో మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిరంగంలో దూసుకుపోతోందని అన్నారు. మోడీ ఆశయాలు, ఆలోచనలా విధానాలు నచ్చి పార్టీలో చేరటమైందన్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన తులసి రామచంద్రప్రభును పలువురు ఘనంగా కొనియాడుతూ అభినందించారు. తులసి రామచంద్ర ప్రభు పార్టీలో చేరటం శుభపరిణామం అని అన్నారు.

# పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగం నేడే

టడౌన్ తర్వాత శనివారం మధ్యాహ్నం 2.20 గంటలకు ఈ రాకెట్ ప్రయోగం జరగనుంది. సింగపూర్ దేశానికి చెందిన రెండు ఉపగ్రహాలతో పాటు భారత శాస్త్రవేత్తలు అంతరిక్షంలో పరిశోధనలకు అవసరమైన పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్‌ను ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోటలో ఇస్రోఛైర్మన్ ఎస్. సోమనాథ్ ఆధ్వర్యాన రాకెట్ ప్రయోగ తుదిఏర్పాట్లు జరుగుతున్నాయి. సింగపూర్ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు, ఇస్రోశాస్త్రవేత్తలు, న్యూస్పేస్‌ఇండియాలిమిటెడ్ ప్రతినిధులు ఈ ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు.

**28 నిమిషాల వ్యవధిలో:** రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత 28 నిమిషాల 23 సెకన్లకు ఉపగ్రహాలు, పిఓఇఎం ఉపకరణాలను అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యలోకి విడిచిపెట్టాల్సి ఉంది. మొదట 741 కిలోల బరువు ఉన్న సింగపూర్‌కు చెందిన టెలియోస్-2 ఉపగ్రహాన్ని, అనంతరం 16 కిలోల బరువు ఉన్న సింగపూర్ దేశానికే చెందిన లూమినైట్-4 ఉపగ్రహాన్ని అంతరిక్ష కక్ష్యలో జారవిడవవలసి ఉంది. భూమికి 586 కిలోమీటర్ల దూరంలో 20 నిమిషాల 35 సెకన్లకు ఈ రెండు ఉపగ్రహాలు విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు గమ్యాన్ని నిర్దేశించారు. అనంతరం పిఎస్ఎల్‌వి నాల్గవ దశ కొంతమేర ప్రయాణిస్తుంది. ఈ నాలుగో దశలో పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-2 ఉండి అందులో అమర్చిన ఏడు ఉపకరణాలు ఒక్కోచోట విడిచిపెట్టేలా ఈ ప్రయోగాన్ని నిర్దేశించారు. వీటిని కొన్ని శాస్త్రీయ ప్రయోగాలు చేయడానికి ఉపయోగిస్తారు. ఇస్రో బెల్లాట్రిక్స్ ధ్రువా స్పేస్ మరియు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థలు ఈ ఏడు ఉపకరణాలను రూపొందించాయి. ఇవన్నీ అంతరిక్షంలో చేరేటప్పటికి 1694 సెకన్ల సమయం పడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ప్రయోగ విజయం తర్వాత పిఎస్ఎల్‌వి అనుసంధాన భవనం అందుబాటులోకి వచ్చిన కారణంగా నెలకొక్క పిఎస్ఎల్‌వి రాకెట్ రూపొందించి అనుసంధానం చేసి ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రకటించారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్ రంజాన్ శుభాకాంక్షలు

**విజయవాడ,ఏప్రిల్21 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన రంజాన్ పండుగ(ఈద్-ఉల్ -ఫితర్) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌ఏపీ అబ్దుల్ నజీర్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో గవర్నర్ అబ్దుల్‌నశీర్ ముస్లిము సోదరులందరి రంజాన్ మంచి శుభాలను కలుగ చేయాలని ఆకాంక్షించారు. రంజాన్ ఒక మహోత్తర సందేశాన్ని ప్రజలకు అందిస్తుందన్నారు. ఆ సర్వేశ్వరుని ఆదేశాలకు అనుగుణంగా రంజాన్ మాసంలో కఠోర ఉపావాస దీక్షను సాగించే ముస్లిమ్‌సోదరులు, బీదసాదల పట్ల చూపించే ఆదరణ మరువలేనిదన్నారు. రంజాన్ క్షమాగుణాన్ని ప్రభోదిస్తోందన్నారు. తద్వారా ప్రతి ముస్లిము దేవుని సన్నిహితమవుతారన్నారు. ఈ సమాసంలో ఉపవాసం. భక్తి, ధానధర్మాలు సీ ్వయ నియంత్రణను గుర్తు చేస్తాయన్నారు. సమస్త జన శ్రేయస్సు ఆశిస్తూ సాగించే పవిత్ర ప్రార్ధనలు అందరికి మంచిని కలిగిస్తాయన్నారు. ఖురాన్ ప్రభోదాలు తరతరాలుగా సమాజాన్ని మంచి మార్గంలోకి నడిపెందుకు మార్గ్గదర్శనం చేస్తున్నాయన్నారు. ఈ పవిత్ర రంజాన్(ఈద్ ఉల్ ఫీతర్) రోజున ప్రతి ఒక్కరి విశ్వాసాలను గౌరవిస్తామని, స్వచ్ఛత సౌభాతృతను కలిగివుంటామని ప్రతిన చేయాలన్నారు., కరోనా నియమావళిని పాటిస్తూ పండుగను జరుపుకోవాలని కోరారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్21,ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ట్వీటరు వేదికగాను, సీఎంవో కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారాను అల్లాహ్ దీవెనలతో రా ష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలన్నారు. కరోనా మహమ్మారి నుంచి బయటపడి ప్రతి ఒక్కరు ఆయురా రోగ్యాలలతో జీవించాలన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతలన కలయికే రంజాన్ మాసం విశిష్టత అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెల రోజుల పాటు కఠోర ఉపవాసదీక్షతో నిష్టగా అల్లాహును ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారన్నారు. సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు.

## వారం - వర్జ్యం

22-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కారి అశ్వని
విదియ ఉ.08-05; కృత్తిక రా.11-48
వర్జ్యం ఉ.11-33 ల 01-10
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**వృషభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మిథునం:** గృహ సౌఖ్యం. రుణాలు చేయాల్సి వస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ప్రతికూలతలుంటాయి. వృథా ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. వస్త్రాభరణాలు కొనుగోలు.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. అనుకోని ధన యోగం.

**వృశ్చికం:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబ ఖర్చులు అధికం. సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** శారీరక, మానసిక ఒత్తిడికి లోనవుతారు. ఉద్యోగులకు బాగుంటుంది.

**కుంభం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆర్థికాభివృద్ధి సంతృప్తికరం.

**మీనం:** వృత్తి ఉద్యోగాల్లో వ్యతిరేకతలు. మనోధైర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రిజిస్ట్రేషన్స్‌శాఖలో పలు సంస్కరణలు: సిఎం జగన్

విజయవాడ, ఏప్రిల్21, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో రిజిస్ట్రేషన్స్ శాఖలో ప్రజలకు పూర్తి స్థాయి పారదర్శక విధానంతో సేవలందించేందుకు సాంకేతికంగా పలు సంస్కరణలను తీసుకుని వస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్స్ శాఖలో ఇ-స్టాంపింగ్ సేవలను క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు. నూతన విధానాల వివరణాత్మక పత్రాన్ని ఆవిష్కరించారు. దీంతో రిజిస్ట్రేషన్స్ సేవలు సులభతరం అయ్యాయి. సీఎస్‌సీ కేంద్రాలు, స్టాంప్ అమ్మకందారులు, స్టాక్ హోల్డింగ్ బ్రాంచ్‌లు కలిపి మొత్తం 1400కు పైగా కేంద్రాల వద్ద సదుపాయం అందుబాటులో ఉంటుంది. మరో 1000కిపైగా కేంద్రాల వద్ద త్వరలో ఈసేవలు అందుబాటులోకి రానున్నట్లు సీఎం జగన్ తెలిపారు. కార్యక్రమానికి డిప్యూటీ సీఎంలు నారాయణస్వామి, కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, ఐటీ సలహాదారులు శేషిరెడ్డి, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ కమిషనర్, ఐజీ రామకృష్ణ, స్టాంప్ ్స, రిజిస్ట్రేషన్స్ డీఐజీ(గుంటూరు) జి.శ్రీనివాసరావు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సిఫార్సు లేఖలతో ఓ ఎమ్మెల్సీ 'వ్యాపారం'

నాలు పొందాడు. ఈయన పేరున ఉన్న సిఫార్సు లేఖను తిరుపతిలో ఉంటున్న పిఎ వేణు, కారుడ్రైవర్ దేగరాజు సమర్పించారు. ఈ లేఖపై మంజూరైన విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్ భక్తుల్లో ముగ్గురు రాలేదు. వారి పేరున ఇతరులను తనవెంట తీసుకెళ్ళాడు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో భక్తుల ఆధార్‌కార్డులు మార్ఫింగ్ చేసి ఈ అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. వెంటనే అక్కడే వున్న విజిలెన్స్ వింగ్ అధికారులు భక్తులను విచారణ చేశారు. విచారణలో 6విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లకు 1.05లక్షలు రూపాయలు వసూలు చేసినట్లు వెల్లడించారు. ఆ మొత్తాన్ని ఎమ్మెల్సీ కారుడ్రైవర్ దేగరాజుఅకౌంట్లో నగదు జమచేసినట్లు ఆధారాలతో తెలిపారు. ఈ సంఘటనతో ఎమ్మెల్సీ దర్శనాల దందా సంచలనంగా మారింది. తిరుమల 2టౌన్ పోలీసులు ఎమ్మెల్సీ షేక్‌షబ్జీని అదుపులోకితీసుకుని విచారణ చేపట్టారు. దర్శనాల దందా వ్యాపారంలో మొదటి నిందితుడిగా ఆయన పిఎ వేణుగోపాల్, రెండవ నిందితుడుగా డ్రైవర్ దేగరాజు, మూడవ నిందితుడుగా ఎమ్మెల్సీ షేక్‌షబ్జీపై 420,468,472 రెడ్‌విత్ 34 సెక్షన్ల క్రింద తదుపరి కేసు నమోదు చేసి వీరందరికీ 41ఎ క్రింద నోటీసులిచ్చి పంపారు. కాగా ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్న సిఫార్సు లేఖలు జారీ చేస్తూ వ్యాపారం చేస్తున్న మరో 16మంది వ్యవహారంపై టిటిడి విజిలెన్స్ వింగ్ దృష్టి సారించింది.

**శాసనమండలి సభ్యత్వం రద్దుచేయాలి:** తనకున్న విచక్షణా కోటాను దుర్వినియోగం చేసి, భక్తులకు అధిక ధరలకు వ్యాపారం చేసిన ఎమ్మెల్సీ షేక్‌షబ్జీ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దుచేయాలని టిటిడి బోర్డు మాజీ సభ్యుడు, బిజెపి అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై మండలి ఛైర్మన్ స్పందించి ఆయన సభ్యత్వాన్ని రద్దుచేయాలన్నారు.


మీకు సకల శుభములు,
అష్టైశ్వర్యాలు సిద్ధించుగాక,
ఈ..
అక్షయ తృతీయ
22 & 23
ఏప్రిల్, 2023
₹250* వరకు తగ్గింపు
గ్రాముకు, బంగారు ఆభరణములపై
₹2000 తగ్గింపు
ప్రతి కేజీ వెండి వస్తువులపై
₹10000 తగ్గింపు
ప్రతి క్యారెట్ డైమండ్స్‌పై
గోల్డ్ కాయిన్స్ లభించును
HUID హాల్‌మార్క్‌డ్ BIS బంగారు ఆభరణములు
సర్టిఫైడ్ డైమండ్ ఆభరణాలు
100 BUY BACK 925 స్టెర్లింగ్ వెండి వస్తువులు
మిలియన్‌లకు పైగా అలరించిన డిజైన్‌లు
ఆన్‌లైన్ షాపింగ్
LIVE వీడియో షాపింగ్
ఇంటినుండే షాపింగ్ అనుభవం
Shop online @ www.vaibhavjewellers.com
SCAN QR Code to shop online
విశాఖపట్నం, 0891 666 7777 | గాజువాక, 83677 34777 | గోపాలపట్నం, 91009 82377
అనకాపల్లి, 90320 77277 | పి.వి.ఎస్. ఎంపైర్, విజయనగరం, 83741 27711 | బొబ్బిలి, 08944 254 777
పార్వతీపురం, 08963 222 100 | శ్రీకాకుళం, 99897 63007 | కాకినాడ, ఫోన్: 0884 666 6640
రాజమహేంద్రవరం, ఫోన్: 0883 660 1777 | బాలాజీ రోడ్, తుని, ఫోన్: 99887 51777 | 91774 03000
MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED
#paramparavaibhavam
VAIBHAV®
JEWELLERS
Relationships, By Design

వార్త

ఏకాంతంలో ప్రతిభ అభివృద్ధి చెందినట్లే,
ప్రపంచపు రణగొణ ధ్వనుల మధ్య
వ్యక్తిత్వం ఎదుగుతుంది.

-గోథే

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు!

**పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్న అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. ఒక్కనిమిషం ఆలస్యమైతే పరీక్షలకు అనుమతించని లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న పాలకులు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ అక్రమాలకు, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను తొలగించడమేకాదు, క్రిమినల్ కేసులు పెట్టిప్రాసిక్యూట్ చేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే ఈ అక్రమాలు, అవకతవకలు నిరంతరంగా, నిరాటంకంగా జరిగిపోతూనే ఉంటాయి. ఇళ్లు, ఒళ్లు మరిచి రాత్రింబవళ్లు కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలు అంధకారం**

దామెర్ల సాయిబాబ

అయ్యవారు ఏంచేస్తున్నారంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారన్నట్టుగా ఉంది ఇంటర్మీడియేట్ బోర్డు వ్యవహారం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన విషయాలపై నిర్ణయాలు తీసుకోవడంలోనూ, పరీక్షల నిర్వహణలోనూ చివరకు ప్రశ్నపత్రాలు రూపొందించడంలోనూ ఇంటర్‌బోర్డు చేస్తున్న విన్యాసాలు అన్నీఇన్నీకావు. గుర్తింపులేని కాలేజీలు నడుస్తున్నా, మరికొన్ని నిబంధనలు పాటించకపోయినా, ఇంకొన్ని ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రశ్నలు రూపొందించడంలో పొరపాట్లు జరగడం, ఆతర్వాత వాటికి మార్కులు కలుపుతామని చెప్పడం ఆనవాయితీగా మారిపోయింది. చివరకు కీలకమైన ఎంసెట్ పరీక్షాపత్రాల్లో కూడా పొరపాట్లు జరుగుతున్నాయంటే ఏమనుకోవాలి? ఎవరిని నిందించాలి? మరొకపక్క మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు అంతగా సఫలీకృతులు కాలేపోతున్నారు. ఇదేదో తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతుందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో ఆరంభమై రానురాను పెరిగిపోతున్నది. లక్షలాది రూపాయలు ప్రభుత్వరంగంలో విద్యాబోధనకు వెచ్చిస్తూనే ఉన్నారు. అందుకు తగిన ఫలితాలు అందడం లేదు. పరీక్షావిధానంలో ఎన్ని మార్పులు, చేర్పులు చేశారో చెప్పలేం. ఒకసారి తప్పు జవాబుకు మైనస్ మార్కులంటారు. మరొకసారి మైనస్ మార్కులు విధానాన్ని తీసివేశామంటారు. ఇక అన్నింటికంటే అస్తవ్యస్తమైన ఈ పరిస్థితుల్లో వెయిటేజి మార్కులు వద్దు అని ఎందరో విద్యారంగ నిపుణులే ఎన్ని విధాలుగా చెప్పినా పట్టించుకోని పెద్దలు వెయిటేజి విధానాన్ని అమలుకు శ్రీకారం చుట్టారు. మళ్లీ ఇప్పుడు తాజాగా విద్యాసంవత్సరం పూర్తి అయిన తరువాత ఆకస్మికంగా వెయిటేజి విధానాన్ని శాశ్వతంగా ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారిచేశారు. ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలు పడిపోతున్నాయనే ప్రచారంతో ప్రైవేట్‌రంగం పుంజుకుంటున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెప్తున్నారు? ఎన్ని పోస్టులు ఎంతకాలం ఖాళీగా ఉన్నాయి? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం ఏమిటనేది అంచనావేసి అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షణ యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. ప్రధానంగా ఇంటర్మీడియేట్ విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. పాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు ఇంటర్ విద్య ఒక వారధిలా పనిచేస్తుంది. ఈస్థాయిలోనే ఇంటర్ విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారు. ఈ విధానంలో ఎన్ని మార్పులు చేశారో, మరెన్నిసార్లు సవరణలు చేశారో చెప్పలేం. ఇప్పుడు తాజాగా ఎంసెట్ మార్కులకు ఇరవైఐదు శాతం ఇంటర్ మార్కులు వేయిటేజిని కలిపే విధానాన్ని రద్దు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఎంసెట్ మార్కులకు డెబ్బైఐదు శాతం వెయిటేజి ఇంటర్‌లోనే భాషేతర సబ్జెక్టుకు అంటే ఆరువందల మార్కులకు ఇరవైఐదు శాతం వెయిటేజి ఇచ్చి ర్యాంకు కేటాయించేవారు. ఇక ఈసారి నుంచి ఇంటర్ మార్కులతో సంబంధం లేకుండానే ఎంసెట్ స్కోరును మాత్రమే పరిగణనలోకి తీసుకునే విధంగా జీవో జారీచేశారు. కరోనా కారణంగా గత మూడు సంవత్సరాలుగా ఇంటర్ వెయిటేజిని తొలగించారు. అయితే ఇప్పుడు దాన్ని శాశ్వతంగా రద్దుచేస్తూ గతంలోని జీవోను సవరిస్తూ తాజాగా విద్యాశాఖ కార్యదర్శి జీవో నెం.18ని జారీచేశారు. వాస్తవంగా ఎంసెట్‌కు ఇంటర్‌మార్కులను వేయిటేజి కింద కలిపే విధానం పట్ల అప్పట్లోనే తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అయినా 2008లో మొదటిసారిగా ఇంటర్మీడియేట్ మార్కులను వేయిటేజిగా కలిపారు. అప్పటి నుంచి ఇంటర్మీడియేట్ పరీక్షలకు గతంలో లేని ప్రాధాన్యత సంతరించుకున్నది. ప్రైవేట్ కాలేజీల ప్రాబల్యం పెరిగిపోయింది. ఎంసెట్‌లో కేవలం ఒకటి, రెండు మార్కుల తేడాతో వందల ర్యాంకులతో వెనుకబడిపోయి మెడిసిన్, పేరు మోసిన కాలేజీల్లో ఇంజినీరింగ్ చదివే అవకాశం కోల్పోయిన విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఎంసెట్ అనేది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే అత్యంత కీలకమైంది. దీనితో ఇంటర్

## ఒక్క మాట

మార్కుల వేయిటేజి కలిపే విషయంలో ఆనాడే కుప్పలుతెప్పలుగా అభ్యంతరాలు వచ్చాయి. అసలు ఎంసెట్ పరీక్షనే తీసివేయాలనే వాదన కూడా బయలుదేరింది. అంతకు ముందు లాగానే కేవలం ఇంటర్మీడియేట్ మార్కుల ఆధారంగా ప్రొఫెషనల్ కోర్సులో అడ్మిషన్ ఇవ్వాలని మరికొందరు డిమాండ్ చేశారు. అయితే ఈ వేయిటేజి ఇవ్వడం వల్ల అరకొర వసతులతో బోధనా సిబ్బంది కొరతతో ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో చదువుతున్న విద్యార్థులు నష్టపోతారని ఆనాడు ఎందరో నిపుణులు ఎన్ని రకాలుగా చెప్పినా పట్టించుకోలేదు. అనేక తర్జనభర్జనల అనంతరం ఈ విషయంలో అభిప్రాయసేకరణ కోసం ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ఒక కమిటీని అప్పటి పాలకులు నియమించారు. ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ముఖ్యమైన కేంద్రాల్లో సమావేశాలు పెట్టి అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. అసలు గతంలో జరుగుతున్నది పరిశీలిస్తే ప్రొఫెషనల్ కోర్సుల్లోకి ప్రవేశం ఇంటర్మీడియేట్ లేదా ఆనాడు ఉన్న పీయూసీ లేక మల్టీపర్పస్ పాఠశాలలో పన్నెండోతరగతి పాస్‌అయిన విద్యార్థులకు వారి మార్కులను బట్టి నేరుగా సీట్లు కేటాయించేవారు. కానీ రాను రాను ఆ పరీక్షల నిర్వహణ కష్టంగా మారడం, కాపీయింగ్‌ను నిరోధించలేకపోవడంతో ఆనాడు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ పరీక్షలకు అప్పటికే రెండువేలకు పైగా కేంద్రాలుండగా ఎంసెట్ కేవలం మూడువందల కేంద్రాలకు కుదించారు. అందువల్ల పర్యవేక్షణ పకడ్బందీగా ఉంది. అవకతవకలకు అవకాశం లేకుండా ఉంటుందని భావించారు. కొన్ని ప్రైవేట్ యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి రాజకీయ జోక్యంతో వేయిటేజి విధానాన్ని అమలులోకి తీసుకువచ్చారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఎంసెట్ పరీక్షల్లో కూడా ఇప్పటివరకు ఒక్కసారి కూడా తప్పులు లేకుండా పరీక్షాపత్రాలను రూపొందించలేకపోయారంటే నిర్వాహకుల సామర్థ్యం అర్థం చేసుకోవచ్చు. ఇక లీక్‌ల గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో. ఒక యేడాది అయితే పేపర్లకు పేపర్లే అమ్ముకున్నారు. మరొకసారి పేపర్లు రూపొందించిన ఆ ప్రొఫెసరే అమ్ముకొని పట్టుబడ్డాడు. మొన్న 2016లో తెలంగాణలో మెడికల్ విద్యకు జరిగిన పరీక్షల్లో ప్రశ్నపత్రాలు సంపాదించి ర్యాంకులు సాధించిన కొందరు ప్రబుద్ధులు బయటపడ్డారు. ప్రభుత్వం సిఐడి దర్యాప్తునకు ఆదేశించింది. పోలీసులు ఆగమేఘాల మీద రంగంలోకి దిగి లీకులకు మూలకారకుడైన వ్యక్తిని అరెస్టు చేశారు. ఇంటర్మీడియేట్ పరీక్షాపత్రాలు లీక్ అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఆ కేసులన్నీ ఏమయ్యాయో, ఎవరి మీద చర్యలు తీసుకున్నారో ఇప్పటికీ తెలియదు. ఇక ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి. ప్రాక్టికల్స్ పరీక్షల్లో కొన్ని ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు వస్తున్న మార్కులను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఇంటర్మీడియేట్ స్థాయిలో నిర్ణయాలపై కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఎంత బలంగా ప్రభావం చూపుతున్నాయో జరిగిన, జరుగుతున్న సంఘటనలు పరిశీలిస్తే అర్థమవుతుంది. గుర్తింపులేని ఇంటర్మీడియేట్ కాలేజీలు యేళ్లతరబడి కొనసాగుతున్నాయంటే అర్థం చేసుకోవచ్చు. వీటన్నింటికి ప్రభుత్వపరంగా బాధ్యులైన అధికారులపై చట్టపరంగా పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడం వల్లనే పరిస్థితి అంతకంతకు దిగజారుతున్నది. గతంలో ఒకసారి ఇంటర్మీడియేట్ పరీక్షాపత్రాలకు సంబంధించి అప్పటి విద్యాశాఖమంత్రి ముద్దు కృష్ణమనాయుడు రాజీనామా చేయగా, పదోతరగతి ప్రశ్నపత్రాలకు సంబంధించి రామచంద్రరావును మంత్రి పదవి నుంచి తప్పించారు. కానీ ఈ పరీక్షల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తున్న అధికారులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. ఒక్కనిమిషం ఆలస్యమైతే పరీక్షలకు అనుమతించని లాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న పాలకులు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ అక్రమాలకు, నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను తొలగించడమేకాదు, క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే ఈ అక్రమాలు, అవకతవకలు నిరంతరంగా, నిరాటంకంగా జరిగిపోతూనే ఉంటాయి. ఇళ్లు, ఒళ్లు మరిచి రాత్రింబవళ్లు కష్టపడి చదివే విద్యార్థుల జీవితాలు అంధకారం అవుతాయి. ●

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన!

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపుఆజ్ఞా ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతున్నదేమోననిపిస్తున్నది. యజమానులు లేని సమయంలో వారి పిల్లలను తీసుకువెళ్లి వారిని చూపి భిక్షాటన చేస్తున్న సంఘటనలు పలువురిని కలచివేస్తున్నాయి. అసలు సమాజం ఎటువైపు పయనిస్తున్నది. చివరకు ఎటుదారితీస్తున్నది తదితర అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులు కావడంతో వారిసంవత్సరం వయసు ఉన్నబాబును ఇంటివద్ద ఒక పని మనిషికి అప్పగించి కార్యాలయాలకు వెళ్లితే ఆ పనిమనిషి బాబును తీసుకువెళ్లి సికింద్రాబాద్ స్టేషన్ వద్ద రోడ్డుపై పడుకోబెట్టి భిక్షాటన చేసిన సంఘటన చర్చనీయాంశమైంది. ఆ పనిమనిషిని గుర్తించిన ఆ పసికందు తండ్రి స్నేహితుడు ఒకరు ఫోన్ చేయడంతో సంఘటన వెలుగుచూసింది. హైదరాబాద్ నగరంలోనే కాదు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. భిక్షాటనే వృత్తిగా జీవనం సాగించేవారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనకు మించిన లాభసాటిగా ఉండే వ్యాపారం మరొకటి లేదని చెప్పొచ్చు. అందుకే ఈవృత్తిలోకి దిగేవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు, వదిలిపెట్టరు. కాకపోతే ప్రారంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, గౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా అవి త్యాగం చేయగలిగితే, పట్టించుకోకపోతే ఇంతకుమించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధివంచనకు గురై అంగవికలురై మరే పనిచేయలేక, పొట్టగడవక, నా అనేవారు లేక భిక్షాటన వైపు మొగ్గుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూత నివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. సాటి మానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దాన్ని ఆసరాగా చేసుకొని కాళ్లుచేతులు అన్ని సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేయడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్నపిల్లలను సైతం ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాలవారీగా భిక్షాటన చేసే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రదేశాల్లో తానుతప్ప మరొకరు భిక్షం ఆడుక్కోరాదని నిషేధం విధిస్తున్నారు. దీంతో భిక్షగాళ్ల మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు ఈసంఖ్య పెరిగిపోతున్నది. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ప్రార్థనామందిరాల ప్రాంగణాలు, ఒక్క చోట అనేమిటి అడుక్కోవడానికి వీలైన ప్రతిచోటు వీరితో నిండిపోతున్నది. వీరివల్ల చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహన చోదకులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముందు, వెనుక చూడకుండా ఒక్కసారిగా వాహనాలకు అడ్డంపడుతున్నారు. కదులుతున్న వాహనాల్లో చేతులు చాస్తున్నారు. ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. వీరివెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికిదొరక్క అల్లాడుతున్న రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకు ఈ ముఠాలు వెళ్లి అక్కడ నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకువస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతోఇంతో ముట్టచెప్పి మూడు నెలలు కాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దింపుతున్నారు. ఇలా ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున యాచకులు తెలుగు రాష్ట్రాల్లోకి చేరుకుంటున్నారు. అంతపెద్దఎత్తున ఎందుకు తరలివస్తున్నారంటే ఆ రాష్ట్రాల్లో భిక్షాటనఅంత లాభదాయకంగా లేదని, ముఖ్యంగా ఇక్కడి ప్రజలు ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని యాచకులే పోలీసు అధికారులతో ఎన్నోసార్లు చెప్పారు. పైగా పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలులో ఉంది. తెలుగు రాష్ట్రాల్లో లేదని కాదు. ఏనాటినుంచో అమలులో ఉన్నట్లు రికార్డులు రాసుకుంటున్నారు. హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. 1970 నుంచే ఆకోణంలో ప్రభుత్వం ఆలోచనకు శ్రీకారంచుట్టింది. 1977లో భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. (ఏపీయాక్ట్ నెం.12/77) ఆతర్వాత దాన్ని పట్టించుకోకపోవడం, అమలుచేసే విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు. న్యాయస్థానాలు కూడా ఈవృత్తిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ భిక్షాటనను నియంత్రించే సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వమే గతంలో ఒకసారి బహిరంగంగానే విజ్ఞప్తిచేసింది. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శినేతృత్వంలో రాష్ట్రస్థాయి కమిటీని కూడా ఏర్పాటుచేసి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. జిల్లాస్థాయిలో కూడా కమిటీని ఏర్పాటు చేశారు. అన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టంచేసి అమలు చేసేందుకు శ్రీకారంచుట్టాలి. అలాగే మరోదారిలేక యాచకులు అయినవారి సంక్షేమాన్నికూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రజాస్వామ్యం అంటే చర్చ ద్వారా జరిగే ప్రభుత్వం. ప్రజలు మాట్లాడకుండా నీవు పరిపాలించినప్పుడు అది శక్తివంతమైన ప్రభుత్వం అవుతుంది.



అట్లీ

ఏ పాలనా విధానమైతే ప్రజల నిత్యజీవితంలో అతి తక్కువగా జోక్యం చేసుకుంటుందో అదే ఉత్తమ ప్రభుత్వం.



జెరిమి బెంథామ్

## ప్రజావాక్కు



### ఎవరిని నమ్మాలి?

రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆర్థిక పరిస్థితి భేషుగ్గా ఉందని, తలసరి ఆదాయం పెరిగిందని, పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ వేదికల మీద నుంచి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. మరోవైపురాష్ట్రప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఖజానాలో నిధులు లేవని చేతులెత్తేశారు. జగనన్నే మా భవిష్యత్తు అంటూ ఇంటింటికి స్టిక్కర్లు అంటిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు బటన్ నొక్కి రోజులు గడుస్తున్నా ఖాతాలోడబ్బులు పడలేదని లబ్ధిదారులు లబోదిబోమంటూప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మాకే జీతాలు, బకాయిలు రాలేదంటూ ఉద్యోగులు ముక్తసరి సమాధానాలతోసరిపెడుతున్నారు. ఇకప్రజలుఎవరిని నమ్మాలి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వైద్యసదుపాయాలు కల్పించాలి

తెలంగాణరాష్ట్రంలో బాసర, యాదగిరిగుట్ట, ధర్మపురి, వేములవాడ, కాళేశ్వరం, ఆలంపురం భద్రాచలం, బీచ్‌పల్లి కొండగట్టు, మద్దిమడుగు, ఉమామహేశ్వరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. అందువలన భక్తులకు జబ్బు చేస్తే ఇబ్బందులు రాకుండా పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలి. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### పరిశోధనకు విద్యార్థులు దూరం

ఉన్నతవిద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారత స్థాయిలో ఉన్నత విద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది. పిహెచ్‌డి చేసిన వారికి సరైన ఉద్యోగ అవకాశాలు లేనందువల్ల ఈ కోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ కోర్సు పూర్తి చేసిన వారు నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పలు విశ్వవిద్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. ఒకప్పుడు పిహెచ్‌డి సాధించడంగొప్ప గౌరవంగా భావించేవారు. ఇప్పుడు గౌరవంతోపాటు ఉపాధి కూడా ముఖ్యమైన భావనలో యువత ఉండటం వల్ల పరిశోధన చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టెండర్లు వేయడం అవసరమా?

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు పలుపనులు, సేవల కోసం పదేపదే టెండర్లువేస్తున్నా గుత్తేదార్లు ముందుకు రావడం లేదు! గతప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి చూడలేదు. మరోవైపు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని గుత్తేదార్లు కోర్టులకు పోవడం, ఆందోళనకు దిగడం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యకార్యదర్శి చావుకబురు చల్లగా చెప్పినట్లు రాష్ట్ర ఖజానా నిండుకుందని చెప్పారు. ఇక ప్రభుత్వం టెండర్లు వేయడం, ఎవరూ ముందుకు రాలేదని పత్రికల్లో వార్తలు రావడం ప్రభుత్వానికే తలవంపులు. టెండర్ల ప్రక్రియను ఆర్థిక పరిస్థితి మెరుగుపడేవరకు నిలిపివేయడం ఉత్తమం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జడలు విప్పుతున్న కరోనా

జాగ్రత్తలకు తిలోదకాలిచ్చి విచ్చలవిడిగా తిరుగుతున్న ప్రజలు మూల్యం చెల్లించుకోక తప్పదు. దేశంలో జనాభాతో పాటు కరోనా కూడా పోటీగా పెరగడం గమనించదగిన విషయం. దేశంలో కొత్త కేసులు పదివేలు దాటిందనే కేంద్ర ఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. అధికారంకొరకు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకొంటు న్నారు. ఇంకా ప్రజా సంక్షేమం ఎక్కడా? కరోనా వ్యాపించకుండా బూస్టర్ డోస్లు వేసుకున్నా జాగ్రత్త సూచనలు పాటించకుండా ఉంటే మరోసారి లాక్‌డౌన్ తప్పదు. తస్మాత్ జాగ్రత్త.

-జి.కృష్ణా, ముస్తాబాద్, కృష్ణాజిల్లా

### వృద్ధులకు ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మన దేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులుచేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా ఛీత్కారాలకు గురవడం బాధాకరం. ఇక గ్రామీణ వృద్ధుల జీవితాలు గాలిలో దీపం చందాన తయారయ్యాయి. వృద్ధులకునిత్యావసరాలుతీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి. వృద్ధాశ్రమాలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలి. వారికి సరైన సౌకర్యాలు కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

# పది పరీక్షలు నేర్పుతున్న పాఠాలు!

తండ ప్రభాకర్‌గౌడ్


పది పరీక్షల పేపర్లు లీకేజీనా, మాల్ ప్రాక్టీసా అన్న మీమాంస ప్రక్కకు పెడితే సాధారణంగా జరగాల్సిన బోర్డు పరీక్షలు ఎందుకింత గందరగోళానికి దారితీసాయి? ఇన్విజిలేటర్ల సస్పెన్షన్ నుండి ప్రతిపక్ష నాయకుల అరెస్టు వరకు పరిస్థితులు దారితీయడానికి కారణమెవరు? చూచిరాత పోటీల్లా మారిన టెన్త్ ఎగ్జామ్స్ అవసరమా? ఎస్ఎస్‌సి పరీక్షలు రద్దు చేయాలా? ఇలా అనేక ప్రశ్నలు నేడు చర్చకువస్తున్నాయి. నిజానికి పది పరీక్షలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రహసనంగా మారాయి. అవాంఛనీయ ఉత్తీర్ణత శాతాన్ని నిజమైన ప్రగతిగా భావిస్తున్నారు. ఇంటర్ విద్యావ్యాపారాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో అధికారులు నూరుశాతం ఫలితాలు సాధించాలని టీచర్లను ఆదేశాలు ఇస్తున్నారు. ఎవరికి వారు మా జిల్లా ఫలితాల్లో తొలిస్థానాల్లో నిలవాలని చూస్తున్నారే కానీ పరీక్షల నిర్వహణలో ప్రమాణాల జోలికి వెళ్లడం లేదు. పేరుకు సీసీ కెమెరాలు పెట్టినా అవి కేవలం సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ రూపంలో మాత్రమే ఉంటాయి. విద్యార్థుల రూమ్‌లో జరిగే చూచిరాతను నిరోధించే మార్గాలు అన్వేషించడం లేదు. కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా అన్ని రూమ్‌లలో కెమెరాలు పెడితే గతంలో తల్లిదండ్రులే వద్దనిఆందోళనలు చేశారు. దాంతో ప్రభుత్వం అవి కూడా తీసేసింది. పది పరీక్షలు జరుగుతున్న తీరు పాఠశాల విద్యపట్ల గత కొంతకాలంగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువుటద్దమని చెప్పవచ్చు. ప్రధానంగా విద్యాపర్యవేక్షణ, తనిఖీ రాష్ట్రంలో పడకేసింది. ఒక జిల్లాలో విద్యాపర్యవేక్షణకు ఆయువుపట్టయిన జిల్లా విద్యాశాఖాధికారి పోస్టులు సంవత్సరాలుగా ఇంఛార్జీలతో నెట్టుకొస్తున్నారు. ఐదు నుండి ఆరు మండలాలకు ఒక మండల విద్యాశాఖాధికారిగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులను ఇంఛార్జీలుగా నియమించారు. దీనివల్ల హైస్కూల్‌లో పర్యవేక్షణ లేక విద్యాప్రమాణాలు పడిపోతున్నాయి. సీనియర్ టీచర్ హెచ్ఎమ్ బాధ్యతలు, కాంప్లెక్స్ పరిధిలో 20కి పైగా స్కూళ్లపర్యవేక్షణ చూసేసరికి అతని సబ్జెక్టు వెనుకబడిపోవడం జరుగుతోంది. అనేక హైస్కూళ్లలో సబ్జెక్టుటీచర్లు లేక ప్రాథమికపాఠశాలల్లో చెప్పే టీచర్లను సర్దుబాటుచేశారు. వీరికి విషయ నైపుణ్యం తక్కువ కావడం వల్ల ఫలితాలపై ప్రభావం పడుతోంది. 2006-07 సక్సెస్ ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాక ఐదు వరకు తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థిని ఆరులోకిఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం కల్పించారు. దీనివల్ల ప్రతి తరగతిలో 50 నుండి 60 శాతం విద్యార్థులు కనీసం పాఠ్యపుస్తకం చద వలేని స్థితిలోఉంటున్నారు. ఇక వీరికిఅందులోని విషయజ్ఞానం అర్థమై సొంతమాటల్లో ఇంగ్లీషులో రాయాలంటే రాయలేకపోతున్నారు. వీరి బాధను ఎవరు అర్థంచేసుకోవడంలేదు. వీరు భవిష్యత్తులో పోటీలోనిలిచే అవకాశాలు తక్కువ. అక్కడికక్కడ కొడిగట్టిన దీపంలా మిగిలిన తెలుగుమీడియం విద్యార్థుల న్యూనతాభావానికిలోనై చదువు వెళ్లదీస్తున్నారు. మన ఊరు, మనబడి కింద అభివృద్ధి ప్రారంభించినా జరగాల్సిన నష్టంజరిగిపోయింది. ప్రభుత్వం రేషనలైజేషన్‌తో మార్పులకు శ్రీకారం చుట్టాలి. జిల్లా పరిషత్ గురుకుల పాఠశాలలుగా ప్రస్తుత హైస్కూళ్లను మార్పుచేయాలి. ప్రతిమండలానికి రెండునుండి మూడు జెడ్‌పి హైస్కూళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్‌చేయాలి. పాఠశాల విద్యలో కెజి నుండి పిజివరకు ఇంచార్జీ అధికారులు అనేవ్యవస్థను తక్షణమే రద్దుచేయాలి. హైస్కూల్ హెచ్‌ఎం, ఎమ్ఇఒ పోస్టులను భర్తీచేయాలి. అడ్మిషన్లు, టిసిలు, పరీక్షలు తరగతి గదిబోధన పర్యవేక్షణకు మెరుగైన విధానాలుప్రవేశపెట్టాలి. 1 నుండి 10తరగతుల వరకు అన్నిపరీక్షలు సీసీకెమెరాల పర్యవేక్షణలోనే జరిగేలా చేయాలి. ●

# ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించలేరా?



డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాసవర్మ

ఎన్నో తరాలుగా ప్రకాశం జిల్లా ప్రాంత ప్రజల్ని ఫ్లోరోసిస్ వ్యాధి పట్టి పీడిస్తోంది. తాగునీటిలో మితిమీరిన ఫ్లోరైడ్ చేరి ఆ నీటిని తాగిన ప్రకాశం జిల్లా వాసులు ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం ప్రజలు దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. యాభై యేళ్లు కూడా నిండకుండానే కాళ్లూచేతులు పనిచేయక సత్తువ లోపించి ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల్లోని ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. భూమిలోని నీళ్లల్లో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉండటం వల్ల అవసరమైన దానికన్నా ఎక్కువ మోతాదులో ఫ్లోరైడ్ నీరు తాగిన వారి శరీరంలో చేరుతూ ఉంటుంది. తాగేనీటిలో ఫ్లోరైడ్ శాతం 1.5 పిపిఎం మించితే ప్రమాదకరమని భారతీయ ప్రమాణాల సంస్థ పేర్కొంటోంది. అయితే ప్రకాశంజిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఇది 1.5 పిపిఎం నుంచి 14 పిపిఎం వరకు ఉంది. ప్రకాశం జిల్లాలోని కొండపి, కనిగిరి, మార్కాపురం, సంతనూతలపాడు తదితర నియోజకవర్గాల్లోని చాలా ప్రాంతాల్లో ఫ్లోరైడ్ బాధిత ప్రజల పరిస్థితి దారుణం. ఈ నేపథ్యంలో 1995లో అప్పటి ముఖ్యమంత్రి విజయ భాస్కరరెడ్డి హయాంలో ప్రకాశం జిల్లా ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు నీరందించేందుకు వెలిగొండ ప్రాజెక్టు రిపోర్టును తయారు చేశారు. ఈ ప్రాజెక్టు రిపోర్టు ప్రకారం కృష్ణా నదిపై ఉన్న శ్రీశైలం రిజర్వాయరు నుండి 10.7 టిఎంసిల నీటిని మూడువేల క్యూసెక్కుల డిశ్చార్జ్ సామర్థ్యంతో ఏడు మీటర్ల వ్యాసం గల సొరంగం ద్వారాను అక్కడ నుండి కాలువ ద్వారా సుంకేశుల, గొట్టిపడియ, కాకర్ల వద్ద ఆనకట్టల నిర్మాణం ద్వారా ఏర్పడే నల్లమల జలాశయానికి తీసుకువెళ్లడానికి ప్రతిపాదించారు. ఆ తర్వాత ఎన్టీఆర్ అధికారంలోకి రాగా ఆయననుండి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు ఈ మొదటి దశ నిర్మాణానికి 1996 మార్చి 5న శంకుస్థాపన చేశారు. కానీ అప్పటి నుంచి 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయే వరకు కనీసం ప్రాజెక్టు పనులు కూడా మొదలుపెట్టకుండా కేవలం చంద్రబాబు శంకుస్థాపనకే పరిమితమయ్యారు. అయితే 2004లో అధికారంలోకి వచ్చిన డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా రెండు దశలతో కూడిన వెలిగొండ ప్రాజెక్టును చేపట్టేందుకు నిర్ణయించారు. దీని ప్రకారంపైన చెప్పిన మొదటి దశతోపాటు రెండో దశలో 8,582 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో 9.2 మీటర్ల వ్యాసంతో మరోసొరంగం నిర్మించడానికి ఈ జంట సొరంగాల ద్వారా మొత్తం 43.5 టిఎంసిల కృష్ణానది నీటిని కొల్లం వాగు సమీపంలో శ్రీశైలం రిజర్వాయరు నుండి సొరంగాల ద్వారా నల్లమల జలాశయంలోనికి అక్కడి నుండి తీగలేరు, గొట్టిపడియ, తూర్పుమెయిన్ కెనాల్స్ ద్వారా ప్రకాశంజిల్లా పశ్చిమ ప్రాంతంతో పాటునెల్లూరు, కడపజిల్లాలకు తరలించడానికి నిర్ణయించి వెలిగొండ ప్రాజెక్టుకు 2004 అక్టోబరు 27న డా.వై.ఎస్ రాజశేఖర్



రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు ప్రాంతాల్లో 4,472 లక్షల ఎకరాలకు సాగునీరందించడం తోపాటు 14,800 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలతోపాటు మొత్తం 15.25లక్షల మందికి తాగు నీరు అందించేందుకు నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్టు సాంకేతికంగా అత్యంత సంక్లిష్టమైనది. ఈ ప్రాజెక్టులో ఏడుమీటర్ల వ్యాసం గల సొరంగం పొడవు 18.798 కిలోమీటర్లు కాగా 9.2 మీటర్ల వ్యాసం గల సొరంగం పొడవు 18.787 కిలోమీటర్లు. ఈ రెండు సొరంగాలు కూడా నల్లమల కొండల లోపలనుండి సాగి నల్లమల సాగర్ రిజర్వాయరుకు నీటిని చేరుస్తాయి. ఈ టన్నెల్‌పైన ఉన్న వెలుగొండల్లోనే రాజీవ్‌గాంధీ వన్యప్రాణి అభయారణ్యం ఉంది. కాలువలు సొరంగాల ద్వారా తవ్వటం వల్ల ఈ అభయారణ్యానికి ఎటువంటి ఇబ్బంది లేకపోయినా ఈనిర్మాణ క్రమంలో వెలుగొండల్లో పర్యావరణానికి ఎటువంటి ముప్పులేకుండా ప్రాజెక్టును నిర్మించవలసి ఉంది. ఇన్ని జాగ్రత్తల మధ్య ఎట్టకేలకుప్రాజెక్టు పనులను వైఎస్సార్ ప్రభుత్వం 2005 అక్టోబర్‌లో ప్రారంభించింది. అయితే ఈ సొరంగాలు తవ్వేక్రమంలో మట్టి, సుద్దరాయితోపాటు అత్యంత గట్టిదనంతో కూడిన రాయి ఉండటం వల్ల సొరంగ మార్గ నిర్మాణంలో అనేక సాంకేతిక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అయినా సరే డా.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం మరింత పట్టుదలతో పనులను ముందుకు తీసుకెళ్లింది. టన్నెల్ తవ్వడానికి జర్మనీ నుండి అత్యంత ఆధునిక టెక్నాలజీతో కూడిన టన్నెల్ బోరింగ్ మెషిన్ (టి.బి.ఎమ్)ను రప్పించి ఒకటవ టన్నెల్ పనులను 2008లో మొదలుపెట్టారు. ఆ తర్వాత అమెరికా నుండి మరో టి.బి.ఎమ్‌ను రప్పించి 2009లో రెండవ టన్నెల్ తవ్వకం మొదలుపెట్టారు. అయితే తరువాత వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశాయి. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే నాటికే ఏడు మీ.వ్యాసం గల సొరంగం 11,568 కిలోమీటర్లమేర 9.2మీ.వ్యాసం గల సొరంగం 8,767 కిలోమీటర్ల పూర్తయిపోయింది. ఆయన హయాంలోని ఐదేళ్లకాలంలో కేవలం టన్నెల్-1లో 4.33 కిలోమీటర్లు, టన్నెల్-2లో 2.35 కిలోమీటర్లు మాత్రమే తవ్వగలిగారు. చంద్రబాబు హయాంలో వెలిగొండ ప్రాజెక్టుపై నిరంతరం సమీక్షలు చేయడం తప్ప ప్రాజెక్టులో పనుల్లో మాత్రం ఏమాత్రం పురోగతి సాధించలేకపోయారు. 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు వెలుగొండను 2016 కల్లా పూర్తి చేస్తామని చెప్పారు. మళ్లీ 2017 డిసెంబర్ కల్లా తొలిదశ ద్వారా నీరందిస్తామన్న చంద్రబాబు చెప్పినట్టు చేయలేకపోగా 2019లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందే ప్రాజెక్టు ద్వారా నీళ్లందిస్తామని మళ్లీ చెప్పుకున్నారు. కానీ ఇలా చంద్రబాబు తన ఐదేళ్లపదవీ కాలమంతా ప్రజల్ని మభ్యపెట్టి కాలం వెళ్లబుచ్చటం తప్ప అయిన హయాంలో ప్రాజెక్టుపనులు ముందుకు సాగలేదు. వై.ఎస్.జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే టన్నెల్స్ మిగిలిన పనులకు రివర్స్ టెండరింగ్ ద్వారా బిడ్‌లను ఖరారుచేసి రూ.62 కోట్లను ఆదా చేయగలిగింది. టన్నెల్-1లో మిగిలిన 2.90 కి.మీ తవ్వి మొదటి టన్నెల్ పనులు రికార్డు సమయంలో పూర్తి చేయగలిగారు. ఇక 9.2మీ. వ్యాసంగల రెండో టన్నెల్‌లో5.92 కి.మీ పూర్తి చేశారు. ఇక మిగిలిన 1.75 కి.మీ సొరంగాన్ని, ఇతర పనులను ఈ యేడాది అక్టోబర్ చివరి కల్లా పూర్తిచేసి మొదటి టన్నెల్ ద్వారా 3వేల క్యూసెక్కుల నీరు, రెండోటన్నెల్ ద్వారా 8,582 క్యూసెక్కులనీటిని విడుదలచేసే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్టు పనులు చేస్తున్నారు. ప్రాజెక్టుప్రారంభానికి ఎటువంటి ఇబ్బందిరాకుండా ఉండేందుకు రూ.1365 కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిమిత్తం జగన్ ప్రభుత్వం గత యేడాది నిధులను ఖర్చు చేసింది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

22-4Pg4 :Layout 1 4/22/23 12:35 AM Page 1







రంజాన్ సందర్భంగా నగరంలోని పలు మసీదులు విద్యుత్ కాంతుల వెలుగులతో అలంకరించారు. శనివారం మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## మా నిర్ణయంలో ఎటువంటి మార్పు లేదు

అంతా ఆ ఇద్దరు ఏఈఓలు ఆడింది ఆట.. పాడింది పాట ...



సింహాచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి (నిజరూపదర్శనం)చందనోత్సవం రోజున అంతరాలయం దర్శనాలు నిలిపివేయడం ద్వారా సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం అందించవచ్చునని అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ దేవస్థానం పాలకమండలి సభ్యులు జిల్లా కలెక్టర్‌కు, ఈవో (ఇన్‌చార్జ్) త్రినాధరావుకు లేఖను అందజేశారు. చందనోత్సవం కో- ఆర్డినేటర్ మీటింగ్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవదాయశాఖ మంత్రి కోట్టు సత్యనారాయణ సామాన్య భక్తుల దర్శనాలపై చేసిన సూచనలను అభినందిస్తున్నట్టు బోర్డు సభ్యులు లేఖలో ప్రస్తావించారు. వ్యవస్థాపక ధర్మకర్తల, ప్రముఖులకు అంతరాలయం దర్శనం కల్పించి మంత్రి వర్యులతో సహ ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చేవారందరికి భోగమండపం వరకు మాత్రమే అనుమంతిచి ఇతరులకు మార్గదర్శకంగా నిలవాలని కోరుకుంటున్నట్టు సభ్యులు లేఖలో కోరారు. మాటలకు చేతలకు తేడాలు తప్పవని అందరికి తెలిసినా, సామాన్య భక్తులకు సులభతంరగా నిజరూపదర్శనం అవ్వాలంటే పారద్శకతతో విధానాలు అనుసరించే మీరు (ఈఓ) మా తీర్మాణాన్ని ఆమోదిస్తారని ఆశిస్తున్నమంటూ బోర్డు సభ్యులు లేఖలో ప్రస్తావించారు. ట్రస్టుబోర్డు సభ్యులు లేఖ దేవస్థానంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రులను సైతం మిగతా7లో

## ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ ద్వారా అవుట్బాండ్ కార్గో స్వీయ నిర్వహణకు ఆమోదం



జగదాంబ, ఏప్రిల్ 21,ప్రభాతవార్త

విశాఖ విమానాశ్రయంలో ఇండిగో-రెగ్ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ ద్వారా అవుట్బాండ్ కార్గో స్వీయ నిర్వహణకు మార్చి 31న ఆమోదం కోసం పెట్టిన నివేదికకు ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ ద్వారా అవుట్బాండ్ కార్గో స్వీయ నిర్వహణ కోసం విమానాశ్రయంకు ఆమోదం వచ్చింది. నిబంధన 42 ప్రకారం విమానాల తనిఖీ కమిటీ సిఫార్సు ఆధారంగా (సెక్యూరిటీ నియామకాలు, 2011, అవిసిఇసి ఆర్డన్ నెం.11/2015లో వివరించిన విధానం, సంతకం చేయబడిందని అవుట్బాండ్ కార్గో స్వీయని ర్వహణ కోసం ఎయిర్‌క్రాఫ్ట్ సెక్యూరిటీ రూల్ 25, 37,2011 విశాఖపట్నం విమానాశ్రయంలో ఇంటర్లోబ్ ఏమియేషన్ లిమిటెడ్ (ఇండిగో) సిఫార్సు చేసిన విధంగా స్టాండింగ్ మిగతా7లో

## అనకాపల్లి-పూడిమడక రోడ్డును ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

**రూ. 230 కోట్లతో అనకాపల్లి - అచ్చుతాపురం రహదారి నిర్మాణం - అనకాపల్లిలో ప్రధాన రహదారుల అభివృద్ధి**

అనకాపల్లి, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త)

అనకాపల్లి పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు పట్టణంతో అనుసంధానమై ఉన్న రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నట్టు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించిన అనకాపల్లి, పూడిమడక రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణానికి రోడ్డు, భవనాల శాఖ కోటి రూపాయలు, జివిఎంసి 40 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని చెప్పారు. వర్షాకాలంలో బురదమయంగా ఉండే రోడ్డును మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు.





సుమారు 230 కోట్ల రూపాయలతో అనకాపల్లి-అచ్చుతాపురం రోడ్డును కూడా అభివృద్ధి చేయనున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ పలు రోడ్లను అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. కొత్త జిల్లాగా ఏర్పడిన అనకాపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కోట్ల రూపాయలతో కొత్తూరులో ఎర్ర చెరువును సుందరీకరిస్తున్నామని అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ రాష్ట్రంలో అనకాపల్లి ప్రత్యేక నియోజక వర్గం అని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అనకాపల్లిలో రహదారులు అస్తవ్యస్తంగా ఉన్నాయంటూ మిగతా7లో

## అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు

**- అమలపరచడమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం : పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి**



విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

200 గడపలను సందర్శించడానికి 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా 62వ వార్డు కార్పొరేటర్ బాలా లక్ష్మణరావు ఆధ్వర్యంలో గాంధీజీ వీధి సచివాలయం పరిధిలో 70వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు ఏపి ఎంఎస్ఎంఈ డిసి చైర్మన్, సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన విధంగా మాట తప్పకుండా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి ఫలాలను ఎటువంటి వర్గ వైసమ్యాలు లేకుండా అర్హత ప్రామాణికంగా తీసుకొని ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలను ఎటువంటి అవినీతి లేకుండా అందజేయడమే ధ్యేయంగా మిగతా7లో

## కోరాడ గ్రామ సచివాలయంను ప్రారంభించిన భీమిలి ఎమ్మెల్యే అవంతి



7లో

## చందనోత్సవం నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

**ఎక్కడికక్కడే పార్కింగ్ స్థలాలు ఏర్పాటు**

**అత్యవసరమైతే తప్పా ఓల్డ్ గోశాల నుంచి అడవివరం వరకు ప్రయాణం చేయవద్దని సూచన**

వార్త 7లో

## జగన్ ప్రభుత్వానికి రోజులు మాత్రమే ఉన్నాయి

**మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

జగన్ ప్రభుత్వానికి రోజులు మాత్రమే ఉన్నాయి అని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ యువనాయకుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి హర్షాతిరేకాలు మిగతా7లో







## అనకాపల్లి జిల్లాకు ప్రధానమంత్రి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఎక్సెంట్ అవార్డు

**- నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ రవి సుభాష్**

అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

విద్య వైద్యం తదితర రంగాల్లో చూపిన ప్రతిభ ఆధారంగా కేంద్ర ప్రభుత్వం చూపిన ప్రతిభ ఆధారంగా కే ంద్ర ప్రభుత్వం ప్రైమ్ మినిస్టర్ అవార్డు ఫర్ ఎక్సలెంట్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌గా అనకాపల్లి జిల్లా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రవి సుభాస్ అవార్డు అందుకున్నారు. అనకాపల్లి జిల్లాలో వైద్య పరంగా ప్రజలకు అందుతున్న సేవలు గురించి 24 మండలాల్లో 45 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు 9 అర్బన్ కేంద్రాలు 475 ఆరోగ్య ఉపకేంద్రాలు, 108, 104 అంబులెన్స్ సేవలు తదితర అంశాలు పరిధిలో తీసుకున్నారు. అనకాపల్లి జిల్లాకు అవార్డు రావడం పట్ల జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ అభినందనలు తెలిపారు.



## జగనన్న ప్రభుత్వం మహిళలకే అగ్ర తాంబూలం



**పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి**

విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

జగనన్న ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా సామాజికంగా అగ్ర తాంబూలం ఇస్తుందని తెలియజేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా7లో

## స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌కే ఇచ్చేస్తారా ?

**-అందుకే ప్లాంట్‌ను బలహీనపరుస్తున్నారా -కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శికి ఈఏఎస్ శర్మ లేఖ**

విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టు కున్నట్టుందని అందుకే ప్లాంట్‌ను బలహీన పరుస్తూ వస్తోందని కేంద్ర ఇంధన శాఖ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ ఆరోపించారు. ఈ మేరకు పలు ప్రశ్నలు సంధిస్తూ ఆయన కేంద్ర మిగతా7లో




## పేదల ఆర్థికాభివృద్ధి సంక్షేమమే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం

**- 45వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు**



7లో

## జగన్ వారి మంత్రులు మతిస్థిమితం కోల్పోయారు

**: టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ వెల్లడి**



విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

జగన్ వారి మంత్రులు మతిస్థిమితం కోల్పోయారు అని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావే శంలో ఆయన అన్నారు. మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న జగన్ రెడ్డి ఆయన మంత్రులు మాటలు విశాఖ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అసెంబ్లీలో మిగతా7లో

## పేట నియోజక వర్గంలో పెరుగుతున్న విద్యుత్ సమస్యలపై గళమెత్తిన టిడిపి...

**పరిష్కరించకపోతే ఆందోళన...**

**: రాష్ట్ర టిడిపి మహిళా నేత వంగలపూడి అనిత**





వార్త 6లో...

## ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటితే అప్‌డేట్ చేసుకోవాలి

**జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి**



విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఆధార్‌కార్డు తీసుకుని 10ఏళ్ళు దాటితే ఆధార్ కార్డు నవీకరణ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస్‌మూర్తి అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో సమావేశ మిగతా7లో

## సమాజానికి మంచి చేయడమే పౌర సేవ

**సివిల్ సర్వెంట్ నిబద్ధతతో దేశాభివృద్ధి -జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి**




(అనకాపల్లి ప్రభాతవార్త)

ప్రభుత్వ అధికారులు నిస్వార్థంగా నిబద్ధతతో మంచి ఆలోచనలతో విధులు నిర్వహిస్తున్నందునే అభివృద్ధి సాధ్యపడుతున్నదని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. శుక్రవారం సివిల్ సర్వెంట్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచ ేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సివిల్ సర్వెంట్స్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమాజానికి తోడ్పడే విధంగా అమలు చేయడంలో సివిల్ సర్వెంట్స్ ప్రతిభ ప్రతిఫలిస్తుందన్నారు. దేశ నిర్మాణం జాతి పురోగతికి బాటలు వేసేలా సమిష్టి కృషితో పనిచేసినప్పుడు ఆత్మ మిగతా7లో

## చందనోత్సవానికి 2100 మంది పోలీసులతో బందోబస్తు

**ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు-నకిలీ టిక్కెట్లు, ఇవిపి పాసులను గుర్తించే చర్యలు-ట్రాఫ్ రీద్దీ నివారణ ప్రత్యేక ధృష్టి- నేర కార్యకలాపాలను నిరోధించడానికి మఫ్టీ పోలీస్ బృందాలతో నిఘా: విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. సి.యం.త్రివిక్రమ వర్మ**



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఈనెల 23వ తేదిన అత్యంత వైభవంగా జరగనున్న శ్రీవరహాలక్ష్మి నరసింహస్వామి చందనోత్సవంనకు సుమారు లక్ష మంది భక్తులు దర్శించుకునే అవకాశాలున్న మిగతా7లో

# నేరేళ్ళకాలువకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం.. మోక్షం

## ఆర్‌డబ్ల్యుఎస్ నిధులతో జోరుగా పూడికతీత పనులు

పాయకరావుపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త



దశాబ్దాల కాలం తరబడి పరిష్కారంకాని నేరేళ్ళకాలువ సమస్య ఎట్టకేలకు పరిష్కారం అయ్యింది. సుమారు 3 కిలోమీటర్లు పొడవుగల ఈ కాలువ పూడికతీత పనులు గతవారం రోజులుగా శరవేగంతో జరుగుతున్నాయి. కాలువ పూడిక తీతపనులు మొదలుపెట్టడంతో కాలువ పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేరేళ్లకాలువ శాశ్వతనీటి ప్రవాహానికి కృషిచేసిన వైసీపీనాయకులు గారా ప్రసాద్, జగతాశ్రీనపాలకవర్గ సభ్యులకు పంచాయితీకి రైతులు పట్టణప్రజలు ప్రత్యేకధన్యవాదాలు తెలియచేస్తున్నారు. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట నడిబొడ్డున మెయిన్‌రోడ్డుకు ఆనుకుని పిల్లిమాదం క్రిందిభాగమునుండి ప్రవహిస్తున్న నేరేళ్ళకాలువకు పెద్దచరిత్ర ఉంది. ఈ నేరేళ్ళకాలువక్రింద వందలాది ఎకరాల రైతులు భూమి సాగుచేసుకునేవారు. భూమికాలువలోనుంచి ఈ కాలువలోనికి నీరువచ్చేది. ఈ నేరేళ్ళకాలువలో ప్రవహించేనీరు పంటభూములకు వెళ్ళేది. కాలక్రమేణా ఈ కాలువకు ఇరుప్రక్కలాఉన్న భూములు లేఅవుట్లుగా మారిపోవడంతో ఈ కాలువలోనికి పంటనీరుకు బదులు మురుకునీరువచ్చి నిండి పోవడంతో కాలువ మురికికాలువగా మారిపోయింది. పట్టణంలో సగంపైగా ఇళ్ళల్లోనీరు ఈ నేరేళ్ళకాలువ గుండా ప్రవహిస్తుంది. ఈ కాలువ పూర్తిగాపూడుకుపోవడంతో సుమారు 15 ఏళ్ళ క్రితం పూడికతీతపనులు చేపట్టారు. అప్పటినుండి పూడిక తీతలు కాని మురికినీరు శాశ్వతంగా వెళ్ళేమార్గం చూపించలేదు. నేరేళ్ళకాలువ కొంతవరకూ త్రవ్వి అక్కడ ఆపివేసారు. దీంతో మురికినీరు వెళ్ళేమార్గంలేక కాలువఅంతామురికినీటితో పూడుకుపోయింది. దీంతో మురుకునీరు వర్షంవచ్చినప్పుడు ప్రవహించేనీరువెనక్కిరావడంతో నేరేళ్ళకాలువకు ఆనుకుని ఉన్న ఇళ్ళముందుకు మురికినీటిప్రవాహం జరిగేది. దీంతో పట్టణప్రజలు మురికినీటితో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపధ్యంలో సుమారు10 నెలల క్రితం నేరేళ్ళకాలువకు పూడికతీతతీసి శాశ్వతమార్గముద్వారా చేపట్టాలని ప్రజలు పంచాయితీని కోరారు. ఈ నేపధ్యంలో ఇటు పంచాయితీ అటు పాలకవర్గం కృషితో ఆర్డబ్ల్యుఎస్‌అధికారిని దిగివచ్చి నేరేళ్ళకాలువ పూడికతీతపనులు చేపట్టారు. మురుకునీరు ఇంకామిగిలిఉన్న కొన్ని పొలాలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా రైతులతో మాట్లాడి మురుకునీరు వెళ్ళే ఏర్పాటుచేసారు. వైసిపి నాయకులు గారాప్రసాద్, జగతాశ్రీను న్యాయకత్వంలో రైతులతో మాట్లాడినేరేళ్ళకాలువ మురికినీరు శాశ్వతంగా ప్రవహించే విధంగా కృషిచేసి కాలువపూడిక తీతపనులు చేపట్టిన పంచాయితీపాలకవర్గానికి పట్టణప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# సేవాకార్యక్రమాల ద్వారా గ్రామాభివృద్దికి కృషి చేయాలి

## సీతారాంపురం సర్పంచ్ వెంకటకృష్ణ

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం సీతారాంపురం గ్రామంలో శుక్రవారం శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుభంధసంస్థ స్పెషల్ డిగ్రీకళాశాల వాలంటీర్లతో ఎన్ఎస్ఎస్ ప్రత్యేకసేవాశిబిరంప్రారంభించారు. ఈ క్యాంపులో ఎన్ఎస్ఎస్-2 యూనిట్కు చెందిన 50 మంది వాలంటీర్లువారంరోజులపాటు వివిధసామాజికసేవా కార్యక్ర మాలలో పాల్గొంటారు. ఈ కార్యక్ర మా న్నిసీతారాంపురం సర్పంచ్ పివెంకటకృష్ణ జ్యోతిప్రజ్వల నచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు మరిన్నిసేవాకార్యక్రమాలు అందించి గ్రామాభివృద్దికి తమవంతు కృషిచేయాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీరాజు మాట్లాడుతూ వారంరోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమాలలో మద్యపానినిషేధం, జీవనశైలి, వ్యాధుల నివారణ, కంటివైద్యశిబిరం, స్వచ్ఛభారత్ మొక్కలునాటడం కోవిడ్‌నిభంధనలను పాటించడం అలాగే అధికారకవిద్యలేదా సాధారణ ఉపాధిలో లేని యువత సర్వేలాంటి కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని ఇవి క్యాంపు ఆఫీసర్ పర్యవేక్షణలో జరుగుతాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలోగ్రామనాయకులు పక్కుర్తి లవకుమార్, కొండబాబు, గ్రామపెద్దలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# చోరీలపై పోలీసులు ప్రచారం

పాయకరావుపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త



వేసవి సెలవుల్లో బంధువుల ఇండ్లకు అలాగే యాత్రలకు వెళ్ళేవారు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని పాయకరావుపేట పోలీసులు శుక్రవారం ఆటోలో ప్రచారం చేస్తూ అందరినీ అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా సిఐ అప్పలరాజు తెలియచేస్తూ వేసవిలో ఇండ్లకు తాళాలువేసుకుని బంధువుల ఇండ్లకు అలాగే యాత్రలకు ఇతరత్రా పనులకు వెళ్ళేవారు ముందస్తు సమాచారం పోలీసులకు తెలియచేయాలన్నారు. ఇండ్లకు తాళాలువేస్తే ఇంటియజమానులు లేరన్న ఉద్దేశ్యంతో దోపిడి జరిగేఅవకాశం ఉండవచ్చునని దీంతో విలువైన వస్తువులు నగదు దోపిడు జరగకుండ ప్రయత్నాలు జరగవచ్చునని అన్నారు. బంగారు ఆభరణాలకు మెరుగుపెడతామని నమ్మించి మోసగిస్తారని ఆటువంటి వారిపాయమానులు విశ్వసించరాదన్నారు. చోరీలు జరిగేందుకు ఆస్కారం లేకుండా సమాచారం అందించి అప్రమత్తంగా ఉండాలంటూ సిఐ అప్పలరాజు ఆటోలో ప్రచారం పేరిట ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, ఏఎస్ఐ గోవిందరావు తదితరులు ఉన్నారు.

# మరంభీమవరం, మర్రివాడలో మానమ్మకం జగన్

## ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రచారం చేసిన నేతలు





కొయ్యూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

శుక్రవారం మండలంలోని ఆతిమారుమాల మరంభీమారం పంచాయితీలోనూ, మర్రివాడపం చాయితీలో స్థానిక అధికారపార్టీనేతలు, ప్రజాప్రతినిధులు మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమాలను నిర్వహించారు. మరంభీమవరం పంచాయితీపరిధిలోని కాకులమామిడి, జోత్స్యులమామిడి, పెదలంక, పుట్టకోటలో సచివాలయ కన్వీనర్ నరియాదరాజారావు అధ్వర్యంలో గృహసారధులు, వాలంటీర్లు కలిసి కార్యక్రమం నిర్వహించి ఇంటింటికివెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు కన్వీనర్ నరిచాదరాజు తెలిపారు. మర్రివాడ పంచాయితీలో సర్పంచ్ మాదలసత్యవతి, మాజీసర్పంచ్ మాదలచిన్నారావు, వైసిపినేతలు పొత్తూరు తాతారావు, కన్వీనర్ జల్లిచంద్రకర, గృహసారధులు అర్జునరావు, సుర్లమల్లేసు, వాలంటీర్లు హనుమంతు, సత్యవతి, శ్రీను, నేలవేష్, సుధాకర్, అవర్దుమెంబర్లు సుర్లకాంతి, ఆనంద్, నేతలు సుర్లసింహాద్రి, సుర్లగణపతి తదితరులు పాల్గొని మర్రివాడ, పిడతమామిడి, గుడ్డపల్లి తదితర గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికివెళ్లి ప్రభుత్వపధకాలపై వివరించి, స్టిక్కర్లు అంటించారు. మరలా సీఎంగా జగన్‌నే ఆశీర్వదించాలని కోరారు.

# ఎట్టకేలకు పిఏసిఎస్ చైర్మన్‌గా సుమర్లసూరిబాబు

## బాధ్యతలు స్వీకరణ -గతకొన్నాళ్ల హైడ్రామాకు తెర

కొయ్యూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



కొయ్యూరు పిఏసిఎస్ నూతన చైర్మన్ పదవిపై గతకొన్నా ళ్లుగా సాగుతున్న హైడ్రామాకు ఎట్టకేలకు తెరపడింది. శుక్రవారం కొయ్యూరు పిఏసిఎస్ నూతనచైర్మన్‌గా వైసిపిమా జీమండలపార్టీ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు బాధ్యతలు స్వీకరించారు. గతకొంతకాలంగా పిఏసిఎస్ చైర్మన్‌గా గతరెండువిధాలుగా మండలంలోని ఆడాకులకు చెందిన వైసిపినేత, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ సోదరుడు అప్పనజ్జయధార కొనసాగుతున్నారు. ఈసారి అతని పదవీకాలంలో ముగియడంతో పిఏసిఎస్ చైర్మన్ పదవికోసం మండలంలోని పలువురు ప్రయత్నాలుసాగించారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆశీస్సులతో ఈ పదవి సుమర్లసూరిబాబును దక్కిందని అంతా ప్రచారం సాగుతున్నప్పటికి మరలా మరొకొంతకాలంపాటు అప్పనజ్జయధార ఈ పదవిలో కొనసాగేలా కోపరేటివ్‌సంస్థ అధికారులు ఆదేశాలు జారీచేయడంతో అంతా ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ విషయమై పలువురునేతలు, పలురకాలుగా చర్చించుకున్నారు. వైసిపిఎంపిపి అప్పన వెంకటరమణ తన పలుకుబడితో తన సోదరునికి మరోసారి పదవి వరించేలా పైరవీలుసాగించారని పలువురు వైసిపివర్గీయులే గుసగుసలాడుకున్నారు. ఇక సుమర్లసూరిబాబును పదవిలేకనట్లేనని అనుకున్నారు. ఇటువంటి తరుణంలో మరలా నూతనంగా అప్పనజ్జయధార స్థానే సుమర్లసూరిబాబు పిఏసిఎస్ చైర్మన్‌గా నియమించబడటంతో ఈ హైడ్రామాకు తెరపడినట్లయింది. శుక్రవారం చింతపల్లి ఎంఎంచైర్మన్ జైరాజులమ్మ, వైస్‌ఎంపిపి అంబటి నూకాలమ్మ, పిఏసిఎస్‌సిబ్బంది సమక్షంలో చైర్మన్ సూరిబాబు, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు.

# విమర్శలకు చెంపపెట్టు.. వైసిపి నేతలకు కన్నుకుట్టు

## లోకేష్ పాదయాత్ర 1000 కి.మీ. పూర్తిపై హర్షం : ఎంవివిప్రసాద్

కొయ్యూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 1000 కి.మీ.ల పాదయాత్ర పూర్తిచేయడం విమర్శకులకు చెంపపెట్టు, వైసిపినేతలకు కన్నుకుట్టువంటిదని టిడిపి ఎస్టీసెల్‌నేత, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివిప్రసాద్ అభివర్ణించారు. లోకేష్ పాదయాత్రచేస్తే ప్రభుత్వం వైఫల్యాలు బయటపడతాయన్న భయంతో పాదయాత్రను అడ్డుకోవడానికి అధికారవైసిపినేతలు, ప్రభుత్వం ఎన్నోరకాలుగా అడ్డంకులు సృష్టించిదని, సోషల్‌మీడియా వేదికగా ఇప్పటికీ అవాస్తవాలను ప్రచారం చేస్తూనే ఉన్నారని, అయినప్పటికీ మొక్కవోనిదీక్షతో ప్రజాసమస్యలు తెలుసుకోవాలన్న పట్టుదలతో తమనేత లోకేష్ పాదయాత్ర కొనసాగిస్తున్నారన్నారు. ఈ యాత్రకు ప్రజలనుండి విశేషస్పందన వస్తుందని, దీనిని వైసిపినేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ప్రజల స్పందన చూస్తుంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోనికి రావడం ఖాయమని ఎంవివి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.

# రేపటి నుండి ఎరగ్రొండమ్మతల్లి తీర్ధ మహోత్సవాలు!

## అరకు ఎంపి మాధవి శివప్రసాద్ ప్రత్యేకచొరవతో ఘనంగా ఏర్పాట్లు

కొయ్యూరు, ఏప్రిల్21, ప్రభాతవార్త



మండలంలోని శరభన్నపాలెం, నడింపాలెం గ్రామాలమధ్య వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఎర్రగొండమ్మతల్లి తీర్ధమహోత్సవాలను ఈనెల23నుండి 25వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అరకుఎంపి గొడ్డేటిమాధవి నేతృత్వంలో నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.శివప్రసాద్ ప్రత్యేకచొరవతో, ఆలయ, ఉత్సవకమిటి కృషితో తీర్ధాలను అత్యంతవైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రతిఏడాది సాంప్రదాయబద్ధంగా సాగుతున్న ఈ తీర్ధమహోత్స వాలు గతేడాది ఎంపిమాధవి, ఆమెభర్త కె.శివప్రసాద్ చొరవతో వైభవంగా సాగుతున్న విషయం తెలిసిందే. అయితే అతేడాదికిభిన్నంగా ఈ ఏడాది కనీవినీఎరుగని రీతిలో తీర్ధాలను నిర్వహించేందుకు శివప్రసాద్, ఉత్సవకమిటి శ్రద్ధతీసుకుంటున్నారు. ఈనెల23 ఆదివారం ఉదయం 11గంటలనుండి అరకువారిచే ధింసానృత్యం, కోలాటం, శ్రీకాకుళంవారిచే తప్పెడగుళ్ల కార్యక్రమం నిర్వహించి, అదేరోజురాత్రి జబర్దస్తసెలబ్రిటీస్ అప్పారావు, రైజింగ్‌రాజు, తాగుబోతురాజమౌళి, వినోదిని, దొరబాబు అలాగే శ్రీదేవిడ్రామాకంపెనీ నుండి నెల్లూరు కివితడ్యాన్స్ టీంవారిచే డ్యాన్స్ బేబీడ్యాన్స్ ప్రదర్శించనున్నారు. అలాగే రేలారేరేలా కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. 24న సోమవారం మధ్యాహ్నం 3గంటలకు శక్తి, కాంతారశక్తివేషాలు, అమ్మవారిఘటాల ఊరేగింపు నిర్వహించనున్నారు. అదేరోజురాత్రి డ్యాన్స్ బేబీడ్యాన్స్, అలాగే తునివారిచే దుర్గమ్మపాట నిర్వహించనున్నారు. 25 మంగళవారం 2గంటలనుండి రాష్ట్రస్థాయి గుర్రపుపోటీలు నిర్వహించనూన్నరు. రాత్రి ఢీసెలబ్రిటీస్ సాయి, నయినిక మొదలగువారిచే విశాఖపట్నం డ్యాన్స్ ఈవెంట్స్ వారిచే డ్యాన్స్ బేబీడ్యాన్స్ , అలాగే అలాగే శ్రీకాకుళంవారిచే గరివిడిలక్ష్మి బుర్రకథ, అదేరోజు రాత్రి వేట్లపాలెంవారిచే భారీమందుగుడుసామాగ్రి కాల్పు నిర్వహించనున్నారు. అలాగే 23నండి 25వరకు రెండుపూటలా అన్నసమారాధన నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఉత్సవప్రాంగణమంతా భారీలైటింగ్‌సెట్టింగ్‌లతో నింపేందుకు నిర్వాహకులు కృషిచేస్తున్నారు. ఈ తీర్ధమహోత్సవాలను విజయవంతంచేయాలని అరకుఎంపి గొడ్డేటిమాధవి, ఆమెభర్త కె.శివప్రసాద్, ఉత్సవ కమిటిసభ్యులు కోరుతున్నారు.

# పెన్షన్/జిపిఫ్ అధాలత్ కార్యక్రమానికి విశేష స్పందన

పాడేరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రిన్స్‌పల్ అకౌంట్స్ జనరల్ మరియు డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ మరియు అకౌంట్స్ వారు సంయుక్తంగా పెన్షన్/జిపిఫ్ అధాలత్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎజి భానోతి రాకేష్ నాయక్, డిఎజి కిశోర్‌రెడ్డి డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ ఎన్.మోహనరావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ టి.విజయకుమార్, డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి.విజయకుమార్ మాట్లాడుతూ పెన్షన్ ప్రపోజల్స్ 6 నెలలు ముందుగా పెన్షనర్ డిపార్టుమెంట్ సమర్పించాలని, వాటిని మూడు నెలలు ముందు అకౌంట్ జనరల్ కార్యాలయానికి పంపాలన్నారు. పంపేటప్పుడు ప్రపోజల్స్ పార్ట్-1, పార్టు-2 బి సాంకర్స్ ఆర్డర్ తప్పని సరిగా జత చేయాలన్నారు. పెన్షన్ ప్రపోజల్స్ పంపేటప్పుడు ఖచ్చితంగా డెత్ సర్టిఫికేట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ తప్పని సరిగా జతపరిచి విజయకుమార్ స్పష్టం చేసారు. డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ ఎన్.మోహనరావు మాట్లాడుతూ సర్వీసు రిజిస్ట్రేషన్ అత్యంత ముఖ్యమైన డాక్యూమెంట్ అందులో నియామక ఎంట్రీ, లిస్టు ఆఫ్ ఫ్యామిటీ మెంబర్స్ వివరాలు, ఇంక్రిమెంట్లు, లీవ్ ఎంట్రీలు, తప్పని సరిగా నమోదు కాబడ్డాయో లేదో తెలుసుకోవాలన్నారు. అదే విధంగా జిపిఎఫ్ కరెక్టు నంబర్ ను ఎస్ఆర్‌లో పొందుపరచాలన్నారు. తమర్భ సింహచలంనాయుడు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పాడేరు వారికి 2022 డిసెంబర్ 13న చనిపోయారని పెన్షన్ అధాలత్ పాడేరులో జరుగుతుందని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులు టి.సూర్యకాంతం ఎజి అధికారులకు పెన్షన్ ప్రపోజల్స్ అందజేయడం జరిగిందన్నారు. వారికి వెంటనే అధరైస్డ్ చేయడం జరిగిందన్నారు. డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జిపిఫ్‌గురించి గురించి మాట్లా డుతూ వాటిలో భాగంగా నామినేషన్స్, ఫైనల్ విత్ డ్రా, మిస్సింగ్ క్రేడిట్స్ తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్, ఖజానా అధికారి ప్రసాదబాబు, రంపచోడవరం ఖజానా అధికారి కె.సత్యనారాయణ, వివిద శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అరు నెలల్లో జగన్ జైలుకి వెళ్లడం ఖాయం : అయ్యన్న

మాకవరపాలెం ఏప్రిల్ 21 ప్రభాతవార్త :



జగన్మోహన్‌రెడ్డి మరో అరునెలల్లో జైలుకు వెళ్లడం ఖాయమని తెలుగుదేశంపార్టీ పోలెట్ బ్యూరో సభ్యులు మాజీమంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని జి.వెంకటాపురంలో మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు అధ్యక్షతన టిడిపి నాయకులు యర్రంశెట్టి వెంకటరమణ ఎంపిటిసి సబ్బవరపు అప్పలనాయుడు వై.బాబులు అధ్వర్యంలో ఇదే ఖర్మమన రాష్టానికి అనే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అయ్యన్నపాత్రుడు జి.వెంకటాపురం గ్రామం చేరుకోగానే అప్పటికే భారీ స్థాయిలో మహిళలు కార్యకర్తలు అయ్యన్నకు స్వాగతం పలికారు. మహిళలు మంళహారతులతో అయ్యన్నను అశ్వీరదించారు. ఈసందర్భంగా జరిగిన సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్టాకిని పట్టిన ఖర్మ మరో అరునెలల్లో వదులుతుందని జోష్యం చెప్పారు. స్వంత చిన్నాన్నను చంపించన కేసులో ముఖ్యమ ంత్రికి నిద్రపట్టలేదని దీనిలో భాగంగా పదే, పదే కేంద్రనాయకులు కాళ్ల పట్టుకొని ఇంతవరకూ నెట్టుకొచ్చినట్లు తెలిపారు. ప్రస్తుత సుప్రీమ్ కోర్డు అధేశాలతో విచారణ వేగవంత అయ్యిందని ముఖ్యమంత్రి సోదరుడు అవినాష్‌రెడ్డి అరస్టు కాయమన్నారు. రాష్ట్రంలో దుర్మార్గపాలనలో అన్ని వర్గాల ప్రజలు నానాఅవస్థలు పడుతున్న విషయం అందరికి తెలును అన్నారు. మూడురాజదానుల పేరుతో రాజదాని లేని రాష్ట్రంగా చరిత్రలో మిగిలిపోయేలా చేసిన ముఖ్యమ ంత్రి జగన్‌రెడ్డి అని అయన విమర్శించారు. నాలుగేళ్ళకాలంలో కనీస ం చెప్పుకోవడానికి ఒక్కరోడ్డు వేసారని అభివృద్ధిలో రాష్టం అంధకారంలో ముంచాడని ఎద్దేవా చేసారు. కార్యక్రమంలో జి.వెంకటాపురం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు వెంకునాయుడు మండల టిడిపి సీనియర్ నాయకులు యర్రంశెట్టి రాజారావు రుత్తల జోగిపాత్రుడు అల్లు రామునాయుడు ప్రభాకర్‌రాజు చిరంజీవిరాజు వబ్బలరెడ్డి వెంకటరమణ రుత్తల శేషుకుమార్ అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నార

# ఇభోనంగి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి


పరవాడ, ఏప్రిల్21, ప్రభాతవార్త



ప్రజల సహకారంతో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం ఎంతో షంతోషకరమని తిరుమలతిరుపతి దేవస్థానం ఛైర్‌మేన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం పరవాడ మండలంలో పర్యటించిన టిటిడి ఛైర్‌మేన్ సుబ్బారెడ్డి ఇభోనంగి కొండపై నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంకు చేరుకుని అక్కడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ఐటి శాఖా మంత్రి అమర్‌నాధ్, జిల్లా వైసిపి అద్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కర్నం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపి సత్యవతి, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు తదితరులు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# ఇండోర్ స్టేడియం ప్రారంభించిన టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి

పరవాడ, ఏప్రిల్21, ప్రభాతవార్త



క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా స్టేడియంను తీర్చిదిద్దాలని టిటిడి ఛైర్‌మేన్ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోగల ఇభోనంగిలో నిర్మించిన ఇండోర్ స్టేడియంను రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంత్రి అమర్‌నాధ్‌తో కలసి టిటిడి ఛైర్‌మేన్ సుబ్బారెడ్డి ప్రారంభిం చారు. ఈకార్యక్రమంలో జిల్లా వైసిపి అద్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కర్నం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపి సత్యవతి, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు

# పేట నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ సమస్యలపై గళమెత్తిన టిడిపి

## పరిష్కరించకపోతే ఆందోళన : రాష్ట్ర టిడిపి మహిళా నేత వంగలపూడి అనిత

నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

కొరుప్రోలు సబ్ స్టేషన్ పరిధిలోలోనే కాకుండా పాయకరావుపేట నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని కోరుతూ టిడిపి పెద్ద ఎత్తున శుక్రవారం ఆందోళన చేపట్టారు. పాయకరావుపేట నియోజవర్గంలో ఉన్న మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబుల ఆధ్వర్యంలో కొరుప్రోలు సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. ముందుగా గత కొద్ది రోజులుగా పాయకరావుపేట నియోజకవర్గంలో పెరుగుతున్న విద్యుత్ సమస్యలు రైతులు పడుతున్న బాధలు నష్టపోతున్న పంటల పరిస్థితులను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు పాయకరావుపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె నియోజకవర్గంలో రైతులు పార్టీ కార్యకర్తలతో సబ్ స్టేషన్ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆమె రానున్న మూడు రోజుల్లోగా నియోజకవర్గంలో గల విద్యుత్ సమస్యలను పరిష్కరించకపోతే విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ముట్టడిస్తామని వంగలపూడి అనిత హెచ్చరించారు. మండలంలోని కొరుప్రోలు విద్యుత్ స్టేషన్ వద్ద ఆమె మాట్లాడుతూ తొమ్మిది గంటలు నిరంతర విద్యుత్ సరఫరాను అందించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేయడంతో రైతులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. పొలాలు ఎండిపోయి బీడు భూములుగా మారుతున్నాయని, ఇప్పటి రైతుల పరిస్థితి చూస్తుంటే ఆవేదన కలుగుతుందని, వాగ్దానాలు చేసిన ప్రభుత్వం ఇదేనా రైతులకు ఇచ్చిన బహుమానం అని ఎద్దేవా చేశారు. మరిచిపోని విధంగా ఆనాడు హుదూద్ తుఫాన్ వంటి భయంకరమైన ప్రకృతి వైఫల్యం వచ్చినప్పుడు పరిస్థితులు చక్కబడకపోయినా ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పన్నెండు గంటల్లో విద్యుత్ పునరుద్దరణ చేసిన ఘనత ఆయన అన్నారు. కానీ ఇప్పటి పరిస్థితిపై అధికారులను ప్రశ్నిస్తుంటే సాంకేతిక సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు అంటూ తప్పించుకుంటున్నారని ఆమె మండిపడ్డారు. ఈ రకమైన కుంటి షాకులను ఎక్కడ వినలేదని, అటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అలానే ఉంది ఇటు రాష్ట్రంలోనే కాదు అన్ని చోట్ల విద్యుత్ సమస్యలు కూడా అలాగే ఉన్నాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ఎండలను దృష్టిలో ఉంచుకొని రైతులకు మేలు చేసే విధంగా విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, లేని పక్షంలో విద్యుత్ సబ్ స్టేషన్‌లను ముట్టడించి ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా సమస్యలపై సబ్‌స్టేషన్ ఏఈకి వంగలపూడి అనిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు మండల, జిల్లా తెదేపా పార్టీ నాయకులు నల్లపరాజు వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, కురందాసు నూకరాజు, విలియం కేరి, అల్లు నరసింహమూర్తి, గింజలు లక్ష్మణరావు, గోసల చిన్న తాతారావు, కొరిమి గణేష్, ఎరకయ్య, వైబోయిన రమణ, బొట్టవరహాలు, కోన అప్పలరాజు, వంగలపూడి గోవిందు, ఆశ, త్రిమూర్తులుతోపాటు పలువురు రైతులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టండి

## స్పందనలో 110 ఫిర్యాదులు స్వీకరణ -కోర్టు కేసులపై వ్యక్తిగత పర్యవేక్షణ : ఐటిడిఏ పీఓ వి.అభిషేక్

పాడేరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు వినతులు వెల్లువెత్తాయి. ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, విద్యుత్ సౌకర్యాలు, చెక్ డ్యాంల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు మంజూరు, రోడ్డు సదుపాయాలు భూముల సమస్యలపై జిల్లా వ్యాప్తంగా 110 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఐటిడిఏ పిఓ అధికారులను ద్దేశించి మాట్లాడుతూ స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కారానికి శాఖాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులు, రిట్ పిటిషన్లను జిల్లా అధికారులు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని చెప్పారు.

### స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు

పాడేరు మండలం గొండిలి పంచాయితీ లింగాపుట్టు గ్రామస్తులు పలాసి సింహాచలం, ఎస్.సోమరాజు చెక్ డ్యాం నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం గొన్నెల కోట గ్రామ పంచాయితీ చింత గరువు పాత కాలువపై కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులు కె.నాగరాజు, కొర్రా బొంజు నాయుడు దరఖాస్తును అందజేశారు. పాడేరు మండలం ముల్లుమెట్ట గ్రామం ప్రభుత్వ పాఠశాలకు మరుగుదొడ్డి, ప్రహారీ గోడ నిర్మించాలని విద్యా కమిటి సభ్యులు పి.అమ్ములు, కె.రంభ తదితరులు వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం ఇంజరి పంచాయితీ చాపగెడ్డ గ్రామం నుండి పనుగు రాయి వరకు సిసి రోడ్డు నిర్మించాలని ఎంపిటిసి గడుతూరి నిర్మల వినతిపత్రం అందజేశారు. రాజ ఒమ్మంగి మండలం లాగరాయి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ఉషశ్రీని రాజ ఒమ్మంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యుటేషన్ పై నియమించారని డిప్యుటేషన్ రద్దు చేసి గరా పి.హెచ్.సిలో తిరిగి నియమించాలని లాగరాయి, కింద్ర, కిర్రాబు, లబ్బర్తి గ్రామస్తులు ఈరే రాజుబాబు, ఈకా శ్రీసు వి.బాలకృష్ణ, వజ్రపు అప్పారు తదితరులు వినతిపత్రంలో పేర్కొన్నారు. రంప చోడవం రెవెన్యూ డివిజన్ గంగవరం మండలం సూరంపాలెం పంచాయతీ దోనెల పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని సర్పంచ్ బి.శివదొర, కె.దొంగబాబు తదితరులు వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం పెద కోడాపల్లి పంచాయితీ గొచ్చరిలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కొర్రా రామన్న, మర్రి లక్ష్మయ్య, అదేవిధంగా డుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయితీ పులుగుడలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని జి.రాంబాబు, కె.కొండ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.అంబేద్కర్, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) వి.ఎస్. ప్రభాకర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివి ఆర్.ఎం రాజు, కె.వేణు గోపాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, పి.హెచ్.ఓ, ఎన్.అశోక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్, జిపిఎఫ్ అదాలత్‌కు విశేష స్పందన

పాడేరు, ఏప్రిల్ 21,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన పెన్షన్, జిపిఎఫ్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. ఈ అదాలత్‌కు జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా పెన్షన్, జిపిఎఫ్‌ల చందాలు, క్లెయిములకు సంబంధించి అనేకమంది పెన్షన్ దారులు, ఉద్యోగులు హాజరై వారి వారి సమస్యలను అకౌంటెంట్ జనరల్ దృష్టికి తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించుకున్నారు. ఈ సందర్భంగా పెన్షన్‌కు సంభవించి 25 ధరఖాస్తులు, జిపిఎఫ్‌కు సంబంధించి 60దరఖాస్తులు రాగా, వాటన్నింటినీ పరిష్కరించటం విశేషం.

# ఎన్నారై మెడికల్ కాలేజీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

భీమునిపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



సంగివలసలో గల ఎన్నారై ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 2017-18 బ్యాచ్ వైద్య విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ప్రిన్సిపాల్ డా.రాధా మాదబ్ త్రిపాఠి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.వైఎస్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.కోరుకొండ బాబ్జి, ప్రత్యేక అతిథిగా రిటైర్డ్ ఐపీఎస్, ఏఎన్ఈఎస్ మేనేజ్‌మెంట్ ప్రతినిధిగా ఎన్.ఆర్.కె.రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా.బాబ్జి మాట్లాడుతూ ఎన్నారై మెడికల్ కళాశాల వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని, వైద్య విద్యకు కావలసిన అన్ని సౌకర్యాలు ఎంతో బాగున్నాయని, ముఖ్యంగా క్లాస్ రూమ్స్, ల్యాబ్స్ చూడచక్కంగా ఉన్నాయని కొనియాడారు. ఒక ఐపీఎస్ అధికారి డైరెక్టర్‌గా, అలాగే అనుభవం ఉన్న సీఈవోని నియమించడంలో మేనేజ్‌మెంట్ శ్రద్ధ తేటతేల్లమవుతుందన్నారు. విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది ఒక గొప్ప వరమని, అందులో వైద్య వృత్తి ఒక గొప్ప అవకాశం అని కితాబ్ ఇచ్చారు. వైద్యాన్ని వృత్తిగా కాకుండా సేవా భావంతో నిర్వహించాలన్నారు. రోగి బాధను మన బాధగా మలుచుకొని వారికి నాణ్యమైన వైద్యం అందించినవారే మంచి డాక్టర్‌గా గుర్తింపు పొందినట్లు సూచించారు ప్రభుత్వం రాబోయే సంవత్సరంలో 17 నూతన వైద్య కళాశాలలు స్థాపించడానికి చేస్తుందన్నారు. పట్టా అందుకున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అతిథి ఎన్.ఆర్.కె.రెడ్డి మాట్లాడుతూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో పట్టా పొంది ఉన్నత చదువులకు వెళ్తున్న విద్యార్థులను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ప్రతి డాక్టరు మానవత్వంతో వైద్యం చేయాలన్నారు. ఎన్నారై మెడికల్ కాలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి ముఖ్య అతిథులు చేతుల మీదుగా పట్టాన పొంది, మెరిట్ సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ బ్యాచ్‌కి సంబంధించి బెస్ట్ హౌ టు గోయింగ్ డాక్టర్‌గా డా.కె.అనన్యకు 6 ఉత్తమ పతాకాలు అందజేశారు. ఏఎన్ఈఎస్ సీఈవో కె.నిరంజన్ కుమార్, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఎస్.శ్రీధర్ రెడ్డి, అనిల్ నీరుకొండ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఎ.కృష్ణమూర్తి శాస్త్రి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ బి.వి.ఎస్.రత్నకుమారి, అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీరామకృష్ణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సీబా ఫ్రాన్సిస్, హెచ్ఓటీలు, వైద్య సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమం

భీమునిపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 4:30గం.కు 10వ తరగతి చదివిన పేద విద్యార్థినులకు ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమం ఫౌండే షన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి ప్రారంభించారు. ఈ కంప్యూటర్ శిక్షణా కేంద్రంలో ఫండమెంటల్స్, ఎం.ఎస్.ఆఫీస్, ఎం.ఎస్.వర్డ్, ఎక్సల్, పవర్ పాయింట్, ఆపరేటింగ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్, ఆన్లైన్ ఎగ్జామ్స్ కొరకు ఉత్తమ అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థినులు 9643222666 నెంబర్‌ను సంప్రదించగలరని ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## మా నిర్ణయంలో ఎటువంటి మార్పు లేదు

5వ పేజీ తరువాయి

అంతరాయంలోకి వచ్చినప్పుడే బాగుంటుందని బోర్డు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసి కలెక్టర్‌కి పంపడం సంచలన నిర్ణయంగానే అంతా అభిప్రాయం పడుతున్నారు. బోర్డు సభ్యులు ఈ స్థాయిలో దేవస్థానాన్ని సందించడం వెనుక ఎవరికి నచ్చినట్లు వారు కథలు చెబుతున్నారు. ఈ విధంగా ఇదే దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏఈఓలు జగన్నాథరావు అంటూ చందనోత్సవం దర్శనాలకు సంబంధించి బోర్డు సభ్యులు వారి కక్షలు పెట్టుకుని పడేలా అధికారుల నిర్ణయాలు తీసుకున్నారంటూ కొందరు గుసగుసలు వినిపిస్తున్నాయి. చేసేదంతా చేసి ఈఈవో తో పాటు ఇతర జిల్లా అధికారులను తప్పుదోవ పట్టించి వారికి నచ్చిన వారికి మాత్రమే రూ. 1500లు వివిఐపి టిక్కెట్లు స్లిపింగ్ టిక్కెట్లు కోటా బోర్డు సభ్యులకు వేసిన తీర్మానానికి గౌరవమిచ్చి అంతరాయం దర్శనాలను వ్యవస్థాపక ధర్మకర్తల కుటుంబానికి యథేచ్ఛగా మాత్రమే కల్పిస్తారా ...బోర్డు సభ్యులు మౌనాలు వీడిన తరువాత అంతుకేసిన సర్దుకుపోతారా అన్నది ...నిజరూపంలోకి వచ్చాక ఆ నర నారాయణుడే తెల్చి చెప్పాలి. చందనోత్సవానికి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఈఓ, సి.సి.ఓ.లు సింహగిరిపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యుందుగా అనుకున్న విధంగా ఏర్పాట్లన్ని పూర్తి అయ్యాయని, మా నిర్ణయంలో ఎటువంటి మార్పు లేదని తెల్పి చెప్పారు. అదేవిధంగా ఉదయం స్లాట్ 1000 రూపాయలు టికెట్స్ సామాన్య భక్తులు అందలేదు. అని విమర్శ కూడా భక్తులలో కనిపిస్తుంది. బ్యాంకు ఉద్యోగులకు భక్తులు ప్రశ్నించగా దేవస్థానం వారు ఏ టికెట్ ఇస్తే అవే మేము ఇవ్వగలం అని చెప్పారు. అసలు ఉదయం స్లాట్ టికెట్స్ కేవలం ఒక్కరోజు విక్రయించినట్లు తెలిసింది.

## ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ ద్వారా అవుట్‌బ్యాండ్ కార్గో స్వీయ నిర్వహణకు ఆమోదం

5వ పేజీ తరువాయి

కమిటీ ద్వారా, (ఒ.ఎం.సంప్రకారం ఏర్పాటు చేయబడింది.కస్-7 (16).2006)డిబి(విమానాశ్రయం ఇన్‌ఫ్రా (తేదీ జనవరి 29, 2014, షరతులకు లోబడి, ఎవిఎస్ఐసి సర్క్యులర్‌లకు అనుగుణంగా సరైన భద్రతా చర్యలు, డిజి.బిసిఎఎ ఎప్పటికప్పుడు జారీచేసే ఇతర ఎవిఎస్ఐసి సూచనలను నిశితంగా నేలమీద అమలుచేస్తారు. డిజిపి, బిసిఎఎ ఆమోదంతో ఈ సమస్య తలెత్తింది.అడిషనల్ ప్రతాప్‌సింగ్, జాయింట్‌డైరెక్టర్ (ఐఎవిఎస్-రెండో) వీటని మొత్తం (సి.బ్రిజేష్‌కుమార్ శ్రీవాస్తవ,డిప్యూటీ సెక్రటరీ ఆర్జీ భవన్ న్యూఢిల్లీ 110003, ప్రాంతీయ డైరెక్టర్, బిసిఎఎస్,హైదరాబాద్, ఎపిడి, ఎఎఐవిశాఖపట్నం విమానాశ్రయం, వెబ్ మేనేజర్, బిసిఎఎస్ హెడ్‌క్వా, బిసిఎఎస్ వెబ్‌సైట్లు అప్లోడ్ చేయడానికిని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

## అనకాపల్లి-పూడిమడక రోడ్డును ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

5వ పేజీ తరువాయి

ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలకు ఈ నిర్మాణ పనులే జవాబు చెబుతాయని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో కొన్ని రోడ్లు తాత్కాలికంగా దెబ్బ తిన్నా, వాటిని ఇప్పుడు అభివృద్ధి చేస్తున్న విషయాన్ని ప్రతిపక్షాలు గమనించాలని కోరారు. అంతకు ముందు మంత్రి అమర్నాథ్ రాజాశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

### వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అభినందనలు

2022 సంవత్సరానికి గాను పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, స్వస్థభారత్ (హెల్తీ భారత్) విభాగంలో అనకాపల్లి జిల్లా దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. ఇందుకు సంబంధించిన ప్రధానమంత్రి ఎక్సలెన్సీ అవార్డును జిల్లా కలెక్టర్ అందుకుంటున్న నేపథ్యంలో దీనిపై మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ పురస్కారం రావడం తమకు ఎంతో గర్వంగా ఉందని, ఇందుకు కారణం అయిన ఆరోగ్యశాఖ అధికారులను, సిబ్బందిని జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నానని చెప్పారు. విద్య, వైద్య రంగాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందుకు నిదర్శనమే ఈ పురస్కారం అని అన్నారు. అలాగే జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని చూసి పెద్దఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు.

## అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు

5వ పేజీ తరువాయి

జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని రాబోయే కాలంలో జరిగబోయే ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ప్రతి లబ్ధిదారులు ను పాల్గొన్న ప్రజలను సమన్వయకర్త ఆనంద్‌కుమార్ కోరడం జరిగింది. తదుపరి మరిడిమాంబ కళ్యాణ మండపంలో స్థానిక దా ్వరా సంఘాల మహిళలతో సమావేశం లో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో మహిళలకు అధికంగా సామాజికంగా ఆర్థికాభివృద్ధి జరుపుతున్నారని తెలియజేశారు. నవరత్న పథకాల్లో చాలా వరకు మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని మాట తప్పకుండా మడమ తిప్పకుండా డ్వాక్రా రుణమాఫీని అమ్మఒడి, చేయూత,నవ శకం, జగనన్న తోడు వంటి ఎన్నో పథకాలను జగన్మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా అక్కచెల్లెమ్మలు లబ్ధి దేశంలో ఎక్కడా లేని సంక్షేమ అభివృద్ధి పథకాలు మన రాష్ట్రంలో అమలుచేసారని కావున మహిళలందరూ రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ టి యుసి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిఎస్ కృష్ణ, స్థానిక నాయకులు దాడి సత్యనారాయణ, కొల్లి నూకరెడ్డి, జివిఎల్ సరేష్, ఆదారి వాణిష్, 90వ వార్డు సీనియర్ నాయకులు నక్కా శ్రీను, సోషల్ మీడియా కో కన్వీనర్ స్పందన బాబూరావు సచివాలయం కన్వీనర్లు సోను చెట్టి నూకరాజు బూసా అప్పలరెడ్డి స్వప్న,వార్డునాయకులు, సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు యువత, మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వానికి రోజులు మాత్రమే ఉన్నాయి

5వ పేజీ తరువాయి

తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ నాలుగువేల కిలోమీటర్లు పాదయాత్ర చేయాలను కోవడం మహోన్నత లక్ష్యమని పేర్కొన్నారు. ముందుటెండలు వడగాలులు లెక్క చేయకుండా ప్రజల కోసం లోకేష్ పాదయాత్ర చేయడం ఆనందదాయకం అని అన్నారు. పాదయాత్రకు ఆటంకానికి ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించిందని అన్నారు. ప్రజలు పాదయాత్రకి బ్రహ్మరథం పడుతుండటంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని అన్నారు. పాదయాత్రతో లోకేష్ పరిపూర్ణ నాయకుడిగా ప్రజల్లో తిరుగుతున్నారని అన్నారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి సౌండ్ లేకుండా రౌండ్ వేశారని అన్నారు. జగన్ ఇంటికి వెళ్లిపోవడానికి 350 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు. ఏ ముఖ్యమంత్రి అయిన ఢిల్లీ వెళ్లి వస్తే తప్పనిసరిగా విలేకరుల సమావేశం పెట్టి ఆ వివరాలు వెల్లడించేవారు కానీ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటివరకు చాలాసార్లు ఢిల్లీ వెళ్లి వచ్చారు గాని ఇంతవరకు ఎటువంటి ప్రశ్నలు పెట్టకపోవడం గమనించవలసిన విషయమని పేర్కొన్నారు. సీత కొండకు ఎస్సార్ పుర్వమోంటంలో పేరు మార్చడం దురదృష్టకరం ఈ ప్రాంత మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరించిందని. పేరు మార్పు వెనక్కి తీసుకోవాలి పేరు పెట్టాలనుకుంటే జాతీయ స్థాయి ప్రముఖుల పేర్లు పెట్టాలి కాని ఈ విధంగా దిగజారిపోవడం అని అన్నారు. లోకేష్ పాదయాత్ర జగన్ పాదయాత్ర లాంటిది కాదు అని ఎద్దేవా చేశారు. కోర్టుకు వెళ్ళినప్పుడు పాదయాత్రకు విరామం ఇచ్చేవారు అలాగే లోకేష్ పాదయాత్ర మాత్రం ఎటువంటి విరామం లేకుండా పాదయాత్ర చేస్తున్నారని అన్నారు జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీజేపీతో పొత్తును టీడీపీ వెంపర్లాడుతుందని జివిఎల్ అనడం సరికాదు అని చెప్పారు. అసలు మీ ఓట్ శాతం ఎంతో తెలుసుకుని మాట్లాడండి ముందు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కృషి చేయ్యండి అని హితవు పలికారు. స్టీల్ గవర్నమెంట్ వాటాని ఒక్కరోజులో అమ్మేశారు. గంగవరం పోర్టు అలానే అమ్మేశారు. అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయొద్దు అని ఘాటుగా చెప్పారు. ఈజీఎం లో స్టీల్ గవర్నమెంట్, ప్రయివేటు, వాళ్ళు పెట్టడం సరికాదు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం మెడలు వంచే ప్రయత్నం ప్రభుత్వం చేయాలి మాకు బీఫ్, పేపర్ లేనిది అనడం ప్రజల్ని మోసం చెయ్యడమే జగన్ భార్య అయినప్పుడు ప్రైవేట్ బీచ్, పేపర్ ఎవరిది ప్రభుత్వం బలుపెట్టడంతో కార్మికుల సంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలు చేయలేదు రాజకీయ లబ్ధికోసం ఉద్యమానికొచ్చారంగా మాట్లాడి పరువు తీసుకోవద్దని అన్నారు. విశాఖ భూములు, సిటీరియల్‌ఏసి భూములు, యస్‌సిసి భూములు, హయగ్రీవ భూములు, రామానాయుడు స్టూడియో పైన లేఅవుట్ గురించి జగన్ అమర్నాథ్ ముందు సమాధానం చెప్పండి ముందు విశాఖ ప్రజలకు భరోసా కల్పించండి ఆ తర్వాత రాజధాని గురించి మాట్లాడాలి అన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్ లో విశాఖ కాపురం పెడతా అని జగన్ అనడం విడ్డూరంగా ఉంది ఎన్ని కాపురాలు పెట్టాలి పెట్టుకొని మాకు అభ్యంతరం లేదు అని వ్యంగ్యంగా అన్నారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జ్ చిక్కాల విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వం మహిళలకే అగ్ర తాంబూలం

5వ పేజీ తరువాయి

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా నవరత్న పథకాల్లో చాలావరకు మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని మాట తప్పకుండా మడమ తిప్పకుండా చేస్తున్నారని ఎంఎంఈ డిసి చైర్మన్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో స్థానిక డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం లో ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా డ్వాక్రా మహిళలకు రుణమాఫీని, అమ్మఒడి, చేయూత, నవశకం,జగనన్న తోడు వంటి ఎన్నో పథకాలను జగన్మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా అక్కచెల్లెమ్మలు దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు పరచడం జరిగింది. కావున సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆడారి ఆనంద్‌కుమార్ పోటీ చేయనున్నందున ఆశీర్వదించి గెలిపించాలని అభ్యర్థించారు. అదేవిధంగా ఆడారి ఆనంద్‌కుమార్ వివాహ వార్షికోత్సవం జరుపుకోవడం కార్పొరేటర్స్, సీనియర్ నాయకులు, మహిళల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీ కుటుంబ సభ్యుల్లో నేను ఒకడినని ఆనంద్‌కుమార్ భరోసా ఇచ్చి మీ ఆశీస్సులు తోడ్పాటు అందించాలని కోరుకున్నారు. ఏటీఆర్ ట్రస్ట్ ఆడారి తులసీరావ్ ట్రస్ట్ ద్వారా 50 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి తదుపరి వారికి కళ్ళద్దాలను పంపిణీ చేయడం జరిగింది. తదుపరి ఎపీ ఎంఎస్ఎంఈ డిసి ఛైర్మన్ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ వివాహ వార్షికోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో టియుసి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ పి వి సురేష్, కార్పొరేటర్లు కొణతాల సుధ, బల్ల లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆళ్ళ కృష్ణ డైరెక్టర్ రమణి, సానిక నాయకులు, బొగవల్లి నాగభూషణం నూకరెడ్డి, ఆదారిహరీష్, అనిల్ సంతోష్, 90వ వార్డు సీనియర్ నాయకులు స్పందన బాబూరావు, బూసా అప్పలరెడ్డి, సచివాలయం కన్వీనర్లు చంటి నూకరాజు, స్వప్న వండు రామకృష్ణ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆర్పీలు, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుకే ఇచ్చేస్తారా ?

5వ పేజీ తరువాయి

ఉక్కు శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. గత కొన్నాళ్లుగా ఇక్కడ పోటు వేసుకుంటున్న పరిణామాల్ని పరిశీలిస్తే ఈ విషయమే అర్థమవుతోందని శర్మ స్పష్టం చేశారు. అసలు ఆర్ఐఎన్ఎల్ కు మేరోమైనా సాయం చేసే ఉద్దేశ్యంతో కేంద్రం ఉందా అన్నా ప్రశ్నించారు. ముడిసరుకు పంపిణీ చేసే ఒప్పందం పేరిట సొంతంగా కోకింగ్ కోల్ సరఫరా చేసేవాళ్లతో ఎందుకు మాట్లాడడం లేదని స్టీల్‌ప్లాంట్ సొమ్ము వృథా అయ్యేలా వ్యవహరించడం ఎందుకు మాట్లాడడం లేదని స్టీల్‌ప్లాంట్ సొమ్ము వృథా అయ్యేలా వ్యవహారించడం ఎందుకంటూ అడిగారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యమంపై సొంతంగా స్టీల్ ప్లాంట్ అలోపేతంపై కేంద్రం దృష్టి సారించపోవడం దురదృష్టకరం అని ప్రజలు తిరగబడకముందే మంచి పనులు చేయాలని సూచించారు.

## పేదల ఆర్థికాభివృద్ధి సంక్షేమమే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం

విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు నరసింహనగర్ సచివాలయం లక్ష్మీనారాయణపురం ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు 45వ వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పుర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని రాష్ట్రంలో పారదర్శక విలువలు, విశ్వసనీయతతో కూడిన పాలన సాగుతోందని గత ప్రభుత్వం హాయాంలో చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుచేయలేదని ఆయన గుర్తు చేశారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డు ఇన్‌చార్జిపైడి రమణ, డిప్యూటీ మేయర్ కటుమూరిసతీష్, సాడి పద్మారెడ్డి, కె అనిల్‌కుమార్‌రాజు, బాణాల శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, యాత కార్పొరేషన్ చైర మ్‌న్ పిల్లి సుజాత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్, రాజు, యువజన విభాగం జోనల్ ఇంచార్జి అనిల్, ఎయిర్పోర్ట్ అడ్వైజర్ కమిటీ మెంబర్ అంబటి శైలేష్, డైరెక్టర్లు రాయుడు శ్రీను,నూకరాజు, హరిపట్నాయక్, ఆది లక్ష్మి, సన్నీ, దుర్గా, నాయుడు నేపాల్ శ్రీను, నాని, నాగరాజు, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ వారి మంత్రులు మతిస్థిమితం కోల్పోయారు

5వ పేజీ తరువాయి

మీరు పెట్టిన అనేక బిల్లులో కేంద్ర ఒక్కటైనా ఆమోదించిందా అని ప్రశ్నించారు. జిల్లా మంత్రి అమర్నాథ్ ఎప్పుడు ఏం మాట్లాడుతున్నాడో కూడా అర్థం కాని పరిస్థితిలో ఆవాకులు చావాకులు మాట్లాడుతున్న నీకు విశాఖపట్నం ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. అమర్నాథ్ నీకు చంద్రబాబునాయుడు విమర్శించే స్థాయి గాని ప్రశ్నించే అర్హత గాని నీకు లేదని అన్నారు. బీచ్‌రోడ్డులో ఉన్న అబ్దుల్ కలాం వ్యూపాయింట్ పేరు ఎలా మార్చారని ప్రశ్నించారు. పరిశ్రమల శాఖ అంటే కోడిగుడ్డు పెట్టడమేనా అని ఎద్దేవా చేశారు. పరిశ్రమల స్థాపనకు 75వేల రూపాయలు కడితే అన్ని అనుమతులు వచ్చేవి మీ ప్రభుత్వంలో లక్ష నలభైఎనిమిది వేలు కడితేగాని మీరు అనుమతులు ఇవ్వటం లేదు ఇదేనా పరిపాలన పారదర్శకత పాత గోశాల నుంచి అడవివరం వరకు అసంపూర్తిగా ఉన్న బిఆర్టిఎస్ రోడ్డును కూడా పూర్తి చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో వైసీపీ ఉందని దుయ్యబట్టారు. సమాచార సాంకేతిక రంగాన్ని పాతరేలే పరిస్థితికి బాటలు వేశారని ఆరోపించారు. విశాఖ రాజధాని అని ప్రేమ చూపిస్తున్న మీరు 23వేల కోట్ల రూపాయల భూములు తనఖా ఎందుకు పెట్టినట్టో అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీరు పదే పదే విశాఖ వస్తాము రాజధాని ఏర్పాటు చేస్తామంటే మతిస్థిమితం తప్పి విశాఖపట్నం, మానసిక ఆసుపత్రిలో చేరడానికి వస్తున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ మంత్రులు ఇది సెమీఫైనల్స్ అన్ని వ్యాఖ్యానించారు మీరు మాట్లాడినట్టే ఉత్తరాంధ్ర ప్రజలు మీరు ఎన్నికల్లో మీ మం త్రులు ఇది సెమిఫైనల్స్ అని వ్యాఖ్యానించారు. మీరు మాట్లాడినట్టే ఉత్తరాంధ్ర ప్రజలు మీరు ఎన్నికలలో పోటీ చేయ్యొద్దు అని తీర్పు నిచ్చారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. సమావేశంలో పార్లమెంట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటితే అప్‌డేట్ చేసుకోవాలి

5వ పేజీ తరువాయి

మందిరం నందు జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ రెండవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ఆధార్ కార్డు ద్వారా బ్యాంక్ ఖాతా, సిమ్ కార్డు, వివిధ ఉపకారవేతనాలు, ఆదాయపు పన్ను బ్యాంకు రుణాలు ఒక దేశం ఎక్కడైనా సరుకులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నవీకరించిన ఆధార్‌తో పొందవచ్చని అధార్ కార్డులను అప్‌డేట్ చేయాలని ఆయన సూచించారు. దీనికోసం ఏదైనా అడ్రస్ ప్రూఫ్ ఐడెంటిటీ ప్రూఫ్ తో దగ్గరలోని ఆధార్ కేంద్రం మండల ప్రధాన కేంద్రము లోని సచివాలయం బ్యాంక్ పోస్ట్ ఆఫీస్ వ్యక్తిగతంగా ఆన్లైన్లో ఆధార్ అప్డేడ్ చేసినట్లయితే అవసరం లేదని తెలిపారు. జిల్లాలోని ఆప్ డేట్ చేయని వారు సుమారు గా 4లక్షల జనాభా ఉన్నారని వీరంతా ఆప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అడ్రెస్ ప్రూఫ్ లేనట్లయితే వారి సచివాలయంలో 20 శాతం చెల్లించి సర్టిఫికేట్ పొందవచ్చుని తెలిపారు. ఆధార్ ఆప్‌డేట్‌కు సంబందించిన సమాచారం, వివరాలు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1947 హెల్ప్ఎట్‌దిరేట్‌ఆఫ్‌యుడై.నెట్.ఇన్ వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని డిఆర్వో తెలిపారు. ఆధార్ కలిగిన ప్రతి చిన్నారి 5, 15సంవత్సరాలు వయస్సు రాగానే అప్డేట్ చేయాలని అన్నారు. శిశు ఆధార్ నమోదుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని బిడ్డ పుట్టిన వెంటనే సంబందిత ఆసుపత్రిలో జనన ధ్రువీకరణ పత్రం పొందాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన పిల్లలకు పాఠశాలకు, కళాశాలల ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి ఆధార్ అప్డేట్ చేయాలని అదేశించారు. ఆధార్ అప్డెట్ కొరకు ప్రతి ఒక్కరూ ఆథరైజ్డ్ ఆధార్ సెంటర్ ను ఉపయోగించుకోవాలని అన్నారు. ఇంటినుంచి ఆధార్ బయోమెట్రిక్స్ అప్డేట్ చేసుకోవాలని వారికి ప్రత్యేక చార్జిలతో 700/-మొదటి వ్యక్తికి, తదుపరి వ్యక్తులకు 350/-ఛార్జ్ చేయడం జరుగునని తెలిపారు. ఆధార్ సెంటర్‌లలో అధికంగా వసూళ్ళు చేయకుండా చర్యలు తీసుకోవాని డిఆర్వో ఆదేశించారు. ఆధార్ నమోదులో ఎవరైనా అనధికారికంగా మోస పూరితంగా పుట్టిన తేది, పేరు మార్పులు చేసినట్లయితే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సమావేశంలో డిఎల్డివో పూర్ణమాదేవి, జెడ్పి డిప్యూటీ సీఈవో సత్యనారాయణ, యూఐడిఎఐ రీజినల్ మేనేజర్ గిరిధర్, వైద్య ఆరోగ్య శాఖ, బ్యాంకింగ్ పోస్టల్ ఎడ్యుకేషన్ బిఎస్ఎన్ఎల్ తదితరులు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మంచి చేయడమే పౌర సేవ

5వ పేజీ తరువాయి

సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, కరోనా సమయంలో సివిల్ సర్వెంట్స్ ప్రతిభ, సేవాభావం అందరికి తెలిసిందన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్ సివిల్ సర్వెంట్స్ గూర్చి మాట్లాడుతూ వారు దేశానికి స్టీల్ ఫ్రేమ్ అని అభివర్ణించారని చెప్పారు. తరువాత అదే తేదీని సివిల్ సర్వెంట్స్‌డే జరుపుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన చట్టాలను సక్రమంగా అమలయ్యేలా సివిల్ సర్వెంట్స్ పర్యవేక్షిస్తారు. అన్నారు. జిల్లా అధికారులు, సంఘం అధ్యక్షులు ప్రణాళిక అధికారి రామారావు డ్వామా పిడి ఇ. సందీప్ దేశంలో సివిల్ సర్వెంట్స్ ప్రస్థానం విజయాలను గూర్చి తెలియజేశారు. అనంతరం జిల్లా అధికారులతో జేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

## చందనోత్సవానికి 2100 మంది పోలీసులతో బందోబస్తు

5వ పేజీ తరువాయి

నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ డా.సి.యం త్రివిక్రమ వర్మ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. 2100 మంది పోలీసు సిబ్బంది, అధికారులను బందోబస్తుకు వినియోగిస్తున్నట్టు సీపీ త్రివిక్రమ వర్మ పేర్కొన్నారు. చందనోత్సవం తెల్లవారుజామున 3 గంటల నుండి రాత్రి 7 గంటల వరకూ దర్శనాల నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీలను నివారిస్తూ ప్రత్యేక చర్యలను చేపట్టారు. వీఐపి, ప్రోటోకాల్ వాహనాల రాకపోకల జాప్యాన్ని నివారిస్తూ ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగాలు ఇతర శాఖలతో పూర్తి సమన్వయంతో విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకొన్నారు. భక్తులు దర్శన సమయాలు, ఉచిత, కొనుగోలు చేసిన టిక్కెట్ దర్శనం, బస్సు సౌకర్యాలు పార్కింగ్ ప్రాంతాల గురించి పూర్తి అవగాహన కలిగేలా అన్ని ముఖ్యమైన ప్రదేశాల వద్ద ఫ్లెక్సీలతో సరైన సూచికలను ఏర్పాటు చేశారు. నకిలీ టిక్కెట్లు, నకిలీ విఐపి పాస్‌లను గుర్తించే ఏర్పాట్లు చేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకొనబడునవి ఈ సందర్భంగా హెచ్చరించారు. భక్తుల సౌకర్యార్థం మండు వేసవిని దృష్టిలో ఉంచుకొని తగినన్ని తాగునీటి సౌకర్యాలు, మంచి నీడతో కూడిన పందాలు ద్యూరీలు, తివాచీలు క్యూలైన్ల వెలుపల భక్తులు అవసరమైన అన్ని ప్రదేశాలలో ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది అంబులెన్స్‌లను ముఖ్య ప్రాంతాలలో అందుబాటులో ఉంచారు. తప్పిపోయిన వ్యక్తులు ఆచూకీ కోసం క్యూలైన్లు, ప్రకటనలను పరిశీలించడానికి ఎండోమెంట్ పోలీసు, జివిఎంసీ అధికారులతో ఇంటి గ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసారు. భక్తులకు సకాలంలో ప్రకటనలు చేయడానికి అన్ని ముఖ్యమైన ప్రదేశాలలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్‌లను సిబ్బందితో ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యకలాపాలు, ఈవ్ టీజింగ్, పిక్ పాకెటింగ్ స్నాచింగ్లు, ఇతర నేర కార్యలాపాలను నిరోదించడానికి పూర్తి తనిఖీలు చేయడానికి అని ముఖ్యమైన పాయింట్ల వద్ద మస్టీనందు క్రైమ్ పోలీసులు బృందాలను ఏర్పాటు చేసారు. పిల్లలను, మహిళలు వృద్ధులు ఉండే ఉచిత లైన్ ఇతర క్యూలైన్ల వద్ద బందోబస్తు ప్రణాళికతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకొన్నారు. సిపి డా సి యం త్రివిక్రమ వర్మ పర్యవేక్షణలో స్వామి నిజరూప దర్శనం సందర్భంగా సింహాచలం దర్శించే భకుతలతో పాటుగా నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ రద్దీ లేకుండా ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ ఎటువంటి అపశృతులు జరగకుండా చందనోత్సవం సజావుగా జరిగే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసారు.

## ఆకట్టుకున్న 12 గంటల నిర్విరామ అశువుగా హాస్యం

జగదాంబ,ఏప్రిల్ 21,ప్రభాతవార్త

కామెడీ జోడీ వేముల భాస్కరాచారి లిమ్కా రికార్డు హోల్డర్ అధ్యక్షుడు క్రియేటివ్‌కామెడీక్లబ్, స్టాండప్ కమెడియన్, సంయుక్తకార్యదర్శి హాస్య ప్రియా కామెడీక్లబ్,పెసల కనకదుర్గా ప్రసాద్‌లచే 120కు పైగా విభిన్న అంశాలపై ప్రేక్షకులప్రశ్నలకు 12 గంటలనిర్విరామఆశువుగా మాస్యం కార్యక్రమంతో సరికొత్తరికార్డు నెలకొల్పి లిమ్కాముక్ ఆఫ్‌రికార్డ్స్,ఆసియా బుక్‌ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లలో స్థానం కోసం ప్రయత్నంను ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు హాస్యప్రియులు హాజరయ్యారు.


## శ్రీగౌరీ పంచాయితీ దేవస్థానంలో ఘనంగా ఊంజల్ సేవ

అనకాపల్లి,ఏప్రిల్ 21,ప్రభాతవార్త

శ్రీగౌరీ పంచాయతన దేవస్థాంలో శ్రీగౌరీ పరమేశ్వరుల 179వ ఊంజల్ సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ అర్చకులు అంపోలు గోపాలకృష్ణశర్మ, పొందూరు సూర్యనారాయణశాస్త్రి, శేషు, సాయి, వేద విదులైన పండితులచే నిర్వహించారు. ఈ ఉంజల్‌సేవలో పాల్గొన్న కాండ్రేగుల మురళీకృష్ణ చంద్రకళ, కొణతాల అప్పారావుదేవి, మద్దాల శ్రావణ్‌రమ్య శోభిత దంపతులు. కుటుంబ సభ్యులుచే నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా అన్నమాచార్య వాగ్ధాయ వరదయని తిమ్మపాత్రుని చక్రవర్తి బృందసభ్యులచే శివసంకీర్తనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సురేష్‌మాస్టర్ బృంద సభ్యులు వచ్చే శివతాండవం ప్రదర్శన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గౌరీ పరమేశ్వరి అమృతవర్షిణి పెతకం శెట్టిసుజాత, అతిదులు శ్రీగౌరీ గీత మహిళా మండలి, శ్రీసత్తెమ్మతల్లిదేవస్థానం మహిళా మండలి శ్రీఅయ్యప్ప భక్తబృందం పాల్గొన్నారు. ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధరవణాజీ , కోశాధికారి కర్రిశివసూర్యనారాయణ, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం అత్యంత వైభవంగా జరిగింది.

## రాష్ట్ర ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం

మాడుగుల, ఏప్రిల్21, ప్రభాతవార్త



ముస్లిం సోదరులకు డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన మాట్లాడుతూ మానవాళికి మంచిని బోధించే రంజాన్ పండుగ, సామరస్యానికి, సహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, ప్రతీక అని అన్నారు. ముస్లిం సోదరుల ప్రార్థనలు సఫలం కావాలని అల్లా దీవెనల తో రాష్ట్ర ప్రజలకు సకల శుభాల సంక్షేమం కలగాలని కోరుతున్నట్లు ఉపముఖ్య మంత్రి నాయుడు తెలిపారు.

## ప్రజా కంఠక పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభం

ఆనందపురం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో నడుస్తున్న ప్రజా కంఠక పాలనకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ఆనందపురం మండలం వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకి ఎప్పుడెప్పుడు చరమగీతం పాడుదామని ప్రజలు వేచి ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ తెలుగుదేశం పార్టీ పూర్తిస్థానాలు కైవసం చేసుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం తథ్యమని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ద్వారా మళ్లీ రాష్ట్రంలో రామరాజ్యం ఏర్పడుతుందని, పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు. రాష్ట్రంలో పథకాలు పేరట రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ముంచారని, ప్రభుత్వం అవలభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే ఆ పార్టీ వినాశనానికి సోపానాలుగా మారుతాయన్నరు. మళ్ళీ చంద్రబాబు నాయుడు రాకతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, కేవలం చంద్రబాబు నాయుడు వలనే రాష్ట్రం పురోగతి చెందుతుం దన్న విషయాన్ని ప్రజలు గమనించారని తెలిపారు. ఒకవైపు పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్ర నేటికి 1000 కిలోమీటర్లు పూర్తిచేసుకుని అఖండ ప్రజాధరణ పొందుతున్నారని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి ఉత్తరాంధ్ర కంచు కోటలా తయారైం దని వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

## కోరాడ గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన భీమిలి ఎమ్మెల్యే అవంతి

పద్మనాభం,ఏప్రిల్ 21, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, కోరాడ గ్రామపంచాయితీలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు అంచనా రూ.40లక్షలు విలువతో నూతన సచివాల యం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒకప్పుడు పంచాయితీ కార్యాలయాలు అంటే చాలా పాతకాలం వాటిగా అసౌకర్యంగా ఉండేవని దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక నాడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం వచ్చి ప్రజలు నాయకులు ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగకుండా ప్రజలకు వారి చెంతకు పాలనతో సేవలు వారి వద్దకే అందేలా చేయాలన్న ఆయన కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అనేలా సచివాలయాలు ను కార్పోరేట్ కార్యాలయాలకు ధీటుగా నిర్మాణాలు చేపట్టి దళారీ వ్యవస్థ లేకుండా పాలన అందిస్తున్నారని ఇలాంటి ఆలోచనలు ప్రజలు మేలు శ్రేయస్సు కోరే రాజన్న బిడ్డ జగనన్న కే సాధ్యం అని ఇలాంటి పాలన మనకు కావాలంటే రాబోవు 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని బలపరిచి గెలిపించి మరింత సంక్షేమ పథకాలు అమలు పాలన అందించడానికి తోడ్పాటు ఇవ్వాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతులు మీదు గా ప్రధానమంత్రి ఉచిత ఉజ్వల గ్యాస్ సిలిండర్లు 125 మంది లబ్ధిదారులకు అందించారు. పద్మనాభం మండల ఎంపీపీ కే.రాంబాబు పద్మనాభం మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు కే.లక్షణ, బి.తాళ్లవలస సర్పంచ్ చందక శ్రీను, అయినాడ సర్పంచ్ మామిడి శివ, బీ.తాళ్ల వలస ఎంపి టిసి బంగారు నాయుడు, అయినాడ ఎంపీటీసీ కోరాడ రమేష్, ప్రభుత్వ అధికారులు, మండలం వైసిపి నాయకులు, ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు డిఎల్ పురంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు సభ

### సర్వం సిద్ధం... జయప్రదం చేయండి... కొప్పిశెట్టి

నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని డి.ఎల్.పురం గ్రామంలో పాయకరావుపేట నియోజకవర్గస్థాయి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల భారీ సభను నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ స్థానిక విలేకరుల కు శుక్రవారం తెలిపారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత సారధ్యంలో శనివారం సాయంత్రం డిఎల్ పురం రామాలయం సమీపంలో సభ జరుగుతుందని పిలుపునిచ్చారు. ప్రతిష్టాత్మకంగా జరిగే తెలుగువారి ఆత్మగౌరవ సారధి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలులో భాగంగా జరిగే భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు చేశామని వెంకటేష్ చెప్పారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు హాజరవుతున్నారని, ఆయనతోపాటు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కూడా పాల్గొంటారని చెప్పారు. ఇంత ప్రతిష్టాత్మంగా జరిగే ఈ శత జయంతి ఉత్సవాల సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైన ఉందని కోరారు. డిఎల్ పురంలో జరిగే ఈ సభ పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపికి కంచు కోట అనే విధంగా నాయకులు పార్టీ బాధ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, జయప్రదం చేయాలని వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు మత్స్యకార సంఘం జిల్లా కన్వీనర్ గోసల చిన్న తాతారావు, ఎంపీటీసీ కొంఢ్ర కనకారావు, మండల పార్టీ నాయ కులు వైబోయిన వెంకటరమణ, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, కక్కిరాల సురేష్, కొప్పిశెట్టి వీరబాబు, గింజల శ్రీనివాసరావు, ఏడిది సత్యనారాయణ, గరికిన సింహాద్రి, పాపారావు తదితరులు ఉన్నారు.

## గెట్టం వెంకటేష్ అద్భుత రూపాలు

నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ప్రపంచ ధరిత్రి దినోత్సవ సందర్భంగా మండలంలోని చిన్న దొడ్డిగల్లుకు చెందిన సూక్ష్మ కళాకారుడు గెట్టం వెంకటేష్ ఆ భూమి రూపాన్ని పెన్సిల్‌పై చెక్కి అద్బురు పరిచాడు. గంటపాటు శ్రమించి 8 మిల్లీమీటర్లు ఎత్తు ఎనిమిది మిల్లీమీటర్ల వెడల్పుతో 8హెచ్‌బి పెన్సిల్ ఉపయోగించి ఈ రూపాలను తయారు చేశాడు. గెట్టెం వెంకటేష్ గ్యాలరీలో భద్రపరిచాడు.

## చందనోత్సవం నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

### ఎక్కడికక్కడ పార్కింగ్ స్థలాల ఏర్పాటు -అత్యవసరమైతే తప్పా ఓల్డ్ గోసాల నుంచి అడవివరంక వరకు ప్రయాణం చేయవద్దని సూచన

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలోఈ నెల 23న జరుగనున్న సింహాచలం దేవస్థానం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి చందనోత్సవం సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భక్తులు పోలీసుల సూచనలు పాటించాలని ప్రకటనలో పేర్కొన్నారు. చందనోత్సవం సందర్భంగా రూ.1000, రూ.300లు టికెట్లు కలిగిన ఉచిత దర్శనానికి వెళ్లేవారు శొంఠియం వైపు నుంచి వచ్చు వాహనదారులు అందరికీ అడవివరం జంక్షన్ వద్ద ఆటోలకు, కార్లకు, టూవీలర్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశారు. వారి వాహనాలను నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకొని అడవివరం జంక్షన్ వద్ద దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల లో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెనని పేర్కొన్నారు. శొంఠియం వైపు నుంచి వచ్చే భారీ వాహన ములకు అడివివరం వైపు ప్రవేశము లేదు కనుక, శొంఠియం నుంచి వచ్చేవారు ఆనందపురం మీదుగా గాని లేదా పెందుర్తి మీదుగా కానీ వెళ్ళవలెను. హనుమంత వాకవైపు నుండి ఆటోలలో, కార్లలో, టూవీలర్‌లపై వచ్చే రూ.1000, రూ.300లు టికెట్లు కలిగి, ఉచిత దర్శనానికి వెళ్లే వాళ్ళు అడివివరం జంక్షన్ వద్ద ఆటోలకు, కార్లకు, టూవీలర్లకు పార్కింగ్ ప్రదేశము ఏర్పాటు చేశారు. వారికి నిర్దేశించిన ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకుని అడవివరం జంక్షన్ వద్ద దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను. హనుమంత వాకవైపు నుంచి పెందుర్తి, గోపాలపట్నం వైపు వెళ్లే భారీ వాహనములు అడవివరం వైపు నుంచి రాకుండా ఆనందపురం నుంచి లేదా మద్దిలపాలెం ఎన్ఏడి వైపు హైవే నుంచి వెళ్ళవలెను. చందనోత్సవం సందర్భంగా రూ.1500లు టికెట్లు కలిగిన అందరూ కూడా సిటీ నుంచి హనుమంతవాక వైపు మీదుగా ఆరిలోవ, పైనాపిల్ కాలనీ, న్యూ టోల్‌గేట్ వద్దకు వచ్చి న్యూ టోల్గేట్ పక్కనే వారి కార్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశారు, వారు ఆ కారులను నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకొని బిసి వెల్ఫేర్ హై స్కూల్ గ్రౌండ్ వద్ద వారి కోసం ఏర్పాటు చేసిన ఏసీ బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి దర్శనమునకు వెళ్ళవలెను. దర్శనం అనం తరం అవే ఏసీ బస్సులలో తమ పార్కింగ్ ప్రదేశాలకు చేరుకుని తమ తమ వాహనాలలో తిరిగి హను మంతవాక మీద వేపగుంట వైపు నుండి కార్లు, ఆటోలలో, టూ వీలర్‌పై వచ్చేవారు 1000, రూ.300 లు, ఉచిత దర్శనం భక్తులు పాత గోశాల నుండి సింహపురి కాలనీ వరకు ఉన్న బీఆర్టీఎస్ రోడ్ మధ్య భాగంలో కార్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశారు. అక్కడ కార్లు పార్కింగ్ చేసుకొనవలెను. ఆటోలకు సింహపూరి కాలనీ నుండి అప్పన్నపాలెం వరకు ఉన్న బీఆర్టీఎస్ మధ్య రోడ్ లో పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఓల్డ్ గోశాల సాయి నగర్ వద్ద టూ వీలర్స్‌కు పార్కింగ్ ఏర్పాటు చేశారు. వాహనదారులకు వారికి నిర్దేశించిన ప్రదేశాలలో తమ వాహనాలను పార్కింగ్ చేసుకుని సింహపురి కాలనీ వద్ద నుండి గోసాల మీదుగా దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి దర్శనమునకు వెళ్ళవలెను. గోపాలపట్నం, పెందుర్తి వైపు నుండి వచ్చే టూవీలర్ వాహన దారులకు కలశం జంక్షన్ దగ్గరలో గల శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద టూ వీలర్ పార్కింగ్ రెండువైపులా ఏర్పా టు చేశారు. టూ వీలర్ కలిగిన వారు అక్కడ వరకు వచ్చి టూవీలర్‌లను అక్కడ నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకొని డౌన్ హిల్ వద్ద దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను. నగరంలో నుండి వచ్చు భక్తులు, వాహనదారులు హనుమంత వాక ద్వారా అడవివరం జంక్షన్ వరకు వచ్చి అక్కడ విశాలమైన రోడ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఉన్నందున భక్తులు సాధ్యమైనంత వరకు అడవివరం జంక్షన్ వరకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెందుర్తి వేపగుంట వైపు నుండి, గోపాలపట్నం వైపు నుండి సింహాచలం మీదుగా హనుమంతవాక వెళ్ళవలసిన వాహన దారులు అలాగే శొంఠియం వైపు వెళ్ళవలసిన వాహనదారులు అందరూ కూడా మీరు ఎన్ఏడి, తాటి చెట్లపాలెం, మద్దిలపాలెం మీదగా ప్రయాణించి హైవే మీదుగా గమ్యస్థానాలను చేరుకోవాల్సిందిగా సూచించారు. సబ్బవరం, కొత్త వలస వైపు నుండి వాహనాలలో వచ్చే భక్తులు పెందుర్తి, అక్కిరెడ్డిపాలెం, జుత్తాడ, దువ్వ పాలెం జంక్షన్ మీదుగా అడవివరం వరకు చేరుకోనవలెను. చందనోత్సవం సందర్భం గా విధులకు హాజరు అయ్యే పోలీసు, అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సిబ్బంది ద్విచక్ర వాహనా లు కొండ దిగువన గల సింహాచలం హైస్కూల్ గ్రౌండ్ వద్ద కేటాయించబడిన ప్రత్యేక పార్కింగ్ ప్రదేశా లలో నిలుపుకొని ఉచిత ఆర్టీసీ బస్సులలో కొండ మీదకు చేరుకోవలెను. కొండ మీదకు ఏ ద్విచక్ర వాహనములు అనుమతించబడవు. భక్తుల కొరకు దేవస్థానము వారు ఏర్పాటుచేసిన వాహనాలు తప్ప మరియే ఇతర వాహనాలు చందనోత్సవం సందర్భంగా కొండమీదకు అనుమతించబడవు. సింహాచలం పరిసర ప్రాంతంలో నివసించే ప్రజలు ఈనెల 23వ తేదిన అత్యవసరం అయితే తప్పించి వాహనాల లలో కొండ దిగుభాగమున అనగా ఓల్డ్ గోసాల నుంచి అడవివరంకు వరకు ప్రయాణం చేయవద్దని పోలీసులు సూచించారు. అత్యవసరం అయితే ఆధార్ కార్డు పోలీసులకు చూపించి ప్రయాణం చేయవచ్చని పేర్కొన్నారు.

### విశాఖను సందర్శించిన భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల
## మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం



మాధవధార, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

సెక్రటరీ (కాన్సులర్, పాస్‌పోర్ట్, వీసా), (ఓవర్సీస్ ఇండియన్ అఫైర్స్), డా.ఔసాఫ్ సయీద్ నేతృత్వంలోని భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుండి ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం, టి.ఆర్మ్‌స్ట్రాంగ్ చాంగ్సన్, జాయింట్ సెక్రటరీ (పాస్‌పోర్ట్ సేవా)తో కలిసి (ప్రాజెక్ట్), చీఫ్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ బ్రహ్మకుమార్, జాయింట్ సెక్రటరీ (ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్), ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఎమిగ్రెంట్స్, ఈ నెల 18-20 ఏప్రిల్‌న విజయవాడ, విశాఖపట్నం సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాల పనితీరును బలోపేతం చేయడం, చలనశీలత, వలసలకు సంబంధించిన అన్ని విషయాలను సమీక్షించడం, ఆంధ్రప్రదేశ్ నుండి శ్రామిక శక్తికి ఉపాధి అవకాశాలు, ఎన్ఆర్ఐ సమస్యలు, నైపుణ్యం, నైపుణ్యానికి సంబంధించిన సమస్యలపై సమీక్షించడం ఈ పర్యటన యొక్క ముఖ్య లక్ష్యమని పాస్‌పోర్ట్ సంబంధిత సేవలను బలోపేతం చేయడానికి సంబంధించి, ప్రతినిధి బృందం విశాఖపట్నం, విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాల కార్యకలాపాలపై సమగ్ర సమీక్షను చేపట్టిందని ప్రస్తుత అపాయింట్‌మెంట్ సైకిల్‌లను తగ్గించడంతోపాటు ఈ కార్యాలయాలు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, దరఖాస్తుదారుల స్వల్ప ఇబ్బందులను తగ్గించడానికి, ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాలు మధ్యకాలిక, దీర్ఘకాలికంగా అనుసరించాల్సిన రోడ్‌మ్యాప్‌ను రూపొందించిందని విశాఖపట్నంలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలతో చర్చల సందర్భంగా, వలస కార్మికుల సంక్షేమం, రక్షణ కోసం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేస్తున్న ప్రయత్నాలను సెక్రటరీ డా.ఔసాఫ్ సయీద్ హైలైట్ చేశారు. ఎంఈఏ ప్రతినిధి బృందం పర్యటన సురక్షితమైన, చట్టపరమైన వలసలను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో విదేశాంగ మంత్రిత్వ శాఖ విస్తరణలో భాగంగా ఉందని డా.సయీద్ భారతీయ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు ఉద్భవిస్తున్న ధోరణులను, గ్లోబల్ స్టాండర్డ్ స్కిల్లింగ్, ఆఫ్ స్కిల్లింగ్‌ను అందించడంలో సమిష్టి కృషి ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. రాష్ట్రంలో ప్రీ డిపార్చర్ ఓరియంటేషన్ ట్రైనింగ్ ఫెసిలిటీస్, విస్తరణ, భాగస్వామ్య దేశాలతో మైగ్రేషన్, మొబిలిటీ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్స్, గురించి ఆయన ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్ఏ అసోసియేషన్ అభ్యర్థన మేరకు, కొత్త ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ కార్యాలయాన్ని ప్రారంభించడం గురించి ఆలోచించవచ్చని చెప్పారు. తదుపరి పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్‌లో వలసదారుల రక్షకుడిని ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని ఆయన గమనించారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ, తపాలా శాఖ సంయుక్త ప్రయత్నంలో పనిచేస్తున్న పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల పనితీరును సమీక్షించడానికి, సెక్రటరీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డా.అభినవ్ వాలియా పౌరులకు అందజేస్తున్న సేవలను మరింత మెరుగుపరచడానికి మార్గాలను గుర్తించే ఉద్దేశ్యంతో వారు వివిధ అంశాలపై చర్చించారు.

## 11వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే



యలమంచిలి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎర్రవరం 11వ వార్డులో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామకుమారి పర్యటించారు. ఈ సందర్భంగా యువి రమణమూర్తి రాజు ప్రతి గడపగడపకు పర్యటిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి ఎంత మేరకు లభించాయో పూర్తిస్థాయిలో వారికి తెలిపారు. అనంతరం ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రస్తుతం తనతోపాటు అందరి అధికారులు ఉన్నారని మీకు ఏమైనా సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించే వీలుంటే పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం వార్డు సచివాలయ పరిధిలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు ఈ సచివాలయ పరిధిలో ఎంత మేరకు లబ్ధి పొందారు, సంక్షేమ పథకాలు ఎంతమందికి వచ్చాయో పూర్తి స్థాయిలో వివరించారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పూర్తిస్థాయిలో తమ విధులను నిర్వహించాలని ఏ ఒక్కరితోటు దురుసుగా ప్రవర్తించరాదని తెలిపారు. ఈ సచివాలయ వ్యవస్థ ముఖ్యమంత్రి ఎంతో ముందు చూపుతో ఏర్పాటు చేశారని ప్రతి సంక్షేమ పథకం మీ ద్వారా లబ్ధిదారులకు చేకూరుతుందని తెలిపారు. ఎవరికైనా ఏ విధమైన సమస్యలు ఉన్నా తక్షణం సచివాలయ సిబ్బంది ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చూడాలనిపై అధికారులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, ఎంపీపీ బోధపు గోవిందు మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యువి



యలమంచిలి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ యలమంచిలి మున్సిపల్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ రామకుమారి పరిశీలించారు. యలమంచిలి పట్టణంలో నాబార్డ్ నిధులతో మూడు కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని శుక్రవారం పరిశీలించారు. అనంతరం కొత్తగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య పరికరాల గురించి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమాకుమారి మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ స్థానిక వైద్యాధికారులతో చర్చించారు. యలమంచిలికి ప్రధానంగా జాతీయ రహదారి ఉండడంతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రధానంగా ఎముకల డా.చాలా అత్యవసరమని దానికి అనుగుణంగా నే ఇక్కడే కొత్తగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరికరాలు ఉండాలని దానికి అవసరమయ్యే ఏ పరికరాన్ని అయినా తాను సమకూరుస్తానని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న భావనాన్ని పూర్తిగా పరిశీలించి అనంతరం ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని వైద్య అధికారులకు సూచించారు. ప్రధానంగా ఆసుపత్రి నూతన భవనాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త, డిఈ వీరయ్య పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ప్రభుత్వ అధికారులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బయ్యవరం ఎంపీపీ స్కూల్‌లో వైద్య శిబిరం



యలమంచిలి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పేట బయ్యవరం ఎంపీపీ స్కూల్‌లో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో యలమంచిలి ఆయుష్ విభాగం హోమియోపతి వైద్యులు డా.ఎం.అరుణ్ ప్రకాష్ ఆయుర్వేదిక్ వైద్యులు డా.బి.అభినయ్ ఫార్మసిస్ట్ కే ప్రసాద్ పాల్గొన్నారు. విద్యార్థులు ఆరోగ్యరీత్యా తీవ్ర వడగాల్పులు గురించి సలహాలు సూచనలు ఇచ్చారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు అవసరం మేరకు మందులు, లేహ్యాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని రాజావాణి సీనియర్ ఉపాధ్యాయులు ఏ.పాపారావు బి.సత్య నారాయణ పి రవీంద్ర, వి.కృష్ణవేణి హరిబాబు తస్లీమ్ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జయప్రదకు ఘన సన్మానం



నర్సీపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల ల్యాబ్ అసిస్టెంట్ జయప్రదకు ఘన సన్మానం చేశారు. నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 30 సంవత్సరాలుగా ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జయప్రద మార్టిన్ కాలేజీలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రిన్సిపాల్ జి.చిన్నారావు చేతుల మీదుగా ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చిన్నారావు శర్మ మాట్లాడుతూ నీతి నిజాయితీలతో అంకితభావంతో కాలేజీలో పనిచేసి అధికారులు నాయకులు సిబ్బంది అందరి ప్రశంసలు పొందారని సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ శోభ, శర్మ, చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు. మోషే బాబు, దేవానంద్, జేసుదాసు, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి స్కూల్లో పట్టభద్రులైన యుకెజి చిన్నారులు



నర్సీపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

నర్సీపట్నం రవీంద్రభారతి స్కూల్లో శుక్రవారం స్నాతకోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీప్రైమరీ విద్యా సంవత్స రం పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు, మెడల్స్‌ను ముఖ్య అతిథిగా హాజరైన నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి టి.లీలా వతి చేతుల మీదుగా అందజేశారు. ఈ చిన్నారులు విద్యలో అత్యంత విజయాలు సాధించి అటు స్కూల్ పేరును, ఇటు తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలని కోరారు. స్కూల్ ప్రిన్సిపాల్ కె.స్రవంతి మాట్లా డుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థుల మానసిక వికాసం, విద్యలో ఇంకా విజయాలు సాధించాలనే తపన వారిలో పెంచవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జెడి వెంకటేష్, జిఎం రమ్య, ఏజిఎం మూర్తి, డీన్ మాధవీపాత్రో, ప్రిన్సిపాల్ కె.స్రవంతి పాల్గొన్నారు.

## జల్లివారిగూడెం, బంగారుగూడెం నడుమ చప్టా నిర్మించాలి



విఆర్‌పురం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని ములకలపల్లి పంచాయితీ పరిధిలోగల జల్లవారిగూడెం, బంగారుగూడెం గ్రామాల నడుమగల వాగుపై చప్టా మంజూరు చేసి నిర్మించాలని, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదిని గద్దె దించండి.. దేశాన్ని కాపాడండి.. అనే నినాదంతో, సిపిఎం, సిపిఐ ఉమ్మడి కార్యాచరణలో భాగంగా, మండలంలో సిపిఎం చేపట్టిన ప్రచార భేరి యాత్ర 8వ రోజుకు చేరింది. శుక్రవారం ములకనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో సిపిఎం బృందం సభ్యులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించారు. ఉపాది కూలీలు జల్లివారిగూడెం. బంగారుగూడెం మధ్యలో ఉన్న వాగుపై చప్టా లేక వర్షాకాలంలో అత్యవసర వేళల్లో వాగుదాటే వీలులేక నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడారు. 2018-2019 సంవత్సరంలో వాగుపై చప్టా మంజూరు కాగా, అప్పట్లో దాని నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారు నాసిరకంగా పనులు చేపట్టడన్నారు. దీంతో నిర్మాణం పూర్తి కాకుండానే చప్టా కొట్టుకొనిపోయిందన్నారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం చప్టాను పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మారుమూల గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న చప్టాలకు నిధులు మంజూరుచేసి, నిర్మించాలంబారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం మూలంగా ముంపుకు గురవుతున్న జల్లి వారి గూడెం గ్రామాన్ని పోలవరం ముంపులో చేర్చి, పునరావాసం, ప్యాకేజి చెల్లించాలన్నారు. సిపిఎం నాయకులు సవలం మారయ్య, జల్లి సత్యనారాయణ, జల్లి శేఖర్, జల్లి సోమరాజు, జల్లి రాములమ్మ, జల్లి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై వార్డుల్లో అవగాహన కల్పిస్తున్న పోలీసులు



నర్సీపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

వేసవిలో దొంగతనాలు జరగకుండా పోలీసు గస్తీ, నిఘా మరింత విస్తృతం చేస్తామని నర్సీపట్నం పట్టణ పోలీసులు తెలిపారు. వేసవి సెలవులకు వేరే గ్రామాలకు వెళ్లే కుటుంబాలు తమకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లను దొంగలు టార్గెట్గా చేసుకుంటారని, పోలీసులకు ముందస్తు సమా చారం అందించడం ద్వారా ఆ ఇంటి పరిసరాలలో సిబ్బంది గస్తీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసు కుంటామన్నారు. విలువైన ఆభరణాలను, వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. వేసవిలో రాత్రిపూట పోలీసు బీట్లను పెంచుతామని, ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై మైకు ప్రచారం, కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. అపార్ట్‌మెంట్లలో నివసించే వారు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా కోరితే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం పరికరాలు అమ ర్చుతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ ధనుం జయనాయుడు మాట్లాడుతూ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు నర్సీపట్నం క్రైమ్ పార్ట్ సిబ్బంది యాత కా పేట కమ్యూనిటీ హాలు దగ్గర బొడ్డుపల్లి నందు దొంగతనాలు నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తీసుకోవలసిన జాగ్రత్త గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ స్పాట్ ఇన్‌చార్జ్ కె.శ్రీనివాస్, భరత్, యుగంధరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన ఆర్డీవో



నర్సీపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

నర్సీపట్నంలో రూ.169 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారీ వాటర్ ప్రాజెక్టు నిర్మాణం నేపధ్యంలో పెద్ద చెరువు వద్ద నిర్మించబోయే సమ్మర్ వాటర్ స్టోరేజ్ ట్యాంక్కు సంబంధించిన శుక్రవారం నర్సీపట్నం ఆర్డీవో హెచ్వి. జయరాం స్థల పరిశీలన చేశారు. ట్రీట్మెంట్ ప్లాంట్, స్టోరేజ్ ట్యాంక్, ఆయకట్టు రైతుల గురించి పూర్తి వివరాలను ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ ఇంజనీర్లు ఆర్డీవోకు వివరించారు. సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇస్తామని ఆర్డీవో తెలిపారు.

## అయ్యన్నను కలిసిన పీలా గోవింద సత్యనారాయణ



నర్సీపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

శుక్రవారం మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వగృహంలో అనకాపల్లి టిడిపి ఇన్‌చార్జీ పీలా గోవింద సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లిలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలను, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర గురించి చర్చించారు. అలాగే మే నెలలో జరగబోయే ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళీధర్, మాకవరపాలెం మండల నాయకులు అల్లు రాము నాయుడు, చిరంజీవి, పవన్ పాల్గొన్నారు.

## పాత కృష్ణదేవిపేటలో 23న ఉచిత కంటి వైద్య శిబిరం



గొలుగొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

గొలుగొండ మండలం పాత కృష్ణదేవి పేటలో ఈనెల 23 ఆదివారం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ పందిరి సత్యం నాయుడు తెలిపారు. ఈ వైద్య శిబిరం కాకినాడ జిల్లా భీమవరం మామిడికుదురు చెందిన అంజు కంటి వైద్య శిబిరం వారు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9గం.ల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారని అన్నారు. ఈ శిబిరంలో పాల్గొని కంటి రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి తగిన మందులు, కళ్ళజోళ్ళు అందిస్తారని అన్నారు. అలాగే ఆపరేషన్ అవసరమైనవారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తారని అన్నారు. ఆపరేషన్ అవసరమైన వారు రాకపోకలుతోపాటు ఆసుపత్రిలోనే అన్ని సౌకర్యాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిబిరాన్ని కృష్ణదేవిపేట రామాలయం ఎదుట ఏర్పాటు చేస్తున్నామన్నారు. పంచాయితీ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

## 28న నర్సీపట్నంలో జరుగు సభను జయప్రదం చేయండి



గొలుగొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ఈ నెల 14 నుండి 30 తేదీ వరకు కేంద్రప్రభుత్వం (బిజెపి) ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఎం, సిపిఐ పార్టీల ప్రచార భేరి నియోజకవర్గం సభ ఈ నెల 28న సాయంత్రం 4గం.కు నర్సీపట్నంలో జరుగుతుంది. ఈ సభకు సిపిఐ, సిపిఎం పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని ఈ సభను జయప్రదం చేయాలని గొలుగుండ, పాత మల్లంపేట, ఎన్.గదబపాలెంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ సాగులో ఉన్న గిరిజన రైతలకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, రైతు భరోసా అందడం లేదన్నారు. జీడిమామిడి పంటకు మార్కెట్‌లో ధర ఉన్నప్పటికీ, రైతుల వరకు వచ్చే సరికి వ్యాపారులు సిండికేట్ అయిన ధరను ఇవ్వడం లేదన్నారు. ఈ సిపిఎం సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని తరగతులు ప్రజలు ఐక్యంగా పోరాడాలన్నారు. అందుకు జరుగు నియోజకవర్గం సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఎన్.లక్ష్మణ్‌రావు, జి.శివ, సత్తిబాబు, రామకృష్ణ, తలుపులు, రాము తదిరులు పాల్గొన్నారు.

## బీజేపీని సాగనంపాలని సిపిఐ ప్రచార భేరి.. బహిరంగ సభను జయప్రదం చేయాలి



చోడవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం పరిధిలో చోడవరం లోకాంబికా కళ్యాణమండపంలో ఆదివారం కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. కేంద్రం లో బిజెపి నిరంకుశతో పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు ఏకమై ఢిల్లీ నుంచి ఢిల్లీ వరకు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేసి చోడవరంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ రిలే నిరాహార దీక్ష కార్యక్రమం పడుతున్న కేంద్రంలో బిజెపి గాని రాష్ట్రంలో అధికార పార్టీలో ఉన్న వైసీపీ గాని నిమ్మకనీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తారని రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సీట్ గురించి పాకలాడుతున్నారు తప్పితే స్టీల్ ప్లాంట్ గురించి పోరాటం చేయట్లేదని ఇలాంటి బూచో పార్టీలకే బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా అన్నారు. చోడవరం బానే కోనేరు రైతు బజారు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా సాయి కార్యదర్శి గోవాడ కనకమలక్ష్మి, సర్పు నాగూరు గుప్తా కురువాడ శీను దేవి బండి సన్యాసమ్మ, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మజ్జిగ వితరణ



చోడవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 15వరోజు మజ్జిగ వితరణలో భాగంగా ఆలయ ధర్మకర్త సువ్వాడ వెంకట విజయలక్ష్మి సోదరి మనవరాలు సంస్కృతి వారి ఆర్థిక ప్రోత్సాహంతో మానవ సేవయే మాధవ సేవ అను శుభ సంకల్పంతో బాటసారులకు భక్తులకు వృద్ధులకు విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు. పి.జయదేవ్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు సేవకులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, వడ్డాది నరసింహమూర్తి పంతులు, ఉప్పల బాబు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 25 నుంచి గోవాడ వెంకన్న కళ్యాణోత్సవాలు



చోడవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని గోవాడ సుగర్స్ ఆవరణలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో 51వ అధ్యయన తిరు కళ్యాణ మహోత్సవాలు ఈనెల 25 నుంచి ప్రారంభమవుతాయని ఆలయం ప్రధాన అర్చకులు గోడపర్తి తిరువెంగళాచార్యులు తెలిపారు. వీటికి సంబంధించిన కరపత్రాలను ఆలయం ప్రాంగణంలో గోవాడ సుగర్స్ ఎండి సన్యాసినాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండి సన్యాసినాయుడు మాట్లాడుతూ ఏటా ఆనవాయితీగా నిర్వహించే కళ్యాణోత్సవాలకు సుగర్స్ యాజమాన్యం సహకారం అందిస్తుందన్నారు. ఆలయ అర్చకులు గోడపర్తి తిరువెంగళాచార్యులు మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఈ నెల 26 కళ్యాణరాట సాంప్రదాయ బద్ధంగా వేస్తామని, మే 1న రాత్రి 8గం.ల నుంచి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూ.1116 చెల్లిస్తే, గోత్రనామాలతో పూజలు చేస్తారన్నారు. 6న ఉత్సవాల ముగింపు రోజున అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈ ప్రసాద్, సిఏఓ సత్యనారాయణ, ఓఎం శ్రీనివాసరాజు, పిఏ రవి, ఆలయం ఇన్‌చార్జి ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకన్న కొండపై సహస్ర ఘటాభిషేకం



నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో గరుడాద్రి పర్వతంపై వున్న స్వామివారి ఆలయం వద్ద శుక్రవారం అష్టోత్తర ఘటాభిషేకం కార్యక్రమాన్ని పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం ఆలయ అర్చకులు, వేదపండితులు నిర్వహించారు. ముందుగా కొండపై వున్న కల్కి అవతార వేంకటేశ్వరస్వామి వారి నిజరూపానికి విశేష పుష్పాలంకరణ చేశారు. ధూప, దీప నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. అనంతరం 108 కలశలతో అష్టోత్తర ఘటాభిషేకం, విశేష సుగంధ పరిమళ ద్రవ్యాలతో పూజలు చేశారు. ఇందులో సంకర్షణపల్లి వెంకట కృష్ణమాచార్యులు, రాజగోపాల కృష్ణమాచార్యులు, గొట్టుముక్కల ప్రసాదాచార్యులు పీసపాటి శేషాచార్యులు, పీతాంబర శ్రీధరాచార్యులు, రామగోపాలాచార్యులు, సంకర్షణపల్లి సుదర్శనస్వామి, గోపాల కృష్ణమాచార్యులు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హోమాలు చేపట్టారు.

## తృటిలో తప్పిన ప్రమాదం.... వెంకన్న భక్తులపై తేనెటీగల దాడి



నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో స్వామివారి కొండపై శుక్రవారం ఉదయం భక్తులపై తేనెటీగలు దాడి చేయడంతో 10 మంది భక్తులు గాయపడ్డారు. కొండపై వున్న ఆలయ ప్రాంగణంలో అర్చకులు హోమం చేస్తుండగా హోమం పొగకు సమీపంలో వున్న తేనెపట్టులు చెదిరిపోయాయి. దీంతో తేనెటీగలు స్వైరవిహారం చేసి అక్కడున్న భక్తులపై దాడి చేశాయి. ఇందులో నక్కపల్లికి చెందిన రేజేటి సింగరాచార్యులు, యలమంచిలికి చెందిన శ్రీరంగం శ్రీనివాస్, ఉపమాకకు చెందిన గొట్టుముక్కల భరద్వాజ్ తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు కె.మంగామణి, శాయమ్మ, బాలసుబ్రహ్మణ్యం, శ్రీవత్స సహా మరో నలుగురి భక్తులపై తేనెటీగలు దాడి చేయడంతో వీరు కూడా స్వల్పంగా గాయపడ్డారు. గుంపులు, గుంపులుగా తేనెటీగలు వెంబడించడంతో కొండపై వున్న భక్తులు ప్రాణభయంతో కిందకు పరుగులు పెట్టారు. ఇదే సమయంలో అర్చకులు కొండపై వున్న ఆలయంలోకి వెళ్లిపోవడంతో వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. పరిస్థితిని గమనించడంతో మూకుమ్మడిగా దాడి చేసిన తేనె తీగలు నుంచి తప్పించుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బాధిత కుటుంబసభ్యులు వీరందరినీ నక్క పల్లి 50 పడకల ఆస్పత్రికి హుటాహుటిన తరలించగా అప్రమత్తమైన వైద్యాధికారులు చికిత్స అందించారు. వీరి పరిస్థితి నిలకడగానే వుందని, ఆందోళన చెంద నవసరం లేదని, వైద్యులు చెప్పారు. కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి



కోటవురట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వెంకటాపురంలో జరిగింది. శుక్రవారం ఉదయం రెడ్డి కారయ్య(53) గడ్డి కోసం పొలంలోకి వెళ్తుండగా మార్గ మధ్యలో కరెంట్ స్తంభం వైర్ తెగి కిందిన పడిపోవడం వలన ప్రమాదం చోటుచేసుకుంది. ఆ ప్రమాదంలో షాక్‌కి గురి అయ్యి అక్కడకి అక్కడే మృతి చెందాడు. బాధిత కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

## పల్లెల్లో అధికారుల పర్యటనలు.. కార్యాలయాల తనిఖీలు



నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురంలోని సచివాలయం చెత్త నుండి సంపదను తయారు చేసే కేంద్రాన్ని అంగన్వాడీ సెంటర్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ నీరజ, ఈవో పిఆర్ డి.వెంకట్ నారాయణ, హౌసింగ్ ఏఈ రాజు, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేంద్ర, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాయుడులు కలిసి నిర్వహించారు. ప్రధానంగా హౌసింగ్ డే సందర్భంగా ఉద్దండపురంలో జగనన్న లేఔట్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. సకాలంలో గృహాలు నిర్మించుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే టెక్నికల్ సిబ్బందితో సంప్రదించాలని ఎండిఓ సీతారామరాజు సూచించారు. అనంతరం గంప కోనేరు బ్యూటిఫికేషన్ సంబంధించి సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు ఎంపీటీసీ బచ్చుల రాజులతో చర్చించారు. గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పౌష్టికాహారం అందించే విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. సచివాలయం తనిఖీ చేసే విషయంలో ప్రతిష్టాత్మక జరుగుతున్న ఎస్టీజి సర్వే పూర్తి చేయాలని ప్రతిరోజు వివరాల అందజేయాలని ఆదేశిస్తూ సచివాల సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే క్షమించేది లేదని అన్నారు. గ్రామంలో శుక్రవారం అన్ని విభాగాలను అధికారులు పరిశీలించడం పలు సమస్యలు అడిగి తెలుసుకోవడం పట్ల ప్రజాప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో శానిటేషన్ పూర్తి చేయాలని వాతావరణంలో ఉన్న మార్పులను బట్టి ప్రజలకు పలు సూచనలు ఇవ్వాలని ఎండిఓ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. రెవెన్యూపరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ నీరజ తెలిపారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిద్దాం...
### ప్రాణాలు కాపాడుకుందాం... కుటుంబ సభ్యులకు ఆనందం ఉంచుదాం...
### మానవహారం నిర్వహించిన ఐకెపి సిబ్బంది..

నక్కపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ఆదేశాల మేరకు వైఎస్సార్ క్రాంతి పథకం ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని, కోరుతూ శుక్రవారం ర్యాలీ మానవహారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఐకెపి ఏపిఎం ఉషాదేవి, నిర్వాహకులు రాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతపై దృష్టి పెడితే ఎటువంటి ప్రమాదానికి గురుకామని, దాని దృష్టిలో ఉంచుకొని వాహనం నడిపే ప్రతి ఒక్కరు నా వెనుకల నా కుటుంబం నా తల్లిదండ్రులు నా బంధు వర్గం ఉందని భావించి ప్రమాణాలు ప్రకారం వాహనం నడిపితే సురక్షితంగా చేరుకుంటామని ఈ అవగాహన ర్యాలీలో వివరించారు. ఒక ప్రాణం రక్షించు కోవడం వలన ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. వాహనాల మీద బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్న ఎట్టి పరిస్థితుల్లో మానవ వద్దని సూచించారు. కుటుంబ సభ్యులు పిల్లలకు వాహనాలు నడపడానికి అవకాశం ఇవ్వొద్దని కోరారు. పూర్తిస్థాయిలో తల్లిదండ్రుల పర్యవేక్షణలో మాత్రమే పిల్లలు ఉండేటట్లు చూసుకోవాలని, జాతీయ రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించాలని రోడ్లు దాటుతున్నప్పుడు ఇరువైపులా చూసుకొని నడవాలని అవగాహన కార్యక్రమంలో వివరించారు. వాహనం నడిపేటప్పుడు ఇరువైపులా వచ్చే వాహనాలను గమనించాలన్నారు. రహదారి భద్రత సూచనలు పాటించాలని, సెల్‌ఫోన్ వాడుతూ వాహనం నడపరాదని కోరుతూ జాతీయ రహదారిపై మనోహరం నిర్వహించారు. అనంతరం రోడ్డు భద్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని విషయం పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది పినపాల రాజు, అప్పారావు, సన్యాసిరావు, ఉమామహేశ్వరి, గీతతో పాటు వివోఏలు డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం



### జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**నెల్లిమర్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
సీఎం జగన్మోహనరెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. నెల్లిమర్ల మండలంలో ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ. బెల్లాన చంద్రశేఖర్‌లతో కలిసి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా రామతీర్థంలో నిర్మించిన సచివాలయ భవనానికి, కుమిలి-రామతీర్థం రోడ్డు నుంచి ఆత్మారాముని అగ్రహానికి నిర్మించిన బిటి రోడ్డుకు, వల్లూరులో నిర్మించిన సచివాలయ భవనానికి ,రైతు భరోసా కేంద్రానికి చిన్న శ్రీను చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్బంగా వల్లూరు లో డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సభలో జెడ్‌పి చైర్మన్ చిన్నశ్రీను మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి కోట్లాది రూపాయిలు ఖర్చు చేసిన ఘనత జగన్మోహనరెడ్డిదేనని అన్నారు. టిడిపి హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. చంద్రబాబునాయుడు మాయమాటలను నమ్మవద్దని అన్నారు. జగన్ మరో సారి ముఖ్యమంత్రిగా గెలిస్తేనే ఈ రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని ఆయన వివరించారు. ఈ తరహా సంక్షేమ పథకాలు అమలుచేసిన సిఎం గతంలో ఎవరూ లేరని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్,నియోజక వర్గ పరిశీలకుడు అందవరపు సూరిబాబు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి,డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు,వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు కంచరాపు సూర్యకళ, మీసాల సూర్యకాంతం, పంచాది జయలక్ష్మి, ఎంపీటీసీలు తర్లాడ జయమ్మ, లెంక నాగేశ్వరి, పార్టీ నాయకులు కంది శ్రీనివాసరావు, పంచాది శ్రీనివాసరావు, సువ్వాడ రమేష్, కంచరాపు రాము, మీసాల తాతినాయుడు, తర్లాడ దుర్గారావు, రేవల్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ, అట్టాడ శ్రీనివాసరావు, గేదెల రామచిరంజీవి, చనమల్లు స్వాతి, అంబళ్ల కిరణ్‌కుమార్, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, ఇఒ పిఆర్‌డి హెచ్.భానోజిరావు, ఇంజినీరింగ్ అధికారి పంచాది శ్రీరాములనాయుడు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కళ్ల జోళ్లు పంపిణీ



**కురుపాం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పాఠశాల విద్యార్థుల ఆరోగ్య కార్య క్రమంలో భాగంగా కళ్ళజోళ్ళు పంపిణీ జరిగింది. శుక్రవారం కురుపాం మండలంలో మొండెం కల్లు, నీలకంఠపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉన్న పాఠశాలల విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి డాక్టర్ నగేష్ రెడ్డి తెలిపారు. వీరందరికి గతంలో నిర్వహించిన నేత్ర పరీక్షలలో భాగంగా దృష్టి దోషం వున్న వారికి కళ్లజోళ్ల కోసం సిఫార్సు చేసినట్లు తెలిపారు. మొండెంకల్లు బాలుర ఆశ్రమ పాఠశాలలో, నీలకంఠపురం బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉచిత కళ్ళజోల్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో నేత్ర పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు అవసరం అయిన మొత్తం 42 మంది విద్యార్థులకు ఆరోగ్య కార్య కర్తలు ద్వారా ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేసినట్లు కంటి వ్యాధులు రాకుండా నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు విద్యార్థులకు నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు గోవిందరావు, ఆరోగ్య పర్యవేక్షకుడు సత్యరాజ్, ఆరోగ్య కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మండే ఎండలలో జాగ్రత్తలు పాటించాలి



**సాలూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ కోటవీధిలో ఉన్న శ్రీ వెంకట విద్యాగిరి పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం కరస్పాండెంట్ కోడూరి సాయి శ్రీనివాసరావు మాస్టర్ ఆధ్వర్యంలో ఎండలలో వడదెబ్బ నుండి ప్రతి తల్లిదండ్రులు పిల్లలు గురించి జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రోజు రోజుకి ఎండ తీవ్రత అధికమవుతుందని, ఇటువంటి సమయంలో వడదెబ్బకు గురి కాకుండా పిల్లల కోసం జాగ్రత్తలు తీసుకోవాలని పలు విషయాలు వివరించారు.ఎండలో తిరిగినప్పుడు వడదెబ్బకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కొబ్బరినీళ్లు, పళ్ళు, పళ్లరసాలు, మజ్జిగ తీసుకోవటం, మంచి నీరు ఎక్కువగా తీసుకుంటే ఉపసమన కలుగుతుందని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల సామాజిక తనిఖీపై శిక్షణ



**రామభద్రపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
రామభద్రపురం మండల విద్యాశాఖాధికారి తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ కొల్లి ఈశ్వరరావు పాఠశాలల సామజిక తనిఖీ అంశంపై మండలంలో గల ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తున్న ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ ఇవటం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులతో పాటు పాఠశాల అభివృద్ధి చెందాలంటే సంబంధిత ప్రధానోపాధ్యాయులు నాయకత్వం వహించాలని సమగ్ర పాఠశాల మూల్యాంకన విధానం, సామాజిక తనిఖీ, పర్యావరణ, సామాజిక వ్యవస్థల విధానాల అమలు వ్యవస్థ బలోపేతం కావాలంటే ఉపాధ్యాయులను, విద్యార్థులను, తల్లిదండ్రులను సమన్వయం చేసుకోవాలని చెప్పారు. పాఠశాలల్లో సామాజిక తనిఖీ అంటే భయపడాల్సి న అవసరం లేదన్నారు. ప్రజల్లో ప్రభుత్వ బడుల పనితీరుపై అవగాహన పరిచేందుకు ఈ తనిఖీ ఉపయోగ పడుతుందని చెప్పారు.ఈ సామజిక తనిఖీ ఈనెల 28నాటికి 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఈ శిక్షణలో హైస్కూల్ హెచ్‌ఎంలు రావాడ భాస్కరరావు, ముట్నూరు వేణు, కామేశ్వరరావు అన్ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంతరాయం లేని విద్యుత్తుకు ముమ్మరంగా ఏర్పాట్లు



**మక్కువ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**
మండలంలో విద్యుత్ సరఫరాకు ఎప్పటికప్పుడు అంతరాయం ఉండేది. గత పదేళ్ల నుంచి మండల విద్యుత్‌శాఖ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు నోచక అనేక ఇబ్బందులకు గురవుతుండేవారు. నూతనంగా మండల విద్యుత్ ఏఈ శాంతారామ్ వచ్చిన తరువాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వినియోగదారులు విద్యుత్ కింద స్థాయి సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏఈ వచ్చిన తర్వాత మండలంలో చాలా దెబ్బతిన్న స్తంభాలు ఒరిగిపోయిన స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మత్తు, విద్యుత్ వైర్ల మార్పిడి, అవసరమైతే కొత్త స్తంభాలు ఏర్పాటు, చాలా రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. శంబర గ్రామదేవత జాతర సమయంలో అనేక రోజులు విద్యుత్ లేక గ్రామ ప్రజలంతా ఇబ్బందులు గురయ్యేవారు గ్రామంలో మొత్తం స్తంభాలు పునరుద్ధరణ వల్ల గ్రామంలో ఎటువంటి సమస్యకు ఆస్కారమే లేకుండా పోయింది. ఇప్పటికే ఎర్తింగ్ బాగాలేని 33 కెవి సబ్ స్టేషన్ మరమ్మతులు చేసి మెటీరియల్ వర్క్ ఇంకా ముందుకు సాగుతోంది. 33 కెవి పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు అంచనా వేసి పంపించగా మావుడి సబ్ స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు అవటం జరిగింది. దీని ద్వారా శంబర, మావుడి చుట్టుపక్కల గ్రామాలకు నాణ్యమైన అంతరాయం లేనివిద్యుత్ అందుతుంది. ఈ ట్రాన్స్‌పార్మర్లు మంజూరు వెనుక డిప్యూటీ సీఎం రాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మక్కువ మండల జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు, మండల వైసీపీ అధ్యక్షులు మావుడి రంగు నాయుడు చొరవ ఉన్నట్లు తెలుస్తోంది.

## వాలంటీర్లుకు నియామక పత్రాలు అందజేత

**వంగర, మార్చి 21 ప్రభాతవార్త :**
మండలంలోని మగ్గురు, శివ్వాం గ్రామాలకు చెందిన ఖాళీ అయిన వాలంటీర్లు స్థానంలో ముగ్గురులో 2, శివ్వాంలో 2 వాలంటీర్లుకు నియామక పత్రాలు ఎంపిడివో, శ్రీనివాసరావు, ఎంపీపీ యు సురేష్ ముఖర్జీ చేతులు మీదుగా శుక్రవారం ఎంపీపీ చాంబర్లో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల కాలనీలను సందర్శించిన కలెక్టర్



### ముఖ్యమంత్రి సభాస్థలి పరిశీలన

**భోగాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్వాసితుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీలను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ శుక్రవారం సందర్శించారు. నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ముందుగా పోలిపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించారు. కాలనీలో పర్యటించి, నిర్వాసితులు, స్థానిక గ్రామ పెద్దలతో మాట్లాడారు. పోలిపల్లి నిర్వాసిత కాలనీని పంచాయితీగా ఏర్పాటు చేయాలని, యువతకు ఉపాధి కల్పించాలని, పోలిపల్లి జంక్షన్‌ను అభివృద్ధి చేసి ఆర్బను ఏర్పాటు చేయాలని, అప్రోచ్ రోడ్డుకు కాలనీ రోడ్లను అనుసంధానించాలని గ్రామ పెద్దలు కోరారు. పంచాయితీగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. యువతకు ఉద్యోగాలతోపాటు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం గూడెపువలస నిర్వాసిత కాలనీలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల భవనాలను పరిశీలించారు. ఈ భవనాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**ముఖ్యమంత్రి సభాస్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ :**
మే 3న భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో, బహిరంగ సభను నిర్వహించే ప్రాంతాన్ని కలెక్టర్ నాగలక్ష్మి, జెసి మయూర్ అశోక్ పరిశీలించారు. సభా వేదిక, హెలీపేడ్, పార్కింగ్, అప్రోచ్ రోడ్లు, ట్రాఫిక్ క్రమబద్దీకరణ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు, వివిపిలకు, అతిథులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్‌రాజా, ట్రాన్స్‌కో ఎస్‌ఈ నాగేశ్వరావు, పిఆర్‌ఎస్‌ఈ గుప్త, ఆర్ అండ్‌బి ఎస్‌ఈ జయశ్రీ, ఇఇ రమణ, తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఎంపిడిఓ బంగారయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు నేతలు పరామర్శ



**గరివిడి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
చీపురుపల్లి పట్టణం రుంకాన వీధిలో గ్యాస్ సిలిండర్ ప్రమాదంలో దగ్ధమైన నాలుగు పూరిళ్ల బాధిత కుటుంబాలకు జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. నిత్యావసర సరుకులు పంపిణీ చేసి వారికి ఊతమిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఎంపిపి ఇప్పిలి వెంకట నర్సమ్మ వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, ఇప్పిలి అనంత్, యువనేత బెల్లాన వంశీ పాల్గొన్నారు.

## గిరిశిఖరాల్లో జగనన్న మా భవిష్యత్



**పాచిపెంట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
మండలంలో కోటికిపెంట పంచాయతీలో గిరిశిఖరాలలో జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమం జరిగింది. కొత్తపేట, ఒడిశల మండ గ్రామాల్లో శుక్రవారం సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగనన్నే భవిష్యత్ అనే కార్యక్రమం మండుంటెండలో ఇంటింటికి వెళ్ళి జగనన్న స్టిక్కర్లను అతికించారు. అనంతరం ఆయన ప్రతి ఇంటికి వెళ్ళి రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే జగనన్న మళ్ళీ అదికారంలోకి వస్తే బాగుంటుందని ఆయన ప్రజలకు వివరించారు. ఎవరు చేయని విధంగా గిరిజనులకు అనేక రాయితీలు అందించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. అది ప్రతీ ఒక్కరూ గమనించి జగనన్నకి వచ్చే ఎన్నికల్లో ఆయనకు మద్దతు నిచ్చి ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని గిరిజనులను కోరారు. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతో అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనన్నారు. ఈయన వెంట వాలంటీర్లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దక్షిణ భారత హిందీ పరీక్షలో గ్లోబెల్ విద్యార్థులు ప్రతిభ



**గుర్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
దక్షిణ భారత ప్రచారసభ మద్రాస్ వారు నిర్వహించిన హిందీ పరీక్షలో గుజ్జంగి వలస గ్రామంలో ఉన్న గ్లోబల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈమేరకు పాఠశాల కరస్పాండెంట్ రెడ్డి మురళీధర రావు విద్యార్థులకు శుక్రవారం సర్టిఫికేట్లను అందజేసి.అభినందించారు. మూడోతరగతి నుంచి ఎనిమిదోతరగతి వరకు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. ప్రాథమిక పరీక్షలో 27మంది ప్రథమ ర్యాంకులు సాధించారు. మాధ్యమికలో 12మంది విద్యార్థులకు ప్రథమ ర్యాంకులు సాధించారు. ప్రవేశికలో 7 ప్రథమ ర్యాంకులు వచ్చాయి. అంతేకాకుండా విశార్థపూర్వార్ద పరీక్షలో 3 ప్రథమ ర్యాంకులు సాధించారు. వీరందరికీ పాఠశాల యాజమాన్యం అభినందించింది. అనంతరం కరస్పాండెంట్ రెడ్డి మురళీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతో పాటు నైపుణ్యాన్ని పెపొందించుకోవాలని కోరారు ఇలాంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా మెరుగైన విద్య కోసం దోహద పడుతుందని తెలిపారు. భవిష్యత్‌లో ఈ సర్టిఫికేట్లు ఉద్యోగ అవకాశాలకు ఉపయోపడే అవకాశముందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

## అందరికీ అందుబాటులో క్రాస్ ప్రోగ్రాం



**బొబ్బిలి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
మండలంలో వేసవి దాహార్తిని తీర్చేందుకు క్రాస్ ప్రోగ్రాం నిర్వహించారు. శుక్రవారం మండలంలో 580 బోర్లు ఉండగా ఎక్కడైనా పాడై పని చేయకపోతే వెంటనే సమాచారం అందజేయాలని ఎంపిడిఓ అల్లు భాస్కరరావు తెలియజేసారు. ఈ కార్యక్రమం ఎంపిపి శంబంగి లక్ష్మి, శంబంగి వేణుగోపాలనాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి, ఎంపిపి అల్లు బాస్కరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇలు పాల్గొన్నారు. వేసవితో మంచినీటికి ప్రతీ గ్రామం ఇబ్బంది పడకుండా ఎక్కడ బోర్లు పాడైపోతే అక్కడకు వెళ్లి బోర్లు బాగుచేస్తామన్నారు.

## రైతులు ఎఫ్‌పిఓలు బలోపేతం కావాలి

### ఉద్యానశాఖ, గుంటూరు కమిషనరేట్ అధికారి ఎస్వీ రత్నాచారి




**బాడంగి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
రైతులు ఎఫ్‌పిఓ క్షేత్రస్థాయిలో బలోపేతం కావాలని గుంటూరు ఉద్యానశాఖ కమిషనరేట్ అధికారి ఎస్.వి రత్నాచారి అన్నారు. గురువారం ఎత్తుకనా సమీపంలో గల అక్షయ వ్యవసాయ ఉత్పత్తుల సంఘాన్ని క్షేత్రస్థాయిలో అధికారులు సందర్శించడం జరిగింది. క్షేత్రస్థాయిలో సందర్శన సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతు సంఘాలు వ్యాపారంగాల్లో ఎలా బలోపేతం కావాలో సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సంస్థ సీఈఓ, డైరెక్టర్లు తమవంతు కృషి చేయాలని ఆయన తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. సంఘాల ద్వారా వ్యాపారం చేస్తున్నటువంటి కూరగాయలు పండ్లు తదితర వస్తువులను గ్రేడింగ్ చేసి క్లీనింగ్ చేసిన తర్వాత ప్యాకింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన అక్షయ మ్యాక్స్ సభ్యులకు, డైరెక్టర్లకు సలహాలు ఇవ్వడం జరిగింది. రైతు సంఘం వ్యాపార లావాదేవీలు కోటి రూపాయలు ఉండాలని ఆయన సూచించారు. స్థానిక ఎత్తుకాన సమీపంలో గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డ్ సహకారంతో నిర్వహిస్తున్న ఎఫ్‌పిఓలు రైతులకు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి ఇతర సదుపాయాలు రైతులకు కలిగే విధంగా ఎఫ్‌పిఓలు చూడాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు విజయనగరం ఉద్యాన శాఖ ఏడిహెచ్ కె. శైలజ, రామభద్రపురం ఉద్యాన అధికారి మోహన్ కృష్ణ, రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సీఈఓ ఎల్ శాంతి, అక్షయ సీఈవో డి.లక్ష్మి అధికారులు రైతులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ రైతు సంఘాలు బలోపేతం కావాలని, రైతులకు అన్ని సదుపాయాలు వారి వ్యాపారానికి అనుగుణంగా తగిన సలహాలు సూచనలు ఉండాలని దీక్ష సీఈఓ శాంతి అధికారుల పర్యటనలో ఈ రైతులు సూచనలకు ఆమె మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షయ సీఈఓ డైరెక్టర్లు దీక్షా సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
శనివారం, 22 ఏప్రిల్ 2023

## మత సామరస్యాన్ని అర్థం చేసుకొని సోదర భావంతో మెలగాలి

### – రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన ఇఫ్తార్ విందులో జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు





**విజయనగరంటౌన్, ఏప్రిల్21 (ప్రభాత వార్త) :**
మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగే రంజాన్ అని.. దానిలోని అంతరార్థాన్ని అర్థం చేసుకొని అందరూ సోదరభావంతో మెలగాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని ముస్లిం సోదరులు ఈ కాలంలో ఎంతో నిష్ఠతో, భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేస్తారని గుర్తు చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ముస్లిం పెద్దలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి సందేశం అందించారు. అల్లా దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. నెల రోజుల పాటు చేసిన ఉప వాసాలు, దీక్షలు ఫలించాలని అల్లా దయ అందరిపై ఉండాలన్నారు. ముస్లిం సోదరులు తమకు ఎప్పుడూ అండగా నిలిచారని.. మేము కూడా అండగా నిలిస్తామని జెడ్పీ చైర్మన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముస్లింల శ్రేయస్సు కోసం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని.. ఆ దిశగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగించటం నిజంగా గర్వణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి లావణ్య, స్థానిక ముస్లిం పెద్దలు, వక్ఫ్ బోర్డ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎ.ఖరీం, జామియా మసీదు అధ్యక్షులు ఎస్. రహీమ్, ఏపీ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ ఎం.ఎస్.ఎస్.భాషా, కార్పొరేటర్లు సయ్యిద్ షకీల్, ఎస్.జాకీర్ హుస్సేన్, కో.ఆప్షన్ మెంబర్ షేక్ రహీమ్, చోటి మస్ జిద్ ప్రెసిడెంట్ నజీర్, ఇతర ప్రజా ప్రతినిధులు, పలువురు అధికారులు భాగస్వామ్యమయ్యారు.

## కలెక్టర్ చేతుల మీదుగా సతీష్‌కు ఉత్తమ అవార్డు



**దత్తిరాజేరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
మండలంలోని మరడాం, కె.కొత్తవలస గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి సతీష్ కు జాతీయ సివిల్ సర్వీస్ డే సందర్భంగా సేవలను గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సతీష్ కు.జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టర్ ఆఫీసులో శుక్రవారం అవార్డు అందుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అధికారుల దగ్గర.మన్నలు.పొందుతూ రికార్డు వర్కులు ఎప్పటికప్పుడు పూర్తి చేసి ఘుచ్చలేని మనిషిగా గుర్తింపు పొందాడని హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు అన్నారు. సతీష్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు తనలాగే పనిచేస్తే మన మండలానికి మీకు మంచి అవార్డులు వస్తాయని గుర్తు చేశారు. సతీష్‌కు అవార్డు రావడం ఇంజనీరింగ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## గిరిజన గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం

### – పాల్గొన్న డిప్యూటీ సీఎం రాజన్న దొర



**మెంటాడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
లోతుగడ్డ పంచాయతీలో కొండపర్తి, జీర్కువలస, బాసలపాడు, గైరంపేట, లోతుగడ్డ గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సాలూరు ఎమ్మెల్యే డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తానని, అర్హులైన వారికి అన్ని ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి లేదా ఇంటి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి పథకాలు అందకపోతే వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామాలలో ప్రభుత్వం ఇస్తున్న పథకాలను చూసి చాలా సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసి నాయుడు, జడ్పిటిసి అధికార ప్రతినిధి వైసీపీ సీనియర్ నాయకుడు రాజ అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ సారి ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ కలిసెట్టి సూర్యనారాయణ, సచివాలయం కన్వీనర్ అధికారులు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన, వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్



**తెర్లాం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
బడుగు, బలహీన, వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్ అని బొబ్బిలి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఆర్‌వి ఎస్‌కెకె రంగారావు (బేబీనాయన) అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చినపాల వలస గ్రామంలో నూతనంగా నిర్మించిన విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏస్సీ, ఎస్‌టి, బిసిలకు రాజ్యాంగం ద్వారా మిగతా అగ్రవర్ణాలతో పాటు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనదేనన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్ప మహనీయులని మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు అన్నారు. కార్యక్రమంలో బాడంగి మాజీ ఎంపీపీ బొమ్మి జగన్నాథ నాయుడు, తెలుగు దేశం పార్టీ మండల నాయకులు నర్సుపల్లి వెంకటేష్, నర్సుపల్లి వెంకటి నాయుడు, బోడెలా సింహాచలం, పార్టీ కార్యకర్తలు, దళిత నాయకులు ఉన్నారు.

## 26, 27న కృత్రిమ అవయవాల పంపిణీ



**కొత్తవలస, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**
మండలంలో మంగళపాలెం గ్రామానికి చెందిన శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 26,27, తేదీల్లో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఎంపిక జరుగుతుందని ట్రస్ట్‌చైర్మన్ రాపర్తి జగదీష్ బాబు తెలిపారు, ప్రమాదవశాత్తు కాళ్లు చేతులు పాయినవాల్లు, పోలియోతో నడవలేనివాల్లు, తెలిపిన తేదీలలో తమ ట్రస్టకు చేరుకోవాలని తెలిపారు, వయో వృద్దులకు వినికిడి యంత్రాలు, ఊత కర్రలు, డివ్యాంగు లకు కాళ్ళు, చేతులు, మూడుచక్రాల సైకిళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, చేతులు బలంగా ఉండి నడవలేనివారికి మోటారుతో నడిచే ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అధార్ కార్డు, దివ్యాంగుల గుర్తింపు పొందిన కార్డు, అదాయ దృవీకరణ పత్రం,మూడు ఫోటోలు, ఎంపిక శిబిరానికి విడిగా తీసుకు రావాలని తెలిపారు, ఎంపికకు వచ్చినవారికి ఉచిత అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ట్రస్ట్ ఏర్పాటు ఉంటుందన్నారు. ఎంపిక పూర్తయిన తర్వాత రెండు నెలలు లోపు కేంద్ర మత్రిత్వాశాఖ వారు, ఉపకరణాలను శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న యువగళం

**– మాజీ మంత్రి కళా వెంకటరావు**



**రాజాం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, నారా చంద్రబాబు నాయుడు తనయుడు, నారా లోకేష్, ప్రజా సమస్యలను తెలుసు కోవడానికి యువగళం పేరుతో తలపెట్టిన కార్యక్రమం 1000 కిలోమీటర్లు మైలురాయి పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రి కళా వెంకట్రావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ యువగళం చేస్తాడో లేదో అని వైసిపి నాయకులు గతంలో హేళన చేశారని, కానీ ఇప్పుడు ప్రజలు ఆయనకు నీరాజనాలు పడుతున్నారని తెలియ జేశారు. రాష్ట్రంలో మహిళలు, నిరుద్యోగులు, పేద, బడుగు,బలహీన వర్గాలు ఈ యువగళం కార్యక్రమం చూసి తెలుగుదేశం పార్టీపై నమ్మకం కలుగుతుందంటూ సమావేశంలో తెలియజేశారు. ఈ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు విసిగి, వేసారి పోయారని, రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా గెలిచి తీరుతుందని సమావేశంలో తెలిపారు.

## యువ భరోసా కార్యక్రమం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**భోగాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** స్థానిక జనసేననేత లోకం మాధవి ఆధ్వర్యంలో చేపట్టిన యువ భరోసా అనే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం లోని పేద విద్యార్థినీ విద్యార్థులకు ఎంసెట్ రిజిస్ట్రేషన్, కోచింగ్ ఉచితంగా ఇవ్వను న్నారు. దీంట్లో భాగంగానే ఏప్రిల్ 15 నుంచి నియోజకవర్గంలోని సుమారు 250 విద్యార్థినీ విద్యార్థులకు మిరాకిల్ కళాశాలలో ఉచితంగా ఎంసెట్ శిక్షణ తరగతుల ప్రారంభించారు. శుక్రవారం అక్కడికి వెళ్లిన జనసేన నాయకులు లోకం ప్రసాద్ అక్కడ ఉన్న విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం మొదలు పెట్టడానికి ముఖ్య ఉద్దేశం నియోజకవర్గంలోనే పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని, మెరుగైన విద్యా ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం మొదలు పెట్టామని లోకం ప్రసాద్ అన్నారు. విద్యార్థులకు ఎప్పుడు అండగా జనసేన నాయకురాలు లోకం మాధవి ఉంటారని భరోసా ఇచ్చారు. ఆ తరువాత విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, మెటీరియల్స్‌ని పంపిణీ చేశారు.

## అచ్చెన్నాయుడును కలిసిన వనజాక్షి, రవిశేఖర్



**నెల్లిమర్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాల యంలో శుక్రవారం కలిశారు. కొద్ది సేపు మాట్లాడారు. జిల్లాలో పార్టీ పరిస్థితి, తీసుకోవాల్సిన చర్యలు, ప్రధానంగా మహిళా విభాగాల పటిష్టం చేయాల్సిన ఆవశ్యకత తదితర విషయాలను చర్చించినట్లు వనజాక్షి, రవిశేఖర్ వివరించారు.

## ఎన్.ఎస్.ఎస్.ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరాలు



**రాజాం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** స్థానిక జిసిఆర్ఎస్ కళాశాలలో 1 ఇన్ 2 యూనిట్ విద్యార్థులు జాతీయ సేవా పథకంలో భాగంగా సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. మూడవరోజు జరిగిన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కొత్త సాయి, పెంకి చైతన్య కుమార్ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఏ విధంగా ప్రథమ చికిత్స అందించాలి, వడదెబ్బ గురైన వ్యక్తికి ఏ విధంగా సహాయం అందించాలి, వ్యక్తి పాము కాటు గురైనప్పుడు ఏ విధంగా చికిత్స అందించాలి, వాటిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రైతులకు మొక్కలు పంపిణీ చేసి పచ్చదనం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్, పురుషోత్తంరావు, ఎన్ఎస్ఎస్ పిఓ గోవిందరావు, యూనిట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీలో సంస్కృత కళాశాల విద్యార్థి ప్రథమం



**విజయనగరం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** స్థానిక మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాలలో బి.ఎ.ఓ.ఎల్.తెలుగు మాధ్యమం తృతీయ సంవత్సరం చదువుతున్న రేపల్లి ఈశ్వరరావుకు చెన్నై కన్యకాపరమేశ్వరి సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం, సృజన తెలుగుభాషా మండలి జనవరి 22వ తేదీన దేశాభివృద్ధి యువతపాత్ర అంశంపై నిర్వహించిన వక్తృత్వ ప్రథమ స్థానం పొందారని కళాశాల ప్రధానాచార్యులు పి.అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రినిసపాల్ పి.గౌరీశ్వరరావు, అధ్యాపకులు ఈశ్వరరావును ప్రశంసించారన్నారు.

## నలుగురు విద్యాశాఖాధికారులపై సస్పెన్షన్ వేటు

**వీరఘట్టం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటిస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ నలుగురు విద్యాశాఖాధికారులపై సస్పెన్షన్ వేటు వేశారు. మన్యం జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి. రమణని సస్పెండ్ చేసిన పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్. డీఈఓతో పాటు వీరఘట్టం మండల విద్యాశాఖాధికారి పత్రి కృష్ణమూర్తి, అసిస్టెంట్ గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రోజారమణి, కెజిబివి ప్రిన్సిపాల్ రోహిణిలు కూడా సస్పెన్షన్‌కి గురయ్యారు. వీరఘట్టం మండలం రేగులపాడు కెజిబివి రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థినులకి నవంబర్‌లో ఇవ్వాల్సిన రెండవ సెమిస్టర్ లెక్కల పుస్తకాలను నేటికీ పంపిణీ చేయక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా డీఈఓగా పాఠశాల విద్యాశాఖ విశాఖపట్నం ఆర్‌జేడీ జ్యోతికుమారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. పాఠ్యపుస్తకాల పంపిణీ సక్రమంగా జరగకపోవడంపై సీతంపేట ఐటీడీఏ పిఓ కల్పనకుమారిని విచారణాధికారిగా నియమించారు. నెల రోజుల్లో పూర్తి నివేదికను ఇవ్వాలని ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు.

## అత్యవసర సమావేశంలో పలు అంశాలకు ఆమోదం



**బొబ్బిలి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** బొబ్బిలి మున్సిపల్ అత్యవసర సమా వేశంలో పలు అంశాలపై కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలియజేసారు. ఈకార్యక్రమంలో అద్యక్షులు మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, మున్సిపల్ కమీషనర్ ఎస్.శ్రీనివాసరావు జరిగిన సమావేశంలో మల్లయ్యమ్మ గ్రామ దేవత అత్యవసర పనులు, గొల్లపల్లి గ్రామ దేవతల పండుగులపై సమావేశంలో వివిద ఆంశాలపై ఆమోదం తెలియజేసారు. ఈ సమావేశంలో కొన్ని సమస్యలపై ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధాం చెప్పారు.

## ప్రమాద బాధితులను ఆదుకున్న ముఖ్యమంత్రి

**– ఎమ్మెల్యే కడుబండి**



**శృంగవరపుకోట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** ప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి ఆదుకున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. శనివారం జామి మండలంలోని కుద్దిపాలెం గ్రామానికి చెందిన జానజానేశ్వరి భర్త కృష్ణ ఇటీవలే ప్రమాదవశాత్తూ మరణించిన కారణంగా ముఖ్యమంత్రి సహాయ నిధులు నుంచి ఆమె భార్యకు మూడులక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కడుబండి అందజేశారు.అదేవిధంగా చింతాడ గ్రామా నికి చెందిన ఎర్రలక్ష్మీ కుమారుడు సాయి ప్రమాదంలో మృతి చెందిన కారణంగా ఆమెకు ముఖ్య మంత్రి సహాయ నిధులు కింద లక్ష రూపాయలు చెక్కును ఎమ్మెల్యే కడుబండి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు తదితులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలకు దొరకని లెక్కలు?

**– వర్షాకాలంలో మొక్కలు నాటకుంటే రికవరీ తప్పదు**



**వేపాడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** వేపాడ మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో ఇప్పటివరకు నాటిన మొక్క లకు లెక్కలు దొరకలేదని, వర్షాకాలంలో ఆయా ప్రాంతాల్లో మళ్ళీ మొక్కలు నాటక పోతే రికవరీ తప్పదంటూ ఉపాధి సిబ్బందిని ప్రజావేదికలో అధికారులు హెచ్చరించారు. శుక్రవారం వేపాడలో 16వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2021–22సంవత్సరానికి సంబంధించి మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో చెరువు పనులు, మెటీరియల్ పనుల కోసం రూ.15కోట్ల 25లక్షల 60వేల 732ల విలువ గల పనులను చేపట్టినట్లు ప్రజావేదికలో అధికారులు వెల్లడించారు. మొత్తం 790 పనులను ఈజీయస్, పంచాయతీరాజ్, సోషల్ ఫారెస్ట్ తదితర శాఖలకు చెందిన పనులను నిర్వహించినట్లు గుర్తించారు.గ్రామాల వారీగా సామాజిక తనిఖీ ప్రజావేదికలను డిఆర్పీలు ఎ.సురేష్, కె.కృష్ణ, డి.సత్తిరాజు, కె.సత్తిబాబు తదితరులు నిర్వహించి ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు చేపట్టిన పనులు, పనుల్లో లోపాలను గుర్తించి ప్రజావేదికలో పొందుపర్చారు. ప్రొసీడింగ్ ఆఫీసర్ గజపతినగరం ఏపీడీ టి.జనార్ధనరావు పర్యవేక్షణలో జరిగిన ఈ సామాజిక తనిఖీ ప్రజావేదికలో డ్వామా ఏవిఓ రమణమూర్తి, ఎస్ కోట ఏపిడి ఎస్ సరళాదేవి, ఎస్ఆర్పీ చిరంజీవి, ఏపీఓ రొంగలి సన్యాసినాయుడు, టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సర్పంచులు కోలా సతీష్, చెల్లుబోని ముసలినాయుడు, ఎంపీటీసీ సభ్యులు టీవీ రమణ, ఆకుల సత్తిబాబు, గాడి గంగమ్మ, గ్రామ పెద్దలు మెలిపాక రమణ, ఆదపురెడ్డి ముత్యాలనాయుడు తదితరులు పాల్గొని ఉపాధి పనులు ఒక పూట మాత్రమే చేయించాలని కోరారు.

## సమన్వయంతో పని చేయండి : ఎమ్మెల్యే బొత్స



**గజపతినగరం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** అధ్యాపకులు సమన్వయంతో పనిచేసి కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య ఆదేశించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల పనితీరుపై ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన తొలుత గత ఐదు సంవత్సరాల ప్రగతిని పరిశీలిస్తూ ,విద్యార్థుల పురోగతిని, అలాగే గణనీయంగా తగ్గుతున్న విద్యార్థుల ప్రవేశ సంఖ్యను క్షుణ్ణంగా పరిశీలిస్తూ.... సబ్జెక్టుల వారీగా సమీక్ష చేశారు.అధ్యాపకుల పనితీరుపై కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తూనే, సుతిమెత్తగా మందలించారు.పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని, కళాశాల పురోగతికి పాటుపడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపల్, అధ్యాపకుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తుందని, దీన్ని సరి చేసుకోవాలని,ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. వ్యక్తిగత ఆవేశాలు పక్కనపెట్టి కళాశాల ప్రగతే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కళాశాల ఉంటేనే ఉద్యోగాలు ఉంటాయనే విషయాన్ని గ్రహించాల న్నారు. ఇప్పటివరకు జరిగిన విషయాలు పక్కన పెట్టి ,ఇకపై భవిష్యత్తు కార్యాచరణ పై దృష్టి సారించి సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కళాశాలలో ప్రవేశాలు సంఖ్య పెరిగేలా క్యాంపెనింగ్ చేయాలని సూచించారు. మౌలిక వసతుల కల్పనకు అవసరమైతే నిధులు వచ్చేలా చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, నాడు నేడుతో విద్యా ప్రగతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో పాటుపడుతున్నారన్నారు. అలక్ష్యం నెరవేరాలంటే కింది స్థాయిలో అధ్యాపకులు శ్రమించి పని చేయవలసి ఉంటుందన్నారు. మంచి ఉపాధ్యాయుడు ,అధ్యాపకుడు ఉన్నప్పుడే మంచి విద్యార్థి తయారు కాగలడని అన్నారు. ప్రైవేటు కళాశాలలో కన్నా ఇక్కడ అధ్యాపకులు ఎంతో ప్రతిభ కలవారిని,శ్రమించే తత్వాన్ని అలవాటు చేసుకుంటే మంచి ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు.విద్యార్థితో మంచి సంబంధాలు కలిగి ఉండాలని వారిలో నైతిక విలువలు పెంపొందించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో గజపతినగరం, దత్తిరాజేరు,గంట్యాడ, బండపల్లి ఎంపీపీలు బెల్లాన జ్ఞాన దీపిక సింహాద్రి అప్పలనాయుడు , పీరుబండి హైమావతి ,చల్లా చల్ల నాయుడు జడ్పిటిసిలు రౌతు రాజేశ్వరి, రాపాక సూర్యప్రకాష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పిరు బండి జైహింద్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, ఉపసర్పంచ్ మండల సురేష్ బెల్లాన త్రినాధ రావు, కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి,అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రకృతి సాగుతో మేలైన ప్రయోజనాలు



**గరివిడి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** రైతులు ప్రకృతి సాగుకి ముందుకు రావాలని గెడ్డపువలస సర్పంచ్, జనసేన నాయకుడు తుమ్మగుంట సూరినాయుడు కోరారు. గెడ్డపువలసలో ప్రకృతి వ్యవ సాయంపై గ్రామసభ జరిగింది. గ్రామ సభలో సర్పంచ్ తుమ్మగుంట మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టం ద్వారా భూమి సారవంతమైన దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కుప్ప నాగమణి ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో సూరిబాబు, నాగమణి, సుశీల, టి.రామారావు తదితరులు పాల్గొన్నారు.



## కారు ఢీకొని మహిళ మృతి

**పాచిపెంట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడిపి మహిళను ఢీకొనడంతో జిఎన్‌పేట పిహెచ్‌సిలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారము శుక్రవారం మధ్య సాయంత్రం మూడున్నర గంటల సమయంలో మండలంలో పాంచాలి హైస్కూలు దగ్గరలో మలుపు వద్ద అదే గ్రామానికి చెందిన ఎం.దమయంతి (57) సాలూరు నుండి వచ్చిన కారు ఢీకొట్టడంతో కారు చక్రాల కింద నలిగి తీవ్ర గాయాల కావడంతో దగ్గరలో ఉన్న జిఎన్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి తీసుకెళ్లినప్పటికీ ఆమె చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆమె సోదరి పి.సరస్వతి పోలీసులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటరమణ తెలిపారు.

## మామిడి తాండ్ర కోల్డ్ స్టోరేజిని పరిశీలించిన అధికారులు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మండలంలోని భీమాలి గ్రామ పంచా యతీలో ఉన్న మామిడి తాండ్ర కోల్డ్ స్టోరేజ్‌ను ఉద్యానశాఖ రాష్ట్ర అధికారుల బృందం శుక్రవారం పరిశీలించారు. శ్రీపర దేశమ్మతల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు ఉద్యానశాఖ రాయితీతో నిర్మించు కున్న మామిడి తాండ్రి కోల్డ్ స్టోరేజ్ ఏడాది పొడవునా మామిడి తాండ్ర తయారీ రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని గుంటూరు ఉద్యాన శాఖ కమిషనరేట్ ఏడిహెచ్ రత్నాచారి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి తాండ్ర రైతులు అందరూ కలిసి ఎఫ్‌పిఓ ద్వారా ఆర్థిక లావాదేవీలు చేసుకుంటే ఆర్థికంగా బలపడతారని సూచించారు. భీమాలి ప్రాంతంలో పెద్ద ఎత్తున మామిడి తాండ్ర తయారి అవ్వడం వలన దేశ విదేశాలలో ఈ గ్రామానికి కీర్తి ప్రతిష్టలు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ ఏడిహెచ్‌కే శైలజ, భీమాలి పంచాయతీ సర్పంచ్ కోయాన కృష్ణ, ఉద్యాన శాఖ అధికారులు, ఆర్‌బికే సిబ్బంది, మామిడి తాండ్ర తయారీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**రామభద్రపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** స్థానిక ఎస్ఐ సురేంద్రనాయుడు జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ చేతుల మీదుగా శుక్ర వారం ప్రశంసా పత్రాన్ని ఎస్.ఐకి అంద జేశారు. ఇటీవల ఆరికతోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని లోతుగా దర్యాప్తు జరిపి నలుగురు ముద్దాయిలను హత్య ప్రయత్నం కేసులో అరెస్టు చేసినందుకు ఈ ప్రశంసా పత్రం ఎస్పీ అందజేశారు. ఎస్ఐ తెలిపారు. ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది, అధికారులు సాధనికలు అభినందనలు తెలిపారు.

## ఇంటి ముంగిటకే వైద్య సేవలు



**మెరకముడిదాం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** గర్భాం కొత్తవీధిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగాంలో భాగంగా 104 సిబ్బంది, వైద్యులు అనిల్‌రామ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అందరికీ బి.పి, సుగర్, హీయోగ్లోబిన్ శాతం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఒపికి సుమారుగా 70 మంది హాజరయ్యారు. ప్రతీ నెల ఇంటి దగ్గరకు వచ్చి రోగులకు వైద్య సేవలు అందించటం జరుగుతుందని వైద్యసేవలు అందించడం జరుగుతుందని వైద్యాధికారి అనిల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇఒ ఆనంద్ వడదెబ్బ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో హెచ్.ఎస్.పి.నర్సింహులు ఎం.ఎల్.హెచ్.పి తేజర్మయి, ఎ.ఎన్.ఎం బాగ్యలత, హెల్త్ అసిస్టెంట్ జి.సంతోషకుమార్, 104 సిబ్బంది నాయుడు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేయాలి



**లక్కవరపుకోట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలలో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి సంబంధిత గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలకు తప్పని సరిగా సమాచారం ఇవ్వాలని ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు సూచించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగుల వివిధ శాఖల మండల అధికారులతో జరిగిన సమావేశంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. 19 వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికారులు తీరుపై ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి ప్రజా ప్రతినిధులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ తెలిపారు. ఇక నుంచి అభివృద్ధి పనులు ఇతర పథకాలు ప్రజల్లోకి ఉద్యోగులు ప్రజాప్రతినిధులు సమైక్యంగా పనిచేస్తూ తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కొందరు ఉద్యోగుల తీరు పై ప్రస్తావించారు. ఇకనుంచి ఎటువంటి బేధాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఐసిడిఎస్ సీడీపీఓ మండల ఇంజనీరింగ్ అధికారిని అన్ని గ్రామాల సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో 20 సంవత్సరాల జైలు, జరిమానా

**విజయనగరం క్రైం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** దిశ మహిళా పోలీసు స్టేషనులో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, 16వేలు జరిమానా విధించారు.ఈ వివరాలను ఎస్పీ ఎం. దీపిక శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు. 2109-2021 దిన నమోదైన పోక్సో కేసులో నిందితుడైన గంట్యాడ మండలం కొర్లాం గ్రామం కారు చిన్నారావుకు న్యాయస్థానం శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించిందని పేర్కొన్నారు. నిందితుడు కారు చిన్నారావు మైనరు బాలికను ట్యూషన్లు పేరుతో మోసం చేసి, లైంగిక నేరంకు పాల్పడడంతో దిశ మహిళా పోలీసు స్టేషనులో పోక్సో చట్టం ప్రకారం కేసును ఎస్ఐ కె.టి.ఆర్.లక్ష్మి నమోదు చేశారన్నారు. అనంతరం, దిశ మహిళ పిఎస్ డిఎస్పీ టి.త్రినాథ్ దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ త్వరితగతిన పూర్తయ్యేందుకు ప్రస్తుత దిశ డిఎస్పీ ఎం.వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ వహించడం, ఆధారాలను ప్రవేశ పెట్టడంతో నిందితుడిపై నేరం నిరూపణ అయిందన్నారు. ఈ కేసులో స్పెషల్ జడ్జి ఫర్ ఎస్సీ అండ్ ఎస్టీ సెల్, ఇన్‌ఛార్జి పోక్సో కోర్టు ఫోర్త్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి షేక్ సికిందర్ భాషా నిందితుడు కారు చిన్నారావుకు 20సం.లు జైలు శిక్ష, రూ. 16వేలు జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీఎం. దీపిక తెలిపారు. అంతేకాకుండా, బాధితురాలికి రూ. 5లక్షలు పరిహారాన్ని న్యాయమూర్తి మంజూరు చేసారన్నారు. కేసులో పోలీసువారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎం.శంకరరావు వాదనలు వినిపించగా, దిశ స్టేషను కోర్టు హెడ్‌కానిస్టేబుల్ దివ్యజ్యోతి సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చారు. పోక్సో కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించారు.

## మొబైల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలి



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మొబైల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కిశోర్‌చంద్రదేవ్ వర్మ కోరారు. పట్టణంలోని కె.ఎల్.పురంలో శ్రీలక్ష్మి గణపతి ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో శుక్ర వారం గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కిశోర్‌చంద్రదేవ్ వర్మ ప్రీప్రైమరీ నుంచి ప్రైమరీ కి, ప్రైమరీ నుంచి హైస్కూల్‌కి వెళ్ళే విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల అభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఉండాలన్నారు. మంచి నడవడికతో పిల్లలను పెంచాలని ఆయన సూచించారు. మ్యాథ్స్, సైన్స్ రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ పరీక్షల్లో 2,4,5 స్థానాలు పొందిన విద్యార్థులతో పాటు 28 మంది విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజరాజు, పాఠశాల యాజమాన్యం పాల్గొని రాష్ట్ర స్థాయిలో బహుమతులు గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు.


### ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులను
## పరామర్శించిన అధికారులు



**మక్కువ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** వైఎస్ వలస ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ హాస్టల్‌లో కరోనా లక్షణాలతో ఉన్న విద్యార్థులను జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ జగన్నాథ రావు, డాక్టర్ డి.బాస్కరరావు ఎపిడిమియోలజిస్ట్ డాక్టర్ ఎం.నవీన్‌కుమార్ సందర్శించారు. అందరి ఆరోగ్య పరిస్థితిని పేరుపేరునా కనుక్కొని అక్కడ ఉన్న ఉపాధ్యాయులతో మాట్లాడి అందరికీ సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అలాగే ప్రతీ ఒక్క విద్యార్థితో మాట్లాడి అందుకు మందులు క్రమం తప్పకుండా వేసుకోవాలని, ఎక్కువగా మంచి నీళ్ళు తీసుకోవాలని అందరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. తరువాత మిగతా తరగతు లలో ఉన్న అందరూ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి వారం ఐఎఫ్ఎ మందులు వేసుకోవా లని అందరూ భోజనం చేసి ముందు అలాగే కాలకృత్యాలకు వెళ్ళి వచ్చిన తరువాత హ్యాండ్ వాషింగ్ సరైన పద్దతిలో చేసుకోవాలని సూచించారు. అందరూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎఎన్ఎంలను ప్రతీ రోజూ తప్పని సరిగా స్కూల్‌ను సందర్శించి ప్రతీ ఒక్క విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి ఆఫీస్‌కు అందజేశాలని ఆదేశించారు. ఆ తరువాత అక్కడే సచివాలయం వద్ద జరిగిన ఫ్యామిలీ డాక్టర్ క్యాంప్‌ను సందర్శించి 14 రకాలు పరీక్షలు అలాగే 67 రకాలు మందులు ఉన్నాయో లేదో సమీక్షించి సిహెచ్‌ఓకు ఆదేశాలు జారీ చేశారు.

## నాడు-నేడు పనుల ప్రగతి పనులపై అసంతృప్తి

**–ముగ్గురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు – రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్**



**సీతంపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** విద్యార్థుల విద్యాప్రమాణాలను మెరుగు పర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడునేడు కార్యక్రమంపై రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట ఏజెన్సీలో సుడిగాలి పర్యటన చేపట్టారు. సీతంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఇక్కడ చదువుతున్న విద్యార్థినిలతో పలు అంశాలపై మాట్లాడారు. పాఠశాల పరిసరాలను చూసి నాడు-నేడు కింద మంజూరైన నిధులతో ఈ పాఠశాల ఎందుకు అభివృద్ధి చేయలేదని ఇంజనీరింగ్ ఈఈ మురళీని ప్రశ్నించారు. నాడు-నేడు ద్వారా మన్యం ప్రాంతంలో శతశాతం పనులు పూర్తి చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద గొప్పగా చెబుతుంటే ఇక్కడ మాత్రం మీ పనితీరు మూలంగా పనులు జరగడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అక్కడ నుంచి మారుమూల ప్రాంతమైన మర్రిపాడు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో కొందరు విద్యార్థులు నేలపై, మరికొందరు విద్యార్థులు బల్లలపై కూర్చోవడం గమనించి ఏమిటీ ఈ పరిస్థితి అని పాఠశాల హెచ్ఎం రామినాయుడును ప్రశ్నించారు. అలాగే విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న పల్లిపట్టి పౌష్టికాహారం కాలం చెల్లిందిగా గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి బాధ్యులను చేస్తూ మండల ఎంఈఓ, పాఠశాల హెచ్ఎం రామినాయుడును సస్పెండ్ చేస్తూ ఆదేశాలివ్వాలని ఆర్‌జెడిని ఆదేశించారు.

## జెమ్మాలజీలో మనోజ్‌కు గౌరవ డాక్టరేట్




**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

విశాఖకు చెందిన ప్రముఖ జెమ్మాలాజిస్ట్ ఎస్.మనోజ్‌కుమార్‌కు ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ డాక్టరేట్ ప్రదానం చేసింది. సింగపూర్ పెనాంగ్ రాయల్ కరిబియాన్ క్రూజ్ ఈ నెల 17 నుంచి నాలుగు రోజులు ప్రపంచ ఆస్ట్రోలజికల్ సెనెట్ 2023 జరిగింది. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన జెమ్మాలజిస్టులు జ్యోతిష్యులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో జెమ్మాలజిలో పరిశోధన చేసిన మనోజ్‌కుమార్‌కు ఫెడరేషన్ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.
















## జిల్లా టిఎన్టీయుసి ప్రధానకార్యదర్శిగా కొర్రాయి నాగార్జునరావు

**అగనంపూడి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

గాజువాక పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశంలో నూతనంగా విశాఖ పార్లమెంటరీ టిఎన్టీయుసి అధ్యక్ష, కార్యదర్శులను ప్రకటించారు. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతనజరిగిన సమావేశంలో టిఎన్టీయుసి అధ్యక్షుడిగా నక్క లక్ష్మణరావు, ప్రధానకార్యదర్శిగా కొర్రాయి నాగార్జునరావును నియమించినట్టు తెలిపారు. ముఖ్యఅతిధి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడుపల్లాశ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా నియమించబడిన అధ్యఓకార్యదర్శులు కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలను అలాగే భద్రతను చూసుకుంటూ వారికి అండగా ఉండాలని, అలాగే పార్టీకు టిఎన్టీయుసి వెన్నెముకగా పనిచేయాలని, నియోజకవర్గాల్లో ఉండే టిఎన్టీయుసిసి అధ్యక్షులు, కార్యదర్శులను సమన్వయపరచుకుని వివిధకంపెనీలలో పనిచేస్తున్నకార్మికులను ఎప్పటికప్పుడు కలుస్తూ, వారందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని, అసంఘటిత కార్మికులను వారి కష్టాలు చెప్పుకోవడానికిసరైన వేదిక లేనందువల్ల, వారికి అండగా ఉండే విధంగా ఒక ఆఫీసును ఏర్పాటుచేసుకోవాలని, వారి కష్టాలను ఎప్పటికప్పుడు కలుస్తూ వారందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని, అసంఘటిత కార్మికులను వారి కష్టాలు చెప్పుకోవడానికి సరైన వేదిక లేనందువల్ల వారికి అండగా ఉండేవిధంగా ఒక ఆఫీసును ఏర్పాటు చేసుకోవాలని, వారి కష్టాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసేటట్టు పనిచేయాలని తెలియచేసారు. ప్రస్తుతం అధికార ప్రతినిధిగా ఉన్న కొర్రాయి నాగార్జునరావును ప్రధానకార్యదర్శిగా నియమించమని రాష్ట్ర టిఎన్టీయుసి అధ్యక్షులు గొట్టుముక్కల రఘురాం రాజుని ఆదేశించారు.ఎప్పుడూ అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు ఇతర యూనిట్లుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కానీ అతిపెద్ద రక్షణ రంగ సంస్థ అయిన డాక్‌యార్డ్, తూర్పున నావికాదళ సివిల్ ఎంప్లాయిస్ ప్రతినిధులుగా, వర్క్ కమిటీలుగా , యూనియన్ మెంబర్లుగా , రాణిస్తున్న మన టిఎన్టీయుసి విభాగానికి ప్రధానకార్యదర్శిపదవి ఇవ్వడం ఎంతో అవసరం. ఆనందదాయకం అన్నారు. ఈ సమావేశంలో ఈస్టర్న్ నావల్‌కమాండ్ టిఎన్టీయుసి అధ్యక్ష, కార్యదర్శులు, దాడి జగదీశ్వరరావు, సిహెచ్‌శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి, ప్రధానకార్యదర్శి పాసర్ల ప్రసాదరావుకు , రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజుకి రాష్ట్ర నాయకులు విల్లా రామ్మోహన్‌కుమార్, లెనిన్‌బాబుకి,ప్రస్తుత అధ్యక్షులు నక్కలక్ష్మణ్‌రావుకి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, రాష్ట్ర నాయకులు గంతకోరు అప్పారావు, 85వ వార్డు అధ్యక్షులు కర్రి దశేంద్ర, బిసిసెల్ అధ్యక్షులు సింగిడి సింహాచలం, పుక్కల కృష్ణ, వివిధ కమిటీల నాయకులు, ఇఎన్‌సి టిఎన్టీయుసి నాయకులు పిఎంఎల్ నాయుడు, నూకరాజు, మహాలక్ష్మి నాయుడు, శివ, రంగారావు, నాగేశ్వర రావు, నానాజీ, అప్పారావు, శ్రీను, మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.




## ముస్లింలకు రంజాన్ తోఫా ఏర్పాటుచేసిన సద్భావన సేవా సమితి

**అగనంపూడి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

పవిత్ర రంజాన్ సందర్భంగా శుక్రవారం పెదమడకలో గల మసీద్‌లో సుమారు 50 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా సద్భావన సేవా సమితి కార్యదర్శి పూర్ణ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ ముస్లిం సోదరసోదరీమణులు ఈ పవిత్ర రంజాన్‌మాసం 40 రోజులు అతి పవిత్రంగా నియమాలు పాటిస్తూ నిత్యం ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వహిత చారిటబుల్ ట్రస్ట గౌరవాధ్యక్షులు సుశీల గజేంద్రరావు, పట్ట రామకృష్ణ, ముస్లిం పెద్దలు, మాస్కడ్ ఈ అబు బాకర్ వెల్ఫేర్ సొసైటీసభ్యులు షేక్ మీర్ మొహద్దీన్ , అబ్దుల్ రహీమ్, వలే భాయ్, షేక్‌హాస్సెన్ , షేక్ సిలార్, షేక్ సలీం పాల్గొన్నారు.




VAARTHA CLASSIFIEDS

**EDUCATION**

★ CALARIT ( Center for Advanced Learning, Applied Research and Innova tive Technology) offers (1) Summer Internship Projects at Visakhapatnam Center for Engineering Students, (2) Online Certificate Course on Mobile Application Development and Security Testing for any graduate and (3) Research Projects etc. See details at https://calarit.in and send email to director@calarit.in or WhatsApp to 9440052815.

(Ro.No.2490)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పాఠశాలల విద్యార్థులకు ధరిత్రి దినోత్సవ పోటీలు

**రుషికొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



ఈనెల 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవం (వరల్డ్ ఎర్త్ డే)ని పురస్కరించుకొని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నగరంలోని పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించినట్లు, పోటీల కార్యదర్శి డాక్టర్ కె.సురేష్‌కుమార్ తెలిపారు. వివిధ పాఠశాలల నుంచి పెద్దఎత్తున విద్యార్థులు డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ డిబేట్స్ పోటీలలో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. పోటీలలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ సైన్సె పర్యావరణశాస్త్ర విభాగంలో జరిగిన కార్యక్రమంలో సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఇందులో గీతం వివిధ విభాగాధిపతులు ఫ్యాకల్టీ సభ్యులు, శ్రీసత్యసాయి విద్యాలయం,సెయింట్ జేమ్స్ పాఠశాల, ప్రెసిడెన్సియల్ పాఠశాల పొల్లాక్ స్కూల్ విద్యార్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఏయూ లీగల్ కన్సల్టెంట్‌గా ఎస్.సతీష్



**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

ఆంధ్ర విశ్వవిద్యాలయం లీగల్ కన్సల్టెంట్‌గా ప్రముఖ న్యాయవాది సత్యవరపు సతీష్ నియమితులయ్యారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ఆయన ఏయూ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి నుంచి అందుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అవసరమైన ఎఫ్‌డివిట్లు తయారు చేయడానికి ఎంక్వైరీ ఆఫీసర్‌గా లీగల్ కన్సల్టెంట్‌గా వర్సిటీ కోరిన సందర్భంలో న్యాయపరమైన సూచనలు సలహాలను సతీస్ అందిస్తారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం నిపుణులైన న్యాయవాదులను ఎంపెల్మెంట్ చేయడం జరుగుతుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎంపానల్మెంట్ జాబితాలో లీగల్ కన్సల్టెంట్ గా సత్యవరపు సతీస్‌ను చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్‌ను పలువురు న్యాయవాదులు అభినందించారు.

## తుమ్మపాల గ్రామంలో గ్రామసభ నిర్వహణ

**అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో బాబు జగజీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు భూసేకరణ ఇటీవల ప్రకటించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌లో వచ్చిన తప్పులను సవరణ చేయుట కొరకు సంబందిత రైతుల వద్ద నుంచి అభ్యంతరములను స్వీకరించుటకకు సంబందిత రైతులతో గ్రామ సభను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో రైతులు రైతు సంఘాల నాయకులు గ్రామ రెవిన్యూ అధికారులు తుమ్మలపాల గ్రామ సర్పంచ్ తట్టా పెంటయ్యనాయుడు, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిదులు సుజల స్రవంతి ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె రమామణి, స్పెషల్ డిప్యూటీ తహసిల్దార్ జె డి లివింగ్ స్టన్, సిహెచ్ భాస్కరరావు, సీనియర్ సహాయకులు ఇంజనీరింగ్ సిబ్బంది అసిస్టెంట్ ఇంజనీరులు ఏ ప్రకాష్, టిజే నిర్మల, మణి తేజస్విని పిప్‌ల్‌మ్సె సబ్ డివిజన్ విశాఖ వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెరమామణి మాట్లాడుతూ రైతులు తమ అభ్యంతరములను లిఖిత పూర్వకంగా ఇవ్వాలని అదేవిధంగా తమ ఫీల్డ్ సిబ్బంది రైతులకు తమ సహకారము అందిస్తారని అనంతరం వచ్చిన అభ్యంతరములపై క్షేత్ర స్థాయిలక్ష విచారణ జరుగుతుందని దీనికి సంబందిత రైతులు కూడా సహకరించాలని కొరియున్నారు.

## మానవత్వం చాటుకున్న విబి హ్యూమానిటీ ఫౌండేషన్

### సేవ స్ఫూర్తితో ఆంధ కళాకారుడికి రేషన్ సరుకుల పంపిణీ



**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

విశాఖకు చెందిన ఒక అంధ వికలాంగ కళాకారుడు పుట్టుకతోనే కళ్ళను కాళ్ళను ఐదేళ్ల వయసులో పోగొట్టుకుని జీవనం సాగిస్తున్నారు. తన పాటలు విని చప్పట్లు కొట్టే వాళ్ళే గానిఆర్థికంగా ఆదుకునే వాళ్లే గాని ఆర్థికంగా ఆదుకునే వాళ్లు గాని ఆర్థికంగా ఆదుకునే వాళ్ళు లేకపోవడంతో పూట గడపడానికి ఇబ్బందిగా మారింది ఈ కళాకారుడి గురించి తెలుసుకున్న వి బి హ్యూమానిటీ ఫౌండేషన్ గ్రూప్ సభ్యులతో మాట్లాడి ఆ కుటుంబానికి ఏదైనా సహకారం అందిద్దామని ఉద్దేశంతో ఈ రోజు గ్రూప్ సభ్యులందరూ అంగీకరించడంతో ఆ కుటుంబానికి నెలకి సరిపడ్డ రేషన్ సరుకులు అందించి వి బి హ్యూమానేఇటీ సభ్యులు తమ ఉనికి చాటుకున్నారు. ప్రతినెల వి బి హ్యూమానిటీ సభ్యుల సహకారంతో ఒక పేద కుటుంబానికి సహాయం చేస్తూ మానవత్వం చాటుకుట్టున్నారు. ఆ ఆంధ కళాకారుడు ఆనందించి కృతజ్ఞతగా ఒక మంచి పాట ఆలపించారు.

## దేశంలోనే ఏకైక కాలేయ మార్పిడి విభాగం ప్రారంభం




**జగదాంబ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

నగరలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో కాలేయ మార్పిడి విభాగం ప్రారంభించడంతో సవెన్‌హిల్స్ చరిత్రలో మరో మైలురాయిని ధిగమించింది. విశాఖనగరం పరిసర జిల్లాలు,పొరుగు రాష్ట్రాల్లోని ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో క్లినికల్ సామర్థ్యతను మరింత మెరుగు పరచడానికి ఆధునీకరించడానికి సెవెన్‌హిల్స్ హాస్పిటల్ నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తునే ఉంటుందనడానికి ఇది ఒక నిదర్శనం.ప్రొఫెసర్ డా.టామ్ చెరియన్ స్థాపించిన సౌత్ ఏసియన్ లివర్ ఇనిస్టిట్యూట్ కాలేయమార్పిడి చేసే హాస్పిటల్ కాలేయ వ్యాధితో బాధపడుతున్నరోగులకు అంకితభావంతో వైద్యసేవలందిస్తున్న దేశంలోనే ఏకైక హాస్పిటల్ సెవెన్‌హిల్స్ గత 34 సంవత్సరాలుగా తమవద్దకు వచ్చే రోగులకు ఆరోగ్యసంరక్షణ కోసం నాణ్యమైన ఉత్తమ వైద్యసేవలను అంకితభావంతో నిర్వహిస్తున్నామని, రెండుదశాబ్దాల కాలంలో 900కు పైగా మూత్రపిండాల (కిడ్నీ) మారిపడి చికిత్సలను లైవ్, కెడావర్‌రెండింటి నుంచి విజయవంతంగా నిర్వహిస్తుందని వింగ్‌కమాండర్ ఎంకె.బోస్ సిఇఓ,సెవెన్‌హిల్స్ హాస్పిటల్స్ విశాఖ వివరించారు. ఈ సందర్భంగా సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ డా.టామ్‌చెరియన్ మాట్లాడుతూ యూరప్‌లోని పాశ్చ్యత్య కేంద్రాలకు సరిసమానంగా తమ చికిత్సా ఫలితాలు 90 శాతం విజయాలు రేటు కలిగి ఉంటాయన్నారు. ఇప్పుడు సెవెన్‌హిల్స్ భాగస్వామ్యంతో మరోసారి ఉత్తమమైన కాలేయ మార్పిడి కేంద్రం ఏర్పాటు చేయాలని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కాలేయ మార్పిడి చేసిన ఇద్దరు రోగులతో ముచ్చటించారు. ఈ సమావేశంలో డాక్టర్ కుచేలబాబు, మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సిఇఓ డాక్టర్ మురళీకృష్ణ,ఆర్కే అధినేత డా.కృష్ణమూర్తి, సిఇఓ ఎంకె.బోస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలందించడం అభినందనీయం

**జగదాంబ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**




ప్రజలకు ఏదోఒక రూపంలో సేవలుఅందించడం అభినందించదగ్గ విషయమని అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర శ్రీవత్సవ్ అన్నారు. సూర్యఉత్సవ కమిటీ, సన్‌గ్రీన్‌సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కర్రి సూర్యనారాయణ ద్వితీయ వర్థంతి సందర్భంగా అరకులో సేవా కార్యక్రమాలను నిర్వహించాయి. సేవా కార్యక్రమంలో భాగంగా ఉఇత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాలను జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవ్ ప్రారంభించారు. వైద్యులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రోటరీ బ్లడ్‌బ్యాంక్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్‌కలెక్టర్ శ్రీవత్సవ మాట్లాడుతూ సన్‌ఈన్, సూర్యఉత్సవ కమిటీలు చేస్తున్నసేవా కార్యక్రమాలను ప్రశంసించారు. సన్‌గ్రీన్ సంస్థసిఇఓ శృతి మాట్లాడుతూ తన తండ్రి సూర్యనారణ తృతీయ వర్థంతి సందర్భంగా ఆయన చూపినబాటలోనే సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, రోటరీబ్లడ్‌బ్యాంక్ సిబ్బంది, సన్‌గ్రీన్ , సూర్యఉత్సవ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**విశాఖపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



సంగివలసలో ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ స్ లో 2017–18 బ్యాచ్ వైద్య విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ప్రిన్సిపల్ డా.రాధామాదబ్ త్రిపాఠి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా,వైఎస్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.కోరుకొండ బాబ్జి ప్రత్యేక అతిధిగా రిటైర్డ్ ఐపిఎస్, ఏఎన్ఈఎస్ మేనేజ్‌మెంట్ ప్రతినిధిగా ఎన్ఆర్‌కె రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ముఖ్యఅతిధి డా.బాబ్జి మాట్లాడుతూ ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ వాతావరణం చాలా ఆహ్లాదకరంగా వుందని వైద్య విద్యకు కావలసిన అన్ని సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ముఖ్యంగా క్లాస్ రూమ్ ల్యాబ్స్ చూడ చక్కగా వున్నాయని కొనియాడారు. ఒక ఐపీఎస్ అధికారిని డైరెక్టర్‌గా అలాగే అనుభవం వున్న సీఈఓని నియమించడంలో మేనేజ్‌మెంట్ చూపే శ్రద్ధ తేటతెల్లమౌంతోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్య అనేది ఒక గొప్ప వరమని అందులో వైద్య వృత్తి అనేది ఒక గొప్ప అవకాశమని కితాబిచ్చారు. వైద్యాన్ని వృత్తిగా కాకుండా సేవా భావంతో నిర్వర్తించాలన్నారు. రోగి బాధను మన బాధగా మలచుకోని వారికి నాణ్యమైన వైద్యాన్ని అందించిననాడే మంచి డాక్టరుగా గుర్తింపు పొందినట్లని సూచించారు. విద్యార్థులు చెడువ్యసనాలకు లోనవకుండా కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ప్రభుత్వ రాబోయే సంవత్సరాలలో 17 నూతన వైద్య కళాశాలలు స్దాపించిదానికి ఏర్పాట్లు చేస్తోందన్నారు. పట్టా అందుకున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఆర్‌కె రెడ్డి మాట్లాడుతూ ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ మెడికల్ సైన్స్ స్‌లో పట్టా పొంది ఉన్నత చదువులకు వెళుతున్న విద్యార్థులను చూస్తుంటే గర్వంగా వుందన్నారు. ప్రతి డాక్టరు మానవత్వంతో వైద్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి శివప్రసాద్ అధ్యక్షతన అధ్యంతం ఆసక్తిగా కొనసాగింది.ప్రతి విద్యార్ధి ముఖ్య అతిధులు చేతులమీదుగా పట్టాను పొంది. మెరిట్ సర్టిఫికేట్లు అందుకున్నారు. ముఖ్యంగా ఈ బ్యాచ్‌కి సంబందించి బెస్ట్ ఔట్ గోయింగ్ డాక్టరుగా డా.కె అనన్యకు 6ఉత్తమ పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఈఎస్ సీఈఓ కె నిరంజన్‌కుమార్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ ఎస్ శ్రీధర్‌రెడ్డి అనిల్‌నీరుకొండ, హాస్పిటల్ మెడికల్ సూపరింటిండెంట్ ఎ కృష్ణమూర్తి శాస్త్రి, డిప్యూటీ మెడికల్ సూపరిటెండెంట్ రత్నకుమారి, అనిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ కె రామకృష్ణ నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ సీడా ఫ్రాన్సిస్ హెచ్‌ఓడీలు వైద్యులు సిబ్బంది, విద్యార్దుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ తోఫాలో వైఎస్సార్‌సిపి నాయకులు యాండ్రపు నిఖిలేష్

### పేద ముస్లింలకు నిత్యావసరాలు అందజేత



**జ్ఞానాపురం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

జ్ఞానాపురంలో ముస్లింలకు వైఎస్సార్‌సిపి ఇన్‌చార్జి యాండ్రపు నిఖిలేష్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం రంజాన్ తోఫా కార్యక్రమంలో నిఖిలేష్ మాట్లాడుతూ జ్ఞానాపురంలో నివసిస్తున్న ముస్లింలకు వైఎస్సార్‌సిపి అన్ని విదాలుగా ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో అమలు చేస్తున్న అన్ని పథకాలు ముస్లింలకు సకాలంలో అందేలా తాము చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ముస్లిం మైనారిటీ శాఖ ద్వారా విద్య, విదేశీ విద్య తదితర కార్యక్రమాలు పేద, మద్యతరగతి ముస్లింలకు అందుతున్నట్టు ఆయన తెలిపారు. ముస్లింలకు తాము చేయగలిగిన పనులకు మాత్రమే హామీ ఇస్తామని తెలిపారు. ఆచరణ సాధ్యం కాని హామీల ద్వారా ముస్లిలకు ఇబ్బందులు పెట్టడానికి తాము అంగీకరించేది లేదన్నారు. అన్ని మతాల మాదిరిగానే ముస్లింలు కూడా ఆనందభరితమైన జీవనాన్ని సాగించాలని ఆయన కోరారు. జీవియంసి పరంగా ముస్లింలకు అవసరమైన సేవలు, ఇతర పనులు చేసేందుకు తమను సంప్రదించాలని ఆయన కోరారు. రంజాన్ పవిత్ర మాసం పూర్తికావస్తున్న నేపద్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా ద్వారా వారికి అవసరమైన నిత్యావసరాలు , ఇతర వస్తువులు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సిపి వార్డు సీనియర్ నాయకులు గవర రమణ, గుజ్జల ప్రమీలా, దుప్పాడ దాస్, దాలిబాని మధు యాదవ్, శాంతి తదితరులు పాల్గోన్నారు.










## ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

**అనకాపల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీగా భాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆర్మ్డ్ రిజర్వ్డ్‌పోలీసు హెడ్‌క్వార్‌కు విచ్చేసినసందర్భంగా డిఎస్పీ పి.నాగేశ్వరరావుఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణకు రిజర్వ్ పోలీసు సిబ్బంది గౌరవ వందనంచేసారు. అనంతరం రిజర్వ్ పోలీసు హెడ్‌క్వార్టర్‌లో ఉన్న వివిధ విభాగాలైన పరిపాలన భవనం, ఆయుధగారం, డాగ్‌స్క్వాడ్, బిడిటీం, మోటారు వాహనాలు,షాపింగ్ కాంప్లెక్స్, పోలీసుక్వార్టర్స్, కళ్యాణమండపం, యూనిట్‌మెడికల్ ఆసుపత్రి , హోంగార్డ ఆఫీస్లను సందర్శించారు. సంబంధిత విభాగ అధికారులను వారుచేస్తున్న విధులు గురించి ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మురళీకృస్న సంతృప్తిని వ్యక్తం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలియచేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, ఇన్‌స్పెక్టర్లు ఆర్‌వివిఎస్ఎస్ చంద్రశేఖర్, బి.రామకృష్ణారావు,ఎం.సతీష్, కె.వెంకట్రావు, ఎంటిఒ ఎం.ఆదినారాయణ, ఇతర ఆర్మ్డ్ రిజర్వ్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.









## 25న అరకులోయలో జరిగే బహిరంగ సభ విజయవంతం కోరుతూ జీపు జాత



అరకులోయ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో అరకులోయ ప్రధాన రహదారిలో ఈనెల 25న ఉదయం 11గం.కు జరిగే బహిరంగ సభను విజయవంతం చెయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం అరకులోయలో జీపు జాత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజన సమస్యలపై జరిగే బహిరంగ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి,వి రాఘవులు, సిపిఐ రాష్ట్ర నాయకులు జె.వి సత్యనారాయణమూర్తి హాజరు కానున్నారన్నారు. ఈ సభకు గిరిజన ప్రజలు అదిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంను విజయవంతం చెయ్యాలనీ పిలుపునిచ్చారు. బోయవాల్మీకి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంఘాలతో గిరిజన సలహా మండలి లో చర్చించ కుండా ఏక పక్షంగా అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం, గిరిజన హక్కులకు తీవ్ర భంగాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంత అడవులు ప్రయివేట్ సంస్థలకు అప్పజెప్పి గిరిజనులను అడవుల నుండి దూరం చేస్తుందని చెప్పారు. జీవో నెం.3 అమలుకు చట్ట బద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి కే.రామారావు, సుంకరమెట్ట చర్పంచ్ జి.చిన బాబు, సిపిఎం మండల నాయకులు కే.మగ్గన్న, పద్మాపురం ఉప సర్పంచ్ జై భగత్ రాం, నానిబాబు, సిహెచ్ గురుమూర్తి ప్రజానాట్యమండలి నాయకులు జీ జోషి, కే కోగేశ్వరావు పాల్గొన్నారు.

## వంచుల పంచాయితీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

### అభివృద్దే లక్ష్యంగా, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ సీఎం పాలన : అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్

గూడెంకొత్తవీధి ఏప్రిల్ 21, ప్రభాతవార్త



మండలంలో వంచుల పంచాయితీ నడుంవీధి గ్రామంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, జికెవీధి ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమమే ద్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అన్ని వర్గాల వారికి అన్ని సంక్షేమ పథకాలు అందేలాగా వైఎస్సార్సీపి ప్రభుత్వం చొరవ చూపుతుందన్నారు. గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రతి గడపకు స్టిక్కర్లను అంటించారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటుతో రెండవసారి జగన్ మోహన్ రెడ్డిని సీఎం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంచుల పంచాయితీ ఎంపీటీసీ జోరంగి సరస్వతి, చైర్మన్ ఇర్మియ, ఉప సర్పంచ్ శ్రీధర్, వైసీపీ సీనియర్ నాయకులు జోరంగి ప్రసాద్, వనపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనాతో అప్రమత్తం.. శానిటైజేషన్ ఎంతో అవసరం

### ఆర్వి నగర్ శాంతి సాధన పాఠశాలలో రెండు కోవిడ్ లక్షణాల కేసుల నమోదు : జీకేవీధి ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలో ప్రతి గ్రామంలో శానిటైజేషన్ ఎంతో అవసరమని జీకేవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. ఆర్వి నగర్ శాంతి సాధన పాఠశాలలో రెండు కోవిడ్ లక్షణాల కేసులు నమోదు కావడంతో అప్రమత్తమైన అధికారులు శానిటైజేషన్ పనులను చేపట్టారు. ప్రస్తుత సీజన్లో కరోనా వేగంగా విభ్రం భిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ మాస్కులు తప్పనిసరిగా వాడాలని సూచించా రు. వారపు సంతలలో కోవిడ్ ప్రభావంపై ప్రచారం నిర్వహించి ప్రజలందరినీ అలర్ట్ చేయాలని పం చాయితీ కార్యదర్శులను సూచించారు. జ్వరం పొడి దగ్గు లక్షణాలు కలిగిన వెంటనే దగ్గరలో ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.


## ధర్మపురం గ్రామంలో రూ.8లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ మంజూరు

### పనులను ప్రారంభించిన దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



మండలంలో దారకొండ పంచాయితీ పరిధిలో ధర్మాపురం గ్రామంలో ఎనిమిది లక్షల వ్యయంతో జల జీవన్ మిషన్ మంజూరయిందని దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు తెలిపారు. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో త్రాగునీటిని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే జలజీవన్ మిషన్ పథకం ప్రారంభమైందని అన్నారు. భేదాభిప్రాయాలు లేకుండా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. గ్రామంలో మంచినీటి సౌకర్యానికి సహకరించిన అందరికీ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడి రామన్న, బీసీ సెల్ అధ్యక్షులు పిల్ల బుజ్జి, వార్డు సభ్యులు తాంగుల మోహన్‌రావు, వాలంటరీ దాసు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కెనాల్ బ్రిడ్జి రాక్ పిల్లర్ జారింది

మోతుగూడెం, ఏప్రిల్21, ప్రభాతవార్త

ఏ.పి జెన్కొ సంస్థకు సీలేరు కాంప్లెక్స్ జలవిద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించి సివిల్ విభాగం డివిజన్ త్రీలో వున్న ఒడియా క్యాంప్ గ్రామ సమీపంలో వున్నా 5/6 రిచ్ వద్ద పవర్ కెనాలుకు సంబంధించిన బ్రిడ్జి రాక్ పిల్లర్ ఒకటి కొంత భాగం శుక్రవారం ఉదయం జారిపడింది. పెట్రొలింగ్ విభాగంలో వున్నా సిబ్బంది గుర్తించి అధికారులకు సమాచారం అందించటంతో చీఫ్ఇంజనీర్ బొడ్డు శ్రీధర్ సివిల్ ఈఇ బాబురావు డి.ఇ బాలకృష్ణ సంబంధిత శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. స్థానికంగా కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న పి.ఎస్ కంపెనీతో జారిన రాక్ పిల్లర్ పనులను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు పూర్తి చేయమని ఆదేశించారు. సంఘటన చిన్న స్థాయిలో జరిగింది కాబట్టి హర్షించదగిన విషయమే లేదంటే ప్రక్కనే వున్న(యూటి) అండర్ టన్నల్ విభాగం వద్ద జరిగి వుంటే భారి నష్టాన్నే చవి చూడ వలసి వచ్చేది. సుమారు యాభై సంవత్సరాల నిర్మించిన బ్రిడ్జి నీటి ప్రవాహ తాకిడికి నాణ్యత ప్రమాణాలు కోల్పోవటం వలన ఇలా జరిగి వుండవచ్చని భావించటానికి ఉదహరణగా 2019లో డొంకరాయి ఆక్విడెట్ వద్ద బ్రిడ్జి కూలిన సంఘటనే సాక్ష్యంగా చెప్పవచ్చు. ఆనాటి ఇంజనీరింగ్ విభాగం కెనాల్ ఆక్విడెట్లు, (యూటిల) నుండి కెనాలు వెంబడి ప్రవహిస్తున్న నీటి ఉధృతికి ఎక్కడైన వాటర్ లీకేజిలు ఏమైనా ఏర్పడ్డాయే లేదో అని పదే పదే పర్యవేక్షించుట కొరకు ఆనాడే కెనాలుపై బ్రిడ్జిలు నిర్మించారు. పెట్రోలింగ్ వాహనాలు తిరుగుట కొరకు బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. కాని వర్షాలు అధికంగా కురిసిన ఆ సమయాల్లో లోపాలను సరిగా గుర్తించక పోవటం వలన జరిగే నష్టాలు కోట్ల రూపాయలలో సంస్థ కోల్పోవలసిన పరిస్థితి చవిచూసింది. కాని నేటి అధికారులు బ్రిడ్జి అవసరం లేదని లేకపోయిన పరవా లేదని భావిస్తున్నట్లు కాన రావస్తుంది. ఇందుకు సాక్ష్యంగా డొంకరాయి దుర్గమ్మ గుడివద్ద వున్న ఆక్విడెట్ కెనాలుపై 2019లో 4 కోట్లు ఖర్చు చేసి కోతకు గురైన కెనాలు పనులు పూర్తి చేసి పునః ప్రారంభించారు. కాని ఆ ప్రదేశంలో కెనాలుపై వాహనాలతో పెట్రోలింగ్ చేయటానికి గతంలో అను వుగా వున్న బ్రిడ్జిని నిర్మించలేకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దాంతో కెనాలు పనితీరు పర్యవేక్షించాలి అంటే గంటల తరబడి కాలయాపన చేయటంలో నిర్లక్ష్యం వహించే పరిస్థితి నెలకొనక మానదు. ఇకనైనా కెనాలుపై బ్రిడ్జిలు ఎంతో అవసరం వాటి పటిష్టతకు నేటి అధికారులు అప్రమత్తంగా గమనించ కుండా వుండక పోతే భారీ నష్టాలను చవిచూసే అవకాశాలు రావచ్చు.

### బిజెపీ రాష్ట్ర కోర్ కమిటీలో బోయవాల్మీకిలను

## ఎస్టీ జాబితాలో చేర్చవద్దంటూ వ్యతిరేక తీర్మానం

పాడేరు, ఏప్రిల్ 21,ప్రభాతవార్త



బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కమిటీ ఆధ్వర్యంలో బోయవాల్మీకి, బొంతియా (బీసీ-ఏ) కులాకు చెందిన వారికి ఎస్టీ జాబితాలోకి రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానం వ్యతిరేకించి రద్దు చేయాలని బీజేపీ రాష్ట్ర పార్టీకీ కోరడం జరిగిందని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు తెలిపారు. రాజమండ్రి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు సోమువీర్రాజు అధ్యక్షన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా కేంద్ర విదేశాంగ వ్యహారాల సహ మంత్రివర్యులు, బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మురళీధరరావు, కేంద్ర మాజీ మంత్రి దగుబాటి పురుధేశ్వరి, రాష్ట్ర కో ఇన్‌చార్జ్ సునీల్ దేవధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్‌సి పివిఎన్ మాధవ్ సమక్షంలో జరిగిన సమా వేశంలో రాష్ట్ర గిరిజన మోర్చా కమిటీ అధ్యక్షులు పత్రం మీద రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకి, బొం తియా (బీసీ-ఏ) కులాలు ఎస్టీ జాబితాలోకి చేసిన తీర్మానం వ్యతిరేకిస్తూ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్య క్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన విభాగ నాయకులు చెత్తులు మీదిగా వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ విషయం మీద కేంద్ర మంత్రులు స్పందిస్తూ ఈ బిల్లును పార్లమెంట్లో తిరస్కరిం చి తిరిగి పంపి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీలకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు కెకెవివి సత్య నారాయణ రెడ్డి,రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు ముడియం శ్రీను వాసు రావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, ఎఎస్సార్ జిల్లా స్వప్న కుమారి, నాయకులు పాల్గొన్నారు.

## బాటసారులకు నిమ్మరసం పంపిణీ



చోడవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

చోడవరం వాసవి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3వరోజు శుక్రవారం వాసవి యూత్ క్లబ్ సెక్రటరీ కేతవరపు రామకృష్ణ సప్తగిరి డిపార్ట్‌మెంటల్ స్టోర్ దగ్గర చలివేంద్రం (నిమ్మరసం) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బాటసారుల కు నిమ్మరసాన్ని పంపిణీ చేశారు. కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పసుమర్తి వెంకట్, వెంకట్రావు, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణికుమార్, సెక్రెటరీ రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, పెన్నం సన్యాసిరావు, పెన్నం రాజా, పూసర్ల రామకృష్ణ, మణికొండ చక్రవర్తి వర్తక సంఘ సభ్యులు యూత్ క్లబ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వహించినట్టు చెప్పారు.

## అప్పలరాజుపురంలో గాలికుంటి వ్యాధి టీకాలు

మాడుగుల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



మాడుగుల పరిధిలోగల చీడికాడ మండలంలోని అప్పలరాజు పురం లలితా దేవి వృద్ధాశ్రమంలో శుక్రవారం గ్రామ సర్పంచు కృప జయమ్మ నారాయణమూర్తి గాలి కుంటి వ్యాధి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ టికాలను పాడి రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. రాబోయే వర్షాకాలంలో పలు వ్యాధులను దృష్టిలో పెట్టుకొని సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ టీకాలను ప్రతి పశువులకి పాడి రైతులకు అందించాలని ఉద్దేశంతో ఈ ప్రవేశపెట్టామన్నారు. పాడి రైతులందరూ ఈ టీకాలనుసద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఏ.రాజేంద్రప్రసాద్, శ్రీ లలితా దేవి వృద్ధాశ్రమం నిర్వాహకురాలు, యాల్ల వెంకటలక్ష్మి, పశుసంవర్ధక సహాయకులు ముర్రా శ్రీనివాసరావు పాడి రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 85 కిలోల గంజాయి పట్టివేత నలుగురు అరెస్ట్.. రెండు వాహనాల సీజ్



మాడుగుల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

అల్లూరు జిల్లా ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికి బొలెరో వాహనంలో అక్రమంగా తరలిపోతున్న 85 కిలోలు గంజాయిని మాడుగుల పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్సై దామోదర్ నాయుడు శుక్రవారం సాయంత్రం అందించిన వివరాలు ప్రకారం తాటిపర్తి చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ గంజాయి పట్టుబడినట్టు తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి ఏడు మొబైల్స్, 1000 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గంజాయి తరలిస్తున్న సమయంలో పైలట్ వాహనంలో ఉన్న ఇద్దరు ముద్దాయిలను, గంజాయి వాహ నంలో ఉన్న ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశామని ఎస్ఐ చెప్పారు. అరెస్టు అయిన వారిలో సాహిద్ ఖాన్, లకన్ సింగ్, అజ్మిత్ ఉల్లా, ఆరీఫ్‌షాలు ఉన్నారన్నారు. సిఐ సమక్షంలో కేసు నమోదు చేసామన్నారు.

## అన్నవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

చోడవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చోడవరం అన్నవరంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులు ఎవరైనా ఉంటే వారికి కూడా అందిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి రావాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభినందించిన ఉప ముఖ్యమంత్రి



మాడుగుల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

నేషనల్ సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి బెస్ట్ అడ్మినిస్ట్రేషన్ ఎక్సెంట్ అవార్డు పొందడం పట్ల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు జిల్లా కలెక్టర్‌ని ప్రశంసిస్తూ అభినందించారు. ఈ మేరకు శుక్రవారం డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేసింది. వైద్య ఆరోగ్య సేవల రంగంలో జిల్లాలో అత్యుత్తమ సేవలందించి అనకాపల్లి జిల్లాను దేశం స్థాయిలో ప్రారంభంగా నిలపడంలో కృషి చేశారని కలెక్టర్ని అభినందించారు. జిల్లాకు వచ్చిన యాడాది కాలంలోనే అత్యుత్తమ కృషితో జిల్లాను ఢిల్లీ స్థాయికి తీసుకొని జిల్లా కలెక్టర్ కృషి అభినందియమని భవిష్యత్తులో జిల్లా సమగ్ర అభివృద్ధికి కలెక్టర్ మరిన్ని చర్యలు తీసుకోగలరన్న ఆశాభావాన్ని ఉప ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

## జిల్లా కలెక్టర్ అకౌంటుతో దీక్ష అవార్డును గెలిపించింది

చోడవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



జిల్లాకు వచ్చిన అతి తక్కువ కాలంలోనే తనదైన శైలిలో అంకితభావంతో నిరంతర కృషితో అత్యంత ప్రతిష్టకరమైన ప్రధానమంత్రి ఎక్సలెంట్ అవార్డు అనకాపల్లి జిల్లా కలెక్టర్ పొందడం అభినందనీయమని ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నేషనల్ సివిల్ సర్వీస్ డే పురస్కరించుకొని కలెక్టర్ రవి పటాన్ శెట్టి ప్రధానమంత్రి చేతుల మీదుగా ఈ అచీవ్‌మెంట్ అవార్డు పొందడం ద్వారా జాతీయ స్థాయిలో అనకాపల్లి పేరు నిలిపారని ప్రశంసించారు. భవిష్యత్తులో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కలెక్టర్ మరింత కృషి చేసి అత్యున్నత స్థానంలో జిల్లాను నిలబెడతారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## ఆయిల్ ట్యాంకర్ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు వైసిపి ప్రభుత్వం సాయం



### అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి.రాగంపేటలోని ఆయిల్ ఫ్యాక్టరీలో జరిగిన ఘటనలో మృతిచెందిన ఏడు కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం సాయం ప్రకటించినట్లు అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. శుక్రవారం విలే కరులతో ఫోన్లో ఆయన మాట్లాడుతూ ఆయిల్ ట్యాంకర్‌లో జరిగిన ఘటనలో ఏడుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. వారిలో అల్లూరి జిల్లా పాడేరు డివిజన్‌కు చెందిన ఐదుగురు గిరిజనులు ఉన్నారని చెప్పారు. ఉపాధి నిమిత్తం వలస వెళ్లి అక్కడ మృతి చెందడం అత్యంత బాధాకరమని చెప్పారు. ఆయిల్ ట్యాంకర్‌ను శుభ్రం చేస్తుండగా కార్మికులు జారి పడిపోయి ఊపిరి ఆడక మృతి చెందడం విచారకర మన్నారు. దీనిపై వైసిపి ప్రభుత్వం తక్షణమే స్పందించినట్లు తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి, ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా ఫ్యాక్టరీ యాజమాన్యం సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 లక్షల ను ప్రకటించినట్లు తెలిపారు. మొత్తం రూ.50 లక్షలకు సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసినట్లు చెప్పారు.

## పార్లమెంట్‌లో బోయవాల్మీకి బిల్లును వ్యతరేకించండి

### పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి, విదేశీవ్యవహారాల శాఖ సహాయ మంత్రి మురళీధరన్‌కు ఏపీ ఆదివాసీ ఉద్యమ జేఏసి వినతి

పాడేరు, ఏప్రిల్ 21,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ఉద్యమ జెఎసి రాష్ట్ర కమిటీ ఛైర్మన్ తమర్భ బాబురావు నాయుడు అధ్వర్యంలో శుక్రవారం రాజమండ్రిలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి, విదేశీవ్యవహారాల శాఖ సహాయ మంత్రి మురళీధరన్‌ను, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురంధరేశ్వరి, ఆంధ్ర రాష్ట్ర బిజెపి సహఇన్‌చార్జీ సునీల్ దియోదర్‌ను కలిశారు. 2023 ఈ ఏడాది మార్చి 24న 2023న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం వలన ఆదివాసీల్లో తీవ్రమైన అభద్రత నెలకొంది. 1976 చేర్చిన కులాల వల్ల ఇప్పటికే ఆదివాసీలకు ఎంతో నష్టం జరిగింది. అలాంటిది సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిన 40 లక్షల జనాభా ఉన్న బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన ఆదివాసీలకు ఎంతో నష్టం జరిగే అవకాశం ఉంది. గతంలో చంద్రబాబు ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా, అశాస్త్రీయమైన పద్ధతిలో రాజకీయ లబ్ధి కోసం ఈ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనిని కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. ఇదే పద్ధతిలో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆదివాసిల ఓట్లులో ఏడుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ సీటును గెలుచుకొని ఆదివాసీలకే ద్రోహం చేస్తున్నారని కావున ఈ తీర్మానాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ కేంద్రం ఆమోదించరాదని కేంద్ర మంత్రులను రాష్ట్ర జెఎసి కోరడం జరిగిందని రాష్ట్ర జెఎసి ఛైర్మన్ టి.బాబునాయుడు కోరామన్నారు. ఈ వినతిని పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర జెఎసి ఛైర్మన్ తమర్భ బాబురావు నాయుడు, జెఎసి రాష్ట్ర నాయకులు కురుసా ఉమామహేశ్వరరావు, కూడ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శులు జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర, జెఎసి రాష్ట్ర నాయకులు మొడియం శ్రీనివాసరావు, సోమెల సింహాచలం, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ రెడ్డి, కంగల శ్రీనివాసరావు, మాసాడ ఈశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## పిఎంఇజిపి పథకం సద్వినియోగం చేసుకోండి



### అల్లూరి జిల్లా జెసి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి

పాడేరు, ఏప్రిల్21, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ కార్యక్రమం పథకం కింద అర్హులైన వారందరూ లబ్ధి పొందాలని సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సూచించారు. శుక్రవారం ఐటీడీఏ ఆవరణలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జెసి, పిఒ, శిక్షణ కలెక్టర్ బొలెరో రవాణా వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి, పిఒ మాట్లాడుతూ ఈ పథకం కింద 35 శాతం సబ్సిడీ ఉంటుందని, మిగిలిన 65 శాతం ఋణం పొంది వాయిదాలలో చెల్లించవచ్చని వివరించారు. అదేవిధంగా ఖాళీ సమయంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్ ధన్ మార్టులకు కూడా సరుకులు రవాణా చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. పిఎంఇజిపి కింద లబ్ధి పొందిన నగేష్ అనే లబ్ధిదారు మాట్లాడుతూ ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో వాహనాలు అందించడం వల్ల అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పది లక్షల విలువ చేసే వాహనం కేవలం రూ.6.50 లక్షలకే వచ్చిందని, ఈ వాహనంతో సరుకులు రవాణా చేసి కుటుంబాన్ని పోషించే స్థోమత పొందినందుకు గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్ఓ పి.అంబేద్కర్, డిఆర్డిఎ పిడి మురళి, పరిశ్రమలశాఖ ఎడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం గుడివాడ మహిళలు ఐటిడిఎ వద్ద ధర్నా

పాడేరు, ఏప్రిల్ 21,ప్రభాతవార్త



పాడేరు పట్టణం గుడివాడలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహిళలు పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. మహిళలు నిర్వహించే ధర్నాకు టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మద్దతు మద్దతు ప్రకటించి త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి ఈశ్వరి డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఐటిడిఎ స్పందనలో గుడివాడలో త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని పీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, తెలుగు యువత అధ్యక్షులు దప్పోడి వెంకటరమణ(బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌డబ్ల్యులను ఆశాలుగా మార్చండి : సిఐటియు డిమాండ్



పాడేరు, ఏప్రిల్ 21,ప్రభాతవార్త

జిల్లాలో సుమారు 750 మంది సిహెచ్‌డబ్ల్యు గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నారని ఆశాలు వీధిలే సిఎస్‌డబ్ల్యూలు నిర్వహిస్తున్నారని జీతం మాత్రం ఆశలకు రూ.10వేలు సిఎస్‌డబ్ల్యూలకు రూ.4వేల వేతనం చెల్లిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఐటిడిఎ కార్యాలయం ముందు సిహెచ్‌డబ్ల్యులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వై.మంగమ్మ మాట్లాడుతూ సిహెచ్ డబ్బులు పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కనీస మానవత్వం లేదని అన్నారు గత 20 సంవత్సరాలుగా ఆరోగ్య సేవలు అందిస్తున్న వీటి సమస్య పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు. పక్క వైద్యాధికారులు సిఎస్డబ్ల్యులకు యూనిఫామ్ సౌకర్యం లేకపోయినా సంతకచ్చులతో యూనిఫామ్ ధరించాలని సొంత ఖర్చులతో మొబైల్ ఫోన్ కొనుగోలు చేసి విధులు నిర్వహించాలని ఒత్తిడి చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఇచ్చే కొద్దిపాటి వేతనాలు సక్రంగా ఇవ్వడం లేదని నెలలు తరబడి తరబడి చెల్లిస్తున్నారని తెలిపారు. తక్షణం సిహెచ్ డబ్బులు ఆసాలుగా మార్చాలని ఉచితంగా యూనిఫామ్ మొబైల్ ఫోన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే నిరవధిక కార్యక్రమానికి దిగుతామని హెచ్చరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు దాసమ్మ, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్సుందర్రావు పాల్గొన్నారు.

## 3వవార్డులో పర్యటించిన జీవీఎంసీ కమిషనర్

భీమునిపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



విశాఖపట్నం జీవీఎంసీ కమిషనర్ సీ.ఎం.సాయి కాంత్ వర్మ ఉదయం 7గం.కు భీమిలి జీవీఎంసీ 3వవార్డులో ఉన్నటువంటి సమస్యల్ని తెలుసుకోవడం కోసం పర్యటించారు. భీమిలి 3వ వార్డ్ నాయకులు సమస్యల్ని కమిషనర్‌కి వివరించారు. ముందుగా భీమిలి ఫుట్‌బాల్ గ్రౌండ్లో వాకింగ్ ట్రాక్ అవసరమని, ఫుట్‌బాల్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న రోడ్డుపై కల్వర్టులు నుండి మీరు సముద్రంలో కలవకుండా కాలువలు మూసి వేయడం వలన వర్షం వచ్చేటప్పుడు పైన ఉన్న వాటర్ అంతా కూడా క్రిందికి వెళ్ళడానికి వీలు లేకపోవడం వలన నీరు నిలిచిపోయి వాహనాలు రాకపోకలు జరగడానికి చాలా ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వివరించారు. భీమిలి పురాతన గంట స్తంభం పరిసరాలు శుభ్రత, గంటస్తంభం గడియారం పనిచేయడం లేదని తెలిపారు. భీమిలి ఫిష్ మార్కెట్ శిథిలావస్థలో ఉండడం వలన సరైన సదుపాయాలు లేకపోవడం వలన చేపల వ్యాపారం చేసుకున్న వారు చీకటి పడితే రోడ్లపై అమ్మకాలు జరుపుతున్నారని ఫిష్ మార్కెట్ ని నూతనంగా నిర్మించాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న మున్సిపల్ షాపులన్నీ ఇటీవల కూల్చివేయడం జరిగిందని వాటిని పునరావృతం చేస్తే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన వారు అవుతారని వివరించారు. భీమిలి బీచ్ పార్క్‌ని డెవలప్‌మెంట్ చేయమని కోరారు. నోవాటల్ నుండి బోయవీధి వరకు రక్షణగోడ లేకపోవడం వలన సముద్రం ముందుకు వచ్చి మత్స్యకారుల ఇల్లు ప్రమాదాలకు గురవుతున్నాయని తక్షణమే రక్షణ గోడ నిర్మించాలని కోరడమైనది. పైన తెలిపిన సమస్యలు అన్నిటిని కూడా కమిషనర్ పర్యటన చేసి వాటికి త్వరలో పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ రాము 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, గుండాసు మధునాయుడు, ఎర్నింటి అచ్చిబాబు, మైలపల్లి లక్ష్మణరావు, చెల్లూరి గౌరి నాయుడు, అనపర్తి సూర్యప్రకాశరావు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, ప్రగడ చంటి, పాసి మధు, భీమిలి జీవీఎంసీ జోనల్ కమీషనర్ బి.రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## 26న బహిరంగ సభను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ




భీమునిపట్నం, ఏప్రిల్21, ప్రభాతవార్త

చిట్టివలస మెయిన్ రోడ్డు తగరపువలస సిపిఐ ఆఫీస్ వద్ద ఏప్రిల్ 26న స్టీల్‌ప్లాంట్ గేట్ వద్ద బహిరంగ సభను జయప్రదం చేయాలని, వామపక్ష పార్టీలు సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 14 నుండి 26 వరకు పాదయాత్రలో నిరసన కార్యక్రమాలు వివిధ రకాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనలు తెలియజేయడం జరుగుతుందని, ఏప్రిల్ 26న స్టీల్ ప్లాంట్ గేట్ వద్ద పెద్ద బహిరంగ సభ జరుగుతుందని, సభను జయప్రదం చేయాలని విద్యార్థులు, యువకులు, ప్రజలు, కార్మికులు, రైతులు యువత వర్గాల ప్రజలందరూ సభకు రావాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేయరాదని సొంత గనులు కేటాయించాలని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రభుత్వం ఆధీనంలోనే ఉండాలని ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పరాదని కార్మికులు నష్టం చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ఆలోచన వెంటనే విరమించుకోవాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎరువులు విత్తనాలు సబ్సిడీ ధరలకు ఇవ్వాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర ధరలు తగ్గించాలని కనీసం వేతనం ప్రతి ఒక్కరికి రూ.26వేలు చేయాలని వామపక్ష పార్టీ నాయకులు సిపిఐ, సిపిఎం పార్టీలు కోరుతున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నుండి ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పలనాయుడు, సిపిఐ నుండి అల్లు బాబురావు, కానూరు రాంబాబు, మార అప్పలరాజు, మాఊరు వీర్రాజు, నూలు ఆదినారాయణ, ఎరుసు అప్పల నరసయ్య పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల వినియోగాన్ని తగ్గించాలి

భీమునిపట్నం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



ఎర్త్ డే 2023ని పురస్కరించుకుని విశాఖపట్నంలోని, తగరపువలస సింగనబంధలో గల ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సుస్థిరతను పెంపొందించడానికి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల వినియోగాన్ని తగ్గించే దిశగా చురుకైన అడుగు వేశారు. విద్యార్థులు ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలకు మారాలని కోరుతూ పాఠశాల పరిసరాల్లోని దుకాణదారులకు 500 చేతితో తయారు చేసిన పేపర్ కవర్‌లను విజయవంతంగా పంపిణీ చేశారు. పర్యావరణంపై సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి, మరింత స్థిరమైన పద్ధతులను అవలంబించేలా ప్రజలను ప్రోత్సహించడానికి ఈ చొరవ చేపట్టబడిందని పర్యావరణ స్పృహ, సుస్థిరతను పెంపొందించడానికి వారి కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా విద్యార్థులచే పేపర్ కవర్లు తయారు చేయబడ్డాయి. విద్యార్థులు కవర్‌లను రూపొందించడంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారని అవి వస్తువులను తీసుకువెళ్లడానికి, పునర్వినియోగానికి సరిపోయేలా ధృఢంగా ఉండేలా చూసుకున్నారని వాటిని ప్లాస్టిక్ బ్యాగ్‌లకు అనువైన ప్రత్యామ్నాయంగా మార్చాలని తెలిపారు. విద్యార్థుల ప్రయత్నాలను దుకాణదారులు అభినందించారు. ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా పేపర్ కవర్లను ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల యాజమాన్యం కూడా విద్యార్థుల పట్ల తన గర్వాన్ని వ్యక్తం చేసింది, పచ్చదనం, పరిశుభ్రమైన భవిష్యత్తు కోసం వారి ప్రయత్నాలను కొనసాగించమని వారిని ప్రోత్సహించింది. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ భమిడిపాటి మాట్లాడుతూ సుస్థిరత పట్ల, పర్యావరణంపై వారికి ఉన్న ప్రేమకు విద్యార్థుల చొరవ నిదర్శనమని, మంచిని సృష్టించే బాధ్యతను చేపట్టడం హర్షణీయమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా ఇలాంటి చర్యలు తీసుకోవడానికి ఈ చొరవ ఇతరులకు స్ఫూర్తినిస్తుందని పాఠశాల భావిస్తోందన్నారు.

22-04Pg5:Layout 1 4/22/23 12:55 AM Page 1



# బ్రిటన్ ఉప ప్రధాని డొమినిక్ రాబ్ రాజీనామా



**లండన్, ఏప్రిల్ 21:** బ్రిటన్ ఉప ప్రధాని, న్యాయశాఖ మంత్రి డొమినిక్ రాబ్ తన పదవికి రాజీనామా చేశారు. తన మంత్రిత్వ శాఖలోని సిబ్బంది పట్ల బెదిరింపులకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిగింది. తాజాగా ఈ నివేదికను ప్రధాని రిషి సునాక్‌కు దర్యాప్తు అధికారి సమర్పించిన కొన్ని గంటల్లోనే ఆయన తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని రిషి సునాక్‌కు రాసిన రాజీనామా లేఖను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. దర్యాప్తులో ఏం తేలినా సరే, తన మాటకు కట్టుబడి ఉండడమే ముఖ్యమని భావిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రవర్తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి ఇలా కీలక పదవులకు రాజీనామా చేసిన వ్యక్తుల్లో డొమినిక్ రాబ్ మూడో వ్యక్తి కావడం విశేషం. రాబ్‌తో కలిసి పనిచేసే సివిల్ సర్వెంట్స్ నుంచి ఆయన ప్రవర్తన పట్ల ఆరోపణలు వచ్చినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. దీనిపై ప్రధాని రిషి సునాక్, సీనియర్ న్యాయవాది ఆడమ్ టోలీతో దర్యాప్తునకు ఆదేశించారు. మంత్రిపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయాలని సూచించారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు పూర్తిచేసిన టోలీ, గురువారం ఉదయమే సునాక్‌కు నివేదిక సమర్పించినట్లు ప్రధాని అధికార ప్రతినిధి నిర్ధారించారు. మరోవైపు ఇదే అంశంపై మాట్లాడిన సునాక్, రాబ్‌పై తనకు పూర్తి విశ్వాసం ఉందని, దర్యాప్తు నివేదికలోని అంశాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే ఆ నివేదికను ఎప్పుడు బహిర్గతం చేస్తారో అనేదాన్ని మాత్రం ఆయన వెల్లడించేందుకు నిరాకరించారు. రాబ్‌పై వచ్చిన ఆరోపణలు ఈ నివేదికలో నిజమని రుజువైతే, ఆయనపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రధానికి లేఖ రాయడం విశేషం.





# గోద్రారైలు దహనం కేసులో 8 మందికి బెయిల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** గుజరాత్‌లో 2002నాటి గోద్రా రైలు దహనం కేసులో 8మంది దోషులకు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 17 యేళ్లకుపైగా జైలు జీవితం గడిపారన్న కారణంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వారికి బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం ఈ 8మంది యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. నేరంలో కీలక పాత్ర దృష్ట్యా మరో నలుగురి బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఆ నలుగురికి ట్రయల్ కోర్టు తొలుత మరణశిక్ష విధించగా..గుజరాత్ హైకోర్టు శిక్షను తగ్గించి యావజ్జీవ శిక్షగా మార్చింది. 2002 ఫిబ్రవరి 27న గుజరాత్‌లోని గోద్రా రైల్వేస్టేషన్‌లో ఓ రైలుకు నిప్పంటించిన ఘటనలో దాదాపు 58మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో అధికభాగం అయోధ్యలోని రామాలయ నిర్మాణం కోసం ఆనాడు జరిగిన ఉద్యమంలో పాల్గొన్న కరసేవకులన్నది గమనార్హం. ఈ ఘటన అనంతరం గుజరాత్‌లో పెద్ద ఎత్తున మతకలహాలు జరిగాయి. ఆ అల్లర్లలో దాదాపు 2000మంది చనిపోయారు. ఆ సమయంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోదీ ఉన్నారన్నది గమనార్హం. గోద్రా రైలు దహనం కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు 2011లో 11మందికి మరణశిక్ష, మరో 20మందికి జీవిత ఖైదు విధించింది. ట్రయల్ కోర్టు తీర్పును గుజరాత్ హైకోర్టు సమర్థించింది. అయితే, 11మంది మరణశిక్షను యావజ్జీవ శిక్షగా మార్చింది. హైకోర్టు తీర్పును దోషులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. 2018 నుంచి ఈ కేసు విచారణ పెండింగ్ పడుతూ వచ్చింది. దోషులు తీవ్రమైన నేరాలకు పాల్పడినందున బెయిల్ ఇవ్వొద్దని గుజరాత్ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. అయితే, పిటిషన్‌దారులు ఇప్పటికే 17 యేళ్ల జైలుశిక్ష అనుభవించారని, వారి తరఫు న్యాయవాదులు వాదించారు. దాంతో, సుప్రీంకోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది.



# జాతి నిర్మాణంలో ఐఎఎస్‌ల పాత్ర కీలకం

## ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచదేశాల్లో నంబర్‌వన్‌గా భారత్‌నిలిచిందని ప్రధానమంత్ర ఇనరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లలో మరిన్ని భారీ లక్ష్యాలే సాధించేందుకు మరింత వడివడిగా అడుగులు వేయాల్సిన సమయం వచ్చిందని ప్రధానమంత్రి చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ ఏడాది సివిల్ సర్వీస్‌డే ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న నరేంద్రమోడీ మాట్లాడుతూ జాతినిర్మాణంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల పాత్ర ఎంతో ఉన్నతమైనదని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో వీరిదే కీలకపాత్ర అని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో మనం అగ్రస్థానంలో ఉన్నామని, దేశ గ్రామీణ ఆర్థికవ్యవస్థ పుంజుకుంటోందని వ్యాఖ్యానించారు. ఈరోజు తాను భారత్‌లోని ప్రతి పౌరసేవా అధికారికి ఒక్కటే చెప్పదలుచుకున్నానని, మీరు ఎంతో అదృష్ట వంతులని ఈ కాలంలో దేశానికి సేవచేసే అవకాశం మీకు లభించిందన్నారు. మనకు ఎంతో తక్కువ సమయం ఉందని కానీ ఎక్కువ సామర్థ్యం ఉందని మన లక్ష్యాలు ఎంతో కష్టమైనవని కానీ మన ధైర్యం ఎవరికి తీసిపోనిదని అన్నారు. మన ప్రణాళికలు ఎంత గొప్పగా ఉన్నా అవి కాగితంపై ఎంతో బాగుంటున్నా క్షేత్రస్థాయికి చేరుకోవడమే కీలకమని సివిల్‌సర్వీస్ అధికారులు జాతినిర్మాణానికి ఎంతో కృషిచేస్తున్నారని, గడచిన తొమ్మిదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధిచెందిందని, దానివెనుక వారి కృషి ఉందని, తొమ్మిదేళ్లలో దేశంలోని నిరుపేదలు సుపరిపాలనపై నమ్మకం పెంచుకున్నారన్నారు. కొవిడ్ సంక్షోభం ఉన్నప్పటికీ నేడు భారత దేశం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అని మోడీ వివరించారు.

# కెనడా ఎయిర్‌పోర్ట్‌లో భారీ చోరీ

## బంగారంతో నిండిన కంటైనర్ మాయం

**అట్టావా, ఏప్రిల్ 21:** కెనడాలోని టొరొంటో అంతర్జాతీయ విమానా శ్రయంలో భారీ చోరీ జరిగింది. రూ.కోట్ల విలువైన బంగారం, ఇతర వస్తువులతో నిండిన కార్గో కంటైనర్‌ను దుండగులు అపహరించారు. ఏప్రిల్ 17న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. టొరంటో ఎయిర్‌పోర్టులో ఓ విమానం నుంచి దాదాపు ఆరు చదరపు అడుగులున్న ఓ కంటైనర్‌ను సోమవారం కిందకు దించారు. దానిలో సుమారు 20 మిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన బంగారం, ఇతర వస్తువులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ కంటైనర్‌ను



సురక్షిత ప్రాంతానికి తరలించే క్రమలో అదృశ్యం కావడం విశేషం. ఈ చోరీ వివరాలను పోలీసులు వెల్లడించారు. అయితే ఈ కంటైనర్ ఎక్కడ నుంచి వచ్చిందో, ఎవరు రవాణా చేశారో వంటి వివరాలేవీ వెల్లడించలేదు. ఘటన జరిగి మూడు రోజులు గడచినా ఇప్పటి వరకు అనుమానితులను పేర్కొనలేదు. కెనడా ఎయిర్‌పోర్టులో ఇంత భారీ చోరీ జరగడం ఇదే తొలిసారి కాదు. 1952లో టొరంటో ఎయిర్‌పోర్టులో అప్పట్లోనే 2.15 లక్షల డాలర్లు విలువైన బంగారం అపహరణకు గురైంది. ఇప్పుడు దాని విలువ 23 లక్షల డాలర్లకు సమానం. ఈ కేసు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. అలాగే 1974లో అట్టావా విమానాశ్రయంలో సురక్షిత ప్రదేశంలో ఉంచిన బంగారాన్ని ఒక గార్డు తుపాకీతో బెదిరించ దొంగిలించాడు. దాని విలువ నేడు 4.6 మిలియన్ కెనడియన్ డాలర్లకు సమానం.

# కలరవపెడుతున్న కరోనా ఉప వేరియంట్లు

## ప్రపంచ దేశాల్లో 68.62 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.58 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా ఉప వేరియంట్లు ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఆందోళన మరింతపెరిగింది. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.62కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.58 లక్షలమందిచనిపోయారు. మరో 39,535 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ప్రతి పదిలక్షలజనాభాలో 88,038 మందికి వైరస్‌సోకి వారిలో 880 మంది చనిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. రికవరీలు 65.87 కోట్లకుపైగా నమోదుకాగామరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.85 కోట్లమందికికరోనాసోకి 20.48 లక్షలమందిచనిపోయారు. మరో 6415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.68 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6683 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.61 కోట్లకుపైగా కరోనా బాధితులు నమోదుకాగా వారిలో 15.43 లక్షలమందిచనిపోయారు.మరో 15,637 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 20.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమందివరకూ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,163 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7.15 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,705 మంది చనిపోయారు.

# గుజరాత్ బిజెపి రాజకీయాల్లోకి మాయా కొడ్నాని

## నరోడాగామ్ కేసు నుంచి ఉపశమనంతో ఆమె మళ్లీ ఎంట్రీ

**అహ్మదాబాద్, ఏప్రిల్ 21:** గుజరాత్ నరోడాగామ్ నరమేధం కేసునుంచి విముక్తిపొందడంతో గుజరాత్ మాజీ మంత్రి మాయా కొడ్నాని రాజకీయ జీవితం పునఃప్రారంభానికి కసరత్తులు చేస్తున్నారు. బిజెపి మంత్రి మాయా కొడ్నాని ఇపుడు గుజరాత్ క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలని యోచిస్తున్నారు. దశాబ్దం తర్వాత క్షీణించిన ఆమె రాజకీయ గ్రాఫ్‌ను పునరుద్ధరించుకునేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. వైద్యవృత్తిలో ఫిజిషియన్‌గా కొనసాగుతూ రాజకీయాల్లోకి వచ్చిన మాయా కొడ్నాని నరేంద్ర మోడీ మంత్రివర్గంలో మంత్రిగాపనిచేసారు. అంతే కాకుండా రాజకీయాల్లో రైజింగ్‌స్టార్‌గా నిలిచారు. 68 ఏళ్ల కొడ్నానిపై నమోదయిన నరోడాగామ్ నరమేధం కేసులో అభియోగాలను గుజరాత్‌కోర్టు కొట్టివేసింది. అంతకుముందు నరోడా పాటియా కేసులో కూడా ఈ బిజెపి మంత్రిపేరు నమోదు చేసినా తర్వాత ఆమెపేరును కొట్టివేసారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే కొడ్నాని బిజెపిలో క్రియాశీలకంగాపనిచేస్తుంటారు. ఆమెక్రియాశీలకంగా కొనసాగాలనుకుంటే పార్టీ అమెకు ఖచ్చితంగా ముఖ్యబాధ్యతలే అప్పగిస్తుందని బిజెపినేతలు చెపుతున్నారు. నరోడాగామ్, నరోడా పాటియా రెండు ప్రాంతాలు కూడా ఆమెప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గపరిధిలోనే ఉన్నాయి. 2022 డిసెంబరు అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కొన్ని బిజెపి కార్యక్రమాల్లోకనిపించారు. టాప్ నాయకులతో కలిసి వేదికపై కూడా కనిపించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేస్తూనే ఆమెపై ఈ రెండుకేసులతో మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత గుజరాత్ హైకోర్టు ఆమెకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను కూడా తిరస్కరించింది. దీనితో ఆమె సుప్రీంకోర్టు నియమించిన సిట్



టీమ్ ముందు లొంగిపోయారు. నరోడా పాటియా నరమేధం కేసులో 2012లో ఆమెకు యావజ్జీవఖైదు విధిస్తూప్రత్యేక కోర్టు తరీఉచెప్పింది. అహ్మదాబాద్ బిజెపి మహిళా మోర్చానుంచి ఆమె కెరీర్‌ప్రారంభించి మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయి ఆ తర్వాత మున్సిపల్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గాకూడా పనిచేసారు. వృత్తిపరంగా గైనకాలిజిస్టు అయిన కొడ్నాని అహ్మదాబాద్‌లోని నరోడా నియోజకవర్గం నుంచి ఆమె 1998లో మొదటిసారి ఎన్నికయ్యారు. 74,500 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు. 2002 దాడుల కేసు తర్వాత ఆమె లక్ష ఓట్లకుపైగా మెజార్టీతో గెలిచారు. పార్టీ అహ్మదాబాద్‌యూనిట్ అధ్యక్షురాలిగా ఆమె 2003లో నియమితులయ్యారు. మూడోసారి నరోడానుంచి 2007లో పోటీచేసారు. ఆ ఎన్నికల్లో ఆమె 1.80 లక్షల ఓట్లతో గెలిచారు. మూడోసారి ఎన్నికయిన తర్వాతనే ఆమె మోడీ ప్రభుత్వంలో మంత్రిగా నియమితులయ్యారు. మహిళా శిశుసంక్షేమశాఖ, ఉన్నత విద్యాశాఖల మంత్రిగా పనిచేసారు. నరోడాగామ్, నరోడా పాటియా అల్లర్లకేసుల్లో ఆమె నిందితురాలిగా నమోదు కావడంతో సుప్రీం నియమించిన సిట్‌ముందు ఆమె లొంగిపోయారు. తర్వాత 2009లో ఆమె మంత్రిపదవికి రాజీనామాచేసారు. ఇపుడు ఆమెపై నమోదయిన కేసు కొట్టివేయడంతో ఆమె మళ్లీక్రియాశీల రాజకీయాల్లో ముమ్మరంగా పాల్గొనేందుకు కసరత్తులు చేస్తున్నారు.

# ఐఐటి మద్రాస్‌లో మహారాష్ట్ర విద్యార్థి ఆత్మహత్య

## యేడాదిలో నాలుగో ఆత్మహత్యకేసుగా నమోదు

**చెన్నై, ఏప్రిల్ 21:** మద్రాసు నగరంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రకు చెందిన విద్యార్థి కెమికల్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. పోలీసులు తొలుత ఈ విద్యార్థి మృతిని ఆత్మహత్యగా నమోదుచేసి తర్వాత సమగ్ర దర్యాప్తునిర్వహిస్తామని వెల్లడించారు. ఐఐటి మద్రాసులో ఈఏడాది వరుసగా నాలుగో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు అధికారులు చెపుతున్నారు. అంతకుముందు ఇదేనెలలో 32 ఏళ్ల పిహెచ్‌డి విద్యార్థి కూడా ఒకరు తన గదిలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఆ విద్యార్థి పశ్చిమబెంగాల్‌కు చెందినవాడుగా నిర్ధారించారు. అంతకుముందు ఇంజనీరింగ్ మూడోసంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యచేసుకున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 20 ఏళ్ల యువకుడని వర్సిటీ అదికారులు తెలిపారు. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలోకూడా మహారాష్ట్రకు చెందిన ఒక రీసెర్చ్ స్కాలర్ ఐఐటి మద్రాసు క్యాంపస్‌లోనే చదువుతూ ఆత్మహత్యచేసుకున్నాడు.



# పెన్షన్ కోసం వృద్ధురాలి అవస్థ

## స్పందించిన కేంద్ర మంత్రి సీతారామన్

**భువనేశ్వర్, ఏప్రిల్ 21:** ఒడిశాలో 70యేళ్ల వృద్ధురాలు సూర్య హరిజన్ పింఛన్ కోసం స్టిక్ చైర్‌ను ఆధారంగా చేసుకుని మైళ్ల కొద్దీ నడిచి వచ్చిన ఘటన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కదిలించింది. దీనిపై ఆమె బ్యాంకు అధికారుల వివరణ కోరారు. మానవతా కోణంలో స్పందించాలని ఆదేశించారు. జారిగోన్‌లోని ఎస్‌బిఐ శాఖ నుంచి పింఛన్ తెచ్చుకునేందుకు ఆమె ఇంత కష్ట పడాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లోకి చేరడంతో అది వైరల్‌గా మారింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విడియోని చూసి ట్విట్టర్‌లో స్పందించారు. దీన్ని చూసి మానవీయంగా స్పందించాలని ఆమె ఎస్‌బిఐ అధికారులను కోరారు. ఆమె నివసించే ప్రాంతంలో బ్యాంకు మిత్ర లేరా? అని ప్రశ్నించారు. మంత్రి ఆదేశాలతో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు ఆగమేఘాల మీద స్పందించారు.‘ఏమేడమ్ మేము కూడా ఈ విడియోని చూసి అంతే బాధపడ్డాం. ఈ విడియోలోని శ్రీమతి సూర్య హరిజన్ ప్రతి నెల తన గ్రామంలోని సిఎస్‌పి పాయింట్ వద్ద వృద్ధాప్య పింఛన్ తీసుకునే వారు. వయసు పెద్దది కావడంతో ఆమె వేలిముద్రలు సిఎస్‌పి పాయింట్ డేటాతో సరిపోలడం లేదు. దీంతో ఆమె తన బంధువును వెంటబెట్టుకుని జారిగోన్‌లోని బ్రాంచ్‌ను సంప్రదించారు. బ్రాంచ్ మేనేజర్ వెంటనే ఆమె ఖాతా నుంచి డెబిట్ చేసి ఆమెకు చెల్లింపులు చేశారు. ఇకనుంచి ఇంటివద్దేపింఛన్ ఇస్తామన్నారు.

# పొరపాటున సొంత నగరంపైనే భారీ బాంబును జారవిడిచిన రష్యా సైన్యం

**మాస్కో, ఏప్రిల్ 21:** ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా..తాజాగా సొంత నగరంపైనే ఓ శక్తివంతమైన బాంబును పొరపాటున జారవిడిచింది. 4 లక్షల జనాభా ఉన్న బెల్గొరాడ్ అనే నగరంపై ఈ బాంబు జారి పడింది. సుఖోయ్ యుద్ధ విమానం నుంచి జారిపడిన బాంబు పేలడంతో..ఆ నగరంలోని ఓ కూడలి వద్ద దాదాపు 40 మీటర్ల వ్యాసంతో పెద్ద గొయ్యి పడింది. పేలుడు ధాటికి పలు భవనాలు దెబ్బతిన్నాయి. పలు వాహనాలు ఎగిరిపడ్డాయి. ఓ కారు ఎగిరి సమీపంలోని ఓ ఇంటి పైకప్పు మీద పడినట్లు



రష్యా వార్తా సంస్థ ఆర్ఐఎ వెల్లడించింది. గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు స్థానికులకు గాయాలైనట్లు ఆ నగర మేయర్ వాలెంటిన్ దెమిదోవ్ వెల్లడించారు. ఘటన జరిగిన నగరం ఉక్రెయిన్ సరిహద్దుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఉక్రెయిన్‌పై యుద్ధానికి తాజాగా రష్యా సైన్యానికి సుఖోయ్ 34 రకం యుద్ధ విమానాలను అందించారు. విభిన్న ఆయుధాలను మోసుకువెళ్లగల సామర్థ్యం ఈ విమానాలకు ఉంది. తాజా ఘటనలో ఏ రకమైన బాంబు జారి పడిందన్నది రష్యా రక్షణశాఖ వెల్లడించలేదు. ప్రమాదం జరిగిన బెల్గొరాడ్ నగరంలోనే రష్యా ఆయుధ కేంద్రం కూడా ఉంది.

# ప్రముఖులకు షాకిచ్చిన ట్విట్టర్ - బ్లూ టిక్ తొలగింపు

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** ట్విట్టర్ పలువురు ప్రముఖులకు షాకిచ్చింది. కొందరి రాజకీయ ప్రముఖుల ఖాతాల ట్విట్టర్ బ్లూ టిక్ తొలగించింది. బ్లూ టిక్ కోల్పోయిన వారిలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. ట్విట్టర్ బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్ చేసుకోవాలంటే, వెబ్‌లో అయితే నెలకు రూ.650, మొబైల్ యాప్‌లో అయితే రూ.900 చెల్లించాలి. భారతీయ జనతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీల అధికారిక ట్విట్టర్ హ్యాండిల్స్ కూడా వారి ధృవీకరణ బ్యాడ్జ్‌లను కోల్పోయాయి. ట్విట్టర్‌ను ఎలాన్ మస్క్ స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి చాలా మార్పులు తీసుకొచ్చాడు. ఇంతకుముందు బ్లూ టిక్‌లు ఉన్నతస్థాయి వ్యక్తులు, పాత్రికేయులు, కార్యనిర్వాహకులు, రాజకీయ నాయకులు, సంస్థలకు వారి గుర్తింపులను ధృవీకరించిన తర్వాత ఇచ్చేవారు. ఇప్పుడు డబ్బులు పే చేస్తే బ్లూ టిక్ ఇచ్చేస్తున్నారు. బ్లూ టిక్ కోల్పోయిన వారిలో పోప్ ఫ్రాన్సిస్, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మైక్రోసాఫ్ట్ కార్ప్ కోఫౌండర్ బిల్ గేట్స్ ఉన్నారు. ట్విట్టర్ బ్లూ టిక్‌లను కోల్పోయిన వారిలో బాలీవుడ్ తారలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, దీపికా పదుకొనే, అమితాబ్ బచ్చన్, అలియా భట్ కూడా ఉన్నారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ట్విట్టర్ ఖాతా ధృవీకరించింది. పేటిఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ, ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ సబ్‌స్క్రిప్షన్ కోసం డబ్బు చెల్లించారు. దీంతో వారి బ్లూ టిక్ కొనసాగుతోంది. సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, కంపెనీలు, బ్రాండ్‌లు, వార్తా సంస్థలు మరియు ఇతర ప్రజా ప్రయోజనాల ఖాతాలు నిజమైనవని గుర్తించడానికి కంపెనీ 2009లో బ్లూ టిక్ మార్క్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ధృవీకరణ కోసం కంపెనీ ఇంతకుముందు ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదు. ఎలాన్ మస్క్ ట్విట్టర్ సొంతం చేసుకున్న తర్వాత బ్లూ టిక్, గోల్డ్ టిక్, గ్రే టిక్ తీసుకొన్నారు. ప్రభుత్వ సంబంధిత ఖాతాల కోసం గ్రే టిక్ వెరిఫికేషన్ కేటాయిస్తున్నారు. కంపెనీలకు గోల్డెన్ టిక్ మార్క్‌ను ఇస్తున్నారు. మొదటగా టిక్ మార్కులను యుఎస్, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యుకెలలో సబ్‌స్క్రిప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. తాజాగా అంతట ప్రవేశపెట్టారు.





# ఒక్కరోజులో కరోనా కేసులు 11,683, మృతులు 19

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,69,684

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 11,683కేసులు నమోదయ్యాయి. మృతి 19 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,69,684కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,72,256మంది కోలుకోగా 66,170మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,258కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,59,506కి చేరగా,80,04,835మంది వరకు కోలుకున్నారు.1,48,492మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,78,140కి చేరింది.అందులో 67,87,656మంది కోలుకున్నారు.

# కర్ణాటక మాజీ డిప్యూటి సిఎంకు ప్రధాని మోడీ ఫోన్



**బెంగళూరు, ఏప్రిల్ 21:** కర్ణాటక ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించిన బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఉపముఖ్యమంత్రి కెఇ ఈశ్వరప్పతో ప్రధానిమోడీ ఫోన్‌లో మాట్లాడారు. పార్టీనిర్ణయానికి బద్దుడనయి ఉంటానని అందువల్లనే తాను క్రియాశీల రాజకీయాలనుంచి నిష్క్రమిస్తానని, పార్టీపరంగాపనిచేస్తానని ఈశ్వరప్ప వెల్లడించారు. ఐదుసార్లు శివమొగ్గనియోజకవర్గంనుంచి పోటీచేసి భారీ మెజార్టీతో గెలిచిన ఈశ్వరప్పకు టికెట్ కేటాయించకపోవడంపై ఆయన తీవ్ర నిరాశకు గురయి రాజీనామాచేసారు. దీనితో ఆయన స్థానంలో పార్టీకి చెన్నబసప్పకు టికెట్‌కేటాయించింది. ప్రధానిమోడీ ఫోన్‌లో ఈశ్వరప్ప ఆరోగ్యంపై వాకబుచేస్తూ మీరు తీసుకున్న నిర్ణయం భావితరానికి స్ఫూర్తినిస్తుందనిపార్టీ నిర్ణయాన్ని గౌరవించిన గొప్పనేతగా నిలిచారన్నారు. కర్ణాటక తన తదుపరి పర్యటనలో తప్పకుండా మిమ్మల్ని కలుసుకుంటానని మోడీ చెప్పారు. మీనిర్ణయం నన్ను ప్రభావితుడిని చేసిందని అందువల్లనే నేను మీకు ఫోన్‌చేసానని చెప్పడంతో ఈశ్వరప్ప చలించిపోయారు. తప్పకుండా పార్టీ విజయానికి పనిచేస్తానని, శివమొగ్గలో పార్టీ అభ్యర్థి విజయానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానంటూ ప్రధాని మోడీకి వివరించారు. పార్టీ ఏబాధ్యతలను అప్పగించినా శిరసు వంచి పనిచేస్తానని ప్రధానిమోడీకి శివమొగ్గ మాజీ ఎమ్మెల్యే మాజీ డిప్యూటిసిఎం స్పష్టంచేసారు. కర్ణాటకలో వచ్చేనెల పదవ తేదీ జరిగే అసెంబ్లీఎన్నికలకు సంబంధించి పలువురు ముఖ్య నేతలకు టికెట్లు నిరాకరించడంతో వారంతా తిరుగుబాటుకు దిగిన సంగతి తెలిసిందే.

# సోనియా బంధువు ఆస్తులు కూడా లాగేసుకున్న అతిక్ అహ్మద్



**లక్నో, ఏప్రిల్ 21:** గ్యాంగ్‌స్టర్, రాజకీయ నేతగా ఎదిగిన అతిక్ అహ్మద్ పేరుమోసిన వ్యక్తుల ఆస్తులపై కన్నేస్తే చాలు ఆక్రమించుకున్నట్లు విచారణలో తేలింది.కండబలం అధికార ఒఉపయోగించుకని అక్రమంగా భూములు లాగేసుకున్నట్లు అధికారులు చెపుతున్నారు. యుపిఎ అధికారంలో ఉన్న కాలంలో కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు సోనియా గాంధీ బంధువు ఆస్తులు కూడా ఆతిక్ లాగేసుకున్నాడు. సోనియా మామ ఫిరోజ్‌గాంధీ బంధువులు ప్రయాగరాజ్‌లో ఎక్కువ మంది ఉన్నారు. వీరాగాంధీ అనే మహిళ కూడా ఫిరోజ్‌ఖాన్ బంధువే. ఆమెకు ప్రయాగరాజ్‌లోని సివిల్‌లైన్స్‌ప్రాంతంలో ఒక ఇల్లు ఉంది. 2007లో ఆతిక్ ఆక్రమించాడు. సమాజ్‌వాది యుపిలో అధికారంలో ఉండగా ఆతిక్ పార్టీ తరపున ఫుల్‌పుర్‌నుంచి ఎంపిగా ఉన్నాడు. అధికారం కండబలంతో వీరాగాంధీ ఆస్తిని ఆక్రమించి ఇంటికి తాళం వేసాడు. వీరాగాంధీ ఎవరిని కలిసినా ఫలితం లేకపోయింది. దీనితో ఆమె సోనియా సాయంకోరారు. దీనితో ఆతిక్ వెనక్కి తగ్గాడు. వీరాగాంధీకి ఆ ఇంటి తాళం చెవి తిరిగి ఇచ్చాడు. ఆస్తానాకుటుంబనుంచి కొంతభూమిని ఆతిక్ కొనుగోలుచేసాడు. ఆసమయంలోనే వీరాగాంధీ ఆస్తులగురించి తెలిసిందే. బలప్రయోగంతో ఇంటిని సొంతంచేసుకునితాళం వేసాడు. పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో చివరి వంతుగా సోనియాను ఆశ్రయించారు. అప్పటియుపి అధ్యక్షురాలు రీటా బహుగణకు ఫోన్‌చేయడంతో ఆమె వెంటనే జిల్లాయంత్రాంగాన్ని సంప్రదించి చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. దీనితో ఆమె సమస్య పరిష్కారం అయింది. వీరాగాంధీకూడా కేసునమోదుచేయలేదు.



# స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్ ప్రయోగం విఫలం

## ఈ ప్రయోగం నుంచి పాఠాలు నేర్చుకున్నామన్న ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ ఎక్స్ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద రాకెట్ స్టార్‌షిష్ ప్రయోగం విఫలమైంది. గురువారం అమెరికా దక్షిణ టెక్సాస్‌లోని బోకాచికా తీరం నుంచి నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన ఈ భారీ రాకెట్..కొద్ది సేపటికే పేలిపోయింది. కేవలం 4 నిమిషాలలోనే గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో కూలిపోయింది. 120 మీటర్ల పొడవున్న ఈ స్టార్‌షిప్‌లో 33 ఇంజిన్లు ఉంటాయి. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద రాకెట్‌గా ఇది పేరుగాంచింది. గురువారం ఈ రాకెట్‌ను భూ ఉపరితలం నుంచి ప్రయోగించారు.

# సూడాన్‌లో భారత పౌరుల భద్రతపై - ప్రధాని ఉన్నతస్థాయి సమీక్ష

## తరలింపునకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** సూడాన్‌లో సైన్యానికీ..పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్(ఆర్‌ఎస్‌ఎఫ్)కు మధ్య జరుగుతున్న సాయుధ పోరులో ఇప్పటికే దాదాపు 300మంది చనిపోయారు. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నారు. ఇరు పక్షాల మధ్య రాజీకి ప్రయత్నాలు జరుగుతున్నా ఓ కొలిక్కి రాలేదు. దాంతో, అక్కడున్న భారతీయుల భద్రతపై ప్రధాని మోడీ ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్, ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతోపాటు రక్షణశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సూడాన్‌లో మొత్తం 4వేలమంది భారతీయులుండగా..వారిలో 1500మంది అక్కడే స్థిరపడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను యుద్ధ ప్రాతిపదికన తరలించే ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు ప్రధాని ప్రతిపాదించారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికపుడు గమనించాలని ప్రధాని సూచించారు. ‘సూడాన్‌లో పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయి. భారతీయుల రక్షణ, వారి భద్రతపై దృష్టి సారించాం. అక్కడి నుంచి వారిని తరలించే సాధ్యాసాధ్యాలపై ఆలోచిస్తున్నాం అని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు ఇదే అంశంపై న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌తోనూ జైశంకర్ భేటీ అయ్యారు.కాల్పుల విరమణకు దౌత్యాన్ని కొనసాగించాలన్నారు.




## కూతురుతో బన్నీ క్యూట్ వీడియో



అల్లు అర్జున్ సినిమాలతో బిజీగా ఉన్నా కూడ ఫ్యామిలీకి సాధ్యం అయినంత ఎక్కువ సమయం కేటాయిస్తూ ఉంటారు. ఈ విషయం అందరికీ తెలిసిందే.. ముఖ్యంగా కూతురు అల్లు అర్హతో బన్నీ ఎక్కువ సమయం గడిపినట్టుగా సోషల్‌మీడియాలో ఆయనషేర్ చేస్తున్న ఫొటోలు, వీడియోలను చూస్తే తెలుస్తుంది.. తాజాగా కారులో ప్రయాణిస్తున్న సందర్భంగా అల్లు అర్జున్, అర్హ సరదాగా ఆడుకుంటూ ఉన్న వీడియో ఒకటి వైరల్ అయ్యింది.. స్వయంగా అల్లు అర్జున్ షేర్ చేశారు. ఆకాశం ఏనాటిదో అనురాగం.. అనాటిది అనే పాట కారులో ప్లే అవుతూ ఉండగా, బన్నీ, అర్హ యొక్క సరదా వీడి యోను షూట్ చేయటం జరిగింది.. ఈ వీడియో అందరినీ ఆట్టుకుంటోంది.

## పాతికేళ్ల తర్వాత మళ్లీ అదే కాంబినేషన్





సల్మాన్‌ఖాన్, కరణ్ జోహార్ కాంబినేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. 25 ఏళ్ల క్రితం ఇద్దరి కాంబినేషన్‌లో రిలీజ్ అయిన కుచ్ కుచ్‌హోతాహై... బాక్సాఫీసువద్ద ఎలాంటి సంచలనాలు నమోదు చేసింది.. వీరిద్దరి కెరీర్‌కు మైలురాయిగా నిలిచింది.. నటుడుగా సల్మాన్‌కు, దర్శకుడిగా కరణ్‌జోహార్‌కు మంచి పేరు తీసుకొచ్చింది.. ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ మళ్లీ చేతులు కలిపింది.. వీరి కాంబినేషన్ చూడాలనుకునే ప్రేక్షకుల కోరిక తీరబోతోంది.. సరిగ్గా 25 తర్వాత మళ్లీ వీరిద్దరూ కలిసి పనిచేయబోతున్నారు.. ఈ మేరకు కరణ్ సల్మాన్‌తో సంప్రదింపులు కూడ ముగిశాయని తెలుస్తోంది.. ఇప్పటికే కథ విన్పించటం, సల్మాన్ ఒకే చెప్పటం అన్ని జరిగాయని బాలీవుడ్‌వర్గాల సమాచారం.. ఈ ప్రాజెక్టు కోస ం కరణ్‌జోహార్ భారీ బడ్జెట్ కేటాయిస్తున్నారని తెలిసింది..

## 'రామబాణం' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్: గోపీచంద్

టాలీవుడ్‌లో ఉన్న క్రేజీ కాంబినేషన్‌లో గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్ ఒకటి.. వారి కలయికలో గతంలో లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్లు వచ్చాయి. ఇపుడు వారి కలయికలో హ్యాట్రిక్ ఫిల్మ్‌గా రామబాణం రాబోతోంది.. వరుస విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో ఈచిత్రం రూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. మే 5న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదలచేశారు..



రాజమండ్రిలో జరిగినకార్యక్రమంలో రాజమండ్రి ఎంపి మర్గాని భరత్ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదలచేశారు.. గోపీచంద్ మాట్లాడుతూ, నేను నటించిన చాలా సినిమాలు రాజమండ్రిలో షూటింగ్ జరుపుకున్నాయని అన్నారు. రెండేళ్ల క్రితం సిటీమార్ షూటింగ్ కూడ ఇక్కడే జరిగిందన్నారు. ఆ సమయలో భరత్‌గారుతనకు హెల్ప్‌చేశారని గుర్తుచేవారు.. వాసుతో ఇది నా మూడో సినిమా అన్నారు.. లక్ష్యం, లౌక్యంఎలా ఉన్నాయో ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నారు.. సినిమా చూసినపుడు మన ఇంట్లో కథలా ఉంటుందన్నారు.. అంతగా లీనమై సినిమా చూస్తారన్నారు.. హయతి, జగపతిబాబు, ఖుష్బూ గారు వీళ్లందరి సపోర్ట్‌తోఒక మంచి సినిమా మీ ముందుకు రాబోతోందని అన్నారు.. చిత్ర దర్శకుడు శ్రీవాస్, హీరోయిన్ డింపుల్ హయతి, ప్రముఖ నటుడు ఆలీ, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు.

## పుష్ప 2 అవతారమెత్తిన వార్నర్




ఆస్ట్రేలియన్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ మరోసారి అల్లు అర్జున్‌పై తనకున్న అభిమానం కనబర్చారు. గతం లో పలుసార్లు అల వైకుంఠ పురములో, పుష్ప సినిమాలకు సంబందించి పోస్టర్లు, పాటలను గ్రాఫిక్స్ ఉపయోగించి తన ఫేస్‌ను మార్ఫింగ్ చేయటం ద్వారా సోషల్ మీడియాలో నిలిచిన వార్నర్ మళ్లీ వార్తల్లో కెక్కారు. ఒకవైపు ఐపిఎల్‌తోబిజీగాఉన్నా నకూడ ఆట విడుపు అన్నట్టుగా పుష్ప2 సినిమా పోస్టర్‌ను తనఫేస్ మార్ఫింగ్ చేసి ఆఫొటోను షేర్ చేశారాయన.. అల్లు అర్జున్‌పై తనకున్న అభిమానాన్ని మరోసారి చూపించాడు అంటూ నెటిజ్లు కామెంట్లు చేస్తున్నారు. అర్ధనారీశ్వరుడి పాత్రలో అల్లు అర్జున్ తాజాగా సర్‌ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. ఇపుడా ఫొటోను మార్ఫింగ్ చేసి ఇన్‌స్టాలో షేర్ చేసిన డేవిడ్ వార్నర్ అందరి దృష్టిని ఆకర్షించారు.

## మళ్లీ పెళ్లి.. టీజర్ రిలీజ్

నరేష్ వీకే ఇండస్ట్రీలో 50 గోల్డెన ఇయర్స్‌ను పూర్తిచేసుకున్నారు. నరేష్, పవిత్రాలోకేష్ కలిసి నటిస్తున్న గోల్డెన్‌జూబ్లీప్రాజెక్టు తెలుగు, కన్నడ ద్విభాషా చిత్రంగా మళ్లీ పెళ్లి , కన్నడ టైటిల్ మత్తే మదువే.. విలక్షణమైన కథతోపూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. ఈచిత్రాన్ని



మెగా మేకర్ ఎంఎస్ రాజు దర్శకత్వం వహించారు... విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు.. మేకర్ ఇవాళ టీజర్‌ను విడుదల చేశారు.. ఆసక్తికరమైన కథనంతో టీజర్ ఆకట్టుకుంటోంది..సురేష్ బొబ్బిలి, అరువల్‌దేవ్ కలిసి ఈచిత్రానికి సంగీతం అందించారు.. జయసుధ, శరత్‌బాబు, కీలకపాత్రల్లో నటిస్తున్నారు..

## మెగాకపుల్ సరికొత్త రికార్డు



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ కోట్లాది అభిమానులున్న అగ్రకథానా యకుడు. రీసెంట్‌గా తన సతీమణి ఉపాసనతో కలిసి ఆస్కార్ అవార్డ్స్ సందర్భంగా వానిటీ ఫెయిర్ వారితో కలిసి చేసిన వీడియో .వారి అధికారిక యూ ట్యూబ్ చానల్‌లో సరికొత్త రికార్డులను క్రియేట్ చేసింది.. ఆస్కార్‌కు రెడీ అవుతున్న ఆర్‌ఆర్‌ఆర్ స్టార్ రామ్ చరణ్ పేరుతో వీడియోను యూట్యూబ్ ఛానల్‌లోపోస్ట్‌చేయగా, దానికి 6.5 మిలియన్స్ కంటే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఆ చానల్‌లో అత్యధిక వ్యూస్ సాధించిన వీడియో ఇదే కావటం విశేషం.. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటు నాటుపాటకు ఆస్కార్ వచ్చిన సంగతి తెలిసిందే.. ఈ అవార్డు రావటం రామ్‌చరణ్, ఉపాసన జీవితాల్లో ఎంతో మధురమైన క్షణాలుగా నిలిచాయి.. అలాంటి గొప్ప అవార్డుల కార్యక్రమానికి వెళ్లే సందర్భంలో రామ్‌చరణ్, ఉపాసనలపై ఈ వీడియోను చిత్రీకరించారు.

న్యూ ఫొటోషూట్: శ్రద్ధాదాస్



## అల్లరి నరేష్ 'ఉగ్రం' ట్రైలర్ రిలీజ్



'నాంది' మూవీతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరినరేష్, విజయ్ కనకమేడల మరోయూనిక్ ఇంటెన్స్ మూవీ'ఉగ్రం'తో రాబోతున్నారు.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ ఈచిత్రం కథాంశాన్ని రివీల్ చేసింది.. నగరంలో మిస్సింగ్ కేసుల వెనుక ఉన్న కొంతమంది పవర్‌ఫుల్ వ్యక్తులపై నిజాయితీగల పోలీసు భారీ రిస్క్‌తీసుకుని చేసిన పోరాటం ఉగ్రం... అతని కుటుంబాన్ని కూడ టార్గెట్ చేస్తారు.. అయితే ఆతన కేసును ఛేదించి , నేరస్తులను పట్టుకోవటానికి మొగ్గచూపుతాడు.. ట్రైలర్‌లో అల్లరి నరేష్ కొత్తగా, మునుపెన్నడూ చూడని ఫెరోషియస్ పాత్రలో కన్పించారు. ముఖ్యంగా ట్రైలర్ రెండవ భాగం అతన్ని బ్రూటల్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. వేసవి కానుకగా మే 5న ఉగ్రం చిత్రం థియేటర్లలోవిడుదల కానుంది.


## 'సైంధవ్'లో డాక్టర్ రేణుకగా రుహాని శర్మ



విక్టరీ వెంకటేష్ 75వ లాండ్ మార్క్ మూవీ సైంధవ్..కు టాలెంటెడ్ ఫిల్మ్‌మేకర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు.. ఇందులో కొంతమంది ప్రముఖ నటీనటులు కీలక పాత్రలోల నటించనున్నారు. ఈ కీలకపాత్రల కోసం దర్శకుడు పెర్ఫామెన్స్‌ను ఎంపిక చేసుకున్నారు.. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖ్, ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్‌గా నటిస్తోంది... తాజాగా శుక్రవారం ఈసినిమాలో మరో ముఖ్య పాత్రను పరిచయం చేశారు.. ఇందులో డాక్టర్ రేణుక పాత్రను రుహాని శర్మ పోషిస్తోంది.. దర్శకుడి మొదటి చిత్రం హిట్ లో కన్పించిన రుహాని సైంధవ్‌లో కీలకపాత్రల పోషిస్తుంది.. క్యారెక్టర్ లుక్ పోస్టర్‌లో రుహానీ శర్మ, ఎథ్నిక్ వేర్‌లోసీరియస్‌గా కన్పిస్తోంది.. నటీనటుల ఎంపికకు సంబంధించి ఒక్కో అనౌన్స్‌మెంట్ ఉత్కంఠ రేపుతోంది.. ప్రస్తుతం ప్రధాన తారగణంతో షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా చిత్రంగా దక్షిణాది అన్నిభాషలతోపాటు, హిందీలో ఈఏడాది డిసెంబర్22న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## త్వరలో రాబోతున్న 'యాద్గిరి అండ్ సన్స్'

శ్రీ వెంకటేశ్వర క్రియేటివ వర్క్స్ పతాకంపై అనిరుధ్, యశస్విని జంటగా భిక్షపతి రాజుపందరి దర్శకత్వంలో చంద్రకళ పందిరి నిర్మించిన రియల్ ఇన్సిడెంట్ బేస్డ్ స్టోరీ యాద్గిరి అండ్ సన్స్..అన్ని హంగులు పూర్తిచేసుకున్న ఈచిత్రం మే5న ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు భిక్షపతి మాట్లాడారు. ఇది ఒక రియల్ ఇన్సిడెంట్ స్ఫూర్తితో రూపుదిద్దు





కుంటున్న చిత్రమన్నారు. ఈచిత్రంలో నటీనటుల పాత్రలు చాలా క్యాజువల్‌గా ఉంటాయన్నారు.. ఈచిత్రంలో సీనియర్ ఆర్టిస్టులు జీవా, రాజీవ్ కనకాల, యాక్టింగ్ అద్భుతంగా ఉంటుందన్నారు. ఈచిత్రం మే5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

## తెలుగు వైపు ప్రపంచ సినిమా చూపు

### -నేపాలీ సూపర్‌స్టార్ భువన్ కేసి అండ్ యంగ్ హీరో ఆయుష్మాన్

బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటిచిత్రాలతో యావత్ ప్రపంచం తెలుగు సినిమా వైపు చూసేలా చేశారని, ఇపుడు దేశం, భాషలకు అతీతంగా దక్షిణ భారత చిత్రాల పట్ల ముఖ్యంగా తెలుగు సినిమా అంటే అబ్బురపరిచేలా చేశారని, ఈ ఎదుగుదల క్రమం చూసి ప్రాంతీయ, చిన్న దేశాల చలనచిత్ర నిర్మాణ సంస్థలు సాంకేతిక నిపుణులు నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని నేపాల్ సూపర్ స్టార్ భువన్ కేసి , యంగ్‌క్రేజీ స్టార్ ఆయుష్మాన్ , మరియు నేపాల్ చలనచిత్ర ప్రముఖులు



అన్నారు.. నేపాల్ రాజదాని ఖాట్మండులోని నేపాల్ ఫిల్మ్ బోర్డు ఆడిటోరియంలో ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా , నేపాల్ ఫిల్మ్ ప్రమోషన్ సరూ గ్రూట్ సంయుక్తంగా నిర్వహించిన ఇండోనేపాల్ ఫిల్మ్ ఎక్స్చేంజ్ 2023 సదస్సుకు ఇండియా నుంచిఎఫ్‌టి పైసి అధ్యక్షుడు చైతన్యజంగా, కార్యదర్శి వీఎస్ వర సాకలపాటి హాజరయ్యారు.. నేపాల్ చలనచిత్ర ప్రముఖులు పాల్గొన్నారు. ఎఫ్‌టిపిసి ఇండియా సంస్థ సేవలు అమోఘమని, నేపాల్ ఫిల్మ్ ప్రమోషన్ సరూ గ్రూట్ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు నూతన్ నిపాడే, హిమాల్ కొనియాడారు.

## సితారకు ఆలియా సమ్మర్ స్పెషల్ దుస్తులు



బాలీవుడ్ బ్యూటీ ఆలియాభట్ కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆర్‌ఆర్ ఆర్ వంటి పాన్‌ఇండియా సినిమాలో నటించింది కూడ..ఇంత క్రేజీ బ్యూటీ టాలీవుడ్ హీరోలతో ఎంతో మంచిస్నేహాన్ని కొనసాగిస్తుంది.. యంగ్‌టైగర్‌ఎన్టీర్ పిల్లలు ఇద్దరికి తన దుస్తుల దుకాణం నుంచి దుస్తులను గిఫ్ట్‌గా పంపిన సంగతి తెలిసిందే. తాజాగా సూపర్‌స్టార్ మహేష్ బాబు నమ్రత కూతురు కుమార్తె సితార కోసం కొన్ని దుస్తులను ఆలియా పంపించింది.. సితారకు కొన్ని సమ్మర్ స్పెషల్ దుస్తులు పంపించింది.. ఈవిష యాన్ని సితార ఇన్‌స్టాద్వారా షేర్ చేసింది.. 'నన్ను మీ కుటుంబంలో భాగం చేసినందుకు ధన్యవాదాలు..నాకు చాలా ఆనందంగా ఉంది.. డ్రెస్‌లు ఎంతో నచ్చాయి' అంటూ సితార పేర్కొంది..

## రోమ్ వీధుల్లో రొమాన్స్



ప్రియాంక చోప్రాకు ఉన్న క్రేజ్ తెలియంది కాదు.. తమిళ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ భామ అతి తక్కువ కాలంలోనేతన అందం నటనతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిపోయిది.. ఆ తర్వాత నిక్ జోనాస్‌ను పెళ్లి చేసుకుని అమెరికాలో సెటిలైంది.. ప్రస్తుతం ఈభామ వరుసగా వెబ్‌సిరీస్‌లు చేస్తోంది.. తాజాగా సిటాడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది.. ఏప్రిల్ 28నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ఈ సిటాడెల్ స్ట్రీమింగ్ కాబోతోంది.. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో ఆమె జోరుగా పాల్గొంటోంది.. తాజాగా లండన్‌లో నిర్వహించిన సిటాడెల్ ప్రీమియర్ షో కోసం అక్కడకు వెళ్లింది. ఇదిలా ఉండగా, ప్రస్తుతం ప్రియాంక తన భర్త హాలీవుడ్ సింగర్ నిక్ జోనాస్‌తో కలిసి రోమ్ వెకేషన్‌కు వెళ్లింది. ఇందుకు సంబంధించిన వీడియోను నిక్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన అభిమానులతో పంచుకున్నారు..రోమ్ వీధుల్లో రొమాన్స్ చేస్తూ కన్పించారు.. లిప్‌లాక్ చేసుకుంటూ ఐస్ క్రీమ్‌లు తింటూ సందడి సందడి చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది.

## మాలీవుడ్ కొరియోగ్రాఫర్ హఠాన్మరణం

మాలీవుడ్ చిత్రపరిశ్రమకు చెందిన ప్రముఖ కొరియోగ్రాఫర్ రాజేష్ గురువారం హఠన్మరణం చెందారు. ఆయన ఆకస్మిక మృతితో పరిశ్రమలో విషాద చాయలు అలముకున్నాయి.. రాజేష్ మృతిపట్ల చిత్ర పరిశ్రమ సంతాపం తెలిపింది.. ఆయన సేవలను గుర్తుచేసుకుం టోంది.. కాగా ఫేమస్ డాన్స్ గ్రూప్ ఎలక్ట్రో బ్యాటిల్స్‌ను రాజేష్ స్వయంగా స్థాపించారు.. ఫెఫ్కా డ్యాన్స్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఉన్నారు. రాజేష్‌తో అనుబంధం ఉన్నవారంతా సోషల్‌మీడియా వేదికగా విచారం వ్యక్తం చేస్తున్నారు.



## 25న షుగర్, బీపీ అవగాహన సదస్సు



**మందస, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 25వ తేదీ మంగళవారం షుగర్ మరియు బీపీ అవగాహన సదస్సు ఉంటుందని మందస సబ్ రిజిస్ట్రార్ ఎం.ఉమామహేశ్వరరావు తెలిపారు. శ్రీసాయి లైబ్రరీ సురేష్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ మరియు బీపీ అవగాహన సదస్సు తన తండ్రి మణిభూషణ్ 30వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉమామహేశ్వరరావు తండ్రి మణిభూషణ్ ఇదే మందస రిజిస్ట్రార్ కార్యాలయంలో సబార్డినేటర్‌గా పని చేశారు. తన కుమారుడిగా ఉమామహేశ్వరరావు సబ్ రిజిస్ట్రార్‌గా పని చేయడం ఆనందంగా ఉందని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది ఉమామహేశ్వరరావుకి అభినందనలు తెలిపారు. 25వ తేదీ మంగళవారం జరిగే ఉచిత షుగర్ మరియు బీపీ అవగాహన సదస్సుకు మందస ప్రజలతో పాటు ఉద్దాన గ్రామవాసులు మరియు గిరిజన వాసులు రక్తపరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించుకుని పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఉమామహేశ్వరరావు తెలిపారు. అవగాహన సదస్సుకు హాజరయ్యే ప్రజలకు టెంట్లను మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు

## ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి

**గార, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

గారలో వంశధార నదిపై నిర్మించిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని గార మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు లోపింటి రాధాకృష్ణరెడ్డి, జల్లు రాజీవ్ కోరారు. శనివారం గార ఎత్తిపోతల పథకం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో 2.75 కోట్లతో నిర్మించడానికి అప్పటి శాసనసభ్యురాలు గుండ లక్ష్మీదేవి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. అప్పట్లో 75శాతం పనులు పూర్తయ్యాయి. అప్పటి నుంచి ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పనులు జరగలేదు. ఇదే నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యులు రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు కనీసం చొరవ తీసుకోకపోవడం ఆశ్చర్యకరం. దీనిపై మంత్రి ధర్మానకు కనీస శ్రద్ధ లేదని అన్నారు. దీంతో శివారు రైతాంగం నానా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రైతులు కష్టాలు తెలుసుకుని పనులు పూర్తి చేయాలని కోరారు. అనంతరం స్థానిక తహశీల్దార్‌కు విన్నపం అందజేశారు. కార్యక్రమంలో కోరాడ వెంకటరావు, వజ్జ సూరిబాబు, గోర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అప్పలరాజుకి టీడీపీ నేత గౌతు శిరీష సెల్ఫీ ఛాలెంజ్

**పలాస, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



రాష్ట్రంలో గద్దెనెక్కిన జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రినని చెప్పుకుంటూ పలాసలో ఏవేవో చేసేస్తున్నాను, గౌతు కుటుంబం ఏమి చేసింది అంటూ వాగుతున్న స్థానిక మంత్రి అప్పలరాజు ఒక్కసారి వివరణ ఇవ్వాలని గౌతు శిరీష డిమాండ్ చేశారు. మంత్రి అప్పలరాజు రంగులు వేసిన ఒక బిల్డింగ్ ముందు నిల్చుని సెల్ఫీ తీసుకుని ఇలాంటిది గౌతు కుటుంబం కాని, టీడీపీ కాని చేసిందా అనడం హాస్యాస్పదమన్నారు. ఎమ్మెల్యేగా మాత్రమే శివాజీ తెలుగుదేశం పార్టీ హయాంలో సాధించింది పలాసలో 2090 హుదూద్ ఇళ్లు, టిడ్కో ఇళ్లు కట్టించిన ఘనత టీడీపీ చంద్రబాబునాయుడు హయాంలో ఎమ్మెల్యేగా నా తండ్రి శివాజీ సాధించిన ఇళ్లు ఇవి. కాదనే ధైర్యం, దమ్ము ఎవరికైనా ఉందా అని అడుగుతున్నాను. నీకు నేను ఛాలెంజ్ చేస్తున్నాను నీకు దమ్ము ధైర్యం ఉంటే ఎన్నికల్లోపు బిల్డింగ్స్‌ని పూర్తి చేయగలవా? రంగులు వేయడం కాదు, దానిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డాక్టర్స్‌ని తేగలవా అని అన్నారు. శివాజీ హయాంలో పలాసకి, ఉద్దానంకి, మందసకి చేసే అభివృద్ధిని సాక్ష్యాలతో సహా మీ ముందుకి తీసుకొస్తాను. హైవే పక్కన పొల్యూషన్ లేకుండా కొన్ని కోట్లు విలువ చేసే ఇళ్లు పేదల కోసం చంద్రబాబునాయుడు కట్టిస్తే మీరు దానిని పూర్తి చేయలేకపోయారని శిరీష మండిపడ్డారు.

## ఆయిల్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా



**పలాస, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఇటీవల కాకినాడ జిల్లా పెద్దాపురం ఆయిల్ ఫ్యాక్టరీలో జరిగిన అగ్నిప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన ఏడుగురు వ్యక్తుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.25 లక్షలు మరియు ఉమెన్ ప్రొటెక్షన్ యాక్ట్ నుంచి వచ్చిన రూ.25లక్షలు మొత్తం కలిపి ఒక్కొక్క కుటుంబానికి రూ.50లక్షలు చెక్కులను బాధిత కుటుంబాలకు శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి, కాకినాడ ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు దాడిశెట్టి రాజా, కాకినాడ జిల్లా కలెక్టర్ కృతిశుక్లా, ఎంపీ గీత, కాకినాడ జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, మాజీ మంత్రి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా పోటీ ప్రపంచంతో పోటీ చేయాలి

**టెక్కలి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఏ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చతుర-2023 పోటీలను కళాశాల కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావులు శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న చాతుర్యాన్ని వెలికి తీయుటకు మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం చతురను బిటెక్ విద్యార్థులకు యూస్నిరను ఐకమ్ ప్రతి ఏటా నిర్వహిస్తున్నదన్నారు. ప్రతి విద్యార్థి ఎంతో విలువైన కాలాన్ని వృధా చేయకుండా పోటీ ప్రపంచంతో పోటీ పడాలన్నారు. ఉద్యోగాలను సాధించుటకు ఇంగ్లీష్ భాష ప్రధానమని, ప్రతి ఒక్కరూ మాతృభాషతో పాటు ఇంగ్లీష్ చదవడం, రాయడం, వినడంతో పాటు ఆంగ్లం నేర్చుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నైపుణ్యాలను లేని సర్టిఫికేట్లు వల్ల ఎటువంటి ఫలితం రాదని, జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ చతుర పోటీలకు ఒడిశా, ఆంధ్రా ప్రాంతాల నుంచి విద్యార్థులు పెద్దఎత్తున హాజరవ్వడం ఆనందంగా ఉందన్నారు. బిబిఎం, ఎంబిఏ విద్యార్థులకు మార్కెట్ మంత్రా, స్టార్ట్ ఇన్వెస్టర్, జగిమేట్ పోటీలు, బిబి, బికాం, బిస్కీ విద్యార్థులకు క్విజ్, డిబేట్, ఇన్నోవేటివ్ విభాగాల్లో పోటీలు నిర్వహించడానని ఎంబిఏ హెచ్ఓడి, చతుర కోఆర్డినేటర్ డాక్టర్ బి.శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, డాక్టర్ డి.విజయకుమార్, డాక్టర్ బి.రామారావు, డాక్టర్ వై.రమేష్, కోఆర్డినేటర్ డాక్టర్ చింతామణి ప్రవాస్‌పట్నాయక్, డాక్టర్ కె.వేణుగోపాల్, డాక్టర్ బి.బలరాం, డి.ప్రణయ, వి.గోపాలకృష్ణ, ఎస్ఎస్‌బాబు, విద్యార్థి కన్వీనర్లు కె.దివ్య, జి.అవినాష్, కె.నిత్యశ్రీ, పి.వేణు, ఎస్.ఎస్.చరణ్, బి.పల్లవి, బి.కిషోర్, ఎం.సంజయకుమార్, కె.కిరణ్, కోట్ని లిఖితతో పాటు బోధన బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐ.జే.నాయుడు కాలనీలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'



**ఆమదాలవలస, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గల ఐజే నాయుడు కాలనీలో మాజీ కౌన్సిలర్ కూన చిన్నమ్మడు, కూన రాము ఆధ్వర్యంలో టీడీపీ ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అంటూ నినాదాలు చేశారు. జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్ కాలనీలో ఉన్న ఇంటింటికి వెళ్లి జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, నూనె ధరలతో పాటు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత విద్యాసాగర్, మాజీ కౌన్సిలర్ మురళి, టీడీపీ నాయకులు బి.గోవిందరావు, బి.రమణమూర్తి, బుడుమూరు గోవిందరావు, చింతాడ నారాయణరావు, నాగేశ్వర యాదవ్, సంతోష్‌కుమార్, రాజేష్, రమేష్, గిరీష్, ఎన్.మురళి, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం... పక్కదారి పట్టిస్తున్న సరుకులు

**మెళియాపుట్టి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ స్థాయిలో జరగాల్సిన సర్వసభ్య సమావేశాలు జరగడం లేదని, జరిగిన చోట్ల కూడా ప్రజాప్రతినిధులకు సమాచారం లేదని వాపోయారు. దీనిపై నిర్లక్ష్యం వహించిన కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ చంద్రకుమారి అన్నారు. వారికి ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ వారు చెప్పకపోవడం సమంజసం కాదని అన్నారు. ఇదిలా ఉండగా విద్యాశాఖ అధికారి దేవేంద్రరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలకు నైట్ వాచ్‌మెన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. వసుంధర ఎంపిటిసి సరాన చిట్టి, కరజాడ సర్పంచ్ బమ్మిడి కన్నయ్య మాట్లాడుతూ కరజాడ, వసుంధర గ్రామాల్లో మధ్యాహ్న భోజన వంట నిర్వాహకులు సరుకులు పక్కదారి పట్టిస్తూ నాణ్యతలేని భోజనాలను విద్యార్థులకు పెడుతున్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు అడిగినా లెక్క చేయడం లేదని వారి స్థానంలో వేరే వాళ్లని నియమించాలన్నారు. ఎంఈఓ స్పందిస్తూ ప్రజాప్రతినిధుల సమక్షంలో పరిశీలిస్తామని అన్నారు. ఎంపీపీ రాజా ఈశ్వరమ్మ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. మండలంలోని అన్ని భవన నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, వేగవంతం చేస్తున్నామని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలపై ప్రజలకు వివరించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ ఎండయ్య, మండల నాయకులు వైఎస్ ఉదయ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు భాస్కర్‌దాస్, వైస్ ఎంపీపీ ఆదినారాయణ, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సవర ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావ్యతిరేక పాలన

**కోటబొమ్మాళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతుందని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావులు అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండలంలోని దంత గ్రామంలో శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదుపులో లేని నిత్యావసర వస్తువుల ధరలు, వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగిపోయి బడుగు, బలహీన వర్గాలపై పెనుభారం పడిందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని ఓడించి తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణలతో పాటు పట్ట సింహాచలం, సిమ్మ సింహాచలం, సాసుమంతు ఆనందరావు, సీనియర్ కార్యకర్తలు, మండవెల్లి మోహనరావు, చల్ల సింహాచలం, కృష్ణ, సిమ్మ అప్పారావు, సిమ్మ వెంకటరావు, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## వంతెన నిర్మాణం కోసం వినతి



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మహసాహెబ్‌పేట పంచాయతీ పరిధి కమలనాభపురం బోరుమద్దిపాలెం గ్రామాల మధ్య గరీబుల గెడ్డపైన వంతెన నిర్మాణం కోసం బుధవారం సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు శంకుస్థాపనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి జెసిఎస్ మండల కన్వీనర్ గెడ్డవలస నాగభూషణరావు వినతిపత్రం అందజేశారు. అలాగే సెల్ టవర్ నిర్మాణం ఏనేటి కోన్ను కుల సమస్యపైన పరిష్కరించాలని ఆయన వినతిపత్రం అందజేశారు.



## బ్యాంకులో గుండెపోటుతో వ్యక్తి మృతి

**బూర్జ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండలంలోని వావాం పంచాయతీ ఉప్పపేట గ్రామానికి చెందిన నీలంశెట్టి మల్లేశ్వరరావు (60) ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ పట్టణంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడాలో గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య అప్పల నరసమ్మ కుమార్తె కుమారి ఉన్నారు. ఆయన అకాల మరణంతో భార్య, కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం నిరుపేద పట్టుశాలి కులానికి చెందిన మల్లేశ్వరరావు కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అదే విధంగా శుక్రవారం గ్రామ సమీపంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులకు వెళ్లి ఆ పని ముగించిన అనంతరం పాలకొండ బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులో వడ్డీ చెల్లించడానికి వెళ్లారు. వడ్డీ చెల్లించి తిరిగి రశీదు పొందుతున్న సమయంలో అక్కడే కుప్పకూలిపోయాడు. బ్యాంక్ సిబ్బంది స్పందించి వెంటనే 108 వాహనంలో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. గత నాలుగు రోజులుగా మండుతున్న ఎండలకు తట్టుకోలేక మరణించి ఉంటాడని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం ఆ నిరుపేద కుటుంబానికి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన విద్యావేత్త 'సిరిపురం'



**కొత్తూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రముఖ విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని గొట్టిపల్లి, కొత్తగూడ, పుల్లగూడ తదితర గ్రామాల్లో పర్యటించి సిరిపురం విధి విధానాలను ప్రజలకు వివరించారు. అలాగే నియోజకవర్గంలో స్థానికేతర, వారసత్వ రాజకీయ నాయకులు వలన నియోజకవర్గం వెనుకబడి పోయిందని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా కరువయ్యాయని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీ అందరి సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు సరాళి మాజీ సర్పంచ్ పడాల రాజారావు, మామిడి చిన్నబాబు, లింగాల వెంకట కృష్ణారావు, సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన 'లోతుగెడ్డ'

**కొత్తూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కొత్తూరులో శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఈ మేరకు విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం వైఎస్సార్ సీపీ నాయకులు, కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌కి నియోజకవర్గంలో గల కొత్తూరు, ఎల్ఎన్‌పేట, మెళియాపుట్టి, చాపరలో గల మండల కేంద్రంలో పాఠశాలలకు అనుబంధంగా బాలికల వసతి గృహాలు రెండేళ్ల క్రితం పూర్తయినప్పటికీ ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదని తెలిపారు. పేదరికంలో ఉన్న మెరిట్ విద్యార్థులకు అవి వచ్చే విద్యాసంవత్సరానికి ఉపయోగపడేటట్లు చూడాలని కోరారు. అలాగే కొత్తూరులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1250 బాలికలు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. కావున ఇంత మంది ఉన్న బాలికల కోసం బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అలాగే అడ్డంగి పంచాయతీలో అబలాసింగి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో 22 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కాని పాఠశాలకు బిల్డింగ్ లేకపోవడం వలన ఆ గిరిజన విద్యార్థులకు ఆరుబయట బోధన చేస్తున్నారు. కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు లోతుగెడ్డ శ్రీరామదూతం, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ వడమ శ్రీనివాసరావు, పల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలంటూ న్యాయవాదుల డిమాండ్



**కొత్తూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

న్యాయవాదుల రక్షణార్థమై పటిష్టమైన రక్షణ చట్టాలు అవసరమని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.అప్పారావు, వి.సుధాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశంలో వివిధ ప్రాంతాల్లో న్యాయవాదులపై జరుగుతున్న దాడుల గురించి పాఠకులకు తెలిసిందే. రాష్ట్ర బార్ బార్ కౌన్సిల్ సభ్యులు సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ తదితర లాయర్లపై సిఐడి విభాగం సిఆర్‌పిసి 160 కింద నోటీసులు ఇవ్వడం చట్ట విరుద్ధమని అన్నారు. అలాగే రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యానికి విఘాతమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రవికిరణ్, కోశాధికారి రాడ రాజు, న్యాయవాదులు ఎ.ధర్మారావు, జి.ఫల్గుణరావు, ఎస్.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయం మనదే లక్ష్యంగా పనిచేయండి



**కవిటి, ఏప్రెల్21ప్రభాతవార్త:**

విజయం మనదే లక్ష్యంగా పనిచేయండి అంటూ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టరు బెందాళం ఆశోక్ అన్నారు. ఈమేరకు శుక్రవారంనాడు కవిటిమండలకేంద్రంలో లోళ్ళ నారాయణమూర్తి కళా ్యణమండపంనందు ఇచ్ఛాపురం నియోజకవర్గ క్లస్టర్ లెవల్ భూత్ లెవల్ మీటింగ్ జరిగింది. ఈ కార ్యక్రమములో ముఖ్య అతిధిగా నియోజకవర్గ పరిశీలకులు కోళ్ళ అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే డాక్టరు ఎందాళం ఆశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పవనాలు వీస్తున్నాయి. మనమంతా మరింత శ్రమిస్తే తెలుగుదేశంపార్టీ అదికారంలోకి రావడం కాయం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అంటూ ఘంటాపధం తెలిపారు. మీరంతా ఐక్యమత్యమే మహాబలం అంటూ తెలుగుదేశంపార్టీకి శ్రమించాలంటూ కోరారు. ఈ కార్యక్రమములో పలువురు తెలుగుదేశంనేతలు కార్యకర్తలు అబిమానులు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌నకు అవసరమైన విత్తనాలు ఇండెంట్ ఇవ్వండి

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



రానున్న ఖరీఫ్ సీజన్‌కు మండలం వ్యవసాయానికి సంబంధించి అవసరమైన విత్తనాల కోసం ఇండెంట్ ఇవ్వాలని వ్యవసాయాధికారిణి పి.శ్రీదేవి కోరారు. ఈ మేరకు కార్యాలయ ఆవరణలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. క్లస్టర్ హైరింగ్ సెంటర్‌ల గురించి చర్చించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి, ఎంపిపి ప్రతినిధి కారంగి మోహనరావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, బాగ మోహనరావు, బర్రి బలరాంరెడ్డి, పిట్ట మామయ్యరెడ్డి, ఆశి పురుషోత్తం, వలపల రమణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## అంజలి రథంతో కనులపండువగా తల్లి గ్రామానికి

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారు తల్లిగ్రామంగా పిలవబడే బెల్లుపడనకు కనుల పండువగా వెళ్లారు. ఉత్సవాలు ప్రారంభమైన 5వ రోజు బెల్లుపడనకు వెళ్లడం ఆనవాయితీ. ఈ సంబరాల్లో అంజలి రథంతో సహా వెళ్లడం చారిత్రాత్మక విశేషం. గ్రామంలో ఉన్న విశ్వబ్రాహ్మణులందరూ చెక్కతో ఎడ్లబండిపై ఊయల తయారు చేస్తారు. ఎవరు ఎటువంటి రుసుం తీసుకోకుండా చెక్క పని చేసే ప్రతి ఒక్కరు తలో చేయి వేసి పానకం మాత్రమే సేవించి రథం తయారు చేస్తారు. ఈ రథంపై నలుగురు ఒకే ఈడు చిన్నారులను ఒకే వేషధారణలో కూర్చోబెట్టి రంగుల రాట్నం తరహాలో తిప్పుతూ తీసుకు వస్తారు. దాని వెంట అమ్మవారు ఊరేగింపుగా వెళ్తుంది. ఈ సంఘటన బెల్లుపడలో నిర్వహించారు. కంసాలవీధి, బొడ్డివీధి, గొర్జీవీధి, దల్లివీధి, రెయ్యివీధి, బుడుపువీధి, చిన్నబజారు మండపం, కొండవీధి మీదుగా సందిరాయమ్మ అనే గుడి వరకు వెళ్లి అక్కడ కాళికామాత దర్శనం చేసుకుంటుంది. అనంతరం హరిజనవీధి, త్రినాధపేట, అచ్చంపేట, అనపానవీధి, ఉలాసవీధి, రోకలవీధి, కోవెలవీధి మీదుగా యాత్ర కొనసాగింది. పోతురాజు తోడుగా దెయ్యం బొమ్మలతో కాళికామాత ఊరేగింపుతో శంకుమేళం, గారడీ విన్యాసాలు, చెక్కబొమ్మలు, కోయడ్యాన్సులతో మేళతాళాల మధ్య అమ్మవారి తల్లి గ్రామానికి తరలి వెళ్లింది. భక్తులు పెద్దసంఖ్యలో మొక్కులు తీర్చుకున్నారు. టౌన్ ఎస్సై కె.గోవిందరావు, రూరల్ ఎస్సై రామకృష్ణ తదితరులు బందోబస్తు నిర్వహించారు.

## అగ్నివీర్ నావికదళంలో ఎంపికైన సత్యసాయి పూర్వ విద్యార్థులు



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఎం.తోటూరు సత్యసాయి స్కూల్ పూర్వ విద్యార్థులు అగ్నివీర్ నావికదళంకు ఎంపికయ్యారు. చినపాన జాని, బోర కుమార్‌లు ముంబాయి, కేరళ నావికదళంలో అగ్నివీర్‌లుగా ఎంపికయ్యారు. వీరిని స్కూల్ కరస్పాండెంట్ ఎస్.కృష్ణమూర్తి, హెచ్‌ఎం కిరణ్‌కుమార్ లిమాయి, ఇతర ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



గ్రామదేవత స్వేచ్ఛావతి సంబరాలు దృష్ట్యా వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రెండు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. బస్టాండ్ మరియు డైలీ మార్కెట్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ, నీరు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, టిపిఎస్ నారాయణరావు, శానిటరీ సూపర్‌వైజర్ ఉపేంద్ర, ఇన్‌చార్జ్ ఎఇ పృధ్వీ, సచివాలయం సెక్రటరీలు పాల్గొన్నారు. అలాగే ఉప్పలవీధి ఉత్సవ మండపం వద్ద యువసూర్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ట్రస్టు చైర్మన్, న్యాయవాదరి ఎం.రాంబాబు, ప్రకాశరావు పట్నాయక్, కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, బర్ల లక్ష్మణరావు, నందికి సోమేష్, పాక దాసు, నీలాద్రి, యోగి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో మౌళిక వసతులు కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు



**ఆమదాలవలస, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌళిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం కొరపాం సచివాలయం పరిధిలో గరిమల కొత్తవలసకర్మెనపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్ పార్టీ కేడర్ మరియు అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ఈ నాలుగు సంవత్సరాల్లో అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకుంటూ ప్రజల నుంచి వస్తున్న సమస్యలను అధికారులతో పరిష్కరిస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను సర్వమత గ్రంథాలుగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత చెక్కు చెదరలేదని శాసనసభాపతి అన్నారు. గడచిన నాలుగేళ్లుగా దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సిఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకు వచ్చిన ఏకైక సిఎం జగన్ అని పునరుద్ఘాటించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావు లేకుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. యువతకు ఉపాధి కల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపునేస్తం, అగ్ర కులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పోరేషన్ల ద్వారా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సంక్షేమాన్ని అందించడమే సిఎం ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నారన్నారు. ప్రజల్లో తన స్థానాన్ని మరింత పదిల పర్చుకుని ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఎంతో నిబ్బరంగా పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాలు అమలు పరుస్తూ ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పిటిసి బెండి గోవిందరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాధం, పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయం కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, స్థానిక నాయకులు బగ్గు కుమారస్వామి, అల్లు గోవిందరావు, నక్క శ్రీనివాసరావు, భూపతి సాయికుమార్, వై.బాబ్జి మరియు వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## హంసరాల గ్రామపంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

**మందస, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



మందస మండలం హంసరాలి గ్రామపంచాయతీ కొయిటా సాయి, టొబ్బురు, మందూరు గిరిజన గ్రామాల్లో పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యటించి అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా, అందరినీ బాదుడు కార్యక్రమాలతో అదరగొట్టి భయభ్రాంతులకు ఈ వైసీపీ ప్రభుత్వం గురి చేస్తుందని శిరీష అన్నారు. ఎండులు ఓ పక్క మండిపోతుంటే ప్రజలను ఇంకో పక్క కరెంట్ చార్జీలు భారీ పెంపు, ఆస్తిపన్ను, ఆకాశమే హద్దుగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు పెంపు, చెత్తపై పన్ను, అన్ని రాష్ట్రాల్లో కంటే మన రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ ధరలు అధిక రేట్లుకు అమ్ముతూ ఎన్నికల్లో హామీ అయిన మద్యపాన నిషేదం గాలికొదిలేసి మహిళల కంట కన్నీరు కార్పిస్తూ ఇన్ని ప్రజల వ్యతిరేక నిర్ణయాలతో నిరంకుశ పాలన అందిస్తున్నారని, గత నాలుగేళ్లలో ఈ జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీలకు ఒక కొత్త సంక్షేమ పథకం ఇవ్వకుండా గతంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన పథకాలను రద్దు చేశారని గుర్తు చేశారు. గిరిజనులు ఈ మండలంలో ఐటిడిఎ ప్రధాన కేంద్రం ఉండాలని డిమాండ్ చేశారు. ఈ వైసీపీ ప్రభుత్వంనురాబోయే ఎన్నికలలో ఘోరంగా ఓడించి మళ్లీ తెలుగుదేశం పార్టీకు ఓట్లు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగాసహకరించాలని అప్పుడే మనందరికీ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందస మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, హంసరాల గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సాదీఖానా మంజూరీకి వినతి

**కోటబొమ్మాళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండలంలోని ముస్లింల సౌకర్యార్థం సాదీఖానా (వివాహ మండపం) కొత్తపేట గ్రామంలో మసీదు, స్మశాన వాటికకు రహదారి సౌకర్యంకు నిధులు మంజూరు చేయాలని మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బుధవారం సంతబొమ్మాళి మండలం మూలపేటలో నిర్మించ తలపెట్టిన పోర్టు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. వీటన్నింటికి పట్టాలతో పాటు నిధులు మంజూరు చేయాలని ఆయన ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

22-04Pg10exHMNWJQER:Layout 1 4/22/23 12:34 AM Page 1



# చైనా ఏసియన్ గేమ్స్‌కు భారత్ క్రికెటర్లు నో!

**న్యూఢిల్లీ:** చైనాలోజరిగే ఏసియన్‌గేమ్స్‌కు భారత క్రికెట్ జట్లను పంపించలేమని బిసిసిఐ స్పష్టంచేసింది. మహిళలు, పురుషుల టీమ్‌లను కూడా పంపించలేమని, ఫ్యూచర్‌టూర్‌ప్రోగ్రాహాలోభాగంగా కొన్ని కమిట్‌మెంట్స్ ఉన్నందవల్ల ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాదిసెప్టెంబరు 23నుంచి అక్టోబరు 8వవరకూ చైనాలోని హాంగ్జౌవేదికగా ఏసియన్‌గేమ్స్ జరగనున్నాయి.



గత ఏడాది బర్మింగ్‌హామ్ కామన్‌వెల్త్‌గేమ్స్‌కు బిసిసిఐ మహిళల క్రికెట్‌జట్టును పంపిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన హర్మన్‌సేన సిల్వర్‌మెడల్ గెలిచింది. కామెన్వెల్త్‌లాగే ఏసియన్ గేమ్స్‌లోనూ ఈ సారి క్రికెట్‌ను ప్రవేశపెట్టారు. భారత ఏసియన్‌గేమ్స్ చీఫ్ భూపేందర్ భజ్వామమాట్లాడుతూ చైనాలో జరిగే ఏసియన్ గేమ్స్‌లో అన్నివిభాగాల్లో ఎంట్రీపేర్లు ఇచ్చాం. ఒక్క క్రికెట్‌పేరు ఇవ్వలేదు. క్రికెట్‌జట్లను అక్కడికి పంపించకూడదని బిసిసిఐ నిర్ణయించిందని చెప్పారు. డెడ్‌లైన్‌కు ఒక్కరోజు ముందు మాకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌నుంచి మెయిల్ వచ్చింది. అప్పటికే బిసిసిఐ పురుషులు, మహిళల క్రికెట్ షెడ్యూలను ప్లాన్‌చేసింది. ఏసియన్‌గేమ్స్ సమయంలో ముఖ్యమైన మ్యాచ్‌లు ఉన్నాయి. అందుకే భారత క్రికెట్‌జట్లను చైనాకు పంపించకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. ఎఫ్‌టిపి ప్రకారం టీమిండియా మెన్స్ జట్టు అక్టోబరు నవంబరునెలల్లో స్వదేశంలో వన్డేప్రపంచకప్ ఆడనుంది. అదేసమయంలో మహిళల జట్టు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లలో సిరీస్‌లు ఆడనుంది.

అయితే ఏసియన్‌గేమ్స్‌కూడా అప్పుడే జరుగుతున్నందున వేరేదారిలేక పోటీల్లో తాము పాల్గొనడంలేదని బిసిసిఐ నిర్ణయం తెలిపింది. మహిళల క్రికెట్‌కు ఛాన్స్‌లేకపోయినా పురుషుల క్రికెట్‌లో ఛాన్స్ ఉంది. వన్డేప్రపంచకప్‌కు సీనియర్‌జట్టు ఉన్నందున ఏసియన్‌గేమ్స్‌కు జూనియర్ జట్టును పంపించవచ్చని సిఫారసులు వస్తున్నాయి. 1998లో కౌలాలంపూర్‌లోజరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో భారత పురుషుల జట్టుపాల్గొంది. అదే సమయంలో పాకిస్తాన్‌తో టొరంటోలో మరో టీమిండియా జట్టు వన్డే సిరీస్‌ను ఆడింది. తాజాగా 2021లో భారత సీనియర్‌జట్టు ఇంగ్లండ్‌లో టెస్టుమ్యాచ్ ఆడేందుకు వెళ్లగా శిఖర్‌ధావన్ సారథ్యంలో జూనియర్ జట్టు శ్రీలంకలో వన్డేసిరీస్ ఆడింది. ఇపుడు అదే సిరీస్‌ను చైనా ఏసియన్‌గేమ్స్‌కు వర్తింపచేయాలని చూస్తున్నారు.



## ఒకే టీమ్‌పై వార్నర్ పరుగుల రికార్డ్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ బోణీకొట్టింది. వెటరన్ ప్లేయర్లు ఇషాంత్‌శర్మ, డేవిడ్ వార్నర్ల మెరుపులతో కోల్‌కత్తాపై తొలివిజయం సాధించింది. డేవిడ్ వార్నర్ సైతం ఈసీజన్‌లో నాలుగో అర్థసెంచరీ నమోదుచేసాడు. తొలి ఐదు మ్యాచ్‌ల్లో నెమ్మదిగా ఆడిన వార్నర్ ఈమ్యాచ్‌లో తనదైనశైలిలో బ్యాటింగ్‌చేసాడు. కోల్‌కత్తా బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 33 బంతుల్లోనే అర్థసెంచరీచేసిన డేవిడ్ ఈక్రమంలో 11 ఫోర్లు బాదేసాడు. లోయర్ ఆర్డర్ విఫలం అయినప్పటికీ వార్నర్ అర్థసెంచరీ సాధించడంతో ఢిల్లీ లక్ష్యాన్ని చేరుకోగలిగింది. గత సీజన్‌లో 432 పరుగులు చేసిన వార్నర్ ఈసీజన్‌లో ఇప్పటికే 285 పరుగులుచేసారు. ఆరెంజ్ క్యాప్‌రేసులో డుప్లెసిస్ 343 పరుగులు వెనుకే వార్నర్ నిలిచాడు. ఈమ్యాచ్‌లో ఢిల్లీని గెలిపించడమే కాకుండా రోహిత్‌శర్మ, శిఖర్‌ధావన్‌లను వెనక్కినెట్టి వార్నర్ మరో రికార్డుసాధించాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై 1075 పరుగులుచేయడంద్వారా ఐపిఎల్‌లో ఓ జట్టుపై అత్యధికపరుగులుచేసిన క్రికెటర్‌గా వార్నర్ నిలిచాడు. ఈక్రమంలో కోల్‌కత్తాపై రోహిత్‌వర్మ 1040 పరుగులు, చెన్నై సూపర్‌కింగ్స్‌పై శిఖర్‌ధావన్ 1029 పరుగులు చేసిన రికార్డులను వార్నర్ బ్రేక్‌చేసాడు. పంజాబ్‌కింగ్స్‌పైనా వార్నర్ 1005కిపైగా రన్స్ చేయడం గమనార్మం. సిఎస్కేపై 985 పరుగులుచేసిన కోహ్లీ ఈజాబితాలో ఐదోస్థానంలో నిలిచాడు.

## అయ్యర్‌కు శస్త్ర చికిత్స విజయవంతం



**కోల్‌కత్తా:** టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్, కెకెఆర్ ఫుల్‌టైమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వెన్నుగాయంపై అప్‌డేట్ వచ్చింది. బ్యాక్‌పెయిన్‌తో బాధపడుతున్న అయ్యర్ ఈసీజన్ మిస్సయ్యాడు. లండన్‌లోని ఓవల్ స్టేడియంలోజరిగే ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా దూరం అయ్యాడు. లండన్‌లో చికిత్స చేయించుకుంటున్న కెకెఆర్ కెప్టెన్ ఐపిఎల్‌కుముందే లండన్‌కువెళ్లిపోయాడు. తాజాగా శస్త్రచికిత్సను కూడా వైద్యులు పూర్తి చేసారు.

ఆసుపత్రి బెడ్‌పైనుంచి థమ్సప్ సిగ్నల్ ఇస్తూ శ్రేయస్ అయ్యర్ లేటెస్ట్ ఫోటోను విడుదలచేసాడు. బ్యాక్ సర్జరీ ముగిసిన తర్వాత కొద్దిసేపు నడిచినట్లు తెలిసింది. నడుస్తుండగా ఎలాంటి ఇబ్బందులు లేవని మునపటిలా పెయిన్‌కూడా లేదని అయ్యర్‌కు సర్జరీ నిర్వహించిన వైద్యులను ప్రస్తావిస్తూ వార్తలు వచ్చాయి. 28 ఏళ్ల ఈ డ్యాషింగ్ బ్యాటర్ మూడు నెలల విరామం తర్వాత పూర్తిస్థాయిలో క్రికెట్‌లో ఎంట్రీ ఇవ్వవచ్చని అంచనావేసింది. మూడునెలల రెస్ట్‌తర్వాత బెంగళూరులోని నేషనల్‌క్రికెట్ అకాడమీలో రీహ్యాబిలి టేషన్ క్యాంప్‌కు హాజరు కావాలి.

తన ఫిట్‌నెస్ నిరూపించుకోవాలిస ఉంటుంది. పూర్తిఫిట్‌నెస్ సాధిస్తే ఈఏడాది అక్టోబరునవంబరు మధ్య జరిగే ఐసిసి ప్రపంచకప్ 2023కోసం జట్టుకు అందుబాటులోకి రాగలడని అంచనా.

## చోరీ జరిగిన ఢిల్లీ కేపిటల్స్ క్రికెట్ కిట్లు రికవరీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ టీమ్‌లోని కొందరుప్లేయర్ల కిట్‌లు చోరీకి గురయ్యాయి. బెంగళూరు మ్యాచ్ అనంతరం తదుపరి మ్యాచ్ కోసం ఢిల్లీకి చేరింది. ప్రయాణంలో ఢిల్లీ జట్టులోని కెప్టెన్ డేవిడ్ వార్నర్, ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్, యంగ్ బ్యాటర్‌యశ్‌దూల్ బ్యాట్స్ చోరీకి గురయ్యాయి. దీనితో కోల్‌కత్తా మ్యాచ్‌లో పూర్తిస్థాయి కిట్‌లేకుండానే ముగ్గురూ మ్యాచ్ ఆడారు. బెంగళూరునుంచి ఢిల్లీకి ప్లేయర్లు వెళ్లేక్రమంలో వారి లగేజి తరలింపు బాధ్యతని ఓ ప్రైవేటు ఏజెన్సీకి ఢిల్లీ టీమ్‌మేనేజ్‌మెంట్ అప్పగించింది ఆ ఏజెన్సీలో పనిచేసే వ్యక్తులు ముగ్గురు క్రికెటర్ల కిట్‌లోని బ్యాట్‌లను దొంగిలించారు. పోలీసులు తమ దర్యాప్తులో నిందితుల్ని అదుపులోకి తీసుకుని ప్లేయర్లకు వారి బ్యాట్‌లను అందచేసారు. ఈ మేరకు ఆబ్యాట్‌ల ఫోటోని డేవిడ్ వర్నర్ తన ట్విట్టర్‌ఖాతాలో షేర్‌చేసాడు. ఇంకా కొన్ని బ్యాట్‌లు మిస్ అయ్యాయని వార్నర్ వెల్లడించాడు.

## మా విజయాన్ని ఊర్వశి ఖాతాలో వేయడమేంటి?

### ఢిల్లీకేపిటల్స్ విక్టరీపై ఫ్యాన్స్ కామెంట్స్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఎట్టకేలకు తొలివిజయం సాధించింది. కెకెఆర్‌తో జరిగిన మ్యాచ్లఓ 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయాన్ని కొందరు మాత్రం బాలివుడ్ నటి ఊర్వశి రౌతేలా క్రెడిట్‌లో వేయడం ఆసక్తి కలిగించింది. ఇక ఢిల్లీకేపిటల్స్ కెకెఆర్‌మ్యాచ్‌లో బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు కలర్ మిడ్డీలో వచ్చిన ఆమె తన అందంతోప్రేక్షకులను కట్టిపడేసింది. ఊర్వశిరౌతేలా ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఢిల్లీకేపిటల్స్ విజయాన్ని ఆమెతో ముడిపెట్టడం ఏంటని కొందరు ఫ్యాన్స్ మండి పడుతున్నారు.

ఆమే ఏదో మ్యాచ్‌చూడ్డానికి వచ్చింది. అలా అని ఢిల్లీ కేపిటల్స్ విజయానికి రౌతేలా అనడం కరెక్ట్ కాదు. ఇది వినడానికే విడ్డూరంగా ఉంది. ఇంకెంతకాలం ఊర్వశి రౌతేలా జపంచేస్తారు అని కామెంట్ చేసారు.



TATA IPL 2023 Playoffs and final schedule

| Date | Match | Venue |
|---|---|---|
| 23-May-23 | Qualifier 1 - Team 1 vs Team 2 | Chennai |
| 24-May-23 | Eliminator - Team 3 vs Team 4 | Chennai |
| 26-May-23 | Qualifier 2 - Winner of Eliminator vs Loser of Qualifier 1 | Ahmedabad |
| 28-May-23 | Final - Winner of Qualifier 1 vs Winner of Qualifier 2 | Ahmedabad |

## ప్లేఆఫ్స్, ఫైనల్స్‌కు బిసిసిఐ షెడ్యూల్

**ముంబయి:** ఉత్కంఠభరితంగా సాగుతున్నఐపిఎల్ 16వ సీజన్‌లో ప్లేఆఫ్స్ ఫైనల్ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూలు, వేదికలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ఖరారుచేసింది. చెన్నై, అహ్మదాబాద్ మైదానాలు వేదికలుగా ఈ మ్యాచ్‌లు జరుగుతాయని వెల్లడించింది. మే 23వ తేదీన క్వాలిఫయర్ వన్, 24వతేదీ ఎలిమినేటర్‌మ్యాచ్‌లు చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా నిర్వహిస్తారు. ఇక మే 26వ తేదీ క్వాలిఫయర్ రెండు, 28వ తేదీ ఫైనల్‌మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియం వేదికగాజరుగుతాయని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. ఐపిఎల్ 16వ సీజన్ లీగ్ దశలో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి. మే 21వ తేదీతో లీగ్‌మ్యాచ్‌లు ముగుస్తాయి. తర్వాత ప్లేఆఫ్ మ్యాచ్‌లు ప్రారంభంఅవుతాయి. ప్రస్తుతం ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగాను, ఉత్కంఠ భరితంగాను సాగుతోంది.

# వాణిజ్యం

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఐటి, కన్స్యూమర్ గూడ్స్ రంగ షేర్లలో వచ్చిన అమ్మకాలు హరించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 22.71 పాయింట్లు లాభపడి 59,655.95 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 0.40 పాయింట్ల స్వల్ప లాభాంతో 17,624.05 మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 18 పైసలు పతనమై రూ.82.22 వద్ద నిలిచింది. ఐటిసి, టిసిఎస్, విప్రో, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, మారుతి సుజుకీ, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 2022-23 నాలుగో త్రైమాసికంలో రూ.3,983 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. ఆదాయాలు 18శాతం వృద్ధి చెంది రూ.26,606 కోట్లకు చేరాయి. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు 1.03 శాతం పెరిగి రూ.1,048.20 వద్ద నిలిచింది. వొడాఫోన్ ఐడియా బోర్డులోకి కుమార మంగళం బిర్లా తిరిగొచ్చిన నేపథ్యంలో కంపెనీ షేర్లు శుక్రవారం పుంజుకున్నాయి. షేరు విలువ 6.61శాతం పెరిగి రూ.6.40వద్ద నిలిచింది. జెన్‌సోల్ ఇంజినీరింగ్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.633 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. దీంతో ఈ షేరు 1.76శాతం పుంజుకొని రూ.1,140 వద్ద నిలిచింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ షేరు 2.09 శాతం క్షీణించి రూ.156.65 వద్ద నిలిచింది.



## పసిడిపైనే సంపన్నుల పెట్టుబడులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** దేశంలోని అత్యంత సంపన్న వర్గం (యుహెచ్ఎన్ డబ్ల్యుఐ) 2022లో తమ మొత్తం పెట్టుబడిలో ఆరుశాతం బంగారంపై పెట్టారని ఓ నివేదిక తెలిపింది. చైనాలోని అధిక సంపన్నులు సైతం బంగారంపై 6శాతం పెట్టుబడితో భారత్‌తో పాటు సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారని ఒక ప్రకటనలో తెలిపింది. మొదటి స్థానంలో ఆస్ట్రియాలోని అత్యంత సంపన్న వర్గం తమ సంపదలో 8శాతాన్ని బంగారంపై పెట్టారు. ప్రపంచ ఆసియా-పసిఫిక్ ప్రాంతాల సగటు కంటే భారతీయ అధిక సంపన్నులే ఎక్కువగా బంగారం కోసం కేటాయిస్తున్నారు. గతేడాది ప్రపంచంలోని యుహెచ్‌ఎన్‌డబ్ల్యుఐలు బంగారంపై 3శాతం పెట్టుబడి పెట్టగా, ఆసియా-పసిఫిక్ ప్రాంతం సగటు బంగారంపై పెట్టుబడి 4శాతంగా ఉంది. కొన్నేళ్లుగా పసిడి అందిస్తున్న రాబడి కారణంగానే సంపన్నులు బంగారంపై పెట్టుబడులకు ప్రధాన కారనాలలో ఒకటని కూడా ఆ నివేదిక తెలిపింది. 2019-2023 మధ్య ఐదేళ్లలో బంగారం 69శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. కరోనా మహమ్మారి, తక్కువ వడ్డీరేట్లు, ప్రపంచంలోని అనేక సెంట్రల్ బ్యాంకులు అనుసరించిన లిక్విడిటీ చర్యల తో పసిడి ధరలు పెరిగిన విషయం విదితమే. ప్రస్తుత అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో స్థిరంగా, ద్రవ్యోల్బ ణాన్ని అధిగమించి రాబడి, రక్షణను అందించే బంగారం లాంటి పెట్టుబడి మార్గాలను ప్రజలు ఎంచుకుంటున్నారని కూడా నివేదిక వెల్లడించింది.



## కియా, హ్యుండాయ్ కార్ల రీకాల్

**వాషింగ్టన్, ఏప్రిల్ 21:** దక్షిణ కొరియాకు చెందిన దిగ్గజ వాహన తయారీ సంస్థలైన కియా, హ్యుండాయ్ కంపెనీల కార్లను అమెరికా దేశంలో రీకాల్ చేసేయాలని ఆ దేశ ఫెడరల్ ప్రభు త్వానికి అభ్యర్థనలు వచ్చాయి. ఎందుకంటే ఆ కార్లను సులువుగా దొంగిలిస్తున్నారని. అమెరికాలోని 17 రాష్ట్రాల అటార్నీ జనరల్‌లు మిలియన్ల కొద్దీ కియా, హ్యుండాయ్ కార్లను రీకాల్ చేయాలని ఫెడరల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అమెరికా దేశంలో గత దశాబ్దంలో విక్రయించిన కొన్ని కియా, హ్యుం డాయ్ కార్లలో ఇంజిన్ ఇమ్మొ బిలైజర్‌లు లేవు. వీటిని చాలా కార్లలో ప్రామాణిక ఫీచర్‌గా పరిగణిస్తారు. కీ లేకుండా ఇంజిన్‌ను స్టార్ట్ చేయకుండా ఈ ఇంజిన్ ఇమ్మొబిలైజర్‌లు నిరోధిస్తాయి. కేవలం స్క్రూడ్రైవర్, యుఎస్‌బి కేబుల్‌తో కియా, హ్యుండాయ్ కార్లను ఎలా కొట్టేయొచ్చో చూపించే కొన్ని విడియలో సోషల్ మీడియాలో, టిక్ టాక్‌లో దర్శనమిస్తున్నారు. లాస్ ఏంజిల్స్‌లో కేవలం హ్యుండాయ్, కియా కార్ల దొంగతనాలు 2022లో దాదాపు 85శాతం పెరిగాయి. నగరంలో జరిగిన మొత్తం కార్ల దొంగతనాలలో హ్యుండాయ్, కియా కార్ల దొంగతనాలు 20శాతంగా ఉన్నాయని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ కార్యాలయం తెలిపింది. దొంగిలించిన ఈ కార్లు 14 ప్రమాదాలు, ఎనిమిది మరణాలకు కారణమయ్యాయని పేర్కొంటోంది.




## ఇపిఎఫ్ఒలో 13.46 లక్షల మంది చేరిక

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21:** రిటైర్‌మెంట్ ఫండ్ బాడీ ఇపిఎఫ్ఒ ఈ యేడాది ఫిబ్రవరిలో 13.96 లక్షల మంది కొత్త సబ్‌స్క్రైబర్‌లను నమోదు చేసింది. ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ తాత్కా లిక పేరోల్ డేటాలో ఈ మేరకు హైలైట్ చేసిం ది. కొత్త సభ్యుల్లో దాదాపు 7.38 లక్షల మంది తొలిసారిగా ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చారని కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్తగా చేరిన సభ్యుల్లో అత్యధికంగా 2.17 లక్షల మంది 16-21యేళ్ల వయస్సు గలవారు కాగా, 1.91 లక్షల మంది 22-25 యేళ్ల మధ్య వయ స్కులని కేంద్రం తెలిపింది. ఫిబ్రవరిలో నమో దైన మొత్తం కొత్త సభ్యుల్లో 18-25 సంవత్స రాలున్న వారు 55.37 శాతం మంది ఉండడం విశేషం. అయితే దేశంలోని సంఘటిత రంగం లోకి అడుగిడిన మోజారిటీ సభ్యులు మొదటి సారి ఉద్యోగార్థులు అని పేర్కొంది. దాదాపు 10.15 లక్షల మంది సభ్యులు ఇపిఎఫ్ఒ సభ్యత్వంలో తిరిగి చేరారని, గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య 8.59 శాతం పెరిగిందని కార్మిక శాఖ విడుదల చేసిన డేటా చెబుతోంది. అయితే వీరు గత కంపెనీలో ఫైనల్ సెటిల్ మెంట్ కోసం దరఖాస్తు చేయడానికి బదులు వారి అకౌంట్లను బదిలీ చేసుకున్న వారని పేర్కొంది. లింగం వారీగా చూస్తే నికర మహిళా సభ్యుల నమోదు 2.78 లక్షలు ఉండగా, ఆ నెలలో మొత్తం చేరిన మెంబర్స్‌లో వారి వాటా 19.93 శాతమని వెల్లడించింది.




వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్య ధోరణిని ఈ డేటా సూచిస్తోందని చెప్పింది. తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, జార్ఖండ్,పశ్చిమ బెంగాల్ మొదలైన రాష్ట్రాల్లో నికర సభ్యుల చేరికలో ట్రెండ్ నెల వారీగా పెరుగుతోంది. నికర సభ్యుల చేరిక విషయానికి వస్తే మొదటి 5 స్థానాల్లో మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, ఢిల్లీ లు ఉన్నాయి. ఇవి కలిసి ఫిబ్రవరిచేరికల్లో 58.62 శాతాన్ని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర లో అత్యధికంగా 20.90 శాతం కాగా తమిళ నాడు 11.92 శాతంతో రెండో స్థానంలో ఉంది.

## కోకాకోలా భూమి ప్రభుత్వానికి అప్పగింత

**తిరువనంతపురం, ఏప్రిల్ 21:** శీతల పానీయాల తయారీ సంస్థ కోకాకోలా పాలక్కాడ్ జిల్లాలోని ప్లాచిమడలో తన 35 ఎకరాల భూమిని కేరళ ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం కోకాకోలా కంపెనీ చర్చల ప్రక్రియను ప్రారంభించింది. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆఫీసర్ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ ట్రోవాటో, రాష్ట్రానికి ఆస్తి, భవనాన్ని అప్పగించాలనే కంపెనీ నిర్ణయాన్ని తెలియ చేస్తూ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు లేఖ పంపారు. రైతుల నేతృత్వంలోని ప్రతిపాదిత ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కోసం భూమిని విడుదల చేయడానికి కోకో కోలా కంపెనీ ఇప్పటికే చర్చలు ప్రారంభించింది. విద్యుత్ శాఖ మంత్రి కెఇ కృష్ణంకుట్టి నేతృత్వంలో జరిగిన చర్చల ప్రారంభంలోనే శీతల పానీయాల తయారీదారుడు భూమిని బదలీ చేసేం దుకు అంగీకరించారు. అక్కడి రైతులకు డెమో ఫామ్ ఏర్పాటు చేసేందుకు సాంకేతిక సహకారం అందించడానికి కంపెనీ ముందు కొచ్చింది.




## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఏప్రిల్ 21:** అక్షయ తృతీయ ముందు పసిడి ప్రియులకు షాక్ ఇస్తూ బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగాయి.



ఇప్పటికే గత రెండు రోజులుగా పెరుగుతున్న బంగారం ధరలు శుక్రవారం కూడా మళ్లీ పెరిగాయి. 22క్యారెట్ల బంగారం పై రూ.200, 24క్యారెట్లు 10గ్రాముల బంగారంపై రూ.220 చొప్పున పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,050, 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,150గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,200లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,250గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,050గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,150గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22క్యారెట్ల బంగారంధర రూ.56,00గా ఉండగా, 10గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ.16,180గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, కడప, కర్నూలు, చిత్తూరు, గుంటూరు, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,050గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,150గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు అత్యధికంగా ఉండే తమిళనాడులోని చెన్నై, మధురై, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరునవ్వేలి, తిరుచ్చిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.61,800లుగా కొనసాగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No.1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.